మహోదయము

ఆధునిక ఖండికా సముచ్చయము

శ్రీ శివశంకర శాస్త్రి
సంకలిత సంపాదితము

ఆంధ్ర ప్రచారిణీ లిమిటెడ్
కాకినాడ

మొదటి కూర్పు : 1946

మోహన రంజని ముద్రాశాల :
రాజమహేంద్రవరము

విన్నపము

శ్రీ వెంకట పార్వతీశ్వర కవుల షష్టిపూర్తి మహోత్సవము నాటికి "మహోదయము" సమగ్రముగా ప్రచురించి వారి కరకమలములం దుంచ నెంచితిమి. అప్పటికి కొన్ని పుటలు మాత్రమే ముద్రణము అయ్యెను. అనివార్యము లైన కారణములచే గ్రంథపూర్తి కాలేదు. నేటికి "మహోదయము" ఆంధ్రలోకమునకు అందజేయ గలిగినాము.

తమ రచనలు మహోదయములో చేర్చి ప్రకటించుటకు అవకాశ మొసగిన కవులకును, కవయిత్రులకును మా మనఃపూర్వక వందనములు. మా కోరికపై ఈరచనల నన్నిటిని సంకలనము చేసి, మా అనురోధముచే తమ రచనలనుకూడ ఇందు చేర్చిన శ్రీ శివ శంకర శాస్త్రి గారికి మా కృతజ్ఞతా పూర్వక వందనములు.

ఈ సముచ్చయములో కొందరి రచనలు మాత్రమే చేర్చగలిగినాము. కొందరివి చేర్చుటకు అవకాశము లేకపోయినది.

ఈ గ్రంథముద్రణమున మాకు తోడ్పడిన శ్రీ సుజనరంజని ముద్రాశాలాధిపతు లగు శ్రీ పోతాప్రగడ సూర్యనారాయణగారికి మా ధన్యవాదములు.

బాలాంత్రపు సత్యనారాయణ రావు
మేనేజింగ్ డైరక్టరు

అ ను క్ర మ ణి క

అనుక్రమణిక

ప్రవేశిక

౧

వివిధకుసుమాల పరిమళం ఆఘ్రాణించవలెనంటే ఆరామము లోకి వెళ్ళవలెను; నానాసూనవితాన సంకలితమైన గొప్ప గుచ్ఛమునైనా చూడవలెను. అలాగా వివిధకవుల రచనామాధుర్యము చవిచూడవలెనంటే కావ్యసందోహాన్ని ఆస్వాదించవలెను; కాదా సంకలిత కావ్యసముచ్చయాన్ని అయినా రుచిచూడవలెను. ప్రథమపక్షము బహుకాలపరిశ్రమతో కూడినది. ద్వితీయపక్షము దానికంటె చాలా తేలిక.

ప్రాచీనకాలమునుంచి ప్రముఖభాషలన్నిటిలోనూ పద్యసందోహాలు కనబడతవి. వైదిక వాఙ్మయము సంగతి విడిచిపెట్టితే, పాలిభాషలో థేరగాథలూ, థేరీగాథలూ ఉన్నవి. ప్రాకృత భాషలో హాలుడు సంతరించిన గాథాసప్తశతి సుప్రసిద్ధము. ఆ యేడువందల గాథలూ ఏకకవికృతములు కావు; చాలామంది కవులూ కవయిత్రులూ సందర్భానుసారముగా చెప్పినవి. లౌకిక సంస్కృతభాషలో సుభాషితకోశాలు అనేకములు. ఉదాహరణార్థము: క్రీ. శ. ౧౦ శతాబ్దిలోని కవీంద్రవచనసముచ్చయమూ, ప్రసన్నసాహిత్యరత్నాకరము. నందనుడు సంతరించిన రత్నాకరములో ౧౦౦౦ శ్లోకాలున్నవి. క్రీ. శ. [illegible]

లలో అమితగతి సుభాషిత రత్నసందోహమునూ, ౧౨౦౫ లో శ్రీధరదాసు సదుక్తికర్ణామృతమునూ, ౧౨౫౭ లో జల్హణుడు సూక్తిముక్తావళినీ సంతరించినారు. ౧౩౬౩ లో శార్ఙ్గధరపద్ధతిలో ౪౬౮౯ శ్లోకాలూ, ౧౪౧౪–౬౭ ప్రాంతాలలో వల్లభదేవుని సుభాషితావళిలో ౩౫౨౭ శ్లోకాలూ కనబడతవి. ౧౪౭౭లో శ్రీవరుడు తన సుభాషితావళిలో ౪౦౦ మంది కవుల పద్యాలు ఉదాహరించినాడు. ౧౭ శతాబ్ది ఉత్తరార్ధములో హరికవి సంకలితమైన సుభాషితహారావళి ప్రసిద్ధము. ఆధునిక కాలములో సుభాషితరత్నభాండాగారము జగద్విదితము.

ప్రాచీనాంధ్ర సాహిత్య సందర్భములో భారతరత్నములూ, భాగవత రత్నములూ, ఇంకా ఇతరపద్య సంగ్రహములూ చాలా ఉన్నవి. అవి అన్నీ విద్యార్థులకు పఠనీయములుగా ఉద్దేశించినవే కాని సామాన్య పాఠకులకోసము కాదు.

ఆధునికాంధ్ర వాఙ్మయములో కొన్ని సంకలనములు ఇదివరలోనే బయలువెడలినవి. ౧౯౨౩ ప్రాంతాలలో మదరాసు నుంచి ఉపేంద్ర ప్రచురణాలయమువారు ఒకటి ప్రకటించినారు. ౧౯౩౫లో జ్వాలా ప్రకటనాలయము శ్రీముద్దుకృష్ణ సంకలితమైన వైతాళికులు, అనే పద్య సముచ్చయము ప్రకటించింది. వైతాళికులు ప్రసిద్ధిలోకి వచ్చింది. ౧౯౪౦లో శ్రీ నోరి

నరసింహాశాస్త్రిగారి సంపాదకత్వాన 'నవ్యతము' నవ్యసాహిత్య పరిషత్తు ప్రచురించింది. ౧౯౫౪లో తణుకులో కవిమిత్రులు 'నవ్యాలోకము' ప్రకటించారు. ఈవిధముగా పాఠకసామాన్యానికి ప్రమోదము కూర్చుటానికి కొన్ని ప్రచురణలు అయినవి.

శ్రీ వేంకట పార్వతీశ్వరకవుల షష్టిపూర్తి మహోత్సవము నాటికి ౬౦ మంది కవుల కవయిత్రుల రచనలు వెలువరించవలెనని ఆంధ్రప్రచారిణీవారు ౧౯౫౩లో సంకల్పించి, ఆ కార్యము నిర్వహించవలసినదని నన్ను కోరినారు. గత ౩౦ సంవత్సరాలలో ప్రవర్తిల్లిన ఆధునికాంధ్ర కవితావాహినీ స్వరూప స్వభావాలు గోచరమయ్యేటట్లు పద్యసముచ్చయము ప్రకటన కావలెనని వారి ఆశయము.

ఉత్సవము సమీపములో ఉండడముచేత కొంత త్వరితముగా ఈపని చేయవలసి వచ్చింది. కారణాంతరాలచేత గ్రంథముద్రణము కొంతకాలము ఆగిపోయినప్పుడు మరికొందరి రచనలను నేను సమకూర్చి ఇందులో చేర్చగలిగినాను. కవులందరూ నాకు మిత్రులు కావడముచేత, కవయిత్రులకు ఆదరము ఉండడము వల్లనూ ఈసంకలనము సుఖముగానే చేయడము సంభవించినది.

స్థలాభావమువల్ల నేను చేయగలిగినదంతా చేయడానికి అవకాశము కలుగలేదు. ఆధునికాంధ్ర కవిత్వ స్వరూపము సమగ్రముగా ప్రదర్శించవలెనంటే ఇంకా ఇంచుమించు ౪౦ మంది

రచనలు చేర్చవలెను. కాని ఈసంపుటిలో దానికి అవకాశము లేకపోయినది.

3

పద్యసందోహము బహువిధాల కూర్చవచ్చును. సంకలన కర్త అభిరుచిని బట్టి కేవలము ఆయనకే ఇష్టమైన పద్యసంగ్రహము సమకూర్చవచ్చును. ఆయన వ్యుత్పన్నుడు, రసికుడు, సహృదయుడూ అయితే ఆసంచయము చాలా హృద్యముగా ఉంటుంది. ఆ సంకలనకర్త ఎటువంటివాడో, ఆయన ఆశయాలు ఎటువంటివో అభిరుచి ఎటువంటిదో వ్యక్తమవుతవి. రసవంతమైన ఉత్తమ రచనలు ఒకచోట చేర్చడము సంభవిస్తుంది. అయితే కావ్యసాహితీ స్వరూపము సంపూర్ణముగా గోచరము కాకపోవచ్చును.

మరొకవిధ మున్నది. ఒక్కొక్క కవిని గాని కవయిత్రిని గాని తనదృష్ట్యా ఉత్తమ మనుకొన్న రచనలే కొన్ని సమీకరించవచ్చును. దానివల్ల ఆ స్రష్టకు ప్రీతిపాత్ర మయిన పద్యాలు మాత్రమే ఏకత్ర చేర్పడ మవుతుంది.

తల్లిదండ్రులకు తరుచుగా తమ దుర్బలసంతానముమీదనే అనుకోని అనురాగము ఉండడము సహజము. అలాగే కవులకు కూడా.

ఇంకొక విధానము: వ్యాప్తిలోకి వచ్చి ప్రసిద్ధము లైన పద్యాలు, పాటలనే సమీకరించడము. అందులోనూ కొన్ని బాధ లున్నవి. సభారంజక కవిత్వానికి అగ్రస్థానము వస్తుంది. ఆడంబర మున్న రచనలకు ఆదరము కలుగుతుంది. ఆలోచన విశేషముగా లేని విచిత్రగతులకు గణ్యత ఏర్పడుతుంది. తాత్కాలికోద్రేకానికి తావు హెచ్చుతుంది. ఈ విధముగా అందులో కొన్ని లోపము లుంటవి.

వ్యాఖ్యాతలు, విమర్శకులు, విద్వాంసులు ఎంత సమ్యగ్దర్శనముతో సాహిత్యమును సమీక్షించి స్వారస్యమును నిర్ణయిస్తే అంత సమీచీన మవుతుంది. అట్టివారు సమితిగా ఏర్పడి పద్య పదసముచ్చయము సంకలనము చేయడము ప్రశస్తము.

౪

సంకలనవిధానము చాలా విధములు. కేవల వస్తుస్వరూపమును బట్టి తత్సంబంధ మైనరచనలే ఒక ఘట్టములో వేయవచ్చును. దీనిలో పరిస్ఫుటవ్యక్తి ద్యోతక మవుతుంది. కాని ఒక్కొక్కప్పుడు విసుగు కలగడానికి వీ లున్నది.

ఇక కాలక్రమానుసారముగా రచనలను సమీకరించడము సామాన్యపద్ధతి. ఇందులోనూ కొన్ని చిక్కు లున్నవి. కవి రచించినరోజు ముఖ్యమా, ప్రకటించిన వాసరము ముఖ్యమా? కొందరి మతములో రచనే ప్రధానము. కాని ప్రకటన ప్రధా

నము కాదు. కాబట్టి ఏదో ఒకదానినే ఆధారముగా స్వీకరించవలెను. పరిశోధనకు బహిరంగమైనదే పరులకు తెలుస్తుంది. అదే ముఖ్యమని వాదన్నారు. ఒకానొక ఆంగ్లేయ పద్యసముచ్ఛయకర్త చిత్రమైన సిద్ధాంతము చేసినాడు. కవి జీవితములో చాలాసంవత్సరములు చిన్నతనము, వార్ధకము కింద వృథాగా గడచిపోతవి. కాబట్టి మధ్యవయస్సు ప్రధానముగా పరిగణించవలెను. ఈ వాదమూ సమంజసము కాదు.

అకారాదిక్రమముగా కొందరు కవినామములు పట్టిక సిద్ధము చేస్తారు. అది అనుక్రమణికగా మాత్రము ఉపయోగిస్తుంది.

సామాన్యముగా కవి జన్మించిన సంవత్సరమే గణనలోకి వస్తుంది. అనేక సంకలనకర్తలు అవలంబించిన పద్ధతినే నేనూ అవలంబించినాను. దీనివల్ల ఆధిక్యతలూ, తారతమ్యములూ, శ్రేణీవిభాగము, మొదలయిన చిక్కులు ఉండవు. ఈ "మహోదయము" నా ఒకని అభిరుచినీ, సమ్మతినీ మాత్రమే సూచించదు.

౫

ఆధునిక కవిత్వము ఎప్పుడు ప్రారంభించినదని కొందరు ప్రశ్నే అడగడమూ సమాధానములు చెప్పడమూ జరిగింది. కవిత్వ ప్రాదుర్భావమూ, సర్వాంగీణస్ఫూర్తి శ్రీ రాయప్రోలు సుబ్బారాయ కవీంద్రుని వల్లనే అని సరస జనసమ్మతము. ఆయన రచనలు చేయకపోతే ఆధునిక కావ్యగమనము ఏమైపోయేదో!

కవుల చరిత్ర, ఆధునిక కవిత్వ స్వరూప స్వభావములూ, స్థలాభావముచేత ఇక్కడ నేను వివరించడానికి వీలు లేదు. శ్రీ కురుగంటి సీతారామ భట్టాచార్యులవారి 'నవ్యాంధ్ర సాహిత్య వీథులు' విశేషరూపముగా వివరించింది. శ్రీ పిల్లలమర్రి హనుమంతరాయని 'సాహిత్యసమాలోచనము' వల్ల సాహిత్యోద్యానములో వివిధ శాఖల విభాగమూ, తత్త్వమూ గోచర మవుతవి. ఉదాత్త కవిత్వ తత్త్వము సిద్ధాంతరూపముగా శ్రీ రాయప్రోలు సుబ్బారావు భట్టాచార్యులవారి 'రమ్యాలోకము' 'మాధురీ దర్శనము' మనోహరముగా చిత్రించినవి. శ్రీ నోరి నరసింహ శాస్త్రి ప్రభృతుల వ్యాసములవల్ల కవిత్వములో వివిధ గతులు విశద మవుతవి.

ఇతి శివమ్ !

శివ శంకర శాస్త్రి

సాహితీ సమితి

జూన్ ౧౯౪౮



శ్రీ వేంకట పార్వతీశ్వరులు

ఉత్కంఠ

వేణుగానరవంబు వినవచ్చె నేమొ
యమునలో నప్పుడే యమృత ముప్పొంగె;
ప్రియసఖీ, చెప్పవే వ్రేపల్లెనుండి
బయలుదేరె నటమ్మ, బాలకృష్ణుండు?

శిఖిపింఛకాంతులు చెలరేగ నేమొ
తరుపత్రములలోన తళతళల్ పుట్టె;
ప్రేయసీ, యప్పుడే బృందావనమున
కొలువుదీర్చె నటమ్మ, గోపాలమూర్తి?

గిరిమల్లికలతావి గిరికొన్న దేమొ
యాభీరమండలం బవశమై పోయె;
కల్యాణి, చూడవే కన్నులు గప్పి
మోసగించునొ రేమొ మోహనమూర్తి!

శరత్కుమారి

వెన్నెలచీర గట్టి నెరవిచ్చిన కెల్లుతురాయి పెట్టి మే
లెన్నిన సన్నజాజిపువు పెత్తుల గ్రొమ్ముడి చుట్టి, రేటివాల్
తిన్నెల నెచ్చెలుల్ వెదకి తీయగ వెన్నెలవత్తు లాడుచున్
పున్నమరేయి దోచు విరిబోణి విహంగిని యెట్టు లయ్యెనో!

కోలకుల విచ్చుచెంగలువకోవల వెన్నెలతేట నించి, చు
క్కల నిడి రంగరించి తమకంబున చెత్తి, చకోరశాబకం

బాల నొడి జేర్చి యుగ్గు లిడి పువ్వులతొట్టెల నుంచి యూంచతొ
య్యాలలను నూప బంపుజనరాలికి నేలొకొ పక్షపాతముల్.

*   .   *

ఘనతరు లెల్ల రిచ్చవడి కన్గొన కంచెల నున్న కేతకీ
వనములసౌమనస్యమును వర్థిల జేయుచునుండి బీట లె
త్తినవడగట్ల బంగరుపుతీగల గూర్చి, ఘనుల్ భ్రమింప, బ
ల్మి నిటు మెరుంగుతీగ లెడలించుట యొప్పునె మోహనాంగికిః |

తేటవన్నియమోము తెరవంకకన్నుల
గలనిస్వనములతో బలుకరించి,
పలుకవారిన పాలపండ్లగుత్తులు గూర్చి
చిలుకబోదలకు విందుల నమర్చి,
వనదేవి గొల్లలాడిన గండుదేంట్లను
చెందమ్మిలోగిండ్ల చెరలు పెట్టి,
చెదరి తారాడుచు చెట్లనీడల జేరు
చీకటికంటిలో జిచ్చుపెట్టి,
ప్రకృతి లాలించి పాలించుబాల వయ్యు
జగతి రక్షించి శిక్షించు శక్తి గాంచి
విశ్వవిస్మయలీల నివ్వాలది యెట్లు
పరమపురుషప్రభావంబు బడసినదిరొ?

అర్థప్రధాన మోహనసస్యలక్ష్మికి
గోల దలంపని తలకోత పెట్టి,
కామానురూపవిభ్రమరాజ్యలక్ష్మికి
నందగూర్పని కలగుండు పెట్టి,
అఖిలైహికార్థ భవ్యత్వమాలక్ష్మికి
ఖా పెరుంగని గుండెబీట పెట్టి,

వేంకట పార్వతీశ్వరులు

పరమార్థవిభవ శోభనవిశ్వలక్ష్మికి
దగలు నూపని వెల్లమొగము వెట్టి,
ఇట్టె వచ్చి వర్షాలక్ష్మి కెసరు వెట్టి
విజయలక్ష్మిప్రసంగంబు వీథి బెట్టి
రచ్చ కెక్కించినట్టి శరత్కుమారి
శారదేందిర యని యెట్లు పేరు గనెనో!

క లు వ క న్నె

కిలకిలనూ నవ్వి నన్నాలకింప జేసి
సొంపు పెంపున నను దమకింప జేసి
కేలి గిలిగింత నను బులకింప జేసి
చక్కబోయెద విది యేమి చందమామ!

మోము నెత్తితి నీముద్దుమోము జూడ
కనుల దెరచితి నీచక్కదనము జూడ
మనసు విచ్చితి నీచల్లదనము నీడ
క్షణము నిల్చిన దప్పేమి చందమామ!

నావలపుజూపు తనకంట నాటెనేమొ
చుక్క నీకంటనే నన్ను జూచి నవ్వె;
చెంతచెలి మెచ్చి నన్నిట్లు చిన్నబుచ్చి
చనుటయే నీకు న్యాయమా చందమామ!

కమ్మదేనె సోక గలదు మైక మటంచు
వలపుగాలి మరులు గొలుపు ననుచు
కలువకన్నె బ్రతుకు గారడిగా జేసి
చనుట తగునె నీకు చందమామ!

మంతనంబు లయ్యె మాటలు లేకుండ
మోహముద్ర లయ్యె ముట్టకుండ
కలల గాంచుటయ్యె కనుమోడ్పు లేకుండ:
నింద లేల నాకు చందమామ!

ఏకాంతసేవ

సర్వలోకేశ, యీసాలభంజికను
నీకేళిగృహమందు నిలువగా నిమ్ము.
భువనసంత్రాణ, యీపుష్పవల్లికను
నీపూలతోటలో నిలువగా నిమ్ము.
భక్తమందార, యీబాలశారికను
నీపంజరంబులో నిలువగా నిమ్ము.
కల్యాణధామ, యీకనకపీఠికను
నీపాదములపొంత నిలువగా నిమ్ము.

అణువులు మొదలు బ్రహ్మాండంబు దాక
సర్వజీవుల కీవు సముడవు కాన
నీదర్శనము చేయ నే గోరికొంటి
నీపూజ చేయంగ నే గోరికొంటి
నీమాట లాలింప నే గోరికొంటి
నీసేవ చేయంగ నే గోరికొంటి
దయతోడ దిలకించి దాస్యంబొసంగి
న న్నేలుకొను మయ్య, నాజీవితేశ!

వేంకట పార్వతీశ్వరులు

భావసంకీర్తనము

ఇది పదాడంబరమే లేని సుగమన, ఇది సుబుద్ధి
గ్రహించి యేలికొనుము;
ఇది యలంకారవిస్తృతి గోరని
శుభాంగి; ఇది స్వభావ
గ్రహించి యేలికొనుము;
ఇది చిత్రవృత్తంబు లెరుగనిసౌశీల్య; ఇది సుజాతి
గ్రహించి యేలికొనుము;
ఇది భావశైథిల్య మొదవనినిర్మల, ఇది సుభద్ర
గ్రహించి యేలికొనుము;
ఇది పవిత్ర, యయోనిజ,
ఇది యనంతభక్తిభావసంకీర్తనాభ్యాస
యోగయాగసంజాత,
ఇది మదీయాత్మజాత,
ఎలమి నర్ధాంగిగ గ్రహించి యేలుము ప్రభూ!

శ్రీ చింతా దీక్షితులు

ఉదయలక్ష్మీ

సొంపుగా తూర్పున సుముహూర్తమందు
పుట్టుచుండె ప్రభాతపూర్ణబింబాస్య
స్వాగత మనుచుండె సర్వలోకమ్ము
కను డదె ప్రాగ్దిశ గనులపండువుగ.

పసపుతో మింటిపై బాగుగా నలికి
కుంకుమతో నమకూర్చిరి ముగ్గు
పూలు రేకులు విప్పి పుష్పాళ్ళతోడ
ఉదయలక్ష్మిని గొల్వ నూహించుచుండె.
గూండ్లలో పక్షులు కువకువ మనుచు
కలరవంబులతోడ గానంబు సేయ
కంఠాల సవరింప గడగుచునుండె
ఉదయలక్ష్మిని గొల్వ నూహించుచుండె.

చన్నీట వాయువు జలకంబు లాడి
పుష్పాడి మెయినిండ బూసికొన్నాడు
ఉదయలక్ష్మిని గొల్వ నొప్పియున్నాడు.

వనలక్ష్మి గొప్పయాహ్వానంబు సేయ
సర్వవిధంబుల సలిపె యత్నములు.
ముత్యాలసేసలు ముదముతో జల్లి
పత్రాగ్రములమీద పదిలంబు చేసె
మంచిమంచిరకాల మంచుబిందువులు
ధరణిపై బరచె రత్నంపు కంబళులు
తోరణాల్ చిగురులతోడుత కట్టె
మింటిపై నొక్కచో మేఘకన్యకలు
చేరి హారతి చేత బట్టుకొని,

చింతా దీక్షితులు

గోదావరీ మాత

గోదావరీమాత గొనియాడ రమ్మా!
రా రమ్మా, రా రమ్మా, రమణు అందరును!
అల్లదె అదె కాంచు డదిగో నాతల్లి
ముంగొంగు బంగారుముల్లె నాతల్లి
పట్టింటి వరలక్ష్మి నాకన్నతల్లి
నాకు నోగిర మిడు నాకన్నతల్లి
నాకు నీరము పట్టు నాకన్నతల్లి
పట్టిన దంతయు బంగారుముద్ద
ముట్టిన దంతయు ముత్యాలమూట
ఆయమపలుకులు అతికోమలములు
ఆయమపలుకులు అమృతతుల్యములు
ఆయమనడకలు అతికోమలాలు
ఆయమ సొగసుల కొలవాలంబు
ఆయమ గుణముల కొటప ట్టమ్మా!
పూలతో పత్రితో పూజింపరమ్మా!
రా రమ్మా, రా రమ్మా, రమణు అందరును!
రంగారుభక్తి నీరాజనం బీయ
రా రమ్మా, రా రమ్మా, రమణు లందరును
మురిపెంపువదముల ముద్దిడరమ్మా!
ప్రణయవర్షం బామె వర్షించు నమ్మా!
మన కిలవే ల్పామె మనపట్టుగొమ్మ
మనకల్పభూజంబు మనకేల్పుటావు
మము గాంచి మము బెంచి మన్నించుమాత

కరములు నొసటిపై ఘటియింపు డమ్మ
మనసుల నామెపై మరలింపు డమ్మ
గోదావరీమాత గొనియాడ రమ్మ
రా రమ్మ, రా రమ్మ, రమణు లందరును!

చంద్రార్పణము

చలువ జిలుకుచు కులుకుచు వెలుగువెనుక
వచ్చుచున్నాడు తూరుపుపర్వతంబు
నెక్కుచున్నాడు వేవేగ మ్రొక్కు రండు
చేతులను జాపి కలువపూచేడెలార!

రజనిసామ్రాజ్య మేలంగ రాజు వచ్చె
స్వచ్ఛతనువిలాసంబులు ప్రబలె దిశల
ప్రసవకామినులార, సౌరభము లూని
రండు వే రండు—ఇందు నీరాజనమ్మ!

లెమ్మ వాసంతికాకాంత, లెమ్మ, రమ్మ.
లేచి రావమ్మ, వారిధివీచికాంబ!
మెలకువను గాంచినావమ్మ, కలువకాంత!
లేవవే మారుతకిశోర లేడిపిల్ల!

శారికా, శుకా, చాలు ముస్తాబుసేత,
గొంతు సవరించుకొంటివే కోకిలాంబ!
జీను వేయించుకొన్నావె జింకపిల్ల!
వెన్నెలవులుంగ, గజ్జెలు వేగ కట్టు.

చింతా దీక్షితులు

చంద్రభగవాను గూరించి సంతసమున
ఆడుదము పాడుదము రండు—అందరమును!
రావోయి, నానాథ, రావోయి చంద్ర!
రావోయి, నాపుణ్యరాశి, నాచంద్ర!
రావోయి, లోకసంరక్షక, చంద్ర!
వచ్చియున్నా మయ్య, భవదీయదివ్య
నామామృతమ్ము పానమ్ము సేయంగ
గానలోలుడ వంచు కంఠంబు లెత్తి
పాడుచున్నా మయ్య, పాలించుమయ్య!
నృత్యంబు సేయుచు; నినుగూర్చి పాడి
హృదయాల నర్పింప నెంచియున్నాము.
భక్తితో మత్తిల్లి పాదాలవద్ద
వాలిపోయెద మయ్య, పాలించ వయ్య!
నీవె మాది క్కయ్య, నీవె నాథుడవు
నీవు లేనిది జన్మ నిష్ఫల మయ్య!
రావోయి, చల్లనిరాజ రావోయి!
ఆలించి పాలించి అందుకో వయ్య,
ఈభక్తు లర్పించు హృదయాలు దేవ!

వే ణు నా ద ము

౧

రంగురంగులతోడ రాణించి మించు
నిగనిగలాడెడి నెమిలిపింఛంబు
కూకటిచేణిపై కుదురుగా నిల్పి
మొలకనవ్వులు ముద్దుమొంగముపై నాడ

కోళ్ళగజ్జెలు ఘల్లు ఘలుఘల్లు మనగ
అతిజగన్మోహనం బైనదేహంబు
తొలుకారుమేఘమ్ముతో తులదూగ
వెలదులు పదునారువేలు మెచ్చంగ
వేణునాదము వేయుచున్న నీవేణు
నాదం బొసంగును నాకు సంపదలు!

౨

చెలువల చెలువంపు చిన్నిమాటలను
ముద్దుబిడ్డలు పల్కు ముద్దుపల్కులను
చిన్నారి పొన్నారి చిలుకపల్కులను
కోకిల తీయనికూజితంబులను
బొట్లుగా రాలెడి పూవుదేనెలను
తల్ల దన్ని పస గాంచు తద్దివ్యవేణు
నాదం బొసంగును నాకు సంపదలు!

౩

తొలుదొల్త దుఃఖాలు మాయమ్ము చేసి
నిండుమానసమును నిర్మలపరచి.
ఆనందబీజాల నంతట నాటి
అంతయు దనలోన ఐక్య మొందంగ
జేయుచు వ్యాపించు చిన్మయవేణు
నాదం బొసంగును నాకు సంపదలు!

౪

భువనలక్ష్మిసౌందర్య వైభవం బెచ్చ
జనము చేష్టలు దక్కి సంతోష మొంద

చింతా దీక్షితులు

ప్రకృతిగాయకు లెల్ల ప్రమదంబు చెంది
తల లూచి భళి యంచు దండమ్ము పెట్ట
మూడులోకాలును మోహించు వేణు
నాదం బొసంగును నాకు సంపదలు!

౨

భక్తులహృదయాల భాసిల్లునట్టి
మునిమనస్సులు మారుమ్రోగెడునట్టి
కష్టాలు గంగలో గలవగలట్టి
సుఖమార్గ మంతలో జూపగలట్టి
దివ్య మహా మోహనదేవుని వేణు
నాదం బొసంగును నాకు సంపదలు!

శ్రీ రాయప్రోలు సుబ్బారావు

తెనుగు తల్లి

శ్రీకాకుళస్వామి సిగపై సువాసించె
తెల్లని ఆంధ్రుల మల్లెపూలు,
ఒడ్డరాజుల జీవగడ్డ గ్రక్కదలంగ
కోరాడె మత్తాంధ్ర కుంజరములు,
చీకటిమన్నెముల్ ఛేదించి నవధాన్య
ముల నెత్తె ఆంధ్రుల పోవుటెడ్లు,
చిలుకసరస్సులో శృంగారసోకల
వడపి ఆంధ్రుల ఇంటిపడుచు జతలు

ఉత్కళాశానితంబమ్ము లొత్తి హత్తె
ఆంధ్రుల యశోదుకూల సితాంచలములు,
తమ్ముడా! మాయుత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

నాగార్జునాది కంఠముల గండూషించె
వలుభాష్యబంధమై తెలుగుశిక్ష,
ప్రాకృతాశ్రమ వాటికాకుల మ్రోల నాటె
తీయమామిడియంట్లు తెనుగుకసిన,
బౌద్ధధర్మరహస్య భావముల్ పరమ తా
త్త్వికదృష్టి విడదీసె తెనుగుప్రతిభ,
కొండలోయలలోన కోమలలావణ్య
మలరార చిత్రించె తెలుగుకుంచె,
గంగతలనుండి కావేరికాళ్ళదాక
వెలిగె దిఙ్మోహనమ్ముగా తెలుగుకీవి,
తమ్ముడా! మాయునిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

పంజాబునుండి కప్రపు మొక్కలను దెచ్చి
పెరటితోటలలోన పెంచినారు,
పచ్చిజవ్వాజి గోవానుండి రప్పించి
దంతపుబ్బాడీల దాచినారు,
కొండవీటి గులాబిగుత్తుల అత్తర్లు
కీలుతిత్తులలో బిగించినారు,
ఆసలైన పారసీకాశ్వాల నలవార్చి
విజయయాత్రల స్వారి వెడలినారు,
పొంగజీవిత కళ్యాణశాఖక్రింద
నిలిచి ఆనందదేవతల్ గొలిచినారు,

రాయప్రోలు సుబ్బారావు

తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?
మోటుపల్లితీరమున లంగరేసి ఓ
డలు సుంకమర్పింప నిలుచునాడు,
రాయలసీమ రాకాయబార్ల వసించి
చిత్రచరిత్రల్ రచించునాడు,
పాకాల చెరువుచెంపల పండుధాన్యముల్
అన్యదేశాధీశు లడుగునాడు,
అద్దంకిగోడలఁ ఆబోతులకు నయి
మారాగతులు కొని త్రోలునాడు,
ఖండఖండాంతరములఁ బ్రకాశమయ్యె
తెలుగుతల్లిలాలాటికా తిలకదీప్తి.
తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

నందనోద్యాన సౌందర్యమ్ము నెగబోయు
గోదావరిముఖాన కోనసీమ,
సుఫలసంపత్సస్యసురభియై మెరయు కృ
ష్ణారసశ్యామ గుంటూరుసీమ,
ధవుని పోరి కదల్చి కవిని నేరిమి గల్చి
మీరినజాణ నెల్లూరిసీమ,
ఆంధ్రదిగ్జయ పతాకాలంకృత మ్మైన
రత్నాలయంగడి రాయసీమ,
నేల నాలుగుచెరగుల నిగ్గు దేఱి
రాణ నూరాయణామై తెలంగాణరేఖ
తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

మేఘము

ఆకాశంబున జీరకాడి సొగసై యాషాఢయోషా నితం
బాకీర్ణాలకజాలకంబు లన పాయల్ పాయలై మేఘముల్;
రాకాచంద్రవిలాసముల్ ముసుగు వారన్ శైల్యమాల్యంబులై
ప్రాకెన్ జీకటిచెట్ల సోయగపుపూరంగుల్ దిశాంతమ్ములన్.

చినుకు చినుకునకు జీలిన చిన్నరేకుల
తోడ పద్మంబు లల్లాడదొడగె;
ధార ధారకు మావు తగిలినచిగురుల
తోడ కొమ్మలు సొంపు లోడ గడగె;
జల్లు జల్లునకు దృష్టులు సల్పు తీయమ్ము
తోడ చాతకము అఱ్రాడ సాగె;
ఉరు మురుమునకు నంకుర మైన మొలకల
తోడ వేణువులు తూగాడనయ్యె;
ఖేదమును మోద మవనికి గీలుకొలిపి
ప్రౌఢ వయి నటియింతు వాషాఢలక్ష్మి,
వల్కలేక ప్రాణ్ములు నావాల్క గూడ
క్రొత్తచక్కిలిగింతల గుస్తరింప.

ఎండినబీళ్ళయందు నుదయించిన పచ్చిక కండ్లపండువై
యుండగ జాడియాలు తల లూపుచు బోయెడి, క్రొత్తనీటిచే
నిండె దటాకగర్భములు, నిష్కుటముల్ కడు శ్యామలంబులై
మెండుకొనెన్ వనిన్, మొగిలు మేపె బ్రభాతములందు గొండలన్.

నీడల్ గట్టగ భూమియందు, జదలన్ బ్రేలాడు కావంబిదీ
చూడాకృష్టకలాపగుచ్ఛములపై నాడ్కల్ కటాక్షించి, దీ

రాయప్రోలు సుబ్బారావు

లా డోలాసుఖలాలనీయరతి సోలిన్ సాగ నృత్యోత్సవ
క్రీడోన్మాదములై మయూరములు సారెన్ పింఛము ల్విప్పుచు
కదళీమూలలనుండి పిక్కటిల లేచి
బొబ్బరిల్లుచు మబ్బులు పోవసాగ,
తొలకరి పయఃపయస్సుపొంగుల విధాన;
గుబ్బెతల విప్రలంభవాగురుల జిక్కి.

పాటలు

౧

ఆనీలనగరిలో అందాలవాడ
అందాలవాడలో అతితెల్లమేడ
ఆమేడదాపున అమృతంపుసరసి
సరసిలో చక్కగా విరిసినపూలు
పూలలో ఉప్పొంగు పాలధారలను
నీవెండిగిన్నెలో నింపి నెమ్మదిగ
మాచిన్నిపాపకు మాపురేపులును
చల్లగా తెచ్చియ్యి చందమామయ్యా!

౨

తెల్లకుచ్చులపాగ అల్లల్ల నసియాడ
చిన్నిగొర్రెల మేపు చిన్నారిగొల్లాడ!
పరుగెత్తి పోయేవు పడిపోయినల్లేమొ
పెరుగన్న బోదూ నీకొండ్లాను, లే దింకా;

నీవేడిపో వెల్ల త్రావేమొ యింతలో?
నిలుచుండి కాసంత పలుకున్నదో మామ!
మునిగిపోలేదు నీముత్యాలభవనంబు,
పారిపోలేదు నీపాడిగొఱ్ఱెలమంద.

3

నిదురబో మాతండ్రి నిదుర బోవోయి!
నిదురబోయె జగంబు నిఖిలప్రాణులతో!
సిరిసిరి జాబిల్లి చెరిపేటిపోను
పూసినపువ్వులై మూసెరా తండ్రి!
మల్లెగుత్తులు పారజల్లు చెక్కిళ్ళ
పిల్లరావి చిగుళ్ళు మళ్ళాయె తండ్రి!
పాలు పొంగేటి నీబంగారు కండ్ల
వాలారు నీలాలు రాలెరా తండ్రి!

పాలబాన

అత్యంతసుకుమారి వైనట్లు కనుపింతు
వేలాగు నడిచితో ఈదూరపథ మెల్ల?
ఏలీల గడచితో ఈముండ్లపొద లెల్ల?
ఆకుపల్చునినిగ్గు లసియాడు నీమేన
ఏ భంగి మోసితో ఈపాలభాండంబు?
ఏచాయ మూసితో ఈబాలభాగ్యంబు!
కూర్చుండు మొకింత చేర్చుకట్టె చెమటూర
సొలపు లేకున్న సురపొన్నసుమమట్లు

ప్రాలేవు లేకున్న పసితమల్పాకట్లు.
పులకరాబాటలఁ బొలకపూదోటలా
ఏచాయ పూర్చితో ఈమెత్తనివదాల?
ఏతల్లి నేర్పెనో ఈయింద్రజాలమ్ము?
ఎవరియింటివి ఆలు? ఎవరు పిండిరిపాలు?
చిన్నారితేగలఁ కన్నెతీగల గట్టి
కన్నారికడ కిట్లు మున్నె వచ్చితి వెట్లు?
పాలూరు నీపలుకు బాలెంతపసి చిలుకు
పాలియవచ్చి తీపడరానిపాట్లోర్చి
పాలమ్మువ్రత మంత భాగవతోక్తంబా!

శ్రీ ము ఖ

ఋతువున కొక్కరూపు సవరించి, యహర్నిశలన్ తెరల్ యథో
చితముగ లేచి వ్రాలగ, కుశీలవులై నటియింప ప్రాణిసం
హతి సుఖదుఃఖరంగముల, నాదియు నంతము లేక సాగునీ
స్తుతిమ దదృష్టకాలనయచోదన కంజలి నిత్తు నర్మిలిఁ.

చిన్నితెలిచుక్క లద్దిన వన్నెపాగ
తెగయు సిగల, సుగంధసమృద్ధి నఖిల
దిశలు తలదిమ్మ వోవ సేతెంచె నింబ
వృంతసుమతోరణములతో శ్రీముఖంబు.

నవకము బుక్కిలించెను వనస్పతు లెల్లెడ, బుల్కరించె బ
ల్లవకుల రాగరంజన మెలర్పగ గొమ్మలు, కన్నెతీగ లు
త్సవరతి నవ్వినట్లు వనధాతువులన్ గుసుమించె గుల్కుచున్
కవిసె గిలార్చుచున్ వయసుకావరమే ప్రకృతిన్ సమస్తమున్.

ప్రసవించిన యొలతీవెల
పసిపాపలపొత్తు లారబరచిన పగిదిన్
మిసమిసల చిగురుటాకులు
పసుపారెడునెరువు మెరయ వటవృక్షములన్.

పదినెల లాయె బందె బడి వాకిలి మూసి రసాలవాటికన్
మెదలక యున్నకోయిల సమీరుని చక్కిలిగింతగుంభనల్
కదపగ మేలుకాంచి కలకంఠముతో నవనీతగోస్తనీ
మృదుమధురంబుగా గలవరించు మధూదయపర్యుషస్సులన్.

రమ్యాలోకము

మామిడికొమ్మమీద కలమంత్రపరాయణుడైన కోకిల
స్వామికి మ్రొక్కి ఈ యభినవధ్వనిధారణ కుద్యమించితిన్
కోమలగోస్తనీరుచులకున్ కదళీఫలపాకసిద్ధికిన్
లేములుదీర్చు మా తెనుగులేతముదుళ్ళ వెలార్చువేడుకన్.

పూర్వలక్షణములు దిద్దుబుద్ధి లేదు,
అతినవీనముల్ శాసించునహము కాదు,
నవ్యకావ్యదృష్టిని చూపినాడ నంతె:
కలదు కాదె అనుక్తంబు గ్రథనమందు.

* *

క్రౌంచమిథునానురాగ దారణమువలని
శోకమే శ్లోకమయి, తేమృదూక్తృకాత్మ
ముఖవియత్పథమున గంగబోలె వెడలె
ఆవచస్వి ప్రాచేతసు నాత్మదలతుం

రాయప్రోలు సుబ్బారావు

సకలకల్యాణవసతి యాప్రకృతిలోన
భావభాషాభినయు లైన ప్రజలయందు
హ్లాదరామణీయకములపాదు తెరిగి
కావ్యరతు లైనఘను నెంతు కాళిదాసు!

*   *

కావ్యమును, గీతియును, చిత్రకళయు, నరున
కబ్బిన యుదాత్తదివ్యాంశ లవనిమీద:
పశుదశావరణంబు నావలకు దాట,
తన్మయానంద మంద సాధనలు కావె!
దారులోహశిలాకల్పితంబు లైన
విగ్రహాదుల సౌందర్య విభవమందు,
వివిధలావణ్య, తారుణ్యవిభ్రమములు
హత్తిక అపూర్వ మగు శిల్పవృత్త సిద్ధి.
విన కనగలేని బధిరాంధజనుల కవని
సుస్వర ప్రతిమాదులు శూన్యము అగు.
పఠదభివర్ణనాపూర్ణకృతుల నెలమి
చదువ గల డొక, డాలింప జాలు నొకడు.
పూలకడుపులలో తేనె పోసె నెవడో,
దాని దీయు నేరుపు తుమ్మెదకు లభించె;
భాషలోని మాధుర్యలావణ్యభావ
సౌఖభోగము కవిముఖసాధ్య మయ్యె.
సృష్టియందె ఈశ్వరుని అర్చింత్రు కవులు,
శ్రుతికి మూలం బగును మాతృసుస్వరంబు,
కావ్యగీతులు ప్రియసాధకములు ప్రాణి
కములినానంద మొకడె లక్ష్యంబు యగును

కలవు రసరామణీయకములు కృతులను
మాధురీ సౌరభమ్ములు మధువునబలె;
రసము అంతఃకరణయోగరంజనములు,
రామణీయక మాకర్ష రమ్యరచన.

స్వాదు మృదుపదసహవాస వాక్యరీతి,
గణసమాసంజిత మనోజ్ఞగతుల కలిమి
నందు చెలువమ్ము రామణీయకము కృతుల;
శ్రావ్య మగుచు నాకర్షించు ప్రాణితతిని.

ఖేదమోదప్రసక్తులన్ ఖిన్నకుశల
దశలకు వశంవద మగుచు, తన్మయ మయి
తన్మయ మొనర్చు సహృదయాంతఃకరణ ము
ఖోపభోగ్యమె, రస మన నొప్పు గృతుల.

రసరతం బైనహృది, మకరందపాన
పరవశం బనుమధుకరావస్థ నందు,
తన్మహత్తర కైవల్యధారణాప్తి
కావ్యమందు ఆనందంబుగా స్మరింతు.

శ్రీ కవికొండల వేంకట రావు

ఎందుచే? ఎందుచే?

కొరియాకు నొక చెంగు, సయాము కొక చెంగు
పచ్చని పారాణి బలి, సుమాత్రాలపై
పరిఢవిలంపగ, నాట్య మాడింది తల్లి!

తొల్లి పాట పాడింది!
ఎందుచే? ఎందుచే?
స్వేచ్ఛచే, స్వేచ్ఛచే.
గాలినా దూరకే కాసంత విసరితే
కదలియాడేవి మనతల్లి పెన్నెరులు,
అల టిబెట్ దేశాన కాపైకి నాపైకి!
ఎందుచే? ఎందుచే?
స్వేచ్ఛచే, స్వేచ్ఛచే.
బుద్ధు డొక దుదయించి సుద్దు లాడిన యంత
సిద్ధి వడసినవంట ముజ్జగములే జనము
లెందుచే? ఎందుచే?
స్వేచ్ఛచే, స్వేచ్ఛచే.
చా పెత్తి మనయొద్ద సెలవు నడిగితి మన్న
రూపించి దిఙ్మండలారోహణములోన
అగపించెనట మున్ను ఈ చైత్రశవపు గళలు
ఎందుచే? ఎందుచే?
స్వేచ్ఛచే, స్వేచ్ఛచే.

రంగు — చెంగు

రంగంటే రంగే కాదు, చెంగంటే చెంగే కాదు;
రంగద్ది నట్టిచెంగు రాచుకొన్నాది.
తొంగుండే సందెవిడత తోచకున్నాది రం.
నిద రోదా మంటె దాని యుదుటు చూపులు గుదులు
గుదులుగా నాదుకంట మెదలుతున్నాయి
వదలించుకొందా మంటె వడలకున్నాయి రం.

పదం పాడుకుంటు బుద్ధి పెదరింతా మంటె, అబ్బ!
పదం ఎల్ల దానివల్కె పలుకతుంటాది
కథముందు దానికుల్కె లెదుసుకుంటాయి!
మొన్న వచ్చినవేళ నిన్న వచ్చినదాలా,
నిన్నంటే నిన్నే కాదు, మొన్నంటే మొన్నే కాదు:
పున్నమి పుచ్చపూల వెన్నెల గాయురేల

దాక్కొని వుంటాయి!

దాక్కొని వుంటాయి!— దారంట గడ్డి ని
దుక్కొని వుంటాయి!
తలపగ రానిపూలు,
పిలువగ బోనిపూలు,
నిలుపగ లేనిపూలు,
దాక్కొని వుంటాయి! దారంట గడ్డి ని
దుక్కొని వుంటాయి,
గ్రుక్కెడు వాననీళ్ళకు
పక్కున నవ్వుతాయి;
ఉక్కగ కాసం తుంటే
త్రొక్కట పడతాయి— దాక్కొని వుంటాయి!....
లెక్కకు రావోలత్తే,
చిక్కవు మాలను గ్రుచ్చ
ఇక్కడ నక్కడ బచ్చ
జక్కన పూస్తాయి!
దాక్కొని చూస్తాయి! దారంట గడ్డ ని
దుక్కొని చూస్తాయి!—

ఒక్కడ నడుస్తూ వుంటే,
చుక్కలు పొడుస్తూ వుంటే,
మక్కువ గూర్చే మంటాయి
ఎక్కడో ఎందుకో చెప్పవు
దాక్కొని వుంటాయి దారంట గడ్డి ని
ఉక్కొని వుంటాయి.
మంచుబిందువు పడిన,
ఎంచి బాష్పము విడిన,
అంచుల గాస్తాయి;
వంచక మోస్తాయి
దాక్కొని వుంటాయి దారంట గడ్డి ని
ఉక్కొని వుంటాయి.

రాగోదంతము

౧

ఈప్రపంచమునంతను నెర్రనిజిగి
పూసి పూరించి తనలేతపొద్దుపొడుపు
సొగసు చూపింపవలె నన్ను, సూర్యుడు సుమి;
తనదుబింబంబు సర్వస్వమును జిగిర్చి
తెలియగా వలె; లేకున్న కలియదు జిగి.

సాధుసర్వంసహాచక్ర చైత్రశోభ
రాగ మొలికింప సమకట్టి, రాగ మెత్తు
కవియు నంతేను: అతగాని ప్రవిమలహృది
గల్గ మనురాగభరిత నిగర్వమూర్తి

నిండిపోవలె మునుముందు: నెగడు విడవ
జగము తనయంత వలమూర్తి చక్కనిసెరి.

౨

"ఏటి కోచెలి! నీటిపై నెత్తి కొట్టి
వలయములు గూర్చుదానవు? పట్టిబిందె
మట్టు నలగు! శరత్కాలమాన మిపుడు;
ఏల పాడుసేతువు సంజవేళ జిగిని?
పసిమిబిందె ముట్టెను నీదుపయటచెరగు
విసరి ననసన్నగా జుట్టి వెల్లువ యిది."
"ముదర బెట్టినగోరింట వదలిపోవ
గడగినారము దెలవారగట్ల ఇచట
కాలుసేతులు; పోద్రోయు కల్మష మది
నటన సేసెదు నాదగు కుటిలబింబ
మలలన్నే, పట్టి వడబోయుకలుషమ యది.
తప్పు వీరెండు మాకు నిద్దపుశరత్తు
సాధురాగోపపత్తిని సాగుచున్న."

౩

ఇద్దరునుగూడ నన్ను జయించినారు,
ఒకతె రాణి, రెండవది దాసిక; రహస్య
హర్మ్యతూలికా తల్పమ్మునందు బండి
యర్ధరాత్రి నూనెడు, పొలయలుక రాణి;
ఆమె నిదురించువెనుక, నే నామెకలను
గానుపించెద నంట! తే గలకల మని

తెల్లవారెడువేళ సఖి దెలిసి తాను
ప్రేమికుని కౌగిలించెడు, ప్రియుడు, యంపు
కళను మరపంగలే నంచు గదిసి కదిసి
అల్ల రెండోది పగలు మధ్యాహ్నదీప్తి
ధూళిగప్పెడు తెన్నునే దోసిలొగ్గి
పాదములు ముట్టి మోపెడు ప్రణయభరము;
లేవ నెత్తుడు: మూర్ధంబు మోపి నిట్టి
ముద్దుగొని గారవించుడు 'మోహనుండ!
అర్ధరాత్రికాలాన స్వప్నంబునైన
నిజముపోలిక దలపోతు ని' న్నటంచు
ఇక 'మరవ మరవ' నని దాసికి గరంబు.

శ్రీ మాధవ పెద్ది

సంబోధనము

అవసానంబున హంస చేయురుతితో హంసాభిధుం డైనయా
రవి సాయమ్మున నస్తమించుచుచితో రక్తాశ్రువుల్ రాల్చుచున్
కవిహంసా, అలనాడు దైవతముపై గాఁగ న్నిషాదత్వ మం
త విషాదాంత మొనర్తువే కవనగాంధర్వంబు నంతశ్రుతిన్!

వాకును వాకనుగ జ్వలితవహ్నివిధాన కిరాతుగూర్చి వా
ల్మీకిముఖమ్మునుండి వెడలె న్మను శ్లోకము కాని శోకమే
యాకృతి నొందె నీయెడల నశ్వరతన్ జత బాయుపక్షిగాం
తో కవి, నేడుగూడను శవూకువు పంచు ధ్వనించు మాహృదిన్

అజాసివిలాపముం గడచునట్టిది నీదుపిపాద మొక్కొటే
నిజముగ అప్పుడప్పుడు జనిపదువియోగముకన్న నెప్పుడో

స్వజనము బాసిపోదు మన సంగతియే సహించఁగరాని దీ
ప్రజ కది యెంతమర్భరము పాపము, నీయుఁటువంటి పెద్దలున్.
అవు నా నెచ్చటినిన్నొ యిచ్చటికి త్రోయఁగ న్యాయమా? సర్వ మా
నవసంఘంబును నీదుపక్షమున నుండన్ సిద్ధ మిమ్మాట కేం
కెవరో వేయఁగ సాక్ష్య మీఁపలెనె, నీ కిష్టంబు కౌనట్టులన్
కెవు మంచుం బడి నేలపై యపు డటుల్ గిట్టుటే చాలదే!
ఈవడియున్నని న్నిచటనేనియు నుండఁగనీక యెంతగా
పోపనివాఁడో యింక నెటకో తరలింపఁగ నున్నవా డెవం
డో పొడగానరానియొకధూర్త డతం డటె యీశ్వరుండు పో
దూ, పసిపట్టుచే పరమదుర్ఘట మేటికి సద్విచారణల్.
ఈపువుఁబోఁడి ని న్విడుమ దెన్నటికేని నిరర్థకంపుదై
వోపహతిం గురించి వగ నొందకు, నీప్రియుఁడొదుత న్నినున్
లోపల బెట్టుకో గలదు, లోకు లెఱుంగగలారు వాసనా
రూపత నిన్ను నీమ్మ మిది మోఘిక నాదనువా, జగద్గురూ!



మల్లీ, యిప్పుడె వత్తు మమ్ము తిరుగన్, సుందారమా, ...
జెల్లెం డ్రే మనుకొంచుఁ రమ్ము, ఒ యిందే నిల్చివో? మాలతీ
ఒప్పుం గొంచెము చేసితమ్మ యిటు లీ పూరించఁగా సాగినన్
కాళ్ళే సాగవు గాలి నీవయిన నేగా అమ్మ, పున్నాగమా!
ఎగువన్ చల్లగ పాడునట్టిసెల చేరే ... ఉన్నగా
పొగడా, నీవలు చూడకోసి ... ప్రొన్నప్రా ... ని
కిగ మ మ్మెక్కడ చూడ తీసుకడుగా! ... పేడక
వగనో రాల్లు వోకొక్కడూ వయిన వాడు ... ...!

ముట్టగా రాము లే మమ్ము, మొగలి, నిన్ను
బాకలుంగూడనా రేకురేకునందు
ఒరసికొనిపోద ఒశ లేగదో భుజంగ?
అవు నెవనిపోయి వానికే యవగతంబు.

నవయుచునుండ నొక్కపువు నవ్వుచునుండె మరొక్కపూవు కా
ల వశతజేసి చూడు మబలా, యిచటన్ మరువంపు మొలక్క సం
భవ మయినట్లె వేరొకట 'మన్మథుమొలక్కయు' రాలిపోవు నీ
భువి పరికింప నెంత మది ఘోంగునో అంతకు నంత క్రుంగెడిన్.

పోకలు పూచుచున్నపుడె పోకల తమ్ములపాకుతీవియల్
ప్రాకుచు ప్రాకుచున్నపుడె పైవయి వచ్చి లవంగవాయువుల్
సోకుచు సోకుచున్నపుడె సుందరి, యీలవలీనికుంజమం
దేకత ముండి నేడు సుఖియింతము రేపటిమాట కేమిలే!

పూచుగులాబి యిట్టులనె పూయుచు నుండదు సర్వకాలమున్
నాచెలి, నేడు దాచినధనంబటు వచ్చెను, చూడు మెట్టులన్
లేచెడినో వసంతనవవీథులు నోచిననోము పంటలై
ఊచెడి రాగమూర్ఛనల నుండుద మెందొకయందు నిందులన్.

ఎలదోటంబలె నవ్వుచుం బ్రదుకుమీ, యెల్లప్పు డానందమున్
సెలయేరై ప్రవహింపుమీ, మృతికిపై నీ వేమి యౌదంచు లో
దలతో అయ్యది యిప్పుడే యయితి వన్ తత్త్వంబు గైకొమ్మి యీ
యిల నీ కప్పుడు పోయి నీగలదు సుమ్మీ తూగుటుయ్యేలలై!

పోయిగ పండి రేయిటియధరాంచలమందున యిప్పుడిప్డెక
న్మోయుచునున్న దీలవలి ముద్దులయీలతకూన నేక్రియం
చేయుదు వయ్యగా నిటు లె జీవులకష్టసుఖంబు లెన్నకే
స్వీయవినోదమార్గమున స్వేచ్ఛగ క్రీడ యొనర్చు దైవమున్.

ప్రియజన మేస్థలిక విడిచిపెట్టెనో యీమన కౌస్తుభమ్ము యా
శ్రయ మయి మాచితే యెటు వసంతనవోదయరాగ రంజితం
బయినదొ శయ్య గూర్పుము రయమ్మున కాలము తీరిపోయి భూ
శయనము నొందె యిం కెవరిశయ్యల మౌనమె యెల్లి చెప్పవే!
ఇహమున కొక్కమాఱు ప్రవహించును జీవనధార బుద్బుదమున
గుహ వెలువడ్డ నీరమటు కోమలి! యెన్నిదినాలు పుట్టినన్
ప్రహరికి చెట్టు ద్రొక్కినటు పాయును తద్గహనమ్ము శ్రమ
ల్లిహరహమున్ హరించుకొని యీరుదు పోదు నెడారి గాలికై!
ఏసుఖభోగిమట్టి నుదయించెనో పుట్టినమాత్ర నెట్టు గ
వ్వాసెనో చూడు మెంతసుకుమారిరయె యీలతలీనమారి! వి
రాసుతసొంపు కెంపుటధరమ్మున జన్మము గాంచు నెమ్ము
జేసెనో యీగులాబి దరిసించి మనమ్ము ద్రవించిపోయెడిన్!



కలిగెన్ వింతవెలుంగు జీవిత మదో కాసెగ మనోవీథి వె
న్నెలలన్ నవ్వ్వమనుగను నీతముల; వన్నెల్ వన్నెలన్ చిన్నచి
న్నెల రాచిల్కగ గూడు గట్టుకొని లోనే కాపురం బుండె నీ
కల పోముద్దులసీను, టమ్మ్ర బిడిపించు న్నన్ను పూబాటలన్.
కలకుం బ్రాణము వచ్చినట్టు మది రెక్కల్ దమ్మ్రోన్నట్లు మ
బ్బులతో మంతన ముండియుండె మనదాపుల్ మున్గుచు గప్పి ర
వ్వల పూజల్లులు కొట్టికొట్టి యటనో పోనాని యేమియానవుం
చులలోనో విహరించుచుంటి మదిపించుం గొల్లు బూరించుచున్
ఇం దీన్నెహాల లౌకితరంగమున నేనే నేవు నైయుండి నీ
సౌందర్యంబును విప్పిదన్ నానుభవింపంబుల్లుల లోకాన్
నందింతున్ హృదయమ్ముతోన్ ప్రహదము ముత్యాలబంబు లర్పింతు నా
నందాశ్రుల్ హావభిల్లి తిగ్గొనల సీనాత్మ్యోష చల్లారగన్.

ఒకరూపంబె వహించు మేఘములనై ఓ ముత్యమా! ఓ అమా
యికమా! కొండంత తెగిపోవుదుమ కాదేన్ చంద్రకాంతాలమై
ఒకమాఱు వికసించి వెన్నెలలు లోలో లీనమై పోదమా
ఇక క్రొంగొత్తగ నొక్క రింకొకరమై రయే నీవు జన్మింతమా!
జతగా నిర్వ్యార మొక్క రూపమె వహించన్ నీకు నీవేళ లో
హితమై యుండక పోయిన ట్లయిన పోనీ నీవు పుష్పించుమా
అతి హైసన్ ప్రకృతిశ్రుతిం బ్రాయలీలాగీతికల్ పాడి నీ
ప్రతిపుష్పంబు మరందబిందువుల నాస్వాదింతు భృంగంబనై.
అదియు న్నీకు ననిష్ట మైనయెడ సంధ్యాస్వర్ణవర్ణమ్ముచే
పొదువంగా బడినట్టి చంద్రకళనై పొ మ్మొవు! దివ్యోదక
హ్రదమై పోదును నేను, నా యుదకమధ్యంబందు బింబించి నే
కదలన్ గాలికి నీవునుం గదలి యాగ న్వచ్చు నాలోపలన్.

శబరి

తరుశాలలు మద్దుంబువు
తిరుచాయల నద్దుచుండ నెంతేని మనో
హర మంబ, పాఱుటాకుల
విరచిత మిది పసిడిరేకు విడువలకంబెన్.

మరకతతృణవేదిక లే
ర్పరచితి కూర్చితి ప్రవాళపర్యంకమ్ముల్
చిరపరిచితప్రదేశమె
పరిక్రొత్తం జూతు సారెసారెకి దేమో!

గ్రుచ్చంగా బడునట్టుగా తను కుదుర్కొన్నట్టు లేపువ్వు కా
పుష్పాలా నయి పుట్టివచ్చినటు లేపూదండ కోదండమో

అవ్వా, చిత్తము విస్మితంబుగను నీయనుగుణంబు జూపగా
నెవ్వా రెంతటిపూజ్యులైన నిటుగా నేతేరగా నుండిరో.
అది రామ ట్లుసుదెంగనున్నది యనుష్యాకారతం బూని యు
య్యుదయాగుణ్యా హిరణ్మహస్రఘటయు పస్వత్తేళులయిన నీలతో
యద మాహా, యిపు డెంతలో జెవర నూపవ్వా! యెటులో నిత్యస
త్య దయారాముల లక్ష్మణానుగత సీతారాములో నేసులా!
పరతెంచుత్రోవ చక్రంం
బరువంగా లక్ష్మణుండు పలుకోసుచు
దరియుచునున్నా రదె సీ
చిరకాలతపఃఫలములు సీతారాముల్.
ఓశబరి, వచ్చి రనుగొ ఫ
లాశను అభ్యాగతస్వాయంపష్కృతై
దాశరథులు నీమోడల
యా శరధులు స్వాగతి మేలు స్వాగతి పలికి!
ఎదురు చని తోడుకొని తె
చెదుటికి వారంతవారె చిన నే
మిది కన్ను లర్పగించెదు
ముదియవ్వా! యర్ఘ్యపాద్యములు గొనితేవా!

శ్రీ వీరరాఘవ స్వామి

కవికాంత

తరణికిరణంబు లప్పుడప్పు తప్పు చేయు
కాలమేఘాళి సారెకు గప్పుచుండ

కృష్ణపక్షము లెవుడు కృశింపజేయ
విమలకమనీయకౌముది హిమకరుండు
శారదనిశీథినుల వెదజల్ల కున్నె?

గండశైలంబు లెన్నొ మార్గమున బడిన
ఊరునికుంజంబు లెన్నొ క్రిక్కిరిసి యున్న
తీక్ష్ణకిరణము లెంత బాధించుచున్న
ఝురవతి రయమ్ముతోడ వర్షాగమమున
ఇరుకెలంకులు తెగ ప్రవహింప కున్నె?

అనిల మామోదమును సతం బాహరింప
మార్దవము నాతపము రూపుమాపుచుండ
భృంగములు మకరందము బీల్చుచుండ
కోమలంబుగ విచ్చి పరిమళంబు
కుసుమము వసంతవేళను విసర కున్నె?

ప్రేమతో గన్నతల్లి త న్వీడి చనిన
విరసకంఠారవనదమును బెరుగుచున్న
అరిభయంబున వాకుల నడగియున్న
తరుణ మరుదెంచుచో కలస్వరముతోడ
ప్రమదభరమున కోకిల పాడ కున్నె?

సంతత మడంగి యున్నె నిసర్గగుణము?
ఎంత ప్రతికూలవృత్తిలో నిరికియున్న
ఎంత యుత్సాహజలధార లింకుచున్న
హృదయకుహరాన కవితాంశ దృఢత నుండి
యుండునే యది యుప్పొంగకుండ నెపుడు?

ప్రబోధనము

తీయమామిడిచెట్టుకై తిరిగి తిరిగి
నానిపండ్ల జివుళ్ళ [illegible]
పొట్టలో వేసికొనుటలో బోయెను పనులు,
ఇంక సంగీతగానంబు లెప్పుడు పికము!
తీయపండ్లు రుచించును [illegible] కోయిల
తృప్తి చెందదు మనసెంత తినిన; కాని
దినము తినుటయును రాత్రి నిద్రించుటయును
జరుగుచుండిన గానంబు సలుపు టెప్పుడు?
రాత్రి [illegible]ంతయును [illegible] చుండగాను
తోచుచున్నది [illegible] తోటనున్న దాస
పత్రములమధ్య నీవిధి బస[illegible]ించి
ఇంక నిద్దుర చాలింప వేల పికమ!
నిదుర మేల్కొనుము, వెన్నెలను నేత్రముల గని!
"చంద్రు డున్నాడు, నిద్రించు సమయ మింక
కలదు లే!" యనుచు [illegible] గదల వేమొ,
కలత మెత్తు [illegible] మనస్సు.
అరయ నీవు సుకంఠను వగచు గాక,
హాయి నెప్పుడు వనప్రియ నగుదు గాక!
సహజమధురంపుగానము సలుపకున్న
[illegible] వని నిన్ను జనము లంద్రు!
జనమునకు గాకయున్న నీమనము కైన
సంతసము కల్గ గానము సలుప రాదె?
ఎప్పుడు నీమది పాటలో నిమిడిపోవు
నప్పుడె యొరులకు నానంద మబ్బగలదు.

శ్రీ శివ శంకర శాస్త్రి

సందర్శనము

నినుం గనినయంతనే నిఖిలలోక గంభీరతా
మనోజ్ఞ మహిమాభరయై మదికి దోచు సీమంతినీ!
జనించు వెనువెంటనే చకితలోచనాంతోల్లస
ద్వినమ్రత ఘనమ్ముగా విమలభావసంశ్లిష్టమై!

చిరమ్ముగ మెలంగు నాస్మృతిపథమ్మునన్ సమ్మద
ప్రరోహమధురమ్ముగా భవదమోఘలావణ్యతా
పరీవృత శరీరమున్, పరమ పాండుకౌశేయమున్,
కరేణువరయానమున్, కటకకంకణారావమున్!

ప్రభాతసరసీరుహ ప్రతిభట ప్రభావోల్లసత్
స్వభావరమణీయ మౌ వదనబింబ మిప్రొద్దునన్
శుభాంగి, యుదయింపగా సుదృఢమామకాంతర్వ్యథా
విభావరి రయమ్మునన్ విడలె నేత్రమార్గమ్మునన్!

వకుళమాలిక

ధవళకౌశేయమ్ము ధరియించినది యామె
కౌసుంభరాగాల కంచుకము తొడిగినది
పడుచుండ నొడలిపై పండువెన్నెలరుచుల్
దేవకన్యకవోలె తేజరిలసాగినది.

కర్ణపూరద్యుతుల్ గండయుగ్మము మీద
నాట్య మాడుచునుండ నవ మోహనమ్ముగా
తపనీయహారముల్ స్తనమండలమ్ముపై
కమనీయలాస్యమ్ము కావించుచుండగా

పాటలద్యుతులతో ఫాలదేశమునందు
తిలకబిందువు సముద్దీపించుచుండగా
దుగ్ధాబ్ధిలోనుండి తోతెంచు ఇందిరా
దేవిపోలిక నామె తేజరిల్లగ సాగె.

అతివిశాలం బైన యా జాలకమునందు
ఆసీనయై యామె యారామవాటిపై
నిజవీక్షమ్ములన్ నిగిడించుచుండగా
బంగారుబొమ్మనే పరికింప సాగితిని.

నల్లకల్వలబోలు నయనాలు నాపైకి
తిప్పి యాయమ నన్ను తేరిచూచి యొకింత
చిరునవ్వు మోముపై చిందులాడుచునుండ
లాలింపసాగినది లలితగీతమ్ముతో.

వచ్చునే కాదో నా
వల్లభుం డిచటికే,
వచ్చి ప్రీతిని వేగమే, మాలికా,
గ్రుచ్చి కౌగిట జేర్చునే.

ఎంత చక్కనివాడో
హృదయాధినాథుండు
కాంచ గల్గినయంతనే, మాలికా,
కనులకరవే తీరునే.

చిరునవ్వు మలయు నా
జీవితేశుని మోము
పండువెన్నెల కాయునే, మాలికా,
నిండుపున్నమి బోలునే!

అమృతతుల్యము లైన
యతనివాక్కులు విన్న
ఆనంద ముప్పొంగునే, మాలికా,
అవశత్వమే కల్గునే.

నా నాథు సన్నిధా
నమునందు నిలువంగ
అన్నిచింతలు వీడునే, మాలికా,
ఆనందమే నిండునే.

నాకోసమై యెంతో
నవయుచున్నా డతడు
ఆలసించుట కూడదే, మాలికా,
అంగీకరింపవలెనే.

ప్రాణేశ్వరుని గాఢ
పరిరంభణమ్ములో
విస్మరింపనె తనువునే, మాలికా,
విశ్వాన కలిసిపోనే!

అని లేచి వీక్షించి ఆరామవాటికన్
నా నాథు డేతెంచినాడు పోదము రమ్మ
విభుడు నాకోసమై వేచియున్నా డదే
అనుచు నా పచనిలోని కరిగి సంభ్రమముతో.

ఎంత చక్కనివడక ఇందిరాసుందరిది!
అందోళనమ్ములో నడుగడుగునకు నాపెం-
పాలిండ్లపై నున్నపట్టురైకను-దాకి
తేలిపోవుచునుంటి దేవతామార్గాన!

కరస్పర్శ

తన్మయత్వాన అర్ధరాత్రమ్ము వరకు
నవవినోద కథా పఠనమ్మునందు
అలసి, కారాగృహమ్ములో నరగుమీద
నేత్రములు మూతపడుచుండ నిద్రపోతి.

అట్టి గాఢసుషుప్తికి నంతరాయ
మొదవ నాకస్మికమ్ముగా నులికి పడితి:
అప్రయత్నముగా మదీయాక్షియుగళి
తెరవు పడ, పార్శ్వభూమిని దృష్టి వాలె.
స్వాపమున తద్వితర్దికాంచలమునుండి
కాశ్యపీ పతనోన్ముఖ కాయ మల్లి
నల్లని మనోజ్ఞ శీతల హస్త మంటు
కారణమ్మున మెలకువ కలిగి యుండు-
లేచి కూర్చుండ కానరాలేదు నాకు
చేతనాకార మేదియు, శీతభాను
కరవితాన సముజ్జ్వల కక్ష్యయందు:
తాళబద్ధ మరోమయ ద్వారసీమ.
కాని భ్రంశోన్ముఖం బైనకేని కపుడు-
ఘాతము ఘటిల్ల నీయక కరుణతోడ

నాకు మొలకవ దెచ్చిన యాకరాబ్జ
మంజులాకృతి నిలిచె నామానసమున.
కంకణ విభూషితం బైన కరసరోజ
మంగనా రత్న సంబంధి యగుట తోచె;
అవల యోజనలో తటిజ్జవముతోడ
పత్నికర మని జన్మించె ప్రత్యభిజ్ఞ!
అరిగె నాసాధ్వి స్థూలదేహమ్ము విడిచి
సప్తవర్షములకు మున్ను స్వర్గమునకు:
అవ్యయం బైన యాయమ దివ్య మూర్తి
నన్ను గాపాడుచున్న దీనాడు కూడ!

లోపాముద్ర

ఏమి విపరీత మిది! ఎంతతడ వైనన్
మోము పయి కెత్త రొక మూర్తమును నాథా!
ఈ మెయిని మౌనము వహించి వెసుచింతన్
నామనమునం దిటులు నాటదగు నొక్కో?
స్వామి దయ రాదు! తమసన్నిధిని నే నీ
యామమును బుచ్చితి మహాతురతతోడన్
కామము వహించు నిజకాంత నెడ నేయగా
నేమ మగునే కడు నిష్ఠురము నాథా!
చేయుదును మీచరణసేవ, యొక నాడున్
బాయక భవత్సవిధభాగము మదీయ
ప్రాయమును బుచ్చితిని. భార్య ననురక్తగా
న్యాయ మగునే యిటులు నాథ, నిరసింపన్!

నామమున భార్య నయినాను, గణియింపన్
కామితము దీరి బహుకాలము గతించెన్!
ఏ మనగ వచ్చు కలనేని నిజకాంతా
క్షేమసుఖముల్ తలపు సేయని మహాత్మా!

భంగ మగు నిష్ఠ నిజపత్నిన్మృదుదేహా
లింగనము సేయునెడ! లేశ మయినన్ స్త్రీ
యాంగనల నిండు హృదయంబులను ఛేదిం
పంగ ఘటియిల్ల దట పాపము మహాత్మా!

నేడు విడువం దగదె నిష్ఠురత నాపై
ఆడు దని చిన్న దనియైన కృపతోడన్?
క్రీడ విడనాడి కడు శ్రోత్రి దయి యెంతో
వేడుకొను కాంత గను విచ్చి కనరాదో!

జవ్వనము పూర్ణముగ జారుటకు మున్నే
యివ్విధిని మీరు త్యజియించి యిహసౌఖ్య;
లెవ్వియెయు తపస్సు అని యెల్లపుడు నమ్మిన్
దవ్వులను నిల్పితిరి: ధర్మమె మహాత్మా!

మీర లొనరించు నవి మేము గ్రహియింప
న్నేరతుమె? మీఋషులు నిశ్చల మనస్కుల్,
క్రూర మగు గాక తమ కోరికయె యెట్లో
తీరుచుకొనం గలుగు ధీరులు మునీంద్రా!

ఏలనో భవాదృశుల కీజగముపై ను
ద్వేలము విరక్తియని విశ్రుతతపః మూర్తీ
చాలదు గ్రహించుటకు శక్తి అవ హైనన్
జాలిపు జగమ్మునపయి శ్రోత్రి మునిచంద్రా!

ఒక్క విపరీత గుణ మున్నయది మీలో
నక్కజము గొల్పు! నిఖిలార్యులకు పుత్రుల్
పెక్కు రుదయించు నెడ ప్రీతి యధికం, బా
దిక్కునను లేదు తమ దృష్టి మునిపాళీ!

సంతసము, విప్పితిరి చక్షువులు నాధా!
స్వాంత మెటులో కరగుచాయ కనుపట్టుకా !
వింతగను నిల్పితిరి వీక్షణము పాదా
క్రాంత సతిపైన బహుకాలమున కౌహా!

మోదతే. నిజవిభో ర్వదనాబ్జం
వీక్ష్య మందహసితం కులకాంతా
ప్రాణనాథ పరిరంభణహర్షా
జ్జాయమాన పులకాంచిత దేహా!

విస్మృత స్మృతి

క్లాంతిచే కను మూసినంతనె
కలలు కాంచుచు వివిధఘటనల
దేలియాడితి, చివర కెట్లో
తెలివి వచ్చినది.
కలలు జారగ భార మెడలిన
కన్నురెప్పలు మెల్లమెల్లన
తెరపువడుచుండంగ నుమ దీ
ధితులు దెలరేగెన్.
అక్షణమ్మున ఘ్రాణతర్పణ
మయ్యె వివిధప్రసవపరిమళ

మందమందోర్మికలం నాపై
మలయుచుండంగా—
అర్ధమీలితనయనయుగ్మం
బవుదు పూర్ణోన్మత్త మగుటను
తోచినది శ్రీమూర్తి దివ్య
ద్యుతుల నుపవనిలో.

స్వప్నలోకమునుండి యపుడే
జాగ్రదవనికి నవతరించిన
కారణమ్మున ప్రత్యభిజ్ఞా
కలన లేదాయె.

నాకలోక విరాజమానము
నందనోద్యానాంతరమ్మైన
పుష్పకన్యక యనెడిభావము
పొడమె తొలుదొలంతన్.

నీశుకశ్యామాంశుకచ్ఛవి
నిఖిలపత్రిలతాంతవితతిని
కలియగా వనదేవతాకృతి
కానబడెను ప్రియా!
బాలభానుప్రభాపటలిని
పసిడిమిసమిసలన్ జెలంగెడి
లలితతావకమూర్తి నిష్కుట
లక్ష్మివలె దోచెన్.

చిరునగవు నీరోష్ఠసీమను
చిందులాడుచునుండ నమ్మోడ

పొడమినావు సుమీ గృహేందిర
పాలుపుత్తోడ ప్రియా!
సుప్రభాత మ్మనెడి మంజుల
శుభవ్యాహారమ్ము చేరగ
వీనుదోయి నుపాస్య దేవత
విగ్రహంబై తోచెన్.

ధవళ కాంతులతోడ ముక్తా
స్థగితతాటంకములు యుగ్మ
లలితగండాభోగదర్పణ
లాస్య మొనరింపన్ —
తావకాకర్ణాంత నేత్ర
ద్వంద్వవాహిని శుభ్రగంగా
నీలయమునావీచికాద్యుతి
నిలయమై యుండన్ —
మందహాసోదంచితానన
మండలోపరితలి నకాల
జ్యోత్స్నలోచనరోచనంబై
సొంపులొలుకంగా —
పలుకు వినబడె: "మిత్ర వరించిన
ప్రథమయోషిద్రత్న మెవ?" రని
ఆంగ్లవాక్కృన: నమోవాక
మ్మానసరస్వతికి!

“౪౫”

(పంచ చత్వారింశత్ - జన్మదినోత్సవము నాడు)

జీవిత నగాగ్రభాగమ్ము జేరుకోర్కి —
బయలు వెడలగ సోపానపాళి లేని
చిత్రమార్గము వెంట, వంచితుడ నైతి
తొలుత నాకు రహస్యమ్ము తెలియకుంట!

ఎట్టులో కలరూపు గ్రహించువరకు
గడచె పదుమూడు మజిలీలు! నడచు గతులు
మరచిపోతిని, కాని నా మానసమున
వేదనారూప నీహార మేదొ నిలిచె.

ఈయవాఙ్ముఖ శుభవేళనే మదీయ
కాంతలోచన యుగళికి సరళమార్గ
మద్భుతావహమై తోచె నడుగులోన:
తెలిసినది క్రొత్తమెలుకువు నే తిరిగినట్టు!

నిమ్న దేశాలపై దృష్టి నిలుప, నిపుడు
సకలము సమానశాద్వలస్థలిగ తోచు;
ఊర్ధ్వముఖ మైనయంతనే వ్యోమచషక
మరుణ కమనీయ కాంతి ప్రత్యక్ష మగును!

పై ప్రదేశము కనుగొన్న నిపుడు నాకు
తోచుచున్నది మంజుల ద్యుతులతోడ,
వల్గునాదమ్ములే వినవచ్చుచున్న
పక్షి నవోత్సాహ మేదొ నన్నావరించె!

శ్రీ బసవరాజు అప్పారావు

విరహిణి

దీపకళికలు విన్నవైనై తెల్లబారె
పాన్పుపై నిడ్డపూవులు వాడిపోయె
పిట్ట అన్నియు తమగూళ్ళు వీడిపరచు
స్వామి, నీదాసికడ కింక వచ్చుటేల?
కనులు మూతలు పడి నిద్ర గమ్ముచుండె
బడలికం జేసి అవశత నొందగ తూలు
పరవశత జూచి నాసిగ్గుతెరను జీల్చి
చోరువలె పట్టుపడకుండ పారిపోవు
నప్పుడైనను దయ యుంచి యంతరంగ
మందు నాప్రేమ మన్నించి, మరచి పోక
లేపి, నీముద్దుమోమును జూపి వేగ
నామనోలోలతను బాపు నాథ, దేవ!

ప్రోషిత

ఎవరు సంతోషింప నీయలంకారంబు?
ఎవరు కని మెచ్చుకొన నీసొమ్ము లెల్ల?
ప్రవిమలాత్మక దేవ, ప్రాణేశ, నీవు గాకెవరు....
నిదుర పట్టక లేల నీమనోహరరూప
మెద నిల్పి నాజీవితేశ్వరుడ వీవె యని
పదిలముగ నిన్ను చే బట్టుకొని కౌగిలిడి
మది శాంతి కను విప్పు మాయమె పోతి వింకెవరు...

బాలసూర్యుని కాంతి గేలిసేయగ ఫాలు
ఫాలమున తేజస్సు ప్రభవిల్లుచుండగా
లీల నొప్పెడు మూర్తి దాల్చి నాడగు మనో
లోలత్వముం బాప జాలి గొని గావైరి చెవ...

తగనా?

దాసిగా నుంట కైన తగనా ప్రాణేశ దేవ!
పాదమ్ములు నొచ్చినంత పట్టుట కైనను దగనా?
తలపై నీపాదధూళి దాల్చుట కైనను దగనా?
వదనమ్మును గాంచి భక్తి ప్రణమిల్లుట కైనను దగనా?
నిన్ను జూచి మదిని ప్రేమ నిల్పుట కైనను దగనా?
నానాథుడ వీవె యనుచు నమ్ముట కైనను దగనా?
ఒరు లెవ్వరు చూడకుండ నొక ముద్దు గొన దగనా!
పరవశమున నీప్రేమను పాడుట కైనను దగనా?
దాసిగా నుంట కైన తగనా ప్రాణేశ, దేవ!

దీపావళి

లోకాని కుత్తుత్త దీపావళి
నాకు మాత్రము దివ్య దీపావళి!
వేదాంతనాథుడౌ వేదాద్రి నరసింహ
దేవుడే నాయింట దీపమైనాడు...లోకాని...
వేదవృక్షములాగు వేదాద్రినీడ నా
సంతవృక్షమ్ము శాశ్వతముగా నిలవాలి...లోకాని...

యమునా సాంత్వనము

(ఆంధ్ర రత్న స్మృతి)

ఏలా పాడే నింక యమునా కల్యాణి, నే
లీలా మానవుడు గోపాలుడు లేడాయె! ఏలా.

బంగారుగనులలో చెంగలించే వేళ
పిడుగు బోలినవార్త వినిపించినారయ్యో! ఏలా.

చెడువార్త వినగానె చెవులు గింగురుబోయె
ఎంత చించుకొన్న గొంతు పెగలదాయె! ఏలా.

వెన్నెలకు తోడు మా వేణుగోపాలుడు
కన్నులపండువుగ కనిపించకుండెనె ఏలా.

ఈనాటి యీనేస్తమే జన్మలో తిరిగి
కన్నీళ్ళ కొరకె కృషువు చెసవయ్యెనె ఏలా.

శ్రీ నండూరి సుబ్బారావు

ర వ ల వె లు గు లు

రవల వెలుగులగంగ రమ్మంది నా యెంకి
శివ మెత్తి తానాలు నేసిందిరా!
నీరులలో సుత్యాలపరుల చెల్లాటతో
సిరిసిరీ మువ్వలా సిందాలా గంతులా
రవల...

చికలోన చిక కలిపి మొకము మొకాన కలిపి
వెలుగు దేవతకు చక్కిలిగింత లెట్టింది
రవల...
నీటిలో మునిగింది వెలుగులో తేలింది
మబ్బు సెందురుడల్లె మనిసిలో మనసల్లె
రవల...
కానీ దేవునియెదుట గరువాన నిలిచింది
తల తడుముకొని తానె తబ్బిబ్బులైనాది
రవల...

సంద్రము

ఇంతే నటే సంద్ర మెంతో యనుకొంటి!
మనకు మారీదుకూ మద్దె నుందేనా?
నానీతి నాజాతి నావారి పోనాడ
మరిగి నామనను సాగర మాయె నన్నారు
ఇంతే...
నారాజె నాకాని వేరునూపులు నూడ
కడలివలె నాగుండె కలతబడె నన్నాగు
ఇంతే...
సత్తె మెరిగిన పాప పొత్తిళ్లలో దాగి
కన్నీరు మున్నీరు కరిగిస్తి నన్నారు
ఇంతే...

అంచుదరి లేదంటె అమృత ముంటాదంటె
దేముడం టుంటాదో ఏమొ యనుకొన్నారు
ఇంతే...

రాగతనం

కొమ్మలో కోకిలా కో యంటదే
రాగతనమో యేమొ బాగు వూ నెరుగదే!
ఎంకి దూరా నుండె ఏటిదరి నే నుంటి
సావాస మింకెవరో సంద డెపరో నంటి
కొమ్మలో...
పూ లెరుగు నాకోత నీ వెరుగు నామోత
మనుగడల కెవరితో మనసు కలిపే దంటి
కొమ్మలో...
ఏటికడుపున దాగి తోట నిదరోయింది
ఆలనా నాసొదకు, పాలనా యనుకొంటి
కొమ్మలో...
తరిమి తరి మేకాను తిరిగి కో కో యంది
ఆడించె ఆటగా పాడించె పాటగా
కొమ్మలో...

వుత్త మాటలు

వుత్తమాటలు నీవి పా మ్మందిరా, యెంకి
కొత్తపాటలులు పాడు కొ మ్మందిరా!

పూ రెల్తు నని [illegible]
సకినాలపా టొచ్చి [illegible]
వృత్తమాటలు...
యీరోజు నీరాజు పూ రెట్లిపా [illegible]
యేరావులో రూపు మారి పోయిం దంటి
వృత్తమాటలు...
మొదల మీరి యేటి మునగాని [illegible]
మెరువల్లె సాపెత్తి [illegible]
వృత్తమాటలు...
కొద్దిలో వోరవాల [illegible]
యీనిజము తేలేదె యీనాడు [illegible]
వృత్తమాటలు...

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

విపర్యాసము

పూపుంజిమ్ములు తేనెవాకలు గనం బ్రౌఢిమ్ము లానందహే
ళావేశమ్ములు నీవు పెట్టినవి పేరన్నా, భవద్గాన వీ
ణా వైశద్యము సన్నగించి, గళితానందాశ్రు రేఖావ్యథా
భావమ్ముల్ వెలిబుచ్చ నేమిటికి నీపాటల్ వసంతషట్పదా!
తలిరు మెత్తని చిరుందల తలత్తలలాడు
మావి క్రొంబూత మెత్తావి వలన
మధుమాసవేళా క్రమప్రాప్త యౌవన
మల్లెతీవియ తావి వెల్లువలన

చిరతకాలువల వాపించు గున్నకొదల్ గు
మాళించు గేదంగి జాలువలన
నవ వసంతోత్సవాంభశ్ఛటా పుష్పిత
మందారవాసనా మధువు వలన
ప్రకటితంబులు నీదు కోరికలు మున్న
మరచి పోలేదు నీ గానమాధురీ వి
శేషపాండితి భ్రమర, మా చేత మింక
బాష్పము స్రవించునూ మధువ్రత కుమార!

స్ఫుటమధుగంధలుబ్ధములు నూ మును నీచరణంబు లిట్టి ప
ర్యటనము శోకగీతి కనుయాయి పురా సఖితం బరాప్ప శిం
చుటు గని కగ్నెలంకుల కిశోరమధువ్రత, బాష్పవాశకణ
స్ఫుట నటనావిశేషములు నూపెదు, కారణ మేమి తెల్పుమా!

నిగనిగలాడు రెక్కలు కనీనికల స్మరపించు ముప్పు క్రొం
బాగవలె ధూళి గ్రమ్మె తొలి ముగ్ధ శిఖండి శిఖండ కాంతికిన్
వెగ టయిపోయె నీచరణ విద్ధము లైన లతావితానముల్,
మొగములు చిన్నవుచ్చుకొనె మోహనముగ్ధకుమార షట్పదా!

నెలవంక విదియ చందురుని లేవగరు వె
చ్చని వెన్నెల కలంగె సన్నజాజి
జలదరించినది వేసవిపూవుల దుమార
మొలసి రేకొత్తు క్రొంగ్రొత్త మల్లె
తెలిరేకు లెల్ల రొత్తిలి సన్నగాలి రయ్యే
చిన కొలందిగ జెమర్చినది తమ్మి
తల చూసి విరియు చెంతల రేకులోనికి
ముడుచుకొన్నయది ముద్దుగులాబి

తగుల మెరుగని చిన్నిసంపెగయు వాడి
వర్తినడి పుష్పసామ్రాజ్య పట్టభద్ర!
హారిహారి యి దేమి నీ విటు లైనయెడల
పూలసామ్రాజ్యమునకు ప్రభుం డెవండు!

కోలంబేశ్వర, నీది నిర్ఝరవయోరూపంబు, శృంగార ల-
క్ష్మీ లీలారస పట్టభద్ర డవునంట మేలే యిటుల్ వంతచే
వ్రాలంగా గత మేమి? లో మరచితో స్వాతంత్ర్యకల్యాణగా
నాలోలామృతగీతి కౌక్షర సమామ్నాయంబు ప్రాయంబునన్!

గిరి కుమారుని
ప్రేమ గీతాలు

కడు పవిత్రమ యైన యీ కార్తికంపు
నవదిశాంతపు వేళ కైతవపుళింద
పూజలకు పూలబుట్ట చేబూని పోరు
దివిగో! యిది కూడ కలుపుకో వే లతాంగి!

కనుల కాటుక తీర్చితి విని మృగాక్షి!
జారుముడి వేసితివిని వచ్చు నగు పట్టు
కోక తాల్చితి రుద్రాభిషేకమునకు
పోయెదవ యేమి చెప్పుమో పూవుబోణి!

నేడు సోమవారము చంద్రనిటలభాగ!
ఇదిగో మాయమ్మ మడిబట్ట నెండవేయు,
నేను వచ్చెద గుడిలోకి నిలువు మింత
అర్ధనారీశ్వరునకుయు యప్పు లోనగ.

గడుసు దానవె నవ్వెదుగాని చెప్పు
వొక్కమాటకు నీవు ప్రత్యుత్తరమ్ము
బళిర! సత్యనారాయణ వ్రతము నాడు
పిల్ల, నవ్వేటి కది చెప్పు పీటలపయి?
ఏదో కల వచ్చె నని చెప్పి యింతవరకు
ఎంత ప్రార్థించినను చెప్ప వెంతదాన!
వింతకోపమ్ము వచ్చెనయేని నాకు
తళుకు చిరునవ్వు సందుల దాగుకొందు.
తెలివి యన నిట్టు లుండగా వలయు, చెప్పు
వద్దులే కలమాట ఎవ్వఁడిక నడుగు
తెలిది నవ్వులు చిగియించి వేసికొనుచు
వేసికొనుచున్న జడ యేల విప్పె దిట్లు?

అనార్కలి లో

వసంతుడు

ఇది యుషస్సతిపాదము నదిమి కొన్న పరాగ
మిది సంజ తెగటాబోదుగు శోభారాశి
యిది తూపకన్నెలో పొదలు తేనెలవాక
యిది రసాంభోరాశి పదును గొన్నకణంబు.

పుష్ప కన్యకలు

ఇతడు మావిచిగుళ్ళ నెగచి వేసినజోదు
ఇతడె యందపు కోన లెల్ల ముచ్చిలు కొత్త
సెలయేళ్ళ యిసుక తిన్నెల నేలురా జితడె
ఇతడె ప్రాతఃకాల సతి మేన సిరికోచి

మాధవి

వేరి రాలే ప్రదక్షిణముగా స్వామికి
మీరు కేళ్ళు ల్యాని మేలికన్నియలార!
ఎన్నాళులకు వచ్చె నీ దయావసరాని
కన్నుల కత్తులై కాగిపోతి గదమ్మ!

మాగధి

పూవసంతాలమ్మ! పూవసంతాలు!
మావనాంతములందు మధువసంతాలు!
తల్లి క్రొంబొదుగువద్దకు బోవు పసిలేడి
మెల్లగా చెందు స్వామికి నాదుకొనుటకు.

శేఫాలిక

కస్తూరి కొనిరందు కైవసం బయినాడు
కిస్తు పూయుదమ యీ చిత్తేశు డీనాడు.

అందరు

చిలుపవానలకు పరువులు పెట్టిన పెళల యిసుకపొరలో
పొంగలితావి వస బుగులు కొన్న పుష్పాముల మేలి తెరలో
కలసి యాడుదము పాటలు పాడుదు మలగిపోవుదము వనిలో
జిలుగుపూ తెసగువచ్చని బయలుల గలసిపోద మామనిలో.

పుష్పకన్యకలు

బాల మృణాళీ లీలకరా, మ
త్తాలి మనోహర నీలకచా, స
హ్లాదవనీ పుల కీకృత దేహా!

[స్ప్రస్యము]

కవి

శ్రీఖండాంబు గంధ సంకలితమ్మై శేఫాలికామాలతీ
రేఖామంజుల వాసనాభిహతి సార్ద్రన్ ప్రాతరాసీత శో
భా ఖద్యోత విలాసరాగ లలిత స్తంభప్రభల్ చూత స
చ్ఛాఖా పల్లవరాజి కెంతయును పరిష్వంగంబులై పొల్చెడిన్.
ఈమలయానిలంబులను వహించిన శైత్యము లెంత ధూర్తముల్
శేమలతాప మెల్ల బదిలించుకొనెన్ దమ గ్రోవ మాన మం
దా మలయాచలశైఖరుల కబ్బిన పొందవిలాసినీ మనః
కోమల తాపదంబు లుడుకున్ నడివేసగి పల్లవంబులై.
ఊరక నాహృదంతరము నూచెను గోరిక లేక రక్తపున్
నీరజ వస్త్రకాంతులకు నెయ్యములై తగు ఫాల్గుణాంత వే
శారుచిరంబులై యుదయలాలిత నవ్యవనీ వసంత శో
భా రమణీయ మైన నవపల్లవ రక్తిమ మెంత కమ్రమో!

ఆసుర లక్ష్మీ సాంత్వనము

నా చేతన్ త్రిజగమ్ములు న్నిలుచు. నానా జంగమ స్థావర
ప్రాచుర్యంబున కేన మూలము, జగత్ప్రారంభ సంరంభ వి
ద్యాచార్యుండను నేన, సర్వజగదాహ్లాదంబు నాహాస, మే
లా చిన్నందన మెందు త్రైభువన లీలా చేతనీలాలకా!
మల్లోకంబులు చంద్రహాసశిఖరంబుం దాకి నొక్కుల్ వడెన్
చెల్లెంబో దశకంఠ పౌరుషము దిక్సీమంతినీభోగ్యమై!
కల్లల్ పల్కెడు మొక్కవోవనిది నాఖడ్గంబు, ధూర్త ద్విష
ద్వల్లీ దుర్గమ మార్గ భీకర లవిత్రప్రాయమై, చిత్తరీ!

కమలేశా దానవలోక శాత్రవవధూగండంబు లుత్ఫుల్లముల్
నముచిద్వేషి మహోత్సంయుక్తగ మదాజ్ఞాబద్ధమై నాల్గు సం
ద్రములం గూడి ఘనీభవించి ద్రుతసంగ్రామ దధధ్వాన సం
భ్రమ దావాగ్ని శిఖా కుసుమహార సంబాధంబు గావించెడిన్.

బాలే! దీపరకోరకచ్ఛవిక నింపా, మాకరందంపుగా
వేలోత్పాత చరిత్రధుర్వహత కీర్తి ప్రేమమ్ము సాధించుటా!
చాలుం జాలు! నిదేమి టీపరిహాసా? చన్గ సత్లీ ప్రభా
లీలాసుందరగల్లమిట్లగుట దేలే బాలికారత్నమా!

దైతేయకామినీ ధమ్మిల్ల సుమ పరా
గము గాలిచే కసుగందరాదు,
దైత్యశుద్ధాంత కాంతా కపోల పటీర
చర్చ వెన్నెలల చెమర్చరాదు,
దానవానేక ముగ్ధా లోచనాంబుజ
శ్రీలు క్రొందేటు లానించరాదు,
దివిజాంత కావరోధ వధూవిహార భూ
ములు పచ్చనిల్కాడు తొలగరాదు
ఇది త్రిలోకైక వీర లంకేశ పంక్తి
కంధర మహోగ్ర శాసన క్రమము, ప్రకృతి
దీనిపై యధికారిణి, దివిజు లింక
నడుగడుగు వెంట కత్తిపై నడువవలయు!

శశిదూతము నుండి

వెన్నెలపేరి దారముల వెండిహోరంగుపటంబు నల్లి మ
ధ్యస్నేరిగూడు కట్టుకొని యాపెనుజారపు చిక్కులందు నీ
పున్నమదీప్తిచే నిగులవుద్యాల పట్టి పలార్చుచున్న నీ
చున్నవవెన్నెలల్ చలువన్లై మరి నూకు ప్రసన్న మరొప్పెడుం గా

కోనల పైడితీగ చౌరకుం గమి పంటపొలాల మీద వె
న్నెనినయట్టు లాకసము సెల్లలు నేలను మూలమూల లం
డాకి తెచ్చి, కప్రసకోస తాకని పల్లవుచేని పంట చం
దాన వెలుంగు నీవెలుగు దారులు మాకు ప్రసన్న మయ్యెడున్.

కపురపుపల్కులట్లు, కలకండ పొడింబలె, సన్న సన్న గా
లి పొరల సందుసందుల చలించి, వెసన్ మణిముక్క త్రుంచిన
ట్లు పొదలి, మైటికిన్ మెరసి లోపల లోపల చల్లచల్లనై
కృప కళ నీదు రేవెలుగురేకలు మాకు ప్రసన్న మయ్యెడున్.

కలువలసిగ్గులో నొగరుగంధము ప్రాయము నిగ్గు దోచి చ
క్కిలి గిలిగింతలోన కిలికించితముల్ సవరించి లేత చె
క్కిలి పులకింపు లోన తులకింపుల మంపులు తీర్చుకొన్న వె
న్నెలల చెలంగు నీతరపినీటులు మాకు ప్రసన్న మయ్యెడున్.

ఒలసిన పిల్ల తెమ్మెరల కూగిన రేల చివుళ్ళ తోరణం
బులు సవరించి నట్టి పొలుపో, జగదాపుయ మొక్కసారి పో
దులుపగ నోషధీలతలతో చనుదెంచితో యన్న నీదు వె
న్నెలలు, వెలందులున్ చలువనిక్కలు, మాకు ప్రసన్న మయ్యెడున్

కరకరి క్రొత్త త్రవ్వి కరకట్టగ బోసిన సింగిలోని చం
దిరు డను తూమునన్ మెరుపు తీగల చెర్వుననుండి, దంపతి
స్మర దురుచేత కున్ పొలము బోదెల వెంబడి పొంగు లెత్తుచున్
విరిసిన జాలు వెన్నెలల విచ్చులు మాకు ప్రసన్న మయ్యెడున్.

అనువున మంచు చే బులకలై యిరు లన్ కొతిమీర చేను పూ
చిన దన, క్రొత్తపిల్ల తొగ చిన్నది పాలిక సిగ్గు లొల్క జూ
చిన దన, రేజగాజిగులు చిందిన సోయగ మట్టు నిట్టు మో
చిన దన నొప్పు నీవెలుగు చెన్నులు మాకు ప్రసన్న మయ్యెడున్.

నీల పాటలు

(త్రి శూ ల ము నుం డి)

శివజటాజూటిలో చిందు బుడగల గంగ
శిశిరతా మూర్తియై చెమ్మగిల్లినది
తరిమంచు కొండకూతురు మేను తాకగా
చలువ పులకల శివుడు. జలదరించాడు...
చిన్నారి జాబిల్లి చిలుకు తేనెలవాక
శివు నొసలి కనుమంట చెమ్మ యురికినది
వెండిమల రాపీటి నిండువాగుల చలువ
దండి చలువదనాలు గండరించినది...

* *

అమ్మ కను గోనలో చెమ్మగిలి చిరుజాలి
కుమ్మ బసవని మీద కోపగించినది...
అమ్మ తెలి పలువరుస చిమ్మి చందురు వెలుగు
కుమ్మ బసవని మీద కోపగించినది...
అమ్మపయ్యెద చెంగు గుమ్మగా ముడుతలై
క్రుమ్మబసవనిమీద కోపగించినది...
బరువుచే నెగురని పైట జూచిన యమ్మ
గాలి బసవని మీద కాపు పూనినది...

* *

అమ్మరతనపుపైట హాస మొలుకగ జూచి
చిన్ని బసవనచేత చిత్రగించినది.
రతనాల తళతళల మతి సంతసిల్లి తల్లి
మిగుల బసవని చేత మెచ్చుకొన్నాది...

శ్రీ గుర్రం జాషువ

అఖండ గౌతమి

శబ్దశాసనుని సాహిత్యవిద్వత్ప్రభను గా
మించి, యెన్నెన్ని లాలి పాడినావో?
విష్ణువర్ధన మహీ విభుని రాజసమును
దట చాళుక్యు లేరీతి మెలఁగినావో?
రడ్డిరాట్పుత్రుల శౌర్యసాహసములు కేలు
వలతితో సభ్యతను గురిసినావో?
చాళుక్యస్వామి సంగమేశ్వరుని ప్రాప
గలుగపుష్పాలి యెంత చిమ్మినావో?
భద్రగిరి రామపాదుకా స్పర్శనంబు
గనుట కెక్కిన కోటిపొంగారు ప్రాణ
కలిగి పసుపుంచు పండుగలను పెట్ట
గౌతమీగంగ! రజతమైత్రిగల గౌతమస్త్రీ!

త్ర్యంబక గిరిమాన బ్రహ్మంబు గన్నావు
అడవులలోన దోగాడినావు
ఉపనదీ జలముల నోడలు పెంచినావు
కొండలు చీలిస్తు గూసినావు
కలువకన్నుల సోయగమ్ము [illegible]నావు
తేటి కాటుక రేఖ దిద్దినావు
ముత్యాలసరులు రొమ్ముల నిల్పుకొన్నావు
గంభీరహృదయంబు గాంచినావు
వేంగిరాజ్యాన బంచమవేద మైన

భారతగ్రంథమందు బర్వత్రయంబు
చదువుకొన్నావు శబ్దశాసనుని యింట
బలికి వినిపించి మన్నన బడయు మమ్మ!

నలినీగంధము దోగువీచికల స్నానంబాడు సంధ్యానుర
క్తులు క్రీడించెదు నీవిశాలపులినస్తోమంబునన్ బత్రిమున్
గలముం బూని చరించు సాంధ్రికవిలోకగ్రామణిన్ దమ్మిపూ
వుల నెన్నాళ్ళు పూజలు చేసికొని నాపైనో పుణ్యగోదావరీ!

పదిరెండేడులచిన్నదాన వయి, యంభశ్శ్రీఘ్రయానంబుతో
నుదధిం గూడగ బోవునీహొయలు నీరూపయ్యారమున్ తీవియు
గ్గడురంబు జూచి, సమస్తత్రిస్థలికో గోదావరీ దేవి! స
ముద్రమున్ గూర్చెదు పుష్కరంబులను బ్రహ్మాండంబు గొండాడెడిన్.

పుట్టి గతించిపోయెదు నృపుల్ ధరణీవిభవంబు గోరి, నీ
గట్టిన నుగ్రసంగరముఖంబున నెందరు గ్రుంకినారొ! నీ
పొట్టకు పారి యస్థికలు భోజనమయ్యె గదమ్మ! చావులే
నట్టి సుధాశరీరమహిమాన్వితా! వందన మమ్మ! గౌతమీ!

శబ్దశాసనుడు

మాసిపోయిన శిలాశాసనంబులమీద
దరువోజ వోలె ప్రత్యక్షమగుదు
ద్రవిడభూపతుల బాంధవ్యంబు కలిమిన
ధ్వని సన్నగిలి నంగిదాన వగుచు
రాటాలకడ గూనరాగాలు పచరించు
పండుటవ్వలనోట బయలువడుదు

ఇంటింటికడ బిచ్చ మెత్తు జంగముల గు
మ్మెట పాటలో మిట్టిమిట్టి పడుచు
పొలుపు దరిగిన నిన్ను సభ్యోద్ధరింప
రాజరాజుల సభ గవ్వరంబుతోడ
నందుకొన్నాడు తాంబూల మాంధ్రవాణి
శబ్దశాసన కవిలోకచక్రవర్తి!

శబ్దసాధుత్వంబు సాధింప భ్రష్టవా
ఙ్మయమహాటవి నెంత నవసినాడొ!
ప్రబల దుర్భర కథాపథకంబు గుదిరింప
దలవాయ నెన్నాళ్ళు తలచినాడొ!
గౌతమీగంగ యంగము నంటి దీవించి
ప్రసుప, నేరేవున మునిగినాడొ!
పసుపు రాచిన తాళపత్రంబు చే బూని
శ్రీకార మేనాడు చెక్కినాడొ!
తెలుగునుడికారమున సమ్మృతీకరించి
భారతామ్నాయమునకు జీవముల నూది
తేజ ముడిగిన స్వీయజాతీయరక్త
నాళములు పుల్కరింప గానంబు జేసె.

వేగిరాజుల సతీవితతికి గరువంపు
నడక నేర్పినది నన్నయ్యరచన
తెనుగుభాషా వదమ్మనకు జారనివన్నె
బట్టించినది కవిబ్రహ్మవలుకు
కంచుఢక్కల నోరు కట్టించి జయకేత
నముల నెత్తినది శ్రీనాథుజిహ్వ
ప్రతి లేని యాపద్గ్రహదవిశంకకు రదా

దారి దీపాల [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

తాజమహల్

ముడిగిన [illegible]
[illegible]
[illegible] ప్రాకార [illegible]
[illegible].

అది కదా జీవదేశాల [illegible]
[illegible]
[illegible]
[illegible]

ఒకో [illegible]
[illegible] దక్షిణం
జాతకాలు, మున్ముందేం [illegible] తోడనాలు బల్లెమై
ప్రకృతి వసించగా [illegible] చరిత్రలన్.

అనవదానిధి సహస్రముల గూర్చి
[illegible]
[illegible]
[illegible].

ఎన్ని యుగములవరకు సహించుకొనెనో!
తెలుగుశిల్పుల చాతురీవిలసనంబు
యమునతటోద్యాన ఖ్యాతి నగరమున
యశము నించిన తాజమహలు కొరకు!

మగనిరొమ్మున సుఖపటి నగవు తెచ్చె
కాయము త్యజించెనే మొగలాయి రాణి!
తెనుగుశిల్పుల పనితనమున నోచి
గుప్పవేయింపవలె ననుకొనియె నేమొ!

వెదగులు పాదుషాలు తలపోసిన చిరపుణ్య కస్తూరంబుగా
విరచిన బాలుగాను సుమనోజ్ఞ శిల్పకళా చాతుర్యం
బెడగుదనంబుతోడ గనుపించుచు నేనాటి తాజమహలు క
ట్టడము కింద జాతివిజయంబు నుద్దీపించు నవ్వు నవ్వుచున్.

అనసూయ

విజయవిలాసుని వినుతింప దలచిన
చక్కన్న కోరమీసాలు దువ్వ
చక్కన్న కవనంబు చక్కని దని పల్క
పినవీరకవి నాల్క వెళ్ళబెట్టె
పినవీరకవి పల్కు తెలుగుకు పగ దెచ్చు
గండపెండారంబు ఘల్లుమనియె
పెద్దన్న కవితకు పెదతాత యని పల్కు
రామభూషణు డంబరంబు నాచె
భట్టుమూర్తి గని బావాస్వర్ణ నూకా
తిట్టి తెనుగన్న కేశలాస్య నూనా

నంద రందఱు మహనీయు లని తలంచి
రొక్కనమస్కార మొనరించి యూరకుంటి.

సన్నయతిక్కనాదికవినాథుల పంచమవేద మంతలో
బిన్నలనవ్వు దోప నగుపించి, "మహాత్ముల విస్మరింతురే ?
పిన్నలు, మంచి" దందు నాడితిన్, దల వాల్చితి నంత "వారిదే
మున్నది మమ్ము జూడు" మనుచుండిరి భోజసభాకవిప్రభుల్.

పదలాలిత్య మెసగ దండి వచియింపం జొచ్చె "సర్థంపుసం
పద కావ్యేందిర కంగపుష్టి గలిగింపంజాలు" నందుఁ, సభా
సదులందుండి వచించె భారవి, స్వహస్తన్యస్తకోదండరీ
మద మేపారగ "భుక్తశేష" మని సంభాషించె బాణాఖ్యుఁడున్.

ఉపమానంబుల నిగ్గు దోప, బహుకావ్యోత్పత్తి గావించి, వా
ర్ధిపరీతాఖిల ధారుణీతలనుత శ్రీ నందుకొన్నట్టి నే
ర్పరిన్ గాంచితి కాళిదాసకవివర్యున్ జెంత నక్కాళికా
చపలాక్షిన్, జపలాసమంచిత వపుఃసౌందర్యలీలావతిన్.

అలకాపట్టణమార్గమధ్యమున మేఘాకారతం బొచ్చి, నీ
పలుకస్మన్మదభంజనంబు నొనరింపన్ సాగె, జగ్నాగుఁడన్
విలసత్కావ్యకళావిశారద ! కృపాభిష్టార్థి" నంచొక్క దం
జలి యొగ్గెన్ జని, కాళిదాసకవి కీషత్కంఠగాద్గద్యతన్.

"పరిపూర్ణప్రతిభావిభాసి యగువిద్వాంసుం డసూయామతిన్
బరికింపం డుపరాయికావ్యములు డిజ్నాగాభిధానా ! హరి
ద్వరదంతప్రతిమానపండితమహేంద్రా ! నీతమోద్వృత్తి సం
స్మరణీయం" బని ప్రొత్తె, భూమిపతి మెచ్చన్ గాళిదాసాఖ్యుఁడున్.

అపలుకు లచటి గర్వో
ద్దీపితు లగుకవులమది గదించె, నసూయా

శాపములు దీర కాళీ
భూపతులు మ్రొగ్గగాన సమరె మునిమునీనగవుల్.

శ్రీ అడివి బాపి రాజు

వరద గోదావరి

ఉప్పొంగి పోయింది గోదావరీ తాను
తెప్పున్న ఎగిసింది గోదావరీ.
కొండల్లు ఉరికింది, కోనల్లు నిండింది,
ఆకాశగంగతో హస్తాలు కలిపింది— ॥ఉప్పొంగి॥
అడవిచెట్లన్నీ జడలలో ముడిచింది
ఊళ్ళు దండల గుచ్చి మెళ్ళోన తాల్చింది— ॥ఉప్పొంగి॥
పడులలో గర్జ్యాన నడలలో నుడులలో
పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తు వచ్చింది ॥ఉప్పొంగి॥
శంఖాలు పూరించి, కిన్నెరలు మీటించి,
శంకరాభరణ రాగాలాపకంఠయై ॥ఉప్పొంగి॥
నరమానవుని పనులు నీర మొగ్గి వణికాయి,
శిర మెత్తి దీవించి కడలికే నడిచింది ॥ఉప్పొంగి॥

సంగమేశ్వరుడు

పలికిస్తి నయ్యా, నీబంగారు వీణా
మీటిస్తివా వెలుగు మేళవించినతంత్రి!
పండువరువపువసన పరమపరిమళమూర్తి
అలితాభ్భరదన శిల్పవసిసాధితరూపి ॥పలికిస్తి॥

ఓంకారకలశమ్ము ఝుంకార[illegible]
సామగీతాపూర్ణ [illegible]
ఉపనిషద్భాగీరథ తానోపేత[illegible] ॥పలికి స్త్రీ॥

గరిసప్తజలపాత గంభీర[illegible]
మానససరోర్మికా మధుర[illegible]
కలయించి కలవించి కదిలించి [illegible]
మీటిస్తూ స్పందిస్తూ పొంగిపొర్లి [illegible] ॥పలికి స్త్రీ॥

మిన్ను మన్ను కలిపి [illegible]!
మెరుపు మెరిసేటప్పుడు, [illegible]!
నీవదనరేఖల్లో [illegible]
అరమూతకనులలో [illegible] ॥పలికి స్త్రీ॥

మధుమాసనభోమణి [illegible]
పువ్వులనా తేనె లాలసా [illegible]
నవ్వు లాడగ [illegible] ॥పలికి స్త్రీ॥

నృత్యాలు సలిపేనా, నృత్యా[illegible]!
లాస్యాన సురలోక [illegible]!
ఆడరా తాండవం [illegible] ॥పలికి స్త్రీ॥

లోకాలలో లయలు, లౌకిక[illegible],
భానుమండలజనిత ప్రజ్వలిత[illegible]లు,
శీతాంశుకదలికలు, శ్రీ[illegible]
[illegible]లో పలికె [illegible] ॥పలికి స్త్రీ॥

ఆకాశరూపాన ఐక్యమయ్యావో
ఆదిశబ్దములోన ఆరతయ్యావో
సంగతేశ్వా! వీణ శబ్దించు మాలో ॥పలికి స్త్రీ॥

లేపాక్షి బసవయ్య

లేపాక్షి బసవయ్యా, లేచి రావయ్యా!
కైలాసశిఖరిలా కదలి రావయ్యా!
హుంకరించిన దెసలు ఊగి పోయేను,
ఖురముతో దువ్వితే కులగిరులె వణికేను ||లేపాక్షి||
ఆకాశగంగకై ఆర్చిత్తి ఘూర్ణేను
పొంగేటి పాల్కడలి గంగడోలాడేను ||లేపాక్షి||
నందిపర్వతజాత నవపినాకిని జుంము
నీస్నానసంస్పర్శ నిలువునా పులకించె ||లేపాక్షి||
వంగోలుభూమిలో పెంగొండశిఖలో
నీవంశ మీనాడు నిలిచింది గర్వాన ||లేపాక్షి||

పట్టిసము
(పుణ్యతీర్థము)

గోదారిమధ్యనే కొండొకటి వెలిసింది
కొండపై జంగమయ కొలువు చేంచేశాడు
గోదారిగంగలో కూడె తీర్థా లన్ని
కొండపై జంగమయ కోటిఅభిషేకాలు.
గోదారివరదలో కోటిపూవులు, పత్రి
కొండపై జంగమయ కెండిపూవులపూజ.
గోదారికెరటాలు కొండతో గుసగుసలు
కొండపై జంగమయ కనుకు బంగరుడోల.

తెర

ధవళ మైనదీ తలపు దాటినది
దానికి మొదలూ చివరా లేనిది
నీకు ఇవతల నాకు అవతలా
తెర ఉన్నాది బాలా, తెర ఉన్నాదే!
తెరమీద రాసిన నీడను చూస్తిని
తెరచాటున నీపాటను వింటిని
తెర చొచ్చిన నీకాంతి జోగితిని
తెర లేమన్నా తెలియలేక నే
కలిగిపోతిని,
తెర ఉన్నాది బాలా, తెర ఉన్నాదే!
కన్నుల కానని రూపం పిలిచీ
కౌగిలి కందని భావం తలచీ
తెర వైపున నా చేతులు చాచీ
అరమూతలు నా తీరని కలతే
తీర్చిన చిరుగని తెరఇవతల, నే
చేరగ రానీ నీ వవతలనే!
తెర ఉన్నాది బాలా, తెర ఉన్నాదే!

లోకం

చంద్రలోకం తూర్పు దెసలో
సూర్యలోకం పశ్చిమంలో
చిన్నలోకం ఒకటి ఉన్నాదే — ఓనా

వెన్నెలా చిన్నారిపడుచా!
ఆలోక మేలే కన్నె రాణివీ నువ్వే నువ్వేనే!

నీడ తెరగని నిండుపున్నమి
వాడిపోనీ పూలతోటలు
వాడవాడల మధుర గానాలే — ఓనా
వెన్నెలా చిన్నారిపడుచా,
నన్ను చేరే వన్నెలాడివి నువ్వు నువ్వేనే!

నింగినీలిమ కళ్ళ కాంతీ
పొంగుసురనది దేహకాంతీ
తొంగలించే అందాలనవ్వుల్లే — ఓనా
వెన్నెలా చిన్నారిపడుచా,
నా ప్రాణమూర్తివి, సొన్నసానివి నువ్వే నువ్వేనే!

కనులలోనే కలల నోదిగీ
గళములోనే తేనె పిలుక్కీ
కాలమే నాకళతో కూర్చేచే — ఓనా
వెన్నెలా చిన్నారిపడుచా,
నాఆత్మమధ్యవు, మిన్ను దేవివి నువ్వే నువ్వేనే!

మరపు

మరచిపోవబోకె బాల మరచిపోవకే!
అరచి అరచి పిలవలేను
తరచి తరచి కోరలేను
మరచిపోవు కాంతులోన తీపిలోన, మరచిపోవకే!

పొలాల పూసే కలువటాల్తో
సొగసులోనిగా నా పాటలు
కలిసి ఆడే కన్నెలతోనె నువ్వులలోను, మరచిపోవకే!

ఒక్కొక్క ఊరే యిసుక ఒడ్డు
ఒక్కొక్క ఊరే నీలి దాపులు
ఒదిగిపోవు దూరాలూ
చెదిరి పోవు మేఘాలూ, మరచిపోవకే!

ఆడుకొన్న నీకలపులు
చిగిరి విల్చి నా హృదయము
ఏది వేసు రేక లన్ని,
విర బూసు పుష్పాదినీ, మరచిపోవకే!

శ్రీ దువ్వూరి రామి రెడ్డి

కవి

వేగుజాముస వికసించు విమలయంపు
రేకు లెదలించు సంజపూరెమ్మలందు
కావ్యమునబోలె బఠియింతు కౌతుకమున
ప్రకృతి సామ్రాజ్యపాలన పద్ధతులను.

చటులకల్లోలరసనల సాగరంబు
పవలు రేయి నాలాపించు పాటలందు
ఆంతర గ్రాహ్య ధర్మంబులై చెలంగు
విశ్వసృష్టి ప్రశ్నోత్తరముల్ వినుచునుందు.

శ్యామలాకాశ ఫలకమునందు తారక
కాంతి వెదజల్లు శారదోత్సవము లోన
విశ్వవైశాల్య బోధక విద్య నేర్తు
శర్వరీగర్భశాంతి యొజ్జ...
గజ్జెతుంపర ముత్యాల ...చు
తరలు సెలయేటిపాటలో దాగియున్న
రాగతత్త్వంబు నామని చాటుచుండు
మాయకోయిలకన నేర్చుకొందు ననుచు.

స్త్రీయచరిత రహస్యంబు వ్రాయబడిన
హృదయపుస్తక పుటముల ... తోడ
పరికృతి ... ప్రభాతరాగ
రంజితంబైన తూర్పుతీరంబు నందు.

ప్రణయాహ్వానము

చెలియా, వెన్నెలబైల మంచుతడి బూచీ పూవ కన్నట్టి పు
వ్వుల నెత్తావులు పోడిమోచి నిశియామార్పు లోన్వువు నుద్యానకో
మల మందానిలపోతముల్ మసల సమ్మానింప వాతాయనం
బుల ఛాయం జని ముద్దుగాగిలి సుఖంబుం గూర్చి సేవించెడిన్.

చదలు పందిట వెన్నెల జాజితీవ
చుక్కలను పూలు పూచి రోసుందరాంగి,
ప్రణయమోహన మైన యీప్రకృతి నెల్ల
సురభిళోచ్ఛ్వాస వీచుల సొగయు సూచు.
పరిసరోద్యానమున చూతవాటియందు
కలరవంబులు సల్పు పికద్వయంబు

నిస్తరంగసర స్సటు నెగడు రాత్రి
గర్భ నిశ్శబ్దతకును భంగంబు గాల్పు.

చంద్రికాముగ్ధ శర్వరీచ్ఛాయలందు
జీవలోకంబు సుషుప్తి జెందుచుండ
కవిమనంబును ప్రకృతియు కలయుచుండ
పోదమా కాంత, సెలయేటి పొదల దరికి!

పులుగులు గూళులం జేరిపోయిన రెక్కల నొత్తి కొంచు గొం
తులను పరస్పరంబు బిగితో బెనవైచెడివేళ, నెవ్వరుం
దెలుపని హృద్రహస్యములు తిన్నగ వీనులవిందు సేయునా
చెలి, సెలయేటి సైకతము చేరుదమా, మనకేలియూతలన్!

జిలిబిలి కమ్మగానముల జేసెడి యాసెలయేటి యొడ్డునన్
పులకల విస్తరిల్లి నును బోడిమి జూపెడునీనుబుగ్గలన్
దోలకెడి సిగ్గుడాలు కడదోపని ముద్దుల గ్రమ్మరించి యి
వ్వల మధురోక్తులం గడిగి వైచెద కోమలి, గమ్మ మెల్లగన్.

ఆగంతుకి

చాలు అజ్ఞామధుర వినయము !
ఏల యవగుంఠనము వైచెదు
పూలదండలు గట్టియున్ పెండ
గీలు కొల్పక కేల జిదిపెదు
శోభినీ, అప్సరః కామినీ!

సందెవేళల బూలరేకులు
క్రింది కురలగ గాంచి కాంచి ము

రండబిందులు కన్నుదమ్ముల
జెంద బొగిలెదు ప్రకృతి చేష్టకు
కామినీ, సుందర గామినీ!

పలుకరించిన బలుక కేమో
పులుకు బులుకున జూచి చూపుల
తెలువరించెదు లలిత హృదయా
విలకఠోర వ్యసనభారను
ఏలనే మౌనం బేలనే!

ఎప్పుడు మౌనవ్రతపుటుద్యా
పనదినంబులు, వచ్చు కోమలి,
యెపుడు విరియునో మూక సందే
శపు నవీన రహస్యభావము!
పోలునే, చింతన చాలునే!

తెలివచ్చెడి కలవిధంబున
గాలియడుగుల సంచరింపక
రోల వచ్చితి నీ వసంత వి
నీల గగన చ్ఛాయ నొంటిగ
బలుకవే, భావము దెలుపవే!

చీకటులు బల మయ్యె, చుక్కల
రాకపోకల నేల తలచెదు?
నా కుటీరము నందు వెన్నెల,,
సోకి తమము నశింప దీపము
పెట్టవే, నామది ముట్టవే.

రజని

నిర్మలనీలఘనంబున చుక్కలు
నిండె సజీవ వికాసముగా
మర్మవిపంచిక నీరవరజనీ
మానిని మీటెను మార్దవమున్.
ప్రాంతకుటీరలతాద్రిప్రభాసము
అస్ఫుట తారాకాంతిగ
వింతగ గరగాడివోయెను ఛాయా
క్రాంతములై కనుపట్టెన్.
నిశ్చలశాంతిని నిఖిల జగతి సుఖ
నిశ్వాసము వెడలించున్.
నిశ్చల నిబిడ గభీరానందము
నిండి పొరలె లోకమునన్.
దైవిక కలకల మూర్ఛితభావము
తారా శిశిరస్పర్శగా
మానస గగనమునందు విహంగము
మాదిరి వెగిరె ప్రబుద్ధంబై.
గోరిపైని ప్రదీపిక యుద్దము
కూర్చుంటిని నే నొంటరిగన్
సారెకు జాగ్రత్స్వప్నమునందు ప్ర
సక్తుడనై మరి మేలొందుచున్.
అహాహా, నాయది విశ్వముతోడ ల
యాన్వితమై నటియించున్
అహాహా విశ్వము సాహిత్యాత్మిక
నానారసమున లయమొందున్.

బిడ్డ: బాటసారి

బిడ్డ

పైబాటలంబోవు నోబాటసారి
విసుగులకును నోట నీ రూరునట్లు
దోరగిల్లి పసిండి తీరు లొల్కించు
పండ్లగుత్తులు వీపుపైన వ్రేలాడ
అలసట సోలుచు నరుగుచెంచెదవు:
నీపయనం బింక రేపు మాపుగను
ముగియుదా యేమి యో ముసలి తాతయ్య?

బాటసారి

నీవలె నొకనాడు నింపార బూచి
పచ్చితావులు చల్లు పన్నీరు పువ్వు
పొల్కినవ్వుచు నేను పుట్టితి; కాని
పుడమి నంతను నాడు పాలుపునెత్తావి
వెదజల్లి కారాకు విధమున నొంటి
నేగుచున్నాడ మాయింటికి నేడు
యుగయుగంబులనాటి సొగసైన పసిడి
పండ్లబరువులు వీపుపై మోచికొనుచు.
పలుగ్రహంబులకును పయనంబు చేసి
భవపిపాస హరించు పండ్లు ఫలాలు
అలమట పడియైన నార్జించుకొందు.
ఎనలేని యైశ్వర్య మెపుడు గడించి
విశ్వసామ్రాజ్యంబు విలుతునో గాని

అంతదనుకను నేను నరికాళు లరగ
దిరుగుచుండెద నోయి మురిపాలబిడ్డ!

బిడ్డ

ఆట్లయిన నింకెవ్వ డలసట కోర్చి
పండ్లగుత్తులు వీపుపై నూగులాడ
నీవలె జరియింతు నేను నీ బాట.

బాటసారి

చరియించుచున్నావు చక్కనికూన!

బిడ్డ

నీవలె నే జెప్ప నిఖిలవిశ్వంబు
విత్తంబు గడియించి విలుతునో చెప్పుమా?

బాటసారి

గడియించుచున్నావు, కడ కొక్కనాడు
నేను బోయిన దారి నీవు రాగలవు!

శ్రీ సురవరం ప్రతాప రెడ్డి

తెలుగు నాడు

కొండవీటను కోట అమరిచి
దండివీరులు తాండవింపగ
చండశౌర్యము నింపియుండిన
తెనుగునా డిది మిత్రమా!
సాయణాద్యుల సాకి పెంచిన,
ధీయుతుం డగు తిమ్మరుసచివుని

కాయకుండగ ప్రబల జేసిన, గ్రర వై
తెనుగునా డిది మిత్రమా!

నవరసమ్ముల నాద మొప్పగ
చెవులు సోకగ కావ్య మల్లిన
కవుల ముగ్గుర గాంచి పెంచిన
తెనుగునా డిది మిత్రమా!,

వేమనార్యు వివేకమహిమను
సోమనాథుని సూక్తిపటిమను
రామకృష్ణుని రమ్యకవితను
కన్న నా డిది మిత్రమా!

ఆయుధంబుల చాయ బెరిగిన
కాయబలమున కడలు గెలిచిన
వేయివిధముల పేరు పొందిన
ఆంధ్రయోధుల బొగడుమా!

తేటమాటలు తేనె లొలుకుచు
పాటవంబున పరువ మొప్పుచు
సాటిబాసల నీటు మీరిన
ఆంధ్రభాషను గొలువుమా!

ప్రణయిని!

నినుఁ జెప్పులున్ మరియు నీచిరునవ్వును దంతకాంతియుక్
నీనయనాగారములున్ కలికీ! నీమృదుటారకపుగుబ్బదోయియున్
నీ నడయాడుకో నరయ నీచికురంబును కొంపుపోవియున్
చానరో! నాటి నాయెడద వంకయు మాండిన చీల్చి చూపుమా!

ఎచ్చటి కేగినన్, ఏయిష్టమేమి యొనర్చిన నీకుతాపమే
యిచ్చ దలంచునుం, కృప యించుక పూన వదేమొ! ఓర్వగా
వచ్చునె యోపనో వ్యథల వారిజలోచన, నీకటాక్షముల్
నచ్చితి నింక తాళగలనా అలినా, జగమూన పాడిదే!

నీ సరసంపుముచ్చటలు నీతరళాయతనేత్రయుగ్మముల్
వీసరవోని మోహమున వేమరు చిత్తములో స్మరించుచున్
వేసర కల్లపల్లలను ప్రేయసి, నింగనగోరు నాకరా!
ఆసలు గొల్పి రోచదగునా! మగువా, నగ హెచ్చుచున్నదే!

వలపులబొమ్మ, నీవు కనుబాటయినంతనె పూవ పొందుదున్
చలమున గొంతసేపు కనుచాటయినన్, కడు తాప మొందుదున్
కలికిరో, నీ వెఱుంగదె కకావికలైనమదీయచిత్తమున్
తెలిసిన నింతకస్తి పడ, తిప్పలు పెట్టక నిన్ను వేడెదన్!

శ్రీ అబ్బూరి రామకృష్ణారావు

విభాతగీతి

మావియిగుళ్ళ మెక్కి సుకుమారతనూశ్రుతి కోననాంతగీ
తావళి నాలపింపగ పికాంగనలన్ పడి మేలుకొల్పి లీ
లావిధి విచ్చు పూబరపులన్ జలియించెదు నాతుషారము
క్తావలయమ్ములం బసపు కాంతుల నీనెపుసోకి రాల్చుచున్.
ఊగెడు పారిజాతముల నుయ్యాల లూగుచు చిన్నికొమ్మలన్
డాగి కుమారగంధముల నాచికొనం బుపురేకు లూడి, తే
దీగల జిక్కువెట్టి ప్రతతీయువతీమణి చీరకొంగులన్
లాగుచు నవ్వుటాలకు వనమ్ముల కేగు ప్రభాతవాతమా!

అడవులపూలపాన్పుపయి హాయిగ నిద్దుర వోయి, చీకటుల్
విడివడు వేళ మేలుకొని విచ్చిన మొగ్గల సువాసనల్
మెడపయి జారుకౌరగులతో [illegible] జారిపోవు సం
-దడి నొకసారి [illegible] సుగీతి శారదమా!
నిలు మొకమాత్ర [illegible] నిన్ను బిల్చిన
పువ్వుల సెలయేటికేళ [illegible]
క్షితులను (క్రొత్తసుళ్ళ [illegible] పుష్పలాడియుక్త
వెలుగుల రేసకీర్తనల నే జపించెదను [illegible]!

కౌముదీ సుప్రసన్న మార్గములలోన
శాంతినిబిడమ్ము లగు విపినాంతరముల
సలిపియున్న సంచారంపుస్మృతు లెల్ల
నడగు చల్లని నీహృదయమ్మునందు.

పూవులు ప్రోగు చేసికొని, మంచులు గుచ్చుకొనంగ బట్టి నా
పోవుచునున్న నాహృదయమున్ సుషిమ వర్మగు, నీసజీవ నా
శావరణప్రసక్తి గయిశార్ద్రముగా నొనరించి ప్రేమపై
నీవనలం గతల్పము, జవీయములై పసవెత్త తాపముల్.

నయనయుగమ్ము మూసికొని నాదు ననుం గొనిపోయి విచ్చుమ
ల్లియల సువాసనావళుల లీనమొనర్పుము; నీతరంగ సం
చయములమీద నెత్తుకొని స్వర్గపువీథుల దిప్పి రమ్ము; జా
లయి ప్రవహించు కౌంతినదులం దవగాహ మొనర్పు మింపుగన్.



నీమహిమార్ణవంబున మునింగి యమన్ముఖచిత్రపాశ ము
క్తా మణిరత్నఖండములు దండలుగా సవరించి తెచ్చి పృ
థ్వీ మహితమ్ము తావపణివీధుల గాన అలంకరింతు నీ
ప్రేమను నెఱుంగ లేనిమణికిత్తము మోహితులై తపింపగన్.
నీకదళంటివ మాపుల ననీస్థలిపై రచియించు పల్వపూ
రేఖలు నేకరించి యిటుకేశ్రిపల యుద్ధ మొనర్పసైనికా
నీకము మీద రాల్తు; అది నీనయనామృతముం చెలంగగా
లోక రణావనిన్ పల్లెయలీవలం మాని సుఖింతు రెల్లరున్.
నీయమృతప్రవాహముల నింపిన తీయదనమ్ముతోడ నే
మో రమ్యకరింపు ప్రౌఢపదవల్ పలికింపుదు నాదునోట కాం
తాంబు ఘనాంబుధిన్ మునిగి పాక్కుడినేరికి నీవిశాల శో
భాయతనమ్ము జేరగ సుపాయము చెప్పెద నెల్లవేళలన్.

అతిథి

ఏశరదేవ్వేళ పులకితాకాశవీధి
నెవరి దీవించునో జనయిత్రి నేను!
మునిమనస్సుల నర్తించు పుణ్యశీల
తోంచిపినవాటికల నుదయించు నేను!
ఆ మెరెలాంచలముల పరిమళమున
భువనములు పదునాల్గును పులకరించె
సప్తపర్ణసుమావళీ సౌందర్యగంధ
బాంధవమ్మున నిఖిలదిగ్వధువులట్లు.

ఈయసంతభూములయందు నెవరి నడిగి
తెలిసికొందును నాస్వప్నదేశమునకు
వెల్గునీడలు దిశ లెల్ల వెల్లివిరియ
నతిథిగా వచ్చి నట్టివృత్తాంత మంత ?

సాయంతనము

రాగవతి యైన సంధ్యాపురంధ్రియాన
దాసనమ్ములచీరెలు దాల్చి వేగ
పడమటి సముద్రతీరాల పడుచుచెలులు
చల్లుచున్నారు కుంకుమాక్షతలు నేడు.
కావిరంగులు వర్ధిల్లి తీవసాగి
యఖిలదిక్కూలములను నిండార విరిసె;
విశ్వరూపసందర్శన విభవము దోప
సంభ్రమించితి నిటు చిత్రసంధ్య గాంచి:
"అహాహా! యేరాణికై యీయజాండ మెల్ల
పారబోసిన దివ్య జపాకుసుమములు!
ఏనిఖిలరసమూర్తి యాహ్వానవార్త
విని, సముద్రుడు మ్రోయించు విజయభేరి ?
అఖిల దిక్శిఖరమ్ములయందు నుండి
చారుతర సుర్యో మందారతోరణమ్ము
విశ్వసంచారశీలము విడిచి నాడు
చిత్తము ప్రశాంతి కెండి స్వాయత్త మయ్యె;
వినిభృత నికుంజమ్ములలోన మ్రోగు
దివ్యమంజీరరవము ప్రతిధ్వనించె

నాహృదయకుంజవీధిః శారదవసంతము
పెంచెను సత్కవితలతికల, యేపుణ్యఫలమొ!
మధుర మైనసంధ్యారాగ మహిమ ప్రాగ్ని
నగను ... కనక ... మ్మ ... వేళ
చల్లగా సాగిపోయె; సంఫుల్లనీల
కాంతులం దోఁగి శర్వరీ కాంత వచ్చె.



చాటుకొనుచుఁ గాళిచాటు నోషధులచెంత
కళకళించు నానాపరిమళములఁ బట్టి
నిన్ను స్మరియించుచును జేయుచునే ప్పుడును
గంధ చెంబాడు సన్నిధానోన్నతాళి,
మంజులాలాపనిధి నింజనిసు
రభళి సేయు నానాస్వరప్రాగమంబు
నీహారమ్యమైనకుంజ ... చేయు
మార్గ మెరిగించు సుస్వరవర్గ మేదొ!
నవ నవోన్మేష మైన నానాత్వమందు
తవిలి నాహృదయంబు స్వాస్థ్యంబు గనదు,
రాగవశత సంధ్యాపంజరమున జిక్కి
మినుకు మినుకు కను నక్షత్రమణిపిధాన
నిఖిలలోకేశ్వరధ్యానమునఁ బడియు
పూర్వపుణ్యాలతాంత మైప్రాయమున్న
నీయఖండతేజోమహానీయమూర్తి
శ్యామలము లగుచాదు చేతోంచలములు.

కావేరి దేవేరి యై వచ్చె నేడు
తరు లతలార, పోదాము రా రమ్మ!
పూవులు పూయించే పూదోటలార!
ఫలము పండించుకొనే ఫలతరులార!

ఆరతు లెత్తవే ఆరామసీమ!
పద్యాలు పాడవే ఉద్యానలక్ష్మి!
మొగలిపూపొడితోడ ముగ్గులు పెట్టి
జాజిమొగ్గలతోడ పూజలు సల్పి
గోరింటపత్తులు తోరణాల్ కట్టి
పాదుగుంతల కడ పాన్పులు పఱచేము
తరు లతలార! పోదాము రా రమ్మ!

పొలిమేర పొలాలు పులకింపంగ
విరబూసి వన్నెలలోన వలపు దీపంగ
దేవత లందరు తేరి చూడంగ
కావేరి కరుణించి కదలి వచ్చెను
తరు లతలార, పోదాము రా రమ్మ!

వచ్చేటి దారిలో వరుసగా నిల్చి
పాలవెల్లువ గట్టి పల్లవ్వు దీర్చి
పిలిచి కావేరిని పలుకరించేము
పాపకర్మములు వెళ్ళ పావనాత్మేము
కావేరి దేవేరి యై వచ్చె నేడు
తరు లతలార, పోదాము రా రమ్మ!

శ్రీ అధికార్ల సూర్యనారాయణ రావు

పూల హారము

సహజమధురంబు లౌ సరస భావనములతో
కాంతిచంద్రికలుగా వెలసిల్లు చానవే
కంఠసీమను వ్రేలవే — హారమా,
కంఠసీమను వ్రేలవే!

దళము దళమున నలంకృత సుభూష స్వర్గాలు తెరచి
పూవు పూవున కేళ్ళ నాటించు మించు గంధముల,
కాంతకౌగిట దేలవే — హారమా,
కాంతకౌగిట దేలవే!

నిను జూచి నీవిమల పరిమళ రేఖల జూచి
మా హృదంపు కాంక్షలు నర్తించుచుండెడి మోము
పువ్వుకన్నుల జూడవే — హారమా,
పువ్వుకన్నుల జూడవే!

వలపుతేలను పొంగు చిటిచిటి స్వప్నములౌ
తలపు లన్నిటికి నా బదులు జల్లుమని తెలుపు
కలపుముద్దుల చెప్పవే — హారమా,
కలపుముద్దుల చెప్పవే!

సందెబంగరునీడ చిందు లాడెడి తరి,
తనువు పులకలు చెంద వనిత మా సనాన స్రగము
పరిమళమ్ముల జల్లవే — హారమా,
పరిమళమ్ముల జల్లవే!

లలితమంజులగాన కలిత రాగములతో
వలచి లాలింపగా చెలియతో యమునాడు
చింత లన్నియు జెప్పవే — హంసమా,
చింత లన్నియు జెప్పవే!

తలపు లెల్ల ప్రియు విడక నలపుబాలుపల్లు నెడక
అనుదినమ్ము నమ్మి ప్రేమను గెలిక జూచి
మనసు మనసున గలపవే — హంసమా,
మనసు మనసున గలపవే!

ప్రేలవే చక్కగా ప్రేలవే ముద్దుగా
ప్రేలవే వలపుటుయ్యాలలలో హాయిగా
బాలతలపుల ప్రేలవే — హంసమా!
బాలతలపుల ప్రేలవే!

నలుపైన నేమె

చక్కదానవే జానకి నీవు
నల్లనివానికే యిల్లాలివౌట.
తలపు నిల్పినవాడు నలుపైన నేమె
కలిమిచూపులవాడు నలుపైన నేమె
నామది గొనువాడు నలుపైన నేమె
నా బాలకృష్ణుండు నలుపైన నేమె!
నా కాంతు ముద్దాడ నలుపంటదమ్మ!
నా నాథు ప్రేమింప నలుపంటదమ్మ!
నా పతి నవ్వంగ నలుపంటదమ్మ!
నా బాలకృష్ణుండు నలుపైన నేమె!

వరలక్ష్మి పాలవెల్లి పైన తుమ్మెదా!
సీతమ్మ చేపట్టు శ్రీరామ చిలుకా!
గోపికల రాసకేళి గానాల వేణూ!
నా బాల్యస్వప్నాలు పైన నేమి!

జానక చూపు

చిరవిరహాగ్నానలంబున చిత్త మెరియ
కనక కనక జానకి నన్ను గాంచి నవ్వుచు
నాటుకొనిన దుఃఖములైన నయనదృష్టి
వీచికామాలికలు పంచు వెలుగు పొంగ
ఎండ వానలు జతగూడి యుండు నట్లు
చీకటియును వెన్నెలయును చెల్మి సేసినట్లు
కనుగొనల బాష్పకణములు కారుచుండ
తొగరుబెదవుల చిరునవ్వు తోచె నంతె.

వలపు పాటలు

తెలియని ప్రేమమే బల మైన దంచు
పులుగు లాకాశాన లలితముగ పాడె.

కనరాని ప్రేమమే ఘన మైన దంచు
ఆకులలో గాలి హాయిగా పాడె.

పలుకని ప్రేమమే పావన మంచు
చల్లగా మదిలోని కాంక్ష పాడె.

శ్రీ [illegible] సూర్యనారాయణ రావు గారు

ప్రేమ యాత్ర

[illegible]పిని [illegible] [illegible]
ఏ [illegible] [illegible],
[illegible] [illegible]
[illegible] [illegible],
తోయదశ్యామ [illegible] తోడ గూడి
ఆకసపుబాటలను [illegible],
అగ్నికణములు [illegible] రెండు
కలిగి [illegible] గాలివి [illegible],
చెడుల దహించి [illegible] సంత
తాగ్ని సర్వేశుతో [illegible] చెలిమి!

శ్రీ కొడవగంటి సుబ్బయ్య

కాలగతి

ఏ మిది తుమ్మెదా, ఎచటి [illegible] తోవ దప్పి ఆ
[illegible]మవిలాసవీధుల విహారము మానితి వేల [illegible]? నీ
కోమలరావముల్ శ్రుతు[illegible] [illegible] యేమి? చంపకో
ద్ధామ [illegible] [illegible] క్షుత్పిపాసలన్?
బాలరసాలమా, లలిత [illegible] కోకిలం
బేలొక మన్ను [illegible] ప్రేమగీతికల్.
[illegible]
[illegible]

పువుదీవెల్ మొయినిండ జొత్తిలగ, హాసాంబుల్ రాల్చు నేత్రంబులం
బవనవ్యాకృతి నుత్తరీయము తొలంగంజేసి శోషింతు, హా
హా విలోలాక్షుల నంతు వక్షసీమన, సేలా యుత్తీర్ణవ్యాలోలముల్ !
జవరాలా, సుఖియింపు సాంద్ర సముద్యజ్జ్యోత్స్నాస్నిగ్ధపూరంబులన్ !

మేలుకొలుపు

నీడములు వీడి కలకల నిస్వనములు
చాటుచున్నది మేతకై పక్షికులము,
కొక్కొరోకో యటంచు కుక్కుటము కూసె,
ఇంక నిద్దుర మేలుకో వేల విప్ర !

ప్రాగ్దిశానలపర్వతాగ్రమున గ్రమ్మె
ధూమసంకీర్ణపావకోద్ధూతశిఖలు
తర్పణాదిక నిరతులై తరలినారు
తోడివారలు, శయ్యను వీడ వేల ?

చలిదిమూటలు భుజదండముల దవిల్చి
వృషభగళముల సీరముల్ పేగు వరచి
పోవుచున్నారు కృషికులు పొలములకును,
బాపడా, మోము ముసుగింక బాపవేద !

ప్రాతరనిలతరంగ సంపదల దోగి
పారవశ్యము నొందితో బ్రాహ్మణుడ !
అరచుచున్నవి లేగ లంబా యటంచు
పాలు పితికెడి వేళాయె మేలుకొనుము.

ఖరకరుండదె తోరణగండ్లనుండి
స్వర్ణరోచిర్మయూఖముల్ జరపదొడగె.
చిన్నకూతురు శాంతి చేయి పట్టి
లేపుచున్నది, నిదుర చాలింపు సామి !

శ్రీ పెద్దిభట్ల రామచంద్ర రావు

ము ఖాం భో జ ము

దివ్యమోహానలలలిత సందీప్తిశాలి
నీముఖాంభోజమే దృష్టి నిలుచుకతన
నిశ్చలం బయ్యె నాహృది నిబిడభక్తి
ప్రియునిదర్శన మబ్బిన ప్రియురాలివిధాన!

దివ్యమోహానలలలిత సందీప్తిశాలి
నీముఖాంభోజమే దృష్టి నిలుచుకతన
పులకరించెను నామేను పలవరింపంగ
చినుకు నిలిచిన ముత్తెపుచిప్పవోలె!

దివ్యమోహానలలలితసందీప్తిశాలి
నీముఖాంభోజమే దృష్టి నిలుచుకతన
హృదయమే ముప్పొంగిపోయె సమ్మదముతోడ
పూర్ణిమానిశి వార్ధి యుప్పొంగువగిది!

దివ్యమోహానలలలితసందీప్తిశాలి
నీముఖాంభోజమే దృష్టి నిలుచుకతన
రుచ్యరాగామృతరసమ్ము గ్రోలినాను
కాంక్ష పూదేనె గ్రోలుభృంగంబుకరణి!

నౌ క

ఎంతకాలము మోహాబ్ధి నీదగలను?
అంతుపొంతును లేని యీయబ్ధియందు
తీవ్రయాతనచే కాళ్ళు తేలిపోయె:
నన్ను దరి జేర్పవేమి నానౌక యగుచు!

ఎంతకాలము [illegible]
సహజబలమున హృత్ప్రశాంతి లేమి
పరశివృత్తిని [illegible]:
నన్ను దరి జేర్ప వేమి [illegible]!

ఎంతకాలము పోరాటపడ [illegible]
దుర్భరాత్రిని [illegible]
అవయవసమూహ మొంతయు [illegible]
నన్ను దరిజేర్ప వేమి [illegible]

ఎంతకాలము పోరాటి [illegible]?
నీమహిమ [illegible]
ఇంతకాలము [illegible]
నన్ను దరి జేర్ప వేమి [illegible]

రవీంద్ర నిర్యాణము

అస్తమించెను రవి [illegible]:
లోకబాంధవు [illegible]
జగతి యార్చినయూ [illegible]
కాళరాత్రిని పూర్ణిమ. కౌగిలించె!

ఆత్మవికసన మొనరించు నట్టి [illegible]
మరవి రసభావబంధురం [illegible]
విశ్వమోహన గాన [illegible]:
వేణువుం దాల్చు నీపాటి [illegible]
మానవాభ్యుదయ [illegible] ప్రాణ [illegible]!
విశ్వభారతి నామకవికులభూరి

గురుకులమ్ము సంస్థాపించి ధరణి కెల్ల
ఒజ్జబంతిగ జూపి పొసఁగించినాడు.
అస్తమించినరవి పున రవతరించు
సహజరుచితోడ ప్రాభాతసమయమందు
భువన మంతయు వెల్గును వేడితోడ
సకలలోక కల్యాణమ్ము సంతరించు.

శ్రీ పెద్దిభట్ల పూర్ణ శర్మ

మాధురి

ఫలసుధామాధురివి గ్రోలి పాదపమున
పాడును శకుంత మొకటి శ్రావ్యంపు ఫణితిఁ
సుమరసంబున రసవత్తరముగ జేయు
చుండె ఝుంకారమున నళి సూనవనినిఁ
మానరాగాన పాల్ దీయుగొల్లపడుచు
గోపయస్సుల మాధురి గూర్చుచుండె.
ప్రణయరాగము నిరతము పాడి సుకవి
దాని కొనగూర్చుచుండె నత్యంతరసము.

"ప్రేయసీ, కంట తడి నీవు పెట్టునెడల
మోము విన్నదనంబును బూనునెడల
ఇచ్చ యుండదు చేయుట కేది నాకు,
ప్రకృతి యంతయు ఘోరాంధ్య బంధురంబు !

నా మనోరంజనీ, విను నీ ముఖమ్ము
స్మిత మధుర భాషణములు వర్షించుచున్న
అలలపై తేలియాడెడి హంసరీతి
నా మనం బోలలాడు నానందజలధి !

కర్ణధారుడు

కర్ణధారుండు చుక్కాని చేపట్టి
నడపుచుండెను నావ గమ్యశ్రద్ధతోడ
దీపారమున నుండి నేత్రయుగ్మమును
కానగావచ్చు దూరాన దీపంబు.

జలధి హోర్మనుచు ఘోషను పెట్టుచున్న
చలియింపదతని నిశ్చలదృష్టి యేమి !
తుంగభంగములపై దుముకుచున్న
చలియింపదతని నిశ్చలదృష్టి యేమి !

ఎదురుగాలి రంయని వీచుచున్న
చలియింపదతని నిశ్చలదృష్టి యేమి !
అతని చూడ్కులు నిల్పె నాదీపమందె
ఒక్కప్రక్కకు త్రిప్పె చుక్కాని యతడు.

అలలపై జర్రున బరుగెత్తె నావ,
నావలో వారికి నష్టంబు లేదు
నావకెంతకమున్న నష్టంబు లేదు
భద్రమ్ముగా నోడ యుద్దరి జేరె !

ఆత్మసమర్పణము

ప్రణయబంధాన నీయంఘ్రిపద్మములను
నాదు హృదయంబు బంధించినాను నాథ!
నా సమస్తము నీ దర్శనార్థ మెంచి,
వేణుగాన విశారదా, వేడుదాన!

మున్ను కల రెండలో నాకు ముఖ్యులనుచు
తలచియుంటిని గాని యీ తరుణమందు
ఎవ్వరికి గాకపోతి నీవె గ్రహించు
వేణుగాన విశారదా, వేడుదాన!

గోకుల వసించు నా బంధుకోటి యెల్ల
మూరురాలినిగా జేసినారు నన్ను.
హృదయవేదన నాలోనె యుంచి నాథ,
వచ్చితిని చేర నీ పాదవనజయుగళి!

నాకు సర్వమ్ము నీ వని నమ్మియుంటి,
అంతటను నీదు సౌందర్య మరయుచుంటి,
న్యాయమని దోచి తోచిన దది యొనర్చ,
మొకట, పాపమ్మని యాన తీయకుము నాథ!
వేణుగాన విశారదా, వేడుదాన!
నా సమస్తము నీ దర్శనార్థ మొసగి,
ఒక్కనిముషము నిను జూడకున్న నాథ,
ప్రాణములు స్థానములనుండి పట్టు వదలు!

మ హో ద య ము

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి

ఆశ

కన్నీటి కెరటాల వెన్నెలేలా?
నిట్టూర్పు గాడ్పులో నెత్తావి యేలా?
ప్రళయకాల మహోగ్ర భయదజీమూతఘోర
గళఘోర గంభీర ఘనఘోషఘటనలలో
మెర పేలా?
అశని పాతమ్ములో నంబు వేలా?
హాలాహలమ్ములో నమృత మేలా?
ప్రబలనీరంధ్రాభ్ర జనిత గాఢధ్వాంత
నిబిడహేమంత రాత్రికుంతలములలో
చు క్కేలా?
శిథిలశిరమ్ములో చివు రేలా?
పాషాణ పాళిపై ప్రసవ మేలా?
వికృతిక్రూరక్షుధా క్షుభితమృత్యుఘూకఘోర
వికటపాండుర శుష్కవదన దంష్ట్రాగ్నిలో
న వ్వేలా?
కన్నీటి కెరటాల వెన్నెలేలా?
నిట్టూర్పు గాడ్పులో నెత్తావి యేలా?

కన్నీరు

కలుష దురాంత పంకసంకలిత కుహర
నాళ జనించు మదీయాశ్రుమలినధార

స్వామి, భవదీయ పాద దేశమున బాసి
పరమపావన జాహ్నవీ పరిధి గాంచు.

గాఢ మంగళజ్జ్వలన దుఃఖమ్ము వలన
నా కనుల జారునుష్ణాశ్రుశీకరములు
హృదయము గలంచి విదలించి యూర్చి వెడలు
దారిద్ర్యశోషితబిందువర్షమ్ము మనమ్ము !
తావకీన పదసరోజ దళములందు
నిండవని మ్రొక్క కోడి కన్నీటిచుక్క !
నెమల బసరించు నెత్తావి కమ్మనదము
ద్రావని మ్రొక్క ప్రభూ, దాని దనిది దీర !



ఆకుద్ధు గొం తెత్తి యేడ్చినా, నవుడు నన్ను
గాంచగా నోపగా లేక కన్ను లట్టె
యార్చికొనినవి తారక లప్పుడు మొగిలు
అల్లనల్లన నలనల్లనై భరమ్ము
లైననిట్టూర్పు దొంతర లైన; నప్పుడు
కుంచుకొని ముంచుకొని కుహూకుహూరవాటి
నను దొలగి దవ్వుదవ్వులు చర శిరాలు
వాల్చికొనినవి తిమిరాలు భయవశాన.
అప్పుడు బ్రతుకొక్కటే యేడుపైన గాలి
బిచ్చపడి పట్టిపనిపాపలీల మాన

మ హో ద య ము

యోజనమాన శారి మస్తకశ్రేణి నొదిగి
పొంచి చూచుచు చలియించిపోయినాను :
అప్పుడే విశ్వమే నిత్యయాత్ర సాగి
శ్రవణములు మూసికొనినది ; రాక రాక
నాగళీతమఃపథమ్మున రేగి రేగి
రోదనోచ్ఛలితోచ్ఛ్వసితా దురంత
దుస్సహార్చులు వెడలి రాగా............



నా హృదయమందు విశ్వవీణాగళమ్ము
ఘోరుఘోరున ఈనాడు మ్రోత పెట్టు;
దశదిశాతంత్రుల లోక్య సుధాస్రుతిని
నంగి చుక్కల మెట్లపై వంగి వంగి
నిలిచి నిలిచి నృత్యోత్సవమ్ముల చలించు.

వెలుగులో, యమృతాలో, తావులో నవో
కురియు జడులు జడులు గాగ, పొరలిపొరలు
కాలువలు గాగ, పూర్ణకలోలములుగ ;
కలదు నాలోన క్షీరసాగరము నేడు !

దారి దొరకని నాగళద్వారసీమ
తరగహస్తాల పిలువుతొందర విదల్చు !

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి

హే మురళీ నిశ్శబ్ద లోకాంతరీయవదనమా !

ఆలపింపగా నానంత తేజోంబునిధుల !

తుది మొదలు లేని యానాటి తొలి నిశీథ
ప్రాంగణము, ప్రఖ్యాత మయ్యెది : అందు దారి
లేదు, మిణుగురు లేనియు కానరా, దొకండ
పొంచి యొదిగితి నేనా మూల మూలలందు.

నాటి నిశీథనీలగగన శూన్యమయిం గను మోడ్పు మేఘపుం
గాటుక కాగిలింతల బెడంగ నుకట్టంగ నిద్రపోవు నీ
పాటికి రొమ్ము త్రిగిలి తరళేక్షణ, నూత్న వియోగ శోకపుం
జాటున నుస్సురుస్సురను దీను గనినా వనురాగము మోము లెత్తగాన్.

నీ కనుచూపు చీకటులనీడల నాయెద నిల్వలేదు చే
రాకలిగొన్న నా బ్రతుకునందు తృతీయ మనోజ్ఞ హాస చే
ష్టాకమనీయ కాంతిని నిధానముగా కట్టగ లేను, కాని నే
మో కలగన్ మనస్సు వలపుందమకమ్మున నిందలంచినన్ !

నవసి తృటిదీపు నకాశ మృణాళమా నీడ నుమీద మూగబ్రౌ
యవళత వాలెనో, అసలమై జహియించు విషాదబాధ డి
ల్లపడెనో, నీ మనోజ్ఞ మధుర మ్మగు కంఠము, కాయచిప్పునే
సవి గళ మెత్తి పాడుటకు జాలని మానవిధాన క్రేయసీ !



నవనవ వసంతచరణవాహిని నాట్యమ్ములా !

భవదమృతలావణ్య వదన విలసనములా !

మెరపులై పిలుపులై మెరసినవి ! పలికినవి !

[illegible] సూర్యకిరణా! [illegible]!
[illegible]! [illegible]!
[illegible]! [illegible]! [illegible]!

[illegible] నేను సంసిద్ధుడను [illegible]!
[illegible] నా
[illegible]! [illegible] నీవు [illegible]!

వడక [illegible]
కలుసుకోలేక [illegible],
పాడిస్తూ పలికిస్తూ ఆడిస్తూ వాయిస్తూ,
[illegible] దివ్యపథ [illegible]!

[illegible] నిగూఢ [illegible],
[illegible],
[illegible] స్వప్న [illegible],
[illegible] జీవిత [illegible].........
ఓ [illegible]!
ఓ [illegible] కాల [illegible]!

[illegible]
నా [illegible] ప్రపంచాలు [illegible]!
[illegible]!
పగళ్లు నా [illegible]!



కలువపూ [illegible]
[illegible] గతి [illegible]!

నిరుపేదరెల్లులో నిదురించు సెలయేరె
కల్లోలమే యైన గతి యేమి !

చలువ తెమ్మెరజాగ చలచిత్తుడే కాని
జ్వాలలై అలిగి కీను మతకాగిరి యేలా !

అగపడమ్మా కాని మూగవేణువు గొంతు
మోహనన్ హృదయమ్ము తాగిలువాకెని !

నిదురలో స్వప్నాలకడలికే బరువైన
కలలెల్ల కనువిచ్చి కొల్పునాగతి యేమి ?

బ్రతుకులో భావాలపరిమళమె బరువైన
భావాలె పవనమై బ్రతుకునాగతి యేమి ?

చిపురాకు తెరలనే చిన్నవోణను కాదె,
నీ జాజి మొగ్గనే విరియుమంటూ కేమో !
చిరుతేటినీలాలఝురులలో తారయా !
నటియింప నేర్తునా? నవయింప నోర్తునా ?

శ్రీ ఛాన్మర్తి రాజశేఖర రావు
పాంచాలీ సాంత్వనము
(పినుగని వాక్యములు)

[illegible]

[illegible]

[illegible]

విశ్వమూర్తి

[illegible]

తనరి యుండిన ప్రకృతి చైతన్యశోభ
తలపునకు దెచ్చు నొక మహత్త్వంపుఁబ్రతిభ.
అతిసమున్నతభయద పర్వతచయంబు
నీలనీరంధ్రకాదంబినీగణంబు
సతతకల్లోలవీచికాసాగరంబు
గాఢతమసావృతకరాళకాళరాత్రి
విస్మయభయాల్కొల్పన విశ్వరూప
మెట్టిదో, యామహామూర్తి యెవని కెరుక!
పూర్ణిమాచంద్రచంద్రికాపూర మైన
శారదమనోజ్ఞయామినీసమయమందు
చలువరాయని యమృతంబు జాలువార
మినుకుమినుకను తారకాగణమునందు
ప్రతిఫలించు తుషారనీరములు పెంపయి
మనయిలో నిల్చు నామహామహు డెవండొ!
తరులు వికసించు నవవసంతముల లోన
తావి వెదజల్లు కుసుమబృందముల లోన
మించి యిగురించు గున్నమామిళ్ల లోన
తనరు మహనీయ ప్రకృతిచైతన్యకళలు
ఎవని తేజఃకణమ్ములో రెవ్వ డెరుగు!

ప్రతీక్ష

క్రేవల నున్న చెంగలువరేకుల కోమలకాంతు లీన, పూ
దీవలతూగుటుయ్యాలల తేటులు తేనియసోన లాన, క్రొం
దావులు చూరలాడు యమునాసికతామయపుణ్యభూమి బృం
దావనరమ్యసీమ యిది నందకుమార, అనుగ్రహింపవే!

ఎచ్చట మల్లెపూలపొదరిండ్లను దాగురుమూత లాడితో,
ఎచ్చట చెన్నముద్దులను నేర్పడ దోఁగిలి మ్రింగినాడవో,
ఎచ్చట చెట్లనీడలను నింపుగ పిల్లనగ్రోవి నూదితో,
అచ్చోటులు గాంచి పోయితివొ, అల్గితివొ వసరమ్యనీమపై?

పచ్చికబీళ్ళపై విరియబూచిన తెల్లనిపూలగుత్తులం
దచ్చపునీటిబిందువుల యందము వెన్నెల జిందులాడగా
పచ్చనిరత్నకంబళిముభాతి నిసర్గమనోహరంబునై
నిచ్చలు నిప్పటిల్లు వన మియ్యది గోపకుమార, రాఁగదే!

తీయనిపాలు త్రావితివి తేపకు తేపకు గొల్లబోంట్లకుం
డీయనిముద్దొసంగితివి తీయనిమావి చిగుళ్ళ యానన
చ్ఛాయల విశ్రమించితివి చల్దులబువ్వము లారగించి కం
దోయి ఫలింప నాట్య మొనరించితి, నాటనె చెల్లిపోయెనే!

చూతము రారె నందుఁ డొకసుందర బాలుని వెంట దెచ్చెనో
రాతిరివేళ నిండుయమునానది క్రేవల ద్రోవ యిచ్చెనో
పూతన వచ్చెనో నిదుర బోవుచు సన్నయశోదప్రక్కలో
నేతనుబాలుఁడైన నిదురించెనొ చూతము రారె గోపకుల్!

కంసునివంటిరక్కసులు గాదిలిబిడ్డల గోయ నెంతురో
హింసనమర్తె, పవిత్ర మగుబ్రాహ్మణజాతి బరాభవింతురో
హింస యొనర్తురో, బలుల నిత్తురొ మందలలోని క్రేపులన్,
ధ్వంస మొనర్తురో మెరుగుబంగరుచాయల పంటపైరులన్?

ఎండకు వాన కోర్చి పలవించెడుమందల నాదరించుటో
మండువిసంపువిమ్ము డుగమాటున దాగిన నాగుబాముపై
తాండవ మాడుటో, మరల రాత్రిని ధర్మము నుద్ధరించుటో
దంపతవాసలం బసేఁబ నాకటా, కోక యి టుంపష బాతిరయో

ఆయమునానదీ పరిసరాగతమందసమీరవార చే
చాయల బోయెనో దశదిశావృతతుంగతరంగమాలికా
తోయకణంబు లేకడల దూరములై పరతెంచుచున్నవో
మాయురె, రమ్యవస్తుచయ మంతయు కృష్ణునివెంట నంటెనే!
ఆయువుపట్లు తూలునటు లశ్రులు కార్చిరి గొల్లవారు, శే
బ్రాయులు నన్నపానములు బాసి తపించిరి జాలి పుట్ట నం
బా యని మోర లెత్తుకొని యావులు దూడలు నంగలార్చె, కృ
ష్ణా, యికనైన గాని కరుణామతివై ప్రభవింప నొల్లవో!

శ్రీ కోపల్లె శివ కామేశ్వర రావు

విరహము

సంపెగబంగరుం గరువు సాచిన నీమెయిచాయ వచ్చెనో ,
చెంపకు చేరెడై కనులు సిగ్గులతియ్యదనాలు నేర్చె నీ
వం పసుభ్రూలతల్ నుదిటిపై నటియింపగ నేర్చె చంద్రబిం
బంపురసంపుబూత జిగిచారినమో మొకవింత గొల్పెడిన్.
తపము చేసెడిబుద్ధి నేత్రముల మూయ
కన్నులకు గట్టినటు లీవె కానిపింతు,
కన్నులను విచ్చినను నీవె కానిపింతు,
వబల, సర్వంబు నాకు నీ వైతి విపుడు!
నీయనురాగరూప రసనిమ్నగ జేరితి, దప్పిగొంటి, నా
దోయిలి సాచితిన్ జలము దోయిలి కందగ నిమ్ము నిన్ను నే
ధ్యేయముగా స్మరించెదను తిన్నని నవ్వొకయింత నాపయిన్
వేయుము నన్నొకింత కను విచ్చి కనుంగొనరాదె కామినీ!

నీయాలాపముతోడ కన్మోగియుగా నీమూర్తిసుస్పర్శనై
కాయం బెల్లను నాకు ఝల్లు మనగా కన్నిప్పి నిం గాంచుచున్
మాయం బౌదువు కోరి యుందనగు సామ్రాజ్యంబు లేనాడి యా
శా యజ్ఞంబును చేయుగానిపుడిగా ల్యామా, నికల్ వుచ్చెదన్.
ఉవిదా, నావయి మూరుసుల్ కలదో లేదో గాని నీ కార్ద్రిమూ
ర్తివి నీ వెప్పుడు నామనస్సునను సంశ్రీమాన్తశై రాగముల్
ఛవి కెట్టింపగ బాడుచుందు, స్ఫురిత దచ్ఛాభివ్యక్తనాకర్ణనో
ద్భవ దుద్వేలతరంగసంపతన విభ్రాంతిభ్రమణ దోగుచుణ్ !

పునర్దాంపత్యము

కవి

పూవులు బుట్ట కెత్తితివి పోయిన ముత్తెములై శ్రమాంబువుల్
తీవర మర్యొ, ముంగురులు తేటకనుంగవ నాదరించె, నిం
కో వికసద్వయస్విని, మధూదయవేళల యందు తీవ్రబా
ధా విని పాతభాఖ్య మగుత్వాకుసుమాపచయమ్ము లేటికో!
కోసినపూవు లన్న పతికోమలముల్ మధులిట్పదాహతిన్
మాసినవైన గావు, పవమానుడు లాలనచేసి పెంపగా
భాసిలి పిన్నతవ్వుల ఘువాసనలం గురియించుచుండె, నీ
వో సుకుమార యౌవనవిభోదయ చంచలదృగ్వతీ, సతీ!
త్రుంచినపూల జూడక యథోమతివై మునుముందు మంచిపూ
వంచు నతిత్వరం బెనద, వాగతి వానిపిలాసవాసనల్
కాంచెము, తీవ నీడగనె కోమలతారసహితంబు లౌనో, యూ
హించుట నీమనోరథమొ నిర్జలయౌవనభాగ్యభాగినీ!

వాణి

ఓరసనీరదాత్మజ, యెటవో చితలౌకికకార్యకామివై
యూరక యాలపింతు, వినవో కనవో కదె యస్మదీయచే
తోరమణీయభంగులు, సుదూరము లయ్యెనొ జ్ఞానచక్షువుల్ !
నీరవగానసుందర మనీషితకం బెడబాసినాడవో !

పావలపుంగవుంగిలి లనారత మెప్పని కంఠసీమపై,
పూవుల ప్రోవులై పొరయుబో యతడే తెలియంగనోపు న
న్నో, విచలన్మనఃపథుఁడ, యిమ్మొలికమ్మున నున్ననిన్ను నీ
పూవుల కప్పజెప్పితిని, పోయెద నవ్విడుచో హతాశనై !
త్రుంచుటె నాయభీప్సితము, త్రుంచినపూవుల నేలపాలు గా
వించుమహాశను లుందురు ! నవీనపరీమళమాధురీఝరీ
ప్రాంచితమైనయీసుమచయంబు జరామరణంబు లేని దే
మంచు తలంచితో, తెలియనైతివి నాథ, మదీయతత్త్వముల్ !

నీయుపగూహనం బొకటి నిష్కసహస్ర మటంచు నుబ్బి నీ
కో యువ, కన్నకూతులమహోజ్జ్వలశోభల జూచుకంటె కే
రే యితరంబు లేల ? తనయిష్టసమృద్ధికి పాటపాడదే
కోయిల ? భోగభాగ్యముల గోరియె కూతుల గాంత్రె దంపతుల్.

ఈమధుమాసయామముల నీవుపుదోట రహోవ్యదూక్తికి ని
చ్చా మధురార్ద్రగానసుఖసౌరభ మిచ్చెదు పూల గోయగా
నామది వేడ్క యయ్యె, సఖ నాచెయి నీచెయి గల్పిపోద మా
రామములోని కోయిక విరాజపథ, నన్ను గవుంగిలింపరా !

శాంతి దేవి

హృదయప్రమదావహాతిథీ,
సదయా, దుఃఖదశన్మయైన నా
మదియందు వసింప రమ్ము, ని
న్నెడ ప్రార్థించెదువాడ శాంతమా !

మలయానిలం కౌగిలింతలన్
వలపుల్ కొంచెడి పాదపమ్ములన్
పొలగ న్వలతేలి నీవు ? విం
తలంచవో నీదువిధమ్ము దారయున్.

చిరునవ్వుల పూలగుత్తులన్
గురియంగా నిను గోరుబిడ్డలన్
విరసంబుగ జూతు తల్లి ? నిం
గరుణాసింధువుగా దలంపరే !

తననీరము రాలగట్టుపై
జని మాధుర్యము జాలువారగా
ధ్వని సేయు ఝరీకలంబులన్
మనె దేలా ? యొకమారు వల్కుమా !

ధరణీదాకృతి బోల్చు నాతపా
మయరాత్రిన్ స్మయమానసగ్రహ్కులన్
నియతిం బరగించు దేః ? నీ
పయనంపుంగతి బల్కు కాంతమా !

జననీ, కరుణింపు మంచు నే
నిను నత్యంతము నెమ్మి (బిల్వగా
నను గావని యుంక నెవ్వనిం
గనెదో నా కెరుగంగ జెప్పుమా !

నను దుస్తరచింత ముంచి, మ
న్మన మాందోళన ముందు దుండగా
నిను వీడక నంచు బల్కుచుం
జనగా నీ విది నమ్మ కాంతమా !

పరమాత్తను తాలు (గావగా
గురుకాఠాదులనున్ వహింపగా,

సరి లే డొకదుకా ! మదీయహృ
త్సరసీజంబున తావు గాంచుమా !
భవదీయపథంబు దెల్పగా
నవు కాదన్ పలు కాడకుండ, ని
న్నవలీల గ్రహింతు, నంత నా
కగు భాగ్యోదయ మమ్మ శాంతమా !

దయితా హృదయము

బాలయు అలుకన్ సరాగస్మృతుల్ కడకంట విశ్రాంత కాంతి రే
ఖలు ప్రసరింప, నెయ్యమును దవ్వుచున్ దిగ జార్చునో, సము
జ్జ్వలముల నగ్ని తాపబలసంగతి సేచునో, లేత చీకటుల్
తొలగగ పేరిమ రత్నము వెలుంగదో సౌఖ్యాగ్ర సిద్ధి దేల్చుచున్.
అతివ తలంపులో తెలుగునట్టి కొలందికి మీర గాని నీ
కత చెవి సోక నశ్రువులు గ్రమ్మ, చలించక యుప్టి నిల్చి, యా
నత మయి తెల్లబారు వదనంబు చెదర్చ, సకోషహసగ్రవా
క్ప్రతురిమ కంపితాధరనిషణ్ణగుణా క్షమటిన్ వెలార్చెడున్.
ఏక యభిమానజృంభణము హిష్టమయైన సుఖాభిలాషలం
బొదలదో, కోపముద్ర విడుపుం గనపట్టి మానలబ్ధకే
లందితసుఖోపగూహనల యొప్పని బుద్ధిన రోయ దు నేని, నె
మ్మది దలపోయు కయ్యో ! కసుమాలపు కోకిల పూవు నొంచెడే !
వనిత యు దేమొ వింత యగు, పట్టిబయల్ కనుచెప్ప వాల్చుకే
కనికని సుంత రోరగ మఖంబు మలంచి యాలకించినవ్వనన్
కనులు సగంబు మూతపడగా పెనవుల్ తొనసాగు మొగ్గనై
తనరెడునంతలో నలసలన్ పెడమో మెడుమన్ గొణంగెనుకా !

శ్రీ కొడాలి ఆంజనేయులు

ప్రేమ లేఖ

ప్రణయపరివశ శారదరాత్రు లెన్నొ
నిరుపయోగమ్ము లయ్యెనో యెరుగగలవ?
వేడికొటుక కన్నీట వాడువడిన
ఆడవిపువ్వుల పెజ్జల నడిగి చూడు.
పాలిపోయిన చెక్కుటిళ్ళజాలి యెల్ల
నిదుర యెరుగని కన్నులమడుగు లెల్ల
వలపునిట్టూర్పు సెగలను నలిగినట్టి
తొలిమొగిలిరేక లేఖయే తెలియజెప్పు.

వాలుజూపుల వన్నెగాపూలు రువ్వి
నొవ్వజేసితినేమొ నీయవ్వనమ్ము.
చిన్నకన్నను చివురులకన్న గూడ
మృదులమైనట్టిహృదయమ్ము మన్నింపు నీవు.
విరహచింతాభరమ్మున వేగివేగి
మేను విడిచెదనేమో సుమా! హృదీయ
ప్రణయమత్తాత్మమూర్తుల ప్రతిఫలింప
అంకితము సేతు నీయమృతాక్షరముల.

కవితాగానము

౧

కాశీరత్నం పూసేచోట
సందిళ్ళ ద్రాక్షలు పాకేచోట

కొండకోనలో గంగాజలములు
మిలమిల లాడుచు మెరసేవేళ
కలకల పాడవె కవితాకన్య !

౨

పసిడియిసుకలా పరిచేచోట
దేవకన్నెలా తిరిగేచోట
పచ్చరాలపై కిన్నరసానులు
తీయరాగములు తీసేవేళ
కంఠము కలపవె కవితాకన్య !

3

పారిజాతములు పలచేవేళ
అప్సరోంగనలు ఆడేవేళ
చింతారత్నపు తరళపుసిగ్గులు
పగడపునందెలు నిగుడేచోట
గానము చేయవె కవితాకన్య !

జవరాలా !

౧

మబ్బులకెరటాలు మలచు మిన్నేట
తొలిపూపజాబిల్లి దోనె వేయించి
మంచిగంధపుకొండ మలకవాగులకు
రావింతునే నిన్ను లావణ్యరాశి !

౨

సవిధము చప్పుడు తెలిచదలమార్గముల
ఇంద్రధనుస్సుతో నెక్కించి వేగ

కవిరాజు కలువల గాలిపడలకు
పిలిపింతునే నిన్ను బిడ్డల్లె రాంగి!

3

నా గాలికోనలో [illegible]
పూవులు చిన్నమేటి పుష్ప[illegible]
కోరిమిత్రం[illegible] లో [illegible] పెట్టి
ఊగింతునే నిన్ను భోగాలకోన!

ఋషి కన్య

పూతమావుల తావి తేటగాలులకు
పడుచు చెంచెత పాడు [illegible] పాటలకు
ఉదయరాగ [illegible] నిదుర మేలుకొనగ
నిదురలో బంగారు కల్ చెదరిపోయినవి.
జడలోన ముడిచిన జాజిపూదండ
మెడలోన వైచిన అడవిగన్నేరు
చేతుల గట్టిన చేమంతి పూలు
పరిమళమ్ములు వీడి వడలిపోయినవి.
దివ్యమౌనులు [illegible] యోగీశ పూజలకు
కుసుమముల్ ఫలములు కోసి తెచ్చి [illegible]
చెక్కిళ్ళు చెమరించి చిక్కిపోయినవి,
కటికి నేలను కాళ్ళు [illegible]
ఉదుటు[illegible] చిన్న [illegible]
[illegible] విదిమిపెట్టగను

చిగురుచేతుల వ్రేళు లెఱ్ఱబారినవి,
చెమట కుంకుమబొట్టు చెదిరిపోయినది.
నీయలంకృతు లిట్లు పోయినప్పటికి
ఋషికన్య, నీశోభ యీటు పోలేదు,
తెలిదమ్మి పూదేనె అళులుం ద్రావినను
తమ్మిసౌరభ్యంబు తఱిగిపోనట్లు.

శ్రీ కొత్తపల్లి సుబ్బన్నాచార్యులు

స్వాధీన పతిక

భరితవర్చస్వినీ, వరవర్ణనీ !
పరమసుహాసనోజ్జ్వలకమలినీ !
నీసుకృతఫలము వర్ణింపజాలన్
పతికి నీపై గాఢంపుబాళి యెల్లన్
ప్రియునిపై నీ కున్న ప్రేమ యెల్లన్
తెలిసెబో మీచర్య తెలిమి జూడన్.
భరిత... ...
కమ్మతావుల జిమ్ము కలికిపువులఁ
సమ్మతిం దెచ్చి పూజలు సల్పగాన్
పరమాత్ముఁ డతిదయాపరత నీకుఁ
దొలగి యీవర మిచ్చె సీమంతినీ!
భరిత ... ...

కవిరాజాశ్రమముల గాలిమేడలకు
పిలిపించుతునే నిన్ను విద్యుల్లతాంగి!

3

రాగాలకోనలో నాగకేశ కలు
పూవులు చిదిమేటి పున్నెంపుచోట
కొమ్మిమ్మంచుతీగెలో గూర్చుండబెట్టి
పూగించుతునే నిన్ను భోగాలకోన!

బుంపి కన్య

పూతమావుల తావి తేతగాలులకు
పడుచుచెంచెత పాడునలపుపాటలకు
ఉదయరాగముతో నిసర్గ మేల్కొనగ
నిదురలో మాంగురుల్ చెదిరిపోయినవి.
జడలోన ముడిచిన జాజిపూదండ
మెడలోన వైచిన అడవిగన్నేరు
చేతుల గట్టిన చేమంతిపూలు
పరిమళమ్ములు వీడి వడలిపోయినవి.
దివ్యమానులు కోయదేశపూజలకు
కుసుమముల్ ఫలములు గొనితెచ్చి యీరు
చెక్కిళ్ళు చెమరించి చిక్కిపోయినవి,
కటికినేలను కాళ్ళు కందువారినవి.
ఉదుటజావుల చిన్ని బెదరుజింకలకు
పడనుతాళను కుశల్ చిదిమిపెట్టగను

శ్రీ కొడాలి ఆంజనేయులు

చిగురుచేతుల వ్రేళ్ళు శృంగారించని,
చెమట కుంకుమబొట్టు చెరిగిపోయినది.
నీయలంకృతు లిట్లు పోయినప్పటికి
ఋషికన్య, నీశోభ యీటు వోలేదు,
తొలిదమ్మి పూదేనె అలులు గ్రోలినను
తమ్మిసౌరభ్యంబు తరిగిపోనట్లు.

శ్రీ కొత్తపల్లి సుబ్బన్నాచార్యులు

స్వాధీన పతిక

భరితవర్చస్వినీ, వరవర్ణినీ !
పరమసమ్మోహనోజ్జ్వలకోమలినీ !
నీసుకృతఫలము వర్ణింపజాలన్
పతికి నీపై గాఢటంబాళి రొల్లన్
ప్రియునిపై నీ కున్న ప్రేమ రొల్లన్
తెలిసెబో మీచర్య తెలమి జూడన్.
భరిత... ...
కమ్మతావుల జిమ్ము కలికిపువ్వుల
సమ్మతిం దెచ్చి పూజలు సల్పగాన్
పరమాత్ము డతిదయాపరత నీకుఁ
దొలగి యీవర మిచ్చె నీమంతినీ!
భరిత ... ...

పూజ

౧

పసినిమ్మచాయల నెసలారు నెమ్మేని
కమలసౌందర్యంబు నలరించు తెలిచీర
మోచేతిదాక సమ్మోహనాస్త్రము వోలె
జిగిజాలు మేల్రైక బిగియింపు సొగసులున్
మాణిక్యనం జోకఁగ్రుంవు ముక్కెర కాంతులు
కంఠసీమ నటించు కనకభూషణశోభ
స్తనభారమున నృత్య. మొనరించు కౌనునఁ
బంగరొడ్డాణంబు బాగు చిత్రగతి గాఁజి
కనులపండువు గాఁగ గన్పడె
నుదయసంధ్యల నుల్లసిలు మ
నోజ్ఞవికచవినోదమూనము
తోఁట నానవలా !

౨

ఆశ్రోణిపర్యంత విశ్రుతశిరోజరా
జితశోభనాంగియై చెలఁగి దేవళములో
పతిబుద్ధిప్రదక్షిణా లొనరింప మనమార.
ధ్యానైకనిరతి మహాసక్తయై సాంబుఁ ।
చేదోయి సంధించి శిర మొంకించుక వాల్చి
నిశ్చలభక్తి రాణించుదృష్టి నగిడ్చి
తెలికన్నుఁగవ నూత్నదీధితులం గ్రక్కంగ
దీనవదనాంభోజయై నిండుమనమునో

హస్తముల సుమహారమాలఁ గొని
పరమపురుషుని భద్రకంఠ మ
లంకరింపగ లలన యువ్వి
ళ్ళూరుచుండె గదరా!

పూర్ణ గర్భిణీ

కోసి పువ్వుబుట్టలో వేసికొనిన తమ్మి
పగిది కళ లెల్ల దొరగా నీమొగము మిగుల!
చెక్కుఁగుంటల రసములు చిమ్మగిలవు,
కనులు గుంటలుఁ బడిపోయె కలువకంటి!

భూసురస్త్రీకి కసుగంది వాడినట్టి
జాజితీవియవలె సొంపు జారిపోయె
ఎలమి నెసకంపుచిరునవ్వు లెసగవాయె
పూర్ణగర్భిణీ, నీముద్దుమోమునందు!
చెక్కుచెదరవు నీఫాలసీమ కురులు,
కుంకుమపురేక డాగె నాసకజనమున.
కుటిలమై తోచె నీదుభ్రూకుటియుగంబు
వదనకమలము వసివాళ్ళువాడుకతన.
భుజభరోద్రేకమున నస్రిఘటిత నిలక
జగ్గుతీవియకైవడి జగ్గె మేను.
పూర్ణగర్భిణీ, నవమాసములును నిండి
సొగసులైరొయివ్వ నీనిండుచూలుకతన.
ఏక్షణంబున పసిబిడ్డతో, ఏమి యగునో,
యని యలందురి అల్లాడి యెడరి కడకు

గడియలోపల సుఖముగా కంటి వీవు
చంద్రమామను బురిడించు కందువు జాలి.
మగడు రాడాయె నని చాల వగల బొగిలి
ప్రియుని స్వప్నము చూడగోరితివి తరుణి!
ప్రియుడు వచ్చెను నీదు లోగిలును దీర.
ముద్దుకొమరుని కంటి వో ముద్దుగుమ్మ!

కపిల ధార

గీతానంద సుధారసోజ్జ్వలఝరీ కీర్తిప్రతాపోద్ధతిన్
పూతోదంచిత మర్త్య వీను తెలుగున్, బుణ్యంబు చేకూర, సం
ప్రీతిం గన్నుల నీవు గ్రమ్మెత్తె సనిగోగ్వోలోచ్ఛవీణాఘృతిం
ప్రాతఃకాలమరీచికోజ్జ్వలములై భాసిల్లె ధారాంబువుల్

శ్రీ నాయని సుబ్బారావు

మాతృ గీతాలు

౬

పుష్యమాసమ్ములో నీవు పోయినావు
నాకు చలి తీరినది రమానాథచరణ
పంకజాసక్తవైన నీపైట చెరగు
కప్పుకొనుటకు పడదాయె కారణమున.
ఎంత దయలేనితల్లివే. ఇంతజాలి
యెట్టిదో యెన్న డెరుగని యట్టి కఠిన

కాలచక్రమ్మునకు నన్ను కట్టివైచి
ఎగిరి పోతివ శాశ్వత మగుసుగతికి.

మాఘమాసమ్ము వెన్నంటి యుండు వెండ
రగులుకొని వచ్చు నటుకె వర్షమ్ము లేని
ఈయభాగ్యపువేళ పైవెత్తి యవు
నన్ను రక్షించు కొను శోక సన్నమతిం.

౨౦

నేడు శివరాత్రి కడచినరోడు నీవు
పావనసువర్ణతటినీజలావగాహ
నమున పరిపూతవై పంచినావు నాకు
కాళహస్తీశ్వరుని కటాక్షముల మధువు.
నియడు. నను వెంటబెట్టుక నీవు మునిగి
నావు మొగిలేట శోకతెవు నన్ను విడిచి
నేడు భవజటాకల్లోలినీతరంగ
శీకరస్నాన మొనరింప నీకు తగదె?
నేడు శివరాత్రి కైలాసనిలయవిమల
వదనరేఖాముహుర్ముహురుదితమంద
హాసమున తరంగితమైన దమృతముగ్ధ
మతులితానందరాశి నీ యంతరాత్మ.

అంబికాస్తవము

శ్రీకము లైననీనయనరేఖలదివ్యసుధాస్రవంతికల్
పాదులుకట్టి నాహృదయపద్మము నీకరుణాప్రసాదమా
ర్త్యోదయదీప్తిలో నవనవోన్మిషితం బయి భక్తిగీతికా
స్వాదమరందముల్ బయలు ప్రాకెను నేడు కనుంగహింపవే.

ఈచవు లెట్టివో తెలియ నింతసుపూర్వము నవ్యభావముల్
పూచినతేనెలన్ తడిసిపోయిన నాహృదయాంతరమ్మునన్
నీ చిరునవ్వువెన్నెలలు నిండిన యాసక్తలప్రపంచ మం
చా, చిగిరించు నేని చరితార్థుడ నేగద నానునాటికిన్.

౨

చీకటికోటుకల్ విరియజిమ్మెను నాది ననంతభూములన్
ప్రాకి తమోవృతాంధయుగాలు మానుక దృక్కులు మూకలై భయ
వ్యాకులనుల్ మదీయహృదయాంతరభాస్వదఖండదీపికా
శ్రీకరకాంతిలో మరల రెప్పలు విచ్చి సుఖోచ్ఛ్వసిల్లెడున్.
ఏతొలినాడు నీవు వెలిగించిన దీప్తి ప్రకాశ హృదంతర
జ్యోతి నవాంతరాయసుమహోగ్రమహాప్రతికూలమారుతో
ద్ధూతమయ్యె చలించు ప్రణతుండను తావకవత్సలత్వసు
ప్రీతి తరలించి నాహృదయరేఖలలో ప్రవహింప జేయవే.

అంతులేని యాత్ర

యౌవనలక్ష్మి పల్లవిత మైనవసంతపుటెర్రసంజలన్
దేవి! త్వదీయపాదనఖదీప్తులు నాహృదయంపుమొగ్గలో
భావిసుమంపువ్రాకృతులు వ్రాసిన యప్పటి నుండి యాగ
జీవనధార నాప్రణయసింధువు పారు తదంతరమ్ములో.
నీసరసంపురూప మది నెమ్మన మందున ముద్రితమ్ముగా
మూసిననేత్రముల్ హృదయమూర్తి పయిన్ నెలకొల్పి యెన్నియు
జ్ఞానమయమ్ములన్ ప్రణయసాగరముల్ మథియించి నానోల
జ్జాసమమైన నీయమృతహాసము కొంచెము పేకరింపగన్.

ఈ మధుమాసపుం బ్రకృతి యెత్తిన మేఘపతాకలందు సం
ధ్యామదిరాక్షి రక్తిమెయి నద్దిన చిత్రము లంటి దివ్య తే
జోమధురమ్ము నీయునికి నూదిటి ప్రత్యయమౌ స్వవీక్షణ
గ్రామ మనంతమార్గములకై ప్రసరింపగ నాటినుండియున్.

ఏ జన్మమ్మున నా యశా బసిదియో యీప్రణ్యాసముల్, మన్మభాం
భోజాతమ్మున గూఢసూమాళ్ళు పడెనో యెంతభారమ్ము శ్రీ
పూజాద్రవ్యములైన సాహ్యాదసూనున్ పొంగించి ప్రేమాపగా
భ్రాజత్తుంగతరంగరంగముల పైపై నన్ను తేలించుచున్.

ఇది తలపై ధరించి నిను మెత్తిన నే ననురాగవాహినీ
ప్రవిమలసర్వతీర్థముల పాతరలాడితి నవ్యభావనల్
తవులగరాని యక్షయపథమ్మున నీ వొకమిన్కుచుక్కవై
దివమును బోలె భూతలము దిద్దుచు నుంట యెఱుంగ కక్కటా!

ఇక్కడ నేటి కిట్లు మెఱయించితి నీప్రణయమ్ము; నీవు నా
చుక్కవు; పూజకై వలయుసొమ్ము లివే కొను; పారవశ్యపుం
జొక్కున నాదుమానసము సోలినయట్లనురాగబంధముల్
స్రుక్కగ కన్నొరంగెడివు నా జపదప్రతినీక లొడ్డుచున్.

ఈ ప్రణయయాత్ర ముగియదే దింక ముగియు
దనుము, నా చుక్క పైననీ వమ్మదీయ
మానసాభ్రమ్ము నక్షయమధురరాగ
మూలమున యందు లీనమై పోవుదనుక.

ఫలశ్రుతి

ఈ తలిరుపాదముల చెమ్మ లెచటివే, ర
సాతలిన్ పులకరించు నా జాడలందు
ఈ యమృతహస్తమాతృక లెచటివే, ప్ర
సాదమాధుర్య మొలికెడు నాస్పర్శలందు;

ఈమనోజ్ఞ పాదిప్రసారేక్షణమ్ము
లెచటివే, శారదజ్యోత్స్న లీతలిందు;
ఓప్రణయలోకవాసిని! సుప్రసన్న
దేవతామూర్తి! నిన్ను నర్థించుచుంటి;
ఈమహాప్రేమమంత్రనేతృత్వమధుర -
సార్ద్రవచనమ్ము లెచటివే, యనుపదమ్ము
నాశ్రుతుల యందు నాయంతరాత్మ కరగు
నోప్రణయలోకవాసినీ! ...

శ్రీ ముద్దుకృష్ణ

చిట్టిశ్యామల

గాలిఅడుగులు కదిలితేనే
జేలగుండెల చెదిరిపోతుంది,
మా చిట్టిశ్యామల
దేనికొరకో వెర్రిచూపుల
వెదకిచూస్తుంది,
అంతలోనే
బోసినవ్వులు వెళ్ళబోస్తుంది,
మామనసులోపల
వెన్నెలట్టే విరిసిపోతుంది,
మళ్ళీ ఏమో
కళ్ళు తిప్పి కదిపి చూస్తుంది,
కళ్ళలోనే
వింతవెలుగులు వెలిగిపోతాయి
మాచిట్టిశ్యామల

ఇతరు లెవ్వరి కంటపడనీ
కాంతిచూస్తుంది,

మాలోని చేవో కలలు కదిపి
పలికితీస్తుంది! మాచిట్టిశ్యామల...



వెలకు దొరకనీ విరులసిరులతో
విరియ పూచినా విరులతోట నయి
సౌరభాలె నాసంపదగా ఇట
కాచుకుంటి నీకొలముదాకా!

ప్రేమకైపుకతన
కమున గులాబీ
బుగ్గ లెరుపునకె
సిగ్గుపడును గద,

ఈయెద వికసించిన
కొదమగులాబీ
యెద చేర్చక యెటు
కదల గలవు రా? ...వెలకు...

ప్రాయపుకలపుల
పాలవెల్లి ఈ
మల్లికహృదయము
మధుధవళము సుమి,

నామానసమే సిత
మల్లివల్లిక
మన్నించక యెటు
మరల గలవు రా? ...వెలకు...

మధుకర మంటని
మందారము వ్రాని
కాశ్మీరారుణ-
కమనీయమురా,

నాడెంకములో గల
సంచారశ్రీ
పొందక శ్వాదని
పొగల పట రా ?... వెలకు...

కోడెగాలి

కోడెగాలి
ఆడుకుంటూ దారిపోతూ,
బ్రతుకు తెలియాక
జగతి నెరగక
కలకలల విరిసిన
కన్నె పువ్వును
కన్ను గీటి కదిపి చూసి,
రేకుపెదవులు అని నొక్కి—
లోనితేనెల కొల్లగొట్టి,
ఏమి యెరుగని కన్నెగుండె
కామితాలన కలతపెట్టి,
ఆడుకుంటూ పాడుకుంటూ
మెల్లమెల్లగ జారిపోయాడు;
పోతుపోతూ దారి కలిసిన
పోకిరీపాటల్ని పాడే
తుమ్మెదలతో నెమ్మదిగ
తనప్రతాపం పరిమళాలను
గొప్పకొడుతూ కులుకులాడుతు
మీసాలకొసలే మెలతవేసి

ఆ పెంబ్రతుకు కపటాడుచేసీ,
వలపుపాటలు తూలనేస్తూ
కొత్తపూవుల కూడపోయాడు.
కొల్లబోయిన కన్నియలు
కొదమతేటుల దొంగమారులు
గుండెలోతున కుమిలి యేడ్చే
ఆ అమాయిక నాదర మ్మెవరు
నిర్దాక్షిణ్యజగంని?...

శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రి

అంకితము

నీకనుగోనలం దొలుకు నిత్యవినిర్మలమందహాస రే
ఖా కమనీయకాంతికళికల్ వయి సోకినయంత దుఃఖ శా
కాకుల మైననాయెద హిమాంబుకణశీతల మౌను, తమ్మిరే
యాకులనీడ పైకొనిన యాతపతప్తమరాళవుం బరేకా.

నాకును నీకు నెన్నిజననమ్ములసౌహృదమో పరస్పరా
లోకనమందె నాబ్రతుకులో నొకతీయనిస్వప్న మేదియో
పైకొనినట్టు లయ్యె నెడబాయకొలంది ప్రవృద్ధి నొందు స్నే
హాకృతి కొటునే యుగద అల్పము లోకకృతజ్ఞతల్ విభా!

నాకవితావనీవికసనమ్మున నామనిపంట వైన సు
శ్లోకుడ వంచు, కావ్యకళలోతులు ముట్టిన మేటిశిల్పి వం
చీకృతి నీ కొసంగితి సుహృద్వర! కొంచెమొ గొప్ప 'గౌతమీ
కోకిల' మా, నీయెడదకుం బులకింపుల కానుక లీయదే!

పెంపుడు నెమలి

మేదురవినీలమేఘాల మేలిముసుగు
వేసికొని వచ్చె శ్రావణమాసలక్ష్మి.
ధారణి ధరించె తొలకరి సారి యిడిన
యార్ద్రపురుగుపూవుల శాద్వలాంబరమ్ము.

పడిమిపూల నెత్తావులకసటు వార
వృష్టిముందటి తడిగాలి వీవ సాగ
ఏల యింతటి చక్కదనాల వేళ
నెగురులాడ రెక్కలు రావు హృదయమునకు !

నేఁ డదేమొ మాపెంపుడు నెమలికొదవు
గోడమీదున మెడ సాచుకొనెను గాని
ఉరుము లరిమెడిమబ్బుల తెరువుకేసి
చూడబోవదు, పురి విప్పి యాడబోదు.

ఆడటన్నను మానె గొంతెత్తి పిల్చి
కేక వేయ దాశల గిలిగింత లడర.
కోడెత్రాచుల నరగించుకొనగ జాలు
ప్రకృతి కేటు కల్గెనో యెడబాటుబరువు !

కన్ను తడియని మాకళోకమున నుంచి
నన్ను వెత నొంచె నీపెంచుకొన్నప్రేమ.
వానకారునృత్యము చూడ వాంఛ గొన్న
నాయెద ప్రవాసవేదనాచ్ఛాయ లలమె.

కుండపోతగ వర్షమ్ము కురిసెనేని
తెలిపోవును నా మింటినీలిముసుగు.
కాని యెదలోని విరహదుఃఖంపుబరువు
తీర దెట్లు నాకేని మయూరికేని !

ప్ర భా త గీ తి

విరహబాష్పతుషారమ్ము గురిసి కురిసి
కను మొగిడ్చెను హేమంత కాలరాత్రి
జీవచైత్రప్రభాత ... శిరమ్ము
మ్రోగుచుండె రోదసీ మూలమూలలను.

సప్తరథ్యప్రయాణ ఘోషారవమ్ము
సాగె తూర్పుప్రక్కపై మోహపాల్పైనమౌని.
నరు లుపేక్షించు స్పృణదశాంతరహితయాత్ర
క్షణముపైని వికచాంధపురగమన స్తోక.
ఓవిషాదప్రపంచయాత్రావిరాగి!
ఓనిరాశా పథైక పురాణపాంథ!
ఓప్రవాసదుఃఖాశ్రుసహయోగమూర్తి!

రేయి కాటుకకనులు జారినవిషాద
బాష్పవారి నొకేసారి పారబోసి
యామవధుప్రాంతరాహ్వాన సామగాన
మంచు మోసపు జీవనపాత్ర నెంచుకొమ్ము.

పూవుపూవున తావి సబులోనంగ
పూలపవన మెల్ల నిలువున పులకరింప
కోదమ తెమ్మెర పిల్లనగ్రోవి తోడ
పులుగు గొంతుక పాటలెకమ్మల విచ్చె.
అణువణువుగూడ శుభగీత లాలపించు
వందనోత్సవమందిరాలిందసీమ
నీరవగళమ్ముతో నిన్ను నిలువరాదు

భూతకాలదినాంతానుభూతితోడ
భావియుగముల కల్యాణపథము బట్టి
వెలుగునీడల జీవనవేణు వూది
పాడుకొనుము, యీనాటి ప్రభాతగీతి!

ఆషాఢ మేఘము

ఏవిరహార్తు డేని హృదయేశ్వరి సన్నిధి కేగజాలు వా
ర్తావహు గోరి రామగిరి నితంబతటమ్మున నేని చిక్కు, వా
పోవుచు నుండె నేమొ యని, పొంచి దెసల్ పరికించి చూచుచు
న్నావె ప్రవాసదుఃఖితమనఃప్రవణోత్సవమా, పయోదమా!

ఈయచలేంద్రు డౌదల ధరించిన మేలిహారంగు నీలిపా
గా యటు, వేగుబోక చిరుగాలికి నట్టిటు లూగు నిన్ గనన్
నా యెద కాళిదాసకవి నాటి యొకానొక యక్షు వేదనా
ఖ్యాయిక జ్ఞప్తి వారి కరుణార్ద్ర మగున్ స్వగతానుభూతిగన్.

లే దలనాటి యుజ్జయిని, లే దల కానగరీ ప్రయాణస
మ్మోదము, లేదు ప్రేమభరముగ్ధుడు నాటి గిరిప్రవాసి, భా
నూదయచిత్రితేంద్రధనురుజ్జ్వలమూర్తివి నీవె నాటి మ
ర్యాద ప్రవాసిబాంధవుడవై కనుపించెదవోయి నేటికిన్.

తరుణీమూరులు, ప్రేమజీవనదరిద్రాణుల్, నభోమాసకా
తరులౌ దీనుల దుఃఖబాష్పకణముక్తాపాళి వార్తాక్షరో
త్కారముం జోలె వహించి, యంబరపథాంతర్నిత్యయాత్రాధురం
ధరతన్ మానవు నేటికిన్ ప్రణయదౌత్యం బీవు మేఘోత్తమా!

తొలకరిపాటపాట జడితుంపరలన్ పయిపై గ్రసింపగా
దలచి, బలాకలుం గలరుతమ్ముల నావల నీకు స్వాగతో

క్షేత్రులం పచరించుచున్న యవనికో! తడిముక్కుపోలాల తావులం
గలసిన పైరగాలి తరగల్ చల్లచల్లగ సేద దేర్పగన్.
కౌటుకతేనెసోగ తెలిగన్నుల మొత్తెపుటల్లు జాక క
న్నీటికణాలజాలు కుచనిర్గుణహారత బాగానగా, ఎదం
బాటువగన్ నిశం గనెదు భామల పాటనలేః పాపటన్
నీటుగ తీర్చి దిద్దెవు నితాలినీటి మెరుంగుముత్తెముల్.
నీ యతనీప్రమానగమణీయున వాకృతి పండు వెన్నెల క
న్దోయికి కానరా, దగరుధూపసుగంధిల మాప్రియావిని
లాయితకేశపాశము హృదంకితమై వలపుంగలల్ కనం
బోయెడు వారి యిప్పటిఘనుల్ నవనాగరకత్వకింకరుల్.
మాసినవాసనామధురిమమ్ముల ధాళికశుష్కజీవన
గ్రాసపుమేరలన్ గడచి రానితలంపుల బోవు ప్రేమస
న్యాసుల నీరసంపు హృదయంబుల కేమిటి కిప్పు డీనభో
మాసనిరీక్షలున్, విరహమాధురులున్, దయితాప్రవృత్తులున్.

శ్రీ నోరి నరసింహ శాస్త్రి

అర్ధబిందు స్తవము

అల్ల రాముఁడు విన్నుఁ గరాబ్జములను
ధనువుగాఁ బూని రక్షోవధం బొనర్చెఁ
బార్థుఁడు అర్థించె నీదయఁ బాశుపతము
శత్రుసంహారరూప, నిన్ సంస్తుతింతు!
చైత్రియా శ్రోత్సుకత నేగు స్మరుఁడు నీదు
ఘనమహత్త్వ మెఱింగియే కాదె శ్రీల

ఫాలభ్రూవల్లు [illegible]
జలిపి [illegible] చుం
కలిన [illegible]
[illegible]
నీమనోహరమూర్తి [illegible]
[illegible] నీవు!
శీతజ్యోత్స్న [illegible] జగతి
[illegible] హరించి శోకామహాత్త్వ మెరిగి
ఈశుఁడే నిన్నుఁ దలఁచె [illegible] మాదు
నల్పవినతులు నీ కేల [illegible]!

కృష్ణవేణి

ఈయాషాఢ నవాంబుపూర్ణతటులతో నేకశ్రుతిం గల్పి త
ల్లీ, యీరీతిగ నిత్యయౌవనసుధాశ్రీ[illegible]గ మాలాపనల్
చేయం జాలితి వెన్నిమాఱు లిటులన్ జీర్ణించు నాబోంట్లకున్
బ్రాణం బింత చిగుర్చ నేర్పితివె అంబా, కృష్ణవేణీనదీ!
నిన్నా పెన్నటిదాక [illegible] ఎంతే జాలిగా జాలుగా
ఈన్నా వోపిక లేక నాకు వలెనే, ఒక్క[illegible] నేడు పం
పన్నా లీల[illegible] ప్రవాహమున [illegible]లాడుచున్నావు, నే
నిన్నీనాడును పోలి పొంగగల నా[illegible] తల్లి, కృష్ణాపగా!
నీ కూలంకషవాఃప్రపూరమున [illegible] బిందువుల్ కల్గునో
నీ కన్నీళ్ళవి [illegible] నే వటవె, వీరుల [illegible] మత్తిల్లి కత్తుల్
వాకల్ కట్టుచు పొంగిపొంగి పురలన్ [illegible] బునన్
నీ శౌర్యాగము పాడితే, యీవడా [illegible] గకే అప్పుడే!

వీకల్లోలకరాబ్జసంకేతముం గొంగం జూటవే భల్లినా
నా కాయంబుం బంధించెల్పువె త్పాదంభక్తిశరాసార ధా
రాకేళిజా, తనియింపనే శరములన్ గాంధర్వ సంపత్తిచే,
నా కౌమార మిగిల్చె నిల్పుగనె ప్రేక్షాహూత జన్మాంతమున్.

దీ పా వ ళి

కారుచీకటులు క్రమ్మి జగమ్మెల్ల కన్నులు కానని వేళన్,
దీపావళి దేదీప్యమానముగ దీపించెను నీ వేళన్.
ధారుణిలో గల ధర్మదీపముం జార్చినవా రీయసురుల్
అన్యాయంబను నంధకర్దమం బాక్రోపించిరి యసురుల్.
నిరత మిన్నంటి నిండి వెలింగెడి నీదివ్యాకృతి కాంతుల్
నేడు నిరంతరనీహారావృత నిస్తేజము లయె నెంతో.
ధర్మచ్యుత మగుధాత్రీస్థలిలో ధర్మరూప మెటు కాంతున్!
దీపించని బహుదీపజాలముం దీపావళి యెటు కాంతున్!
ధళధళలాడగ ధర్మఖడ్గమును ధరియించెద వది యెప్పుడో
ధర నన్యాయపు తమసచ్ఛటలను దళనము చేసెద వెప్పుడో!
ధర్మహీన మౌ ధాత్రీస్థలిలో ధర్మస్థాపన మరలన్
దీపావళిలో దిక్తతు లెపు డుద్దీపించెదవో మరలన్!

శ ర ణా గ తి

కనులు తిరిగెడి మేన వైక్లబ్యమ్ము గ్రమ్మె
హృదయమున చలించి క్షోభించె పెదవు లెండె
శౌరి నిను శరణార్థినై సింధురాజ,
దిక్కు లేనియనాథు డీదీనజనుడు!

దురితవ్యాపన్నాబ్ధిని బడి శోకించెడు
చెదరెడి అనర్ఘరత్న సంపత్తి నెల్ల
వైభవజడాన్మత్తు లీనుచు నెరిజల్ల
వెలయొసంగని అల్పబుద్ధులకు జడసా
రిక్త డని యూతని నపహసించు వారు
భువి విజృంభించు హీన మానవుల పగిది ;
ధీరగంభీరశాంత విస్తారమతివి
కావొ స్థిరవైన ఓ నిర్వికారరూప !
ఓ అపారగభీర, నీ యపారసంపద
అంతరము లేని నాల్క లడగియుండ?
అఖిలగురిదంబు భరణ, తొందరా గ్రజుని
బాష్పబిందు సందోహమే భాగ్యమాయె!.

వాసంత స్మృతి

నవచూతావలి పల్లవింపగ వసంతశ్రీమహోత్సవ దిగం
తవనాంతస్సుమల మత్తభృంగము చింతాగానముల్ చేయగా
చివురుల్ పెట్టి ప్రసూనకోశముల సుధాస్నిగ్ధాత్మనీపుల్ దురం
త వియోగవ్యథ నాకు మిత్రమ్మగు హార్దంబుల్ స్మృతిం బాయుటన్
మన మెక్కెండెలికాడు మన్మథునకున్ మాధుర్యపుం బ్రోక పు
ష్పవనోద్యానహృదయాంచలంబు సుసౌభాగ్యంబు కారిపికా
లి నితాంతార్ద్రమనోహరశ్రుతుల కేళీవాస మీ చైత్రు డా
య్యన నెంతం గొనివచ్చె సుప్రభాతయుగస్యాపూర్వశోకస్మృతుల్.
తరుగుల్మాళిని భవ్యశోభలను సౌందర్యాంబుధిం దేల్చి పు
ష్ప రసాకాంత మధువ్రతంబ వసంతావళ్ళి మామోదవా

గుర దోఁగింప జాలు నీసురభి సాకేత దివ్యమందారపు
ష్ప రసామోద సహోదరంబు ఎద ఘ్రాణశ్రేణులన్ గూర్చెదన్.

శిథిలంబై గతజీవమౌ జగతి మజ్జె దుఃఖ నొందించుచు
న్వథమిశ్రంబె పెత్తె వెన్ను దీర్ఘక్షాంతి కస్త్రాణంబు గల్పించుచున్
పృథివిన్ చూపనుతెంచి వచ్చి స్వర్గప్రాప్తి పర్యాప్తిగా మరి మ్రాతన,
వ్యథతో నూతనరూపమంద జేయుమ యోగాత్మయుమ్యానదుఃఖం బికన్.

ఏ కా ద శి

శ్రీమచ్ఛంకరభగవత్పాదుల
చెప్పిన భజగోవింద పద్యానలి
జిహ్వాగ్రంబున నుగ్ఘాటించుచు
జీవము విడచితి విన్నావా!

జలధరసంకులసంచార మ్మును
శార్వరి భీషణసంధ్యను బంధ్యాబి
అంబరంబు మేఘాచ్ఛాదిత మై,
అల్లన నిర్మల మగుచుండెన్.

శ్రీవైకుంఠుని దివ్యపదంబును
సేవింపం జను పుణ్యాత్ములకు
ఏవిధి స్వర్ద్వారము నిష్ప్రతిం బా
ఏకాదశితిథి ఏతెంచెన్.

అల్పాల్పంబుల మేఘాచ్ఛాదిత మగు
నాకాశంబున నస్తమిత చంద్రుం
డసితజ్యోత్స్నల నాకాంతరముల
నల్లన బరపుచు నలరారెన్.

కాయమున హిమమయమై పాదాగ్ర శైత్యము.
గళమున ఘర్ఘర కఫ మెక్కంగా
కంఠగతంబై ప్రాణపంచకము
కడపటివేదన సతమౌచుండెన్ ;

అపస్మారత్వమున మునుగుచున్న దశ
అంగిటనుంచితి తులసీతీర్థము
నారాయణవిభు నామోచ్చారణ
నాటితి చెవులను తల్లీ !

ఆసన్న ప్రాణాపానములకు
ఆప్తుల యప్పటి యాఘోషములు
అశుభాపహములు అఘదాయకములు
అని పలుకుదు నెట్లు పరమాత్మ !

భవదాదేశ స్వర్ణాక్షరములు
జ్ఞానవీధి గాఢాంకితమగుటను
అతియత్నంబున నా హృదయ పుత్రు
డాగితి నెట్టులొ తల్లీ !

నీ పవిత్రతర నిర్మల దేహ వి
నిర్గతమై జీవాత్మ వెడలగా
నీ పవిత్రతర నిర్మల దేహము
నిర్జీవంబై పడియుండగా,

హృదయాబ్జాంతర మొరియించుచు నం.
దిమిడక శోకపు జ్వాలలు
ఒక్కసారిగా నుద్రేకింపగ
నుద్ఘోషించితి తల్లీ !

జన్మజన్మముల సంచిత మగు నా
సత్కర్మంబుల సాక్షాద్దేవత
నీజన్మంబున నిజాలో భాగ్యం
నీవాక్కైతివె తల్లీ!

మధు గీతి

కంటికి మెరసెడి కనక పాత్ర మిది
కన్నుల కరవులు దీరెనె!
యౌవన దీపిక యార్ద్రిత వెలిగెడి
అందులోన నీహాలాగ్ని!

కణకణలాడెడి కాంతి నిచ్చునవి
కాదంబరి యిది క్రముంబు,
పొడిచిన బుసబుస పొంగెడిరక్తము
పొలుపు గలది యీవారుణము!

ఎర్రనినిప్పుల నెన్నెన్నిటినో
ఏరి చిదిమినది యీమదిర,
పంచబాణముల చంచలరసముల
వంచుచున్న దీమధుమధువు!

ఎగురుచు చిందెడి ఈమధుచషకము
నెరసిన పెదవుల ముద్దిడుమా,
చక్కిలిగింతల శరీర మంతయు
సంచలింప నీమధురసముగా!
కాలఘాత పటు నూటిగ హృదయము
చూడి పోవనీ సుమనసులుగా

నరనరమ్ముల బలు ఛురికధారవలె
నరకఁగ నిమ్మా నవమధువుల్ !

తటములు పొంగిన తామ్రపర్ణివలె
ధరింపు కుక్షిని ఈమదిరన్
ఉదయభాను ఖరపకంబు తమమటు
విదళ్చు జడిమము మధుధారన్ !

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ

సంధ్య వార్పు

సంధ్య వార్పంగ రండు - కాలంబు - వంధ్య మయి పోవు లెండు
వింధ్యహిమగిరుల దాటి - అర్ఘ్యంబు - చల్లుదము పొరనిండు...పల్లవి
కటిక చీకటి మాసెను - దుర్దినపు - కప్పు తెల్లెడ దీసెను
  చిటుకలో తూర్పుమింట - వెలలేని - చిత్తరువులను వ్రాసెను.
చంద్రబింబాలకు - పోటి - ఆ రాము - గండ్రగొడ్డలికి సాటి,
  తీండ్రించి పగము పొడిచి - సూర్యుండు - తేజరిలె నిద్ర దాటి.
మంద్రనినదంబుతోడ - మార్మొరసి - సంద్రములు మనల గూడ,
  సాంద్రప్రణవధ్వనులకు - దిశ లెల్ల - సభయముగ తిరిగి చూడ.
మరచిపోయినమంత్రము - జ్ఞాపించు - తరణితేజోయంత్రము;
  స్థిరము అగుచిత్తములతో - మన మిప్పుడు - చేసినదిదియే తంత్రము.

పెనుగొండ కొండ

పెనుగొండ కొండ - ఈ పెనుగొండ కొండ...పల్లవి..
  చనిననాటి తెనుగుకత్తులు - సాన పెట్టినబండ (ఈ పెను) అను...
రంధ్రముల బ్రవహించుతురకల రక్తధారలు గ్రాగి త్రేచిన,
  ఆంధ్రకన్నడరాజ్యలక్ష్ముల అరితినీలపుదండ - (ఈ పెను)
వెరపు లెరుగని బిరుదునడకల - విజయనగరపు రాచకొడుకులు
  పోరలబోయగ కరుదు గట్టిన - పచ్చినెత్తురుకండ (ఈ పెను)
తిరుమలేంద్రుని కీర్తితేనెలు - చెరసి దించిన కాపుకవనపు
  నిరుపమద్రాక్షారసంబులు - నిండి తొలకెడుకుండ (ఈ పెను)

ముసలి వైణికుడు

కలహాకోలాహలజనుల సౌఖ్యంబు చెడిన
భావవృద్ధుని నను బలవంతపరిచి
పెండ్లియింటికచ్చేరికై పిలుతు రేల ?

మద్దెలల సద్దులను మెచ్చ మరగినట్టి
మీ విశాల సౌధంబుల మిద్దె లెల్ల
నాదసుకుమారి నాదువీణామతల్లి
సూక్ష్మసంగీతమును చవి చూడ గలదె ?

ఒడలు కంపించు సాధన కోర్వ లేదు;
సాధువాదంపుబిరుసుల సైప లేదు;
మూగపలుకుల భావంపుసోగ లెరిగి
పులకరించెడుమనసుల వలచుగాని;
మాఖరముఖరాగమునకు నాముద్దు వీణ
జీవతంత్రుల బలిమి ద్రెంచికొన లేదు.
పెండ్లికచ్చేరికై నన్ను బిలుతు రేల ?

ప్రబంధకవి

ఇంత వృద్ధుడ వంతయు నెఱిగినావు,
తెలిసికోజాల వేమి మా తెలివిలేమి!
అర్థమే కానిపద్యము లల్ల నేల ?
వీధివీధుల వినువారి వెదక నేల ?

అచ్చుతేటల తాళించునట్టి మనుష్య
[illegible] కూర్చ గలవె ?

పూత లేనట్టి వాతలో పాలవు నెరుగు
కన్ను లెవ్వరి కున్న వీకాలమందు ?

భావకులు క్రుంగి యున్నట్టి బంధములను,
అది యంతము లేని నానార్థములును,
నోరు తిరుగని పదముల తీరుపులను
విచ్చి చూపేవ్ర గాని నీ వెంట దిరిగి
తెలిసికొన మాకు బ్రతుకులో తీరి కేది ?
మరచిపోయిన జ్ఞాపింపుమార్గ మేది ?

శ్రీ పింగళి – కాటూరి వారు

భిక్షాగమనము

(సౌందరనందములో)

ఉమరాజోపలఘట్టనాసుభగమై వ్యోమమ్ము జుంబించు మేల్
పడకింటన్ లలితోపభోగకలనాపారీణుడై నందు డా
మదతిన్ గూడి యిటున్న వేళ, బిరిచెన్ మధ్యాహ్నభిక్షార్థియై
గడపన్ మెట్టినగౌతముండు 'మమ భిక్షాం దేహి' యన్ వాకునన్.

అనుజన్మావసథం బట్టించు మది నెయ్యం బూనునో, లోనికిన్
జనునో, నెమ్మొగ మెత్తి కన్గొనునొ నిష్పంగుండు శాక్యర్షి ని
ల్చెను దద్దేహళి నవ్యగేహములబోలెన్ రెప్పపాటంత, పో
యెను దారిం బడి 'యస్తి నాస్తి' యనుపల్కైనన్ వినన్ రామిచేన్.

అగురుగంధమును లొద్దుగపూలపిండితో
జలుగులు సోవును తెలుప [illegible]

నీహారవారి పన్నీరు సాళొళ్ళగా
నీరాటకై కల్పు నెలత యొర్తు
కమ్రకస్తూరిక సాంకవగంధమును గూర్చి
కలపమ్ము మేదించు గలిగి యొర్తు
పచ్చకప్పురము జాపత్రిరి జేర్చి త
మ్మళపుజిల్కలు జుట్టు మెలత యొర్తు
పూవుటెత్తులు గ్రుచ్చు బూబోడి యొర్తు
భర్తృకౌర్యార్థ మటునిటు బరచు నొర్తు
ఊడిగపుగాంత లిట్లు నియుక్త లగుట
నెవరు విందురు బుద్ధయోగీంద్రుపిలుపు?

చెంగుచెంగున బర్యాయసేవకొరకు
నగరి కప్పుడు చనుదెంచె నాతి యొకతె
యాచరిత్రమ్ము నిటు తిలయింప నున్న
దైవవశమున మునినివర్తనము గాంచి -

గడితపుజెట్టు పుట్టెగద, కౌర్యనిమగ్నతజేసి యింటిలో
నుడిగపుజేడియల్ కనగ నోపరు గావలయున్, మహానుభా
వుడు చనుచున్నవా డురక పూజ్యవిగర్హణనింద స్వామిపై
బడునొ మరేమొ యే దెలిపివచ్చెద గా కని నందుచెంతకున్

చని విన్నవింపగా, ని
ల్వున నీరయ్యె రాసుతుండు, పుల్కుపులుకునగా
దన ప్రాణకాంతమోమును
గనుగొనుచున్ బలికె నిట్లు, కళవళపడుచున్:

అన్నఖుటే, మహామహిముడట్టి జగమ్మునవారల నెంతయున్
మన్నన సల్పుచున్ గురుడు మా కన దైవముగా జెలంగు భో

కోన్నతుడట్టి, యిట్టు నిబిడానుపగతుండయి భిక్షు వేడి, య
న్నన్న మరే మనన్ - మగిడెనట్టె, చెలీ, కను, నాదు భాగ్యతన్!

ఎంత ప్రమాదము వుట్టెన్
కాంతా! నన్నును మఱింపగదె, పూజ్యు డతి
క్రాంతు డగుమున్న చని ప్రా
ర్థింతున్ బాదముల వ్రాలి, తెచ్చెద మగుడన్.

అని సరసీజాక్షి మగున్నంజలి పట్టి యనుజ్ఞ వేడు కాం
తుని గని, వెచ్చ నూర్చి, నవతోయజచారువిలోచనమ్ములన్
దొనదొన బాష్పముల్ దొరగ, దొయ్యలి నన్నెడబాసి యేగెదే
యని మెయితీవ తూల, బ్రియునక్కున వ్రాలి సగద్గదమ్ముగన్ -

ప్రాణనాథ! నానిధానమ్మ! నాదు
కంఠహారమ్మ! నాకనుంగవ వెలుంగ!
గురుచరణసేవ సాధింప నరుగు నిన్ను
నెట్లు వారింతు, గాక నిన్నెట్లు పనుతు?

అనుకొనినట్టి యీ విరహ మక్కట! తీరనిదౌను గదా! ప్రియా!
మనసు వశమ్ము గాక పలుమారు ననర్థము శంక చేసెదన్,
జని యటనే విలంబనము సల్పకుమా! యిట నున్న యట్లు నా
యనుగ! విశేషకమ్ము తడియారకమున్ జనుదేర గావలెన్.

పలుకుబడి నింతలో వేగి వచ్చితేని
విడని గోర్కెచ్చు కౌగిలి విందు, ముద్దు
దొంతరలు, దొంతరల ముద్దు—, లింత యేల
కానిపించెద నాయనుగ్రహమహిమ్ము.

అని యనురాగలాలనము లారగ, గూరిమిమేర దైయిన చం
దనఘనసారగంధకలనా కమనీయదృఢోపగూహ బం
ధన మెటు లెట్లో విప్పియును, దన్నెడ వీడగ లేక, వేణుని
స్వనమధురోక్తి వేడుచెలువన్ బ్రియు డల్లన బుజ్జగించుచున్ -

వలవనిజాలి వ్రాని నను వారణ సేయుమ; జేలపై కనుం
గొలుకుల నీరు నింప కటిగో! సుమవేష్య దతిక్రమించెదన్,
జెలి! కను చూపుమేర, నపు డెచ్చెర నంపిన వత్సవర్యులన్
సలిపి భవత్పదాంబురుహసన్నిధికిన్ జనుదెంతు నింతలో.

అనుచు నూర్చి, పత్రసమంచిత మగు
నాననమ్మును దడవి ముద్దాడి, రాజి
సాతిరంజితచిత్రాంబరాళితోడ
నందు దుస్సట్టుకొనె వయనమ్మునగ -

వెక్కినవీనులున్, జడత వెక్కొనుచూపులు, విన్నబాటునన్
స్రుక్కిన మోముసై పరక్రతు-ఫేన నిబ్బకురంగి యోయనన్
జక్కరబొమ్మ యంత జలనమ్మరుచూపులు ధ్యానమగ్నయై
చెక్కిట జేయి చేర్చి నిలిచెన్ బికబిక్కన కొంతు డేగగన్.

బుద్ధగత మైన పెనుభక్తి పొంగు లాగ,
పెలదిపై రక్తి లాగె స్వైర్యశుక కతన;
నార్త్రికల మధ్య హంసనా నొప్పె నవుడ
నిశ్చయమ్మగ గదలక నిలవ కతడు.

ఎడయని ధర్మరాగ మెటులే నొకవంకకు ద్రోసి తోయ, రెండుమూ
డడుగులు ప్రేమధర్మ మపు డాతని వెన్కకు ద్రోయుచు, నీగతిన్
విడువక రెండునొండు వెనువెల్లువపై నెదురేగునట్టి యు
ద్యుత్తమువోలె నేగె నెటులో యుడుగడ్డున వెన్క త్రొక్కుచున్.

ఇటు లొకకొంత యేగి, తుద కేనుగునో గుహ నున్న భీతి యో
క్కట, దడి యారునో మకరికాలత యన్న భయం బొకంట సు
త్కటమయి పైకొనంగ వెసగా లొక్కలదిక్ జనజొచ్చె దా వటా
వటీ బెడ పెద్దయంగ విడి యూర్పులు తోరములై చెలంగగన్.

శ్రీ మంగిపూడి పురుషోత్తమ శర్మ

కోయిల

తొగరు జిగి తేరు నునుమావిచిగురుకొనలు
కొరలి కుత్తుకబంటిగా కొరికి తినుచు
తద్దయును రేగు ప్రేమగీతాసుధలను
కో యనుచు పాడు కోయిలకొలము నాది.

నాకులస్వామి నిఖిలగర్వైకభూమి
దివ్యయౌవన మాంగల్య దీపరేఖ
కువలయానంద జీవనోత్సవ విధాయి
శ్రీవసంతుండు ఋతురాజశేఖరుండు.

నానెచ్చెలువు సత్యవికచప్రసూనమధుప
గాన ముఖరితమోహనోద్యానసీమ.

నాయనంత చైత్రమున నేస్తాము సుభగ
తరళ సురభిళ వాతపోతములె కొని
పుడమి వడకింపు చలిగాడ్పు నుడియబోదు.

లేవు నానీలనభమున లేశమేని
లోకమును బిట్టు ముంచి చీకాకుపరచు
నిబిడనీరంధ్ర దుష్కాలనీరదములు.

నవనవోజ్జ్వలాచ్ఛతతు లౌ నాయుషాంగ
ణముల నలముదు పులిన మహాతిమిరరేఖ.

నా నవారుణ వారుణీ శోణనేత్ర
కోణముల నశ్రుకణములు కూడ నెపుడు
గద్గదిక లేదు నా మత్తగళమునందు.

కలదు నా కళాకాంతి గానమందు
జగతి నడిపించు వైద్యుతజ్వాల యందు.

భువియె నందనవనముగా బాగులుకొనగ
మానవుడె దివ్యజీవిగా మసలుకొనగ
బ్రతుకె రసపూర్ణపటుగాన బంధురముగ
పాటయే జీవనపు తేనెయూట గాగ
భావ మూపులే నా జాతిపాట తెరగు;
బ్రతుకు మీటులే నా జాతిపాట హోరగు.

శిల్పి.

యుగయుగమ్ములుగా నొక్క యోజ సేసి
నరుని నిర్మించినాడు విశ్వమును మెరయ
మృణ్మయమునుండి శిల్పి మేలుకొలిపి
బ్రహ్మ తన ప్రతిరూపంబు పరిణతముగ.

నరుడు ప్రస్ఫుర త్తనవ సాహసాన్విత గభీర
పూర్ణసత్యమ్ము వీక్షించు పూనికతోడ
ఏండ్లుపూండ్లనుగా తపియించి భూరి
తేజ మానంద బ్రహ్మమూర్తి రచించె.

తనమనికి సఫలంబౌట ధన్యుడ నని
తనివి నని బ్రహ్మ శ్రీలోన సంతసము మీరె;
ఇంగితానల్ప శిల్పసౌందర్య మరసి
ముగ్ధుడై దివ్యవిస్మృతి మునిగె నరుడు.

స్వేచ్ఛా గానము

నాతనువు కర్మపాశముల నద్ధసూత్ర
రాజిపరిష్కృతాయఃపంజరాంతరమున
శృంఖలాబద్ధమై పడియుండెఁగాక;
నామది విహారపథమున్ నధిగమించి
దివ్యగగనము దాటి సుశుభదీప్తులందు
నిత్యస్వేచ్ఛావిహారియై నెగడుచుండు.

నాకనులు తారకాకిరణపరంపర
మును చొరంగ రాని గాఢతమోవృతములు;
కాని మాహాత్మ్యదివ్యపరిప్రకాశపుంజ
నవనవోన్మేషమై వెల్గు నాహృదయము.

నేను యమభటులంబోలు నీచదండ
నాధికారిచిరస్కారదారాభిఘాత
ముల కనుక్షణము నిక యొగ్గవలెంగాక;
ఐన విశ్వజననీ కరుణార్ద్రమధుర
లోలదృఙ్మాలికా రాజలాలితుండ.

కొలిచి దినమును నాకిడు కూడు కల్ప—
లైన ముక్కలు హేయపదార్థచయము;
నారసన చవిచూచెడునది నితాంత
పరిపాకితమధురరసాయనమ్ము.

నాశిరము క్రూరనిశితకంటకకిరీట
పరినిపీడిత; మైనశ్రీశిఖరగతధాత్రి
భువనాధరబ్రహ్మాండబ్రహ్మ సమస్తగము.

వారియొడలు డస్సి క్రుస్సి నానాట శల్య
శేష మైనను లోన విశిష్టవిమల
దివ్యకాంతిమయామర దేహ మొండు
దినదిః ప్రవర్ధమానమై తేజరిల్లు.

శ్రీ భమిడిపాటి రామ సోమయాజి

నా పాట

గొంతు పోయి స్వరమ్ము రవంత రాని
పైకి, వెలువడకున్నను పాడుచుంటి;
మూగ నైనంతమాత్రాన మొరల వినవొ ?
వినిన మానిన నేను మానను ర స్వామి !

ఈమహోన్నత పర్వతభూమిలోన
వెలు గెరుంగనిలోయలో, శిలలపైన,
పారు రనుచు పాడుసెలయేటి యొడ్డునందు,
కాల మెరుగక పాడుకోగలను స్వామి !

అంతమే లేని నాపాటయందు జగము
లీనమైపోవు; నీవును లీన మగుదు:
ఈశరీరమె రాలెద రేమొ; దాని
విడుతు, పాటనుమాత్రము వీడ స్వామి !

చుక్క లన్నియు నీ రయి, సూర్యచంద్రు
లాకసముతోడ గరగి నాయందె కలతు
రప్పటికినైన నే పాట నాపబోను;
పాడుకొనియెద నీయొక్క స్వరమె స్వామి !

ఏమున్నదే?

ఒకసారి నిను జూచి ఉప్పొంగి పోయేను,
ఒకసారి నిను తిట్టి ఊసు రోసుకున్నాను,
మాటాడ పని యెంతో మరగి పోతున్నాను,
చెపితివా హాయిగా చెవులార వింటాను;
మబ్బులో నే మున్నదే, ఓచినుక,
మబ్బులో నే మున్నదే?

గాలిలో తేలేవు, గగనాన నిలచేవు,
ఉరుములో నురికేవు, మెరపులో మెరసేవు;
మెరపులో నే మున్నదే, ఓచినుక,
ఉరుములో నే మున్నదే!

తలవంచు వరిచేను తలలపై నాడేవు,
శిలలపై పరుగుత్తు సెలయేట పాడేవు:
నిలువెల్ల పులకలై కలగిపోయేలాగు
నిలుచున్న నను జూచి వలచి పైబడ్డావు:
నీలోన నే మున్నదే, ఓచినుక,
నాలోన నే మున్నదే?

నీతోడ నేగూడ నీలమేఘా లెక్కి,
నీతోడ నేగూడ నేలపై దిగజారి,
పూలలో, చేలలో, వనములో, వనధిలో
పాట పాడగ వీలుపడ దటే చెప్పవే,
ఆటంక మే మున్నదే, ఓ చినుక,
అందు కే మున్నదే!

నీ వెవ్వరో కృపాబ్ధి!

"తీరనికోరికల్, సడలక చేరఁజని నరెల్ప నీస్థలం
జేరి, నిరాశచే గలిగి నీరసమయ్యెను; మంగళోజ్జ్వల రే
ఖా రహితమ్ములై పెదవి కెంపులు చేవవిహీనమ్ము నొందెఁ; ఈ
తూరుపు సంజ శేవలును నీ బుగ్గల బట్టెను వేల కోమలీ!

ఆలలితాస్య కోమలనవాబ్జమురీతిని వాడియున్న ఈ
పూలసరమ్ము చేత గొనిపోవుచు, నొంటిగ నిర్జనప్రదే
శాలకు, సంజచీకటులచాటున నెవ్వనికోస మిట్లు ప్రే
మాలసితాత్మవై పరుగు లెత్తితివి చెప్పగదమ్మ కోమలీ!"

"కనికరపునీడ కద నైన కరవు కాతి
లోకమందున నీ వెవ్వరో కృపాబ్ధి!
అదిగో యాలింపు నవ్యదివ్యామృతముల
వెల్లువల జిమ్ము నాధుని వేణుగీతి!"

ఈ వృధివీతలమ్ము నిదురించిన చల్లనిమోములందు ల
జ్జా పరిపూరితాత్మ నొకసారి యురమ్మున వీణ వాని శో
ధోపరిశాంతసీమ వెడయూరువుతో శ్రుతి చేయునంతలో
సైపగరాని మంజులరసస్వరవేణుసుధ ల్వినంబడున్.

"అమృదువేణుగానవశనాంతరముల్ మెయి సోకి, పావన
ప్రేమతరంగమా ల్పులకరించి మనంబున పొంగిపోవ, ఆ
శ్యామలమూర్తి దివ్యచరణాంబుజ సేవను ఈవసంతసం
ధ్యాముల వీధుల స్వాదములాడుచు పోవుచునుంటి నొంటిగా."

భయము నా కేల ?

ప్రవిమలానంద మందానిల ప్రశాంత
శీతలోర్మి యాందోలికా ప్రాంతమందు,
మధుర హేమంత చంద్రికామానగీతి
సాగి దేవ అందు నుయ్యాల లూగు నపుడు !

విశ్వగర్భాన కార్చిచ్చు వెడలు తీవ్ర
శోకదావాగ్ని, పరశాత్రైకప్రవృత్తి,
చల్లనై, కన్ను లరమోడ్చి, శాంతదివ్య
ప్రకృతి మంజులగాన ప్రసక్తిలోన
మునిగి సడి లేక కొట్టుకుపోవు నపుడు !

అతితరోదార విశ్వాన నభయహస్త
మృదులస్పర్శేడదకాసుల మేను మరచి
సృష్టి పనివారలై నియమించు నపుడు !
వెర్రినై, బేలనై, బలపించి పోన
భయము నా కేల ఇంతవిశ్వమ్ములోన ?

శ్రీ భారతుల మార్కండేయ శర్మ

నేమి ధ్వని

ఔ నౌ నోయి రథీ, ప్రయాణము సగం బయ్యెన్; నిదాఘాంశుధా
రాసైకత్యము నొక్కఁ బద్దరిలి నిద్రాముద్ర వీడెన్; గతా
ధ్వాసైకాంతికదూరదేశముల కన్నార న్విలోకించి నీ
ఆసాళ్యం బలపోసికో, చలన దీపం బూశావో తప్పదో!

చివురుంగేలు కదల్చి శోస్యము వచించెన్ పల్లెత్రోవోట; బా
దవుల న్వచ్చిత; గర్వపర్వతముమీద న్నిల్చి గుర్తింప జా
లవు కాబోలు; ప్రణాళి విప్పి పుస్తో అజ్ఞాతుపున్ దాల్చు దు
ర్గవనిప్రాకృతగర్తసీమల మెలంగంగా ప్రయాణించుటన్.

వలకేని న్వివు మాటమాటకున్ పాత్రత్తు; పర్వెత్తు గు
బ్బలికా లొప్ప కలపూర్వదేశికపదప్రజ్ఞానముల్ సైకత
స్థలుల న్మాయక యుండ జూడ; వచలోర్ధ్వప్రస్తరాధారకన్
పులినంబుల్ రచియింప జూచె; దొన డోవు న్వినుడింప ద్రాకగన్.

గురి గోల్పోయిన ధన్విబాణమవు; నీకుంజోలె మా కెట్టు చే
కురు కోల్పోచి దివిం గ్రహింప అని చెక్కు శైసతులంగూర్చి విం
దుర- ఉల్లాసినిగా ద్వితీయశశి వౌదో? శారీశారాధురం
ధరతన్ లోకము ముంచికొందో? ఎటులైన న్వియత్తీర్ణుండవౌకా?

గతుకుల్ గోతులు దాకి కీచ్చు సడలంగా నేడ్చి ఆపై మహో
న్నతగోత్రాగ్రసమస్థలంబునన ఉండం గోరి తీ స్యందన
స్థితి గాలింబలె వేతరంగల విహీనవ్యస్తమై; నిల్చు ఆ
ల్ప కటీల్లల మొరంగి పోవు; ఎటులే న్వస్థుండ వైతందుచే.

ఏలా కన్గవ జేవురింపఁ బనఁ బన్న్యాసింతు! వివై ప్రపం
చాలోలానిలరంహాలిన్ వెలుగ దీపాంకూరము న్నిల్పి, ఉ
త్తాలోల్లోలలయప్రవాహములఁ దేలిం జాటించునా యంచు ఆ
శోలిం దూలెదు; కేటదాటి సుఖమున జూడాసటల్ చాలవే ?

కా ల స్మృ తి

అదిగో, అయ్యదిగో, అనఁ గనుటల్ కాయల్ గాదు; ఎద్దాని జే
చెదు; నైసర్గికభూతసంతతిన నీచే బద్ధవిభ్యాదు లెం
చెదవో? కాశ ప్రతిప్రకాశాంతసృజనాశీర్తనవిం జూడ దినా
యది; నాకై తరిపేచియున్న పనియుక్ వ్యాసంగముం జేయుదో!

సుకృతివి సారవత్స్వమహాశుద్ధి గడించెను నీసలాబి, కొం
దక తిని పూసి కట్టితివి చాలుచ? పంచ్భవిచిత్రచిత్రణ
ప్రకరము నీవ యాటకు దిశస్పృథువుల్ పడిపెట్టి పెట్టి ఊ
రక చెడిపోయెం; బిమ్మదము లాగల నైరిచ్ఛకవృత్తసంగతుల్.

ఓయి అమాయికా, నవనవోపితసృష్టిబడిన్ ప్రతిప్రఘూ
ణాయతసీమల న్నిలిచి అర్కుని పెద్దమెలుగు వట్టి; జొ
రా, యనుకొన్న చెర్వ్యకను స్వాంతము; నీకదృష్టరేఖ ముం
దై అరరి న్నిగించె; ఇక నారయుము మొండెకద్వాఃప్రఘూణమున్.

రాకాచంద్రికవోలె కైరవవికసత్ప్రస్ఫీతపల్యంక ని
ద్రా కౌతూహలివై సమాధిపదలోపః ప్రాభవం బూని దో
యీ, కాలాచిగ; లే, చెప్పేడ్వుతగ మోయించెన్ దమర్వాదు లిం
దే కాలాధ్వగు; డాగ డొకట్టనిసుడసుజే స్వవత్వాప్తుడై.

రసశ్లోక మొకండు నీయెడద వెళ్ళన్ రూపుగొన్నట్టి దు
ర్రమానుష్యకవ్యప్రవాహప్రసారం స్వం బాలిసేష్టిన జే
రచింపన్ బనిలేనాకో; క్వణాయి వేత్ఫ్త్స్వంబు ఘోషించు శెన్
రమై; తాన నిజప్రభాగము సు వ్యత్తింపించుకో గల్గెడిన్.

రవి బాబూ!

హృదయప్రహారంబుగ ఎటు నడచి పోయితివో ?
ఎదను గుర్తింప లే కింకను శిశుత్వ మట-
నిదురలో తూగుచుంటివి రవీంద్రకవీంద్ర,
ఇద మిర్థమంచు గుర్తింపలే నైతి నట-
అంతకాలపరిష్కృతాఖిలరాత్రులందు
సంధించితి ప్రభాతచారుప్రభల జేరి;
ప్రత్యూష సతి చెట్ట బట్టి వాహ్యాళితో
ఆత్మార్జితప్రభావ మలరించి యుందువు.

నీయశశ్శాలశాబ్ధి తోనిఖిలజగము
మునక లెత్తె- అత్మార్పణన్మణివి బాబు,
ఒకమనోహరగీతివై ఒలసియుంటి;
నేను దత్తానమను గాగ ఇచ్చగింతు.
నీమమతాపూర్ణకవిత విధాతృసృష్టిపరత
పో మట్టిడె ప్రతికృతి యని నామది సలరుదు
కరుణాశ్రుకలితపత్రకము గృహస్థధర్మ
ములను వాల్మీకి యొప్పుడో వచించె
కర్మనైరాగ్యసామ్యమహాశ్వప్రచా
రము నవ్వాని దెనన్యరక్తి బెంచె

కల్పనాకల్ప సంకల్ప శిల్పగంధ
చ్ఛాయ భాసమాన స్వప్నసరణి కీర్తి;
ప్రణయకైవల్య సంగీత గానోత్సవానా
ద్రష్ట శ్రీల సుగుణ ప్రకృతి జూపె
ఔపనిషదమృతపానము నొసఁగి పెంచి
తలఁచి విశ్వైకకల్యాణమంత్రము జపింప
జేసి సార్థ చూపితి; కారణశ్రేష్ఠ, ఒసఁగె
నిజకలాచయ మ్మూర్తిఁ బొల్చునదు కాంతి.

నీవచనంబు లీశ్వరుని సత్త్తిన నిల్చిన అర్చనా సుమా
లై విలసిల్లి, కాలగతి నష్టిని అసంఖ్యకవిశ్వరీకులా
గాదె! ప్రవక్త్ర సత్యములుగా వెదజల్లబడుగా రవీంద్ర, నీ
భావ పరిత్రపసారణుల భావిమలంకానన్నవి ఇంద్రజాలముల్.

పూఁ తోఁ ట

కలాయసుస్తోత్రితకలకంఠీకులకాకలీకలకలధ్వనితము
ఉషోగళగళజ్జగజ్జసహితాశిషోక్తి సంకలితపంజరాగము
రసలోలుపభృంగరాజసంగీత సుధాపరుగ్ధవిహాగతుందిలము
హసితకుసుమకులవిలసితప్రాంతశ్రీ సుషమయవిశ్వమోహనాలపనము
మధురమాకాంతకరకమలకోళ శిధిలవినిస్సరత్సుధాపూరము.

ఏమి పని రొవ్వరికి గాని ఈఊ పవన
వాటి పూ లేవి ? ఇటు ప్రతుంచి పారవైచి
త్రొక్కి తొందరపాటు చేసిరే తెక్కలెన్ని
ముల్లి క్రిందబడ్డవి ! కటా ! కాల్గొట్టి.

ఈ చవు లూహ్న్యకంఠమ్ము! తన తిప్పటు పొటుగ త్రిప్పి త్రిప్పి ఇ
ట్లాడక పూలు నగ్గి సదయించెనె! గొహ్న్యలు పిచ్చిపిచ్చి ఏ
గో చని చూచినా! కృపదయాగ్నిని విశ్వసజాల పెంచినా!
మాచినకొమ్మలా! తెరదు లూ... తోడం! వాత్రిచ్చి వాళలా!

పూ... తేనెలగి పుట్టలు విప్పి నవ్వుతు
  బాల అరుయుండే ట్ల నగలు ఉంచి?
సందేశములు తెచ్చి నంగమాసుత మాత
  లకుమర్త్య మాట మూల్గంగ నేల?
నిర్ఝరశక్తి రోన్నిద్రసంభావ్యజ
  శక్తిలలో ...ఎదగా తేలి దొంతె?
పధిక పక్షులకు ...ర్పణ్యరూం మెరుగగ
  శయె యుచు, అతిథ్యని నుతి కొంది!
తోటలోకి నాగరు లన్న పాటీవార
లేని కొలి విడుమంటరయో లేద? మిణికి
మిడుత లైర! దోహదశక్తి మొదలి-జోక్షి
రీ అనాథాంధపంగుహీనాయుతములు.

సరలస్వభావకర్షకునాగరితలాస
  శ్రిమశీకరార్జితద్రవిణ పడగా
తండ్రికీర్తికి సుతత్యాగమ్ము అగ్రజా
  పత్యాలమున ఆత్మబలియు మెరగా
యువనేత్రహాసస్థ హైందవజాతి ని
  ర్మాణవైదేశికపరిధయు మాసె
కృష్ణవాంశిక మాధురీవేణికలు కలా
  భీలయుద్ధాల ఏమూల నొదిగె

ఇది వసాన సంఘటనమ్ము అది పురాణ
ఎటులు గళోద్గీర్ణ సంస్మృతియొ ! అకట
ఆకులితశోకిత ప్రలాపమ్ములె !
ఇంక పత్త్రాన మెట్లు ఘోషింపగలదొ ?

హృదయవిదారివృత్తము కదే యిది; కోకిల, నీదు జీవన
ప్రదగళమాధ్వి యాచకోటి ప్రశస్తము పదా. హాళికి; పాణ్ము ప
న్నిదము గళదేన సందడి పెంపు దెగడింపగ మంటనో ఆడే
యిది; కడ లేని నూత్నతగ నిడ్చు మరుస్థలి; ఏల మూల్గగా ?

బ్రహ్మాంజలి

పోరిపోరి గ్రిమ్ము చంచలత గుర్తించుచు శీతమయూఖపూర్ణిమాం
కుర ముదయించు కప్పురపుకోదల నీరము లాడి, మించువా
దర తెలిపట్టుపచ్చడము దాల్చి సువాసనసజ్జికాంచిత
స్ఫురణ రహించుచున్నది ప్రభూ, శయినేతలు చెప్ప నేటికిన్ !

స్వైరపవనపరిఘ్రాణమున జారినమంజులపారిజాతమం
జరుల రచించి నీజలదజాలపినీలవిలాసరేఖ, పై
పొరల మిటారముల్ చెరగిపోవగ నీక తనూజవార్షణా
వరణమునందు దాచె; ననవా ? ప్రభు, చూచెదు హ్రీస్వద్భక్తులన్.

విరిసినకల్వపూజిగిలి వేదుల తోలకరిజల్లులం బరా
మరిసము బొంది ఆసురభిమార్గముల న్వేడలేక పీపు ?
మరయుసమీరణాంకురచయంబులతో కుళలంబు లాడి నీ
నిరవధికౌతుకంబున నేమని యున్నది నేటికిన్ ప్రభూ !

రసపరోజ్జీవకలకాంక్షముగా స్వాదమ్ము లందనుం
దుల గళక్వణమ్ము ప్రేమభావకలనాక్షరము పుష్పాత్మతోడ సు
స్వరయుతరాసకేళినవ సంభ్రమమున ప్రభాత దోచి, కా
ౕర పిలు వాసించుచున్నది ప్రకృతియా, ... పుష్పితపత్రిసూనరాజిం
రియుచు నున్న వెంగలుప వేణు ధ్వనిసూన దోస్సదోగి క
ప్పరపుదుమార పుష్పకేతకీపూరసుగంధ బంధపూరితంబులై
రణసమీరవారము లుపాంత్రముల సాగించుచువెల్లు నిద్ర నీ
ఖరళివిహోంగగీతికలె మోహనిశిచో ఇంకనూ అలాగనే!

శ్రీ అన్నమరాజ శర్మ

కవి జీవితము

కవికుమారుండనై పుట్టినారమను
సతతపరిణామకాలపథవీథి
స్వీయజీవితకావ్యగ్రంథపత్రి
తాలిచిన్నెలు ముద్రించి కడగుచుండు

శర్వరీస్వప్నబంధమ్ము సడలిపోవ
వలతినవ్వులు మోములం దలమికొనగ
విచ్చుమొగ్గల సైక్యమై వేగుజాము
పాడుచుండును జాలి విభాతగీతి.

శ్వసనసంచాలనమున కిసలయములు
గుసగుసలు వోవ నొంటిమై కూరుచుండి
హృదయకావ్యమ్ము నొకమారు చదివి చూతు
వింత జగత్ప్రబోధముల్ వినెదు నేడు...

సమయ తూలి [illegible] సుఖ సూత్రి
పశ్చి [illegible] నా [illegible] జేళ,
స్వప్న సీమల [illegible] చ్ఛాయలు స్రావ
చెప్పి [illegible] హస్త జెండు ముంపు.

శాస్త్రములా [illegible] శ్శబ్ద తెర
[illegible] వ్రాసియున నదికట్టి తెర,
ప్రకృతి [illegible] గమర
స్వప్న [illegible] సుగన్ధ సించు!

[illegible] తెరా, త్రిదివ [illegible] మనంబున దా
భావనం [illegible] గతుల
ప్రతి [illegible] హస్త [illegible] వస్థ గనుచు
దుఃఖ సహృదయ [illegible] తో [illegible] రించు.

ప్ర త్రు యము

పరిణయుని, గులాబి మొగ్గల పరిహసించు
నీ [illegible] మిత్రిన నృత్యమాడు
రక్తి [illegible] రాగరసము జిందు,
[illegible] గడుగ [illegible]

రామ [illegible] తు [illegible],
మాధవీ [illegible] నిలచి
వీణ [illegible] వేల మైన
ప్రేమగీతము [illegible] గరమ్ము

[illegible] తా [illegible] విన
[illegible] గో [illegible] కలదో,

వనకురంగీవిలోచనా ! భయము దక్కి-
రమ్ము, నాతోడ ప్రియసామ్రాజ్యసీమల.
చెలులు లేకుండు సుంతయు జింత వలదు;
తరళనేత్రిలు హరిణకాంతలు నిరంత-
రమ్ము నిను గూడి మోహనారణ్యసీమ
లీలమై నడతెంతు శంపాలతాంగి !

లేతమామిడికొమ్మల మూత లిడుచు,
గండుకోయిల జపియించు గానమునకు
గల్పనయొనర్చి యర్థముల్ కవిని గాన
పాటలాధర, వినిపింతు ప్రతిదినమ్ము.

పవలురేలను భేద మేర్పడక శ్రావ్య-
రాగముల జిల్కు సెలయేటి రావములను
రమ్యనీకర శీకరమ్ము జేరంగ రమ్ము,
అబల, నంబోధియింతు ప్రేమరహస్య మొండు !

మీరాబాయి

పరవశోత్సేక భవదీయ బాష్పపూర-
మిగిలెనో లేదో; వలిమంచు ప్రొద్దులందు
హృదయనీరాజనమ్మున వెలిగించినట్టి
కర్పూరపుదావు లారలే దిప్పటికిని !

ఆత్మసర్వస్వమును హృదయాధినాథు
డైనయమ్మమౌళి కర్పించి, అక్కటకట !
కుంభభోజనిక్రోధాగ్ని గూలినావు
బ్రతుకు నెరవు వెళ్ల మండుతో రాలిపడగ !

విరహావిహ్వలయై రాధ వెదకి, వెదకి,
విసివి కోపాన కృష్ణు శపించె గాని,
మీర, నీ వెంత సుమసుకుమారమతివో
బాష్పధారాభిషిక్తగోపాలు డెపుడు !

మర్త్యకవితాసుధావర్షివన్మంజులాతి
మంజులంబైన నీ గానమంజిమమున,
నీకు దుర్వార మెచటికో యెరుగరాదు,
దారి జూపింపు మాకలితటమునుండి.

మృదుమధురాగశ్రీయు మైత్రినహృదయవీణ
నన్నితంత్రుల భక్తినే యస్వాయించి
పాడి, చవలేజియొద్దుల బాడుచున్న
వీర ! నీప్రేమదాత్యమ్ము మీర గలదె ?

నీయశోగానకథనప్రణేతృమతిని
పాడుచుండు ఆరావళీపర్వతాట
వీ దరీఝరీకటకాశ్మవితతి ముక్త
కంఠమున భక్తిపులకితగాత్రి యగుచు !

శ్రీ పంద్యారం సుబ్బయ్య

వే డి కో లు

విరులం గొని పూజ సేతునా
సరసుల్ గట్టి బజాల వేతునా
సరసస్తోత్తుల గీర్తి సేతునా
కరుణార్ద్రాత్మకు గన్న శౌరనా !

పలుభంగుల నుండు నీగతిన్
దెలియంజాలితి, తక్కు-యజ్వప
ఙ్క్తుల చేతః ఎడందలోన నా
వలనం దృష్టి లవంబు పుట్టనే!

చిపురాకుల సద్దు నాలకిం
చి వసన్ దిక్కుల చెంత బోరుదన్
భవదంఘ్రినిబద్ధకింకిణీ
రవ మం చాత్మ దలంపు గూరుచున్.

శ్రమ మెంచక యన్నిసీమలన్
వెదకె న్నాపది నిన్ను గన్గొనన్
శ్రమ మూడ దచింపు మెందు నీ
విమలాకారము విశ్రమించునో!

విరులం గొని పూజసేతునా
సరముల్ గట్టి భుజాన వేతునా
సరసోక్తుల కీర్తి సేతునా
కరుణార్ద్రాత్మవు గమ్ము శౌరరా!

సముద్ర గానము

౧

ఇది మహోదారంజితనిశాంత మిందు నేను
చెవులు తెగ గోసికొనినట్లు శిలలు కరగి
పరవ నీపాడ దొడగిన పాట వింటి

అమృతమయ మైన గీత మంతకన్న
సుమధురము నీలసద్గళస్వరము జలధి!

ఇపుడు నీమది నిండెనో రోష మెంతొ పొంగి
పొరలుచున్నది. ఏదో మారుమ్రోగుచున్న
దదియు నీపాటవలె నున్నయట్లు దేని
కెరలి మ్రోగెడునో దాని నెఱుగలేను!
భ్రమసి దిక్కుల జూతు, నేర్పడదు దారి.

౨

మేఘపిహితప్రభ తావల్లకి మేళవించి
ఏకతంబున నీవు రో జెల్ల పాడి
చాల నలసితి, ఇదె గాఢసంతమసము
భూనభోంతరముల రెంటి బొదువుచున్న
దో సఖుడా, నిద్ర గూరు మే జాగరూక
తా సమన్వితహృదయుడనై సమీప
సైకతంబుల సర్కావిస్తృత మైన
నీరవోవృత్తి మరయుచు గూర్చుచుందు.

అటు లుండి శాంతిముగ్ధము
పటీరశీతలము నైన ప్రకృతిని నే ము
చ్చట లాడి తుదిని గాంచెద
దటాలున[illegible]భవత్స్వరూపధావళ్యంబున్.

ఏ శుభోదయవేళ నా కింపు గూర్ప
మేలుకొందువో! [illegible]

ఏలలితోరాగపుంజము నాలపించి
నీహృదంబుజ స్వభావము సౌహృదమున
నాకు నెఱిగింతువో! ఎప్డు నీకరములు-
నూతగా నాకు నొసగుచు ప్రాకునేల!
నీకునై వేచియుండు నిశాకరుండు
కానిపించనిచో కన్నుకలువరీతి.

ప్రకృతి పరిచితి

నీకమనీయరూపము గణించి పదంబడి నిన్ను జూచి పో
లేక యిటన్ నిలంబడితి లేచి, పరీమళ మానవిమ్ము చిం
తాకలితమ్ము నాదుహృదయ, మ్మట నాదట పొందిపోయు నే
డిం కనుగొంద మోనవవ్రాజ్వల చారుతరప్రసూనమా!

పొదుపుటీరండలో కదు భోలుచు తన్ను
విడిచి పోవొద్దు నని వెక్కి వెక్కి యేడ్చి
మంచుకన్నీళ్ళ గార్చు నీమాతృవల్లి
స్వాంతమున శాంతి గూర్చుమా సాగిపోదు!

శ్రీ. తెలికిచర్ల కృష్ణ మూర్తి

కాఙ్క్షలు!

నవవసంతపు లేమావిచిగురటాకు
నీడలను పొంచి గొంతెత్తి పాడుకొనెదు

కోయిలవిన్యాన, సుమదీగళీన వసించు
విడిచి వని మొగ్గలోనుండి కొడలు రేత
కమ్మతావుల జోలు నీకొన్న, పెళుపు
పలుకు తెల్లకు మన్న సౌరులంగ తూప్ప
యాలపించుదు కాబోలు.

మేలిపసిడి
చాయ తొలికించు నైతీవ జన్మనంపు
తొలిదినమ్మున తొడిగిన తనువుపూవు
సొగసు వికసించి మెల్లమెల్ల కదల జిమ్ము
ప్రణయసౌరభమును తీయదనము ప్రోలి
సంభ్రమాశ్చర్యములతోడ సంతసించు
చుందు కాబోలు—

ఒంటి గూర్చున్న వేళ
ప్రేమపుదలంపు రెక్కల విప్పి యెగసి
తెలిసి తెలియని వింతసీమల యథేచ్ఛ
సంచరించుదు దరహాసచంద్రికలను
జిలుకుచెలికాని యూహానకళల వెలుగు
మధురమోహనమూర్తిని మది లిఖించు
కొనుచునుందువు కాబోలు—

రహస్యము

తేటతేనియ దాలిచి తీయనైన
వేలపుతావుల విరజిమ్ము నలరుకన్నె
చెలిమి సేయంగ వగచుచు లలితమధుర
గీతముల పాడు నళిరాజు చేత మలర.

మహోదయము

అమధురగాన మాలించి యలరు లేమ
తన్మయత జెందు, నళిరాజు తన్ను జేర
నరుగు దెంచుచున్నా డను కరుణతోడ
ననుచు తను వెల్ల పులకింప నధికసంభ్ర
మమున గడ లెత్తి పరికించి వడకు, గాని
యెరుగ దించుక తనుగూర్చి యెల్ల దెసల
పరువు లెత్తుచు, నెదకుచు, వలపువాస
నలకె మది గోలుపోయి యానందవశత
బాడుకొనుచుండె జిలిబిలిపాట యనుచు.

తనజిలుగు రేకు మెయి మెత్తదనము, తనయె
డంద నిండారుపేర్మిమకరందరసము
తన గడల జిమ్ము మేటినెత్తావి నలుపు
నలరుకన్నియ యెరుగదు—

తెలిసి తెలియ

రాని జిలిబిలిపాటలో లోన నడగు
వరపు తీయదనమ్ముల కలిమి యళికు
మారు డెరుగడు— అతిసుకుమారమూర్తి
యైనవిరిచేడె తన్ప్రాణ మనుచు మివ్వల
మోద మందును—

మోహనస్వాదు గా॥

రసము గురియించు సుందరప్రణయమూర్తి
యాశిసుచుండె ప్రాణకాంతు డట యించు కలరు
బోటి యెటులొప్పంగు—

ప్రణయాన మునిగి తేలు
మృదులహృదయమ్ము లీరీతి మిమ్ముల వలచి
కదియుచుండు రహస్యమ్ము కలదె కాని
మోహావేశవశులౌను ప్రేమమగ్నులైన
ప్రియుల కేరీతి దెలియు—



నాముఖాలోకనమ్మె కంటకము వోలె
నీయెడద జెల్చి బాధించునేమొ నాయ
నాథ నిరుపేదబిచ్చదసంపు పత్ని—
నీ కతికఠోరముగ దోచెనేని సఖియ,
నన్ను క్షమియింపు మింక నెన్నడును గూడ
నాయభాగ్యపుమోము గన్పడకయుండ
దాచికొందును జీవితాంతమ్ము వరకు,

కాని, కాలంపుగతి యెన్నడైన గాని
విధివశమ్మున నీదు జీవితపథాన
నడు గిడుట కల్గెనేని నాయెడల నైర
భావ మిప్పటి వోలె జూపకుము సఖియ !—

ఈ వియోగగీతిక తెపుడేని నాయ
భాగ్యవశమున నీకంట బడెనయేని
ఆవల ద్రోయుము నీకనర్హము సుమ్ము సఖియ !

వలపుటాకలి వేగి నాపలెనె మాన
జీవితమ్ముల నొంటి గృశించు భగ్న
హృదయులకె కాని అటుగా బ్రతుకు గడపి
కలత నెరుగని సౌఖ్యజీవులకు కావు.

ఈవిరహగీతికలు శోకభావభరము
లివి పఠించిన నీవు నావెతకు కలంగు.
అవిరతానందవిలసిత మైన నీదు
జీవితమ్మున నను చింతసేయవు గదు
నెరుగుదును, కాని గాటంపు మరపు తెరల
నడగిపోయిన నాదు నెయ్యంపు కతలు
ఈవిరహశోకగీతి నాలించినంత
నులికిపడి నీవు మెరపుకత్తులవిధాన.



నేను మరణింతునని విన్న నిరంత
రమ్ము స్మరియించి బాష్పధారలను గురిసి
నీవు విలపింపకుము శోకదేవివోలె.
మనప్రణయమైత్రి యంత మర్త్యమ్మని యెంచి.

సృష్టితోలినుండియును నవిచ్ఛిన్నమైన
మన చిరంతనప్రేమసంబంధమునకు
నంతరాయము సంప్రాప్తమౌనె నేడు
చెనుగుమైనమ్ము నిన్నెడ చేయుకతన !

ప్రాణసఖి! ఈయానంతయాత్ర గడిపోయి
కలియుగాంతము సమ్మున్న పుణ్యలోకాల మరల,
ఎన్నడో వీడి, ఇల జన్మ మెత్తి యుంచట
కలిసికొనవలె చిర మొందరాయము వెదకి.

శ్రీ నాదెండ్ల వేంకట రావు

విరహము

ఎంత చక్కనిపాట నీయమంతగానమున
పంచుకొని మూగవై పోయియుంటివి యకట!
తొల్లి నీనుండి గానంబు దోచుచున్న
కోమలకరాబ్జ మేది? వీణామతల్లి!

వంచి తలపించి రెన్నాళ్ళు చెలిమిజేసి
తీయపాటలు నాల్గు పాడించి యొటకో
నిర్దయత నొంటి నిను డించి నిష్క్రమించ
విభవై పోయి యిటుల నిశ్శబ్ద వయితె?
దేహ మంతయు దుమ్ము వట్టినది, తొంటి
యాకృతియె మారి యెటు లైతి· వక్ర టకట
తిరిగి యెప్పుడేని అపాణి యురుగుదొంచి
మధురగీతులు పాడించి మనుపబోదా?

శాపగత వైనసామీరిచందమునను
నిజమహాశక్తి నెరుగక నిదుర నుంత
లేం మొనవేళ నిను మీట్ట లేప నేల?
కేడి విడనాడి, యీరీతి చేవ నేల?

కృ త జ్ఞ త

ప్రేమవంటిది మరి కానబో మటంచు
ప్రేమచేతనె జగ మెల్ల పెరుగు ననుచు
ప్రేమకొఱ కేమిడైన నర్పింతు రనుచు
ప్రేమకోసము ప్రాణముల్ విడుతు రనుచు
ప్రేమ వెల లేని యానందధామ మనుచు
ప్రేమ దేవుని కిం కొక్క నామ మనుచు
ఎన్నిగ్రంథాలు చదివియు నెరుగనైతి ;
నీచెలిమి గాదె నెచ్చెలీ ! నేటి కిప్పుడు
నిజముగా ప్రేమ యన నేమొ నేర్చినాడ,
మందబుద్ధి కవినిగా మారినాడ.
బహువిధక్లేశభరిత ప్రపంచమందె
నిరవధిస్వర్గసుఖరుచి నెరిగినాడ
నిర్భరానంద నిర్వాణనియతసుఖము
నిట్టిదే యుండు ననుచు నూహించినాడ.
ఇంత పరమోపకారి, విం కేవిధాన
నీఋణం బేను తీర్పగా నేర్తునొక్కొ !

ముద్దు పలుకులు

ఏమి రాగమొ-? తాళమో ? యెఱుగకున్న
పాడుచున్నది తెలియనిపాప యైన
దాని మనసింపదే శ్రవణీయ మగుచు
చేత మలరించు భవ్యసంగీత మెంతొ.

కూసినదె కూయుచున్నను కూత కర్థ
మించుకయు బోధపడకున్న దేమి లోటు?
మనసు రంజింపజేయదే? మధురఫణితి
కూజితం బొనరించెడి కోకిలంబు.

పొదలు వెన్నుని పొక్కిటిపువ్వు కొన్ని
వదనవనాన తొల్త తెలుసద్ద మొంపటిసుమల
భావ మెరుగక పోకున్న పరిమళ మిడదె
శ్రుతిహితస్వరశబ్దసంయుతము అనుచు.

పదము అస్పష్ట, మర్థసంపదయు నుంత
కుదురకుండిన నద్దాన కొరత యేమి?
తొట్టిలోపల నున్న మాచిట్టిసుతుల
ముట్టతేనియకాల్వ లుట్టిపడదె!

శ్రీ అత్తిలి సూర్యనారాయణమూర్తి

మేలుకొలుపు

పిల్లతెమ్మెరపడవలో ఒక
తెల్లవెలుగులపడవ నెక్కి
పల్లవాంగీ తేలి వచ్చావే
అల్లరాతిరి ఝల్లు మన్నాది బతుకుబతు కంతా,
ఓమల్లెపూవుల మత్తుదానా!
ఝల్లివిరిసెను హృదయవన మంతా.

పడవ శ్వేతతెరచాప లెన్నో
ముడవకే ఆగింది యానము
అడుగు తడబడు నడకతో నీ
నడుము జవజవలాడి పోగా
జడలో చుక్కల పూలు జాలుగా
విచ్చిన పెదవుల నవ్వు లాడా
కడిమిపూవుల పడుచుదానా
ఒడిని వాలితివే !

మేలుకొన్నవి నావి కన్నులు
మేలుకొన్నది నాది కంఠము
మేలుకొన్నా కొత్తలోకంలో
పారిజాతము పరిమళాంగీ,
చేరినది నన్నమృతకళ లమ్మా !

నీవు—నేను

పూవు విరిసినా రేచుక్క మెరిసినా
నీవె నాకై వెలసినా అన్నభావమే !
వీణాతీగల వాలి శ్రావ్య ప్రసరించినా
కోమలసరాగమై కూడ ప్రవహించినా
నీవిలాసము లన్ని నావిందు కనుకొందు.

బహుళపరిమళపూర్ణ పవనమ్ము వీచినా
మెరుపూ చిందిన నీలమేఘమ్ము తోచినా
నీవె నాలో వెలుగు భావమ్ము కలుగునే!

ఆకాశకాముకులె అభిబింబించినా
గానమేళప్రగీతి కరగి నృత్యమ్మయిన
నేను నీ వని తలతు, నీవు నే నని కొలుతు!

పుష్పాపచయము

తోటలో పూలన్ని దోచేసినానె
నీపూజకే పూలు నేను కోసేనె!

పొదలు పొదలూ తిరిగి పూలమొక్కల కరిగి
పూసజ్జలో నొక్క పూవైన తేనైతి ...తోటలో..

తోట అన్నీ కదలి వాటికల తెనువిడిచి
ఆశ వదలిన పట్టి అడవిలో పడినానె ...తోటలో..

ఎటు చూచినా పూలు ఇంతింత పూవుల్లు
ఎన్నొ తావులు విరియు వన్నెవన్నెల పూలు
నరుడు పెంచని పూలు పరులు ఎంచని పూలు
దేవి నీకై వెలసి తేజరిల్లిన పూలు ...తోటలో...

తోటలో పూలన్ని దోచేసు కొనినా
నీపూజ కీపూలు నేను తెచ్చానే!

నారాయణ దాసు

విన్నానురా పాట కన్నానురా నృత్య
విన్యాసవీచికల విహరించు మధురిమలు.

పలుకు తేనెలు చిలుకు పద్యజాతి రాణికర!
కవిత కొదవ్యాన గంభీరవాక్ఝరా! ...విన్నాను...

ఆనదక లాస్నృత్య మానాట్యగతులలో
కరగించు లాస్యాల భరతముని ఆడెరా! ...విన్నామా...
శంభో పదమ్ములలో అంభోధి అరచెరా!
కాళ్ళ గజ్జెల మోత కంపించె కులగిరులు! ..విన్నామా...
సంగీతవిద్యలో చక్రవర్తివి నీవు
మహతీ విపంచికా మహనీయ రూపమవు! ...విన్నామా...
సప్తతి శరత్తులే లిప్తలై నడిచెరా!
వాగ్గేయకారకా, ప్రజ్ఞాధురంధరా! ...విన్నామా...

శ్రీ కర్ణపాలెం కృష్ణ రావు

కుమారి

నాకవితాన్వాని కందనినవ్యకళలు
హేమలత లయి పూలు పూయించుచుండె,
ఒకమహాసౌరభంబందు రెయొజిగి దిశల
బంచుచుండెను శీతలవాయువీచి.

చూడచూడగ వింతసొబగులు గురియుచు
పగడాలు బందు నావదనమందు
ఉండుండి పలికెదు ఊఁఊఁలలో నేనెం
వేదాంతభావముల్ వెల్లివిరియు
ఒకనాటి కోకనాదు ఒకనూత్నభావనలో
మాధుర్య మొలికించుమాట లూరు,
ఇంతింతలై శ్రీల నెగబోయుకనులలో
జగముల నేలుతేజంబు నెలయు,

ఆపడినంబును జూచు సర్వాంగములును
లలితసుస్నిగ్ధ మగుచు విలాస మొందవు
అమహాశిల్పి నిర్మించి యువని కంపు
చిత్రముల మేటిచిత్ర మీశిశువు కాదె!

ఒకక్రొవ్వడచేని, పాడేని ఊహ సేయ
వలనుపడకుండ, శాసించి నిలువ్రలీల
నన్ను నిర్వీణ్ణునిగ జేసినావు తల్లి!
నీకు దీర్ఘాయు రస్తు! సుశ్రీ కుమారి!

తిండ్లు పోల్దును జాలునే యింపు లొలుకు
నీదుముఖపద్మమును జూచి మోద మంద,!
పనులు పాటలు మరచి యీ ప్రబతు కై నీకు
అంకితము జేసినవాడను దివ్యానురక్తి.

సంశయము

అసలు, నీ వనువాదవు అవతరించి,
ఇంత లోవరించి యుండుట నంతరమోని
సత్యమా! ఏమొ! మాఋషీశ్వరు లబద్ధ
ములకు తల యొగ్గ రెండు నేకలనమైన.

మును లొసంగిన ఉపదేశములను గ్రోలి,
అమిత విశ్వాసమున వారి ననుసరించి,
ఆచరించితి, గాంచితి ననుభవమున
ఎదిరోయి సత్యస్వరూప మిం దిమిడియుంట

సాధనంబున సమకూరు ఔరా యటంచు,
పట్టు వీడక నమ్మి నీపాదాల బడితి
చిక్కియును చిక్కకుండెద విట తగవిది
నన్ను చిక్కుల బెట్టుచున్నావు నీవు.

ఏటి న్యాయము? దేవా! ఓ ప్రియుడ నాదె,
ఇంతకే నీవు నాకు లభించగలేవె?
అంత శ్రమపడి పెంచిన అంకురంబె
నైత ముకుళిత కోరకము పనసహాజకుణ్ణము.

ప్రేమతో నన్ను లాలించి పెంచుకొన్న
రాధ కనులనె నీవు కోరమున్ జల్లి
మాయబుచ్చితి వంట, నామాట కేమి
అన్నదాయంబు నీ కెంద రవని గలరో ?

ఆత్మార్పణము

అర్ఘ్య మెద్ది త్వదీయపాదాంకములకు ?
పసుపు లభ్యమానా పూజింప ననుచు
పెంచితిని, పేద ననటి, ఏమీయగలను !
ఆత్మ నర్పింతు మన్నింపు మమరనాథ !

అమృతలావణ్యమూర్తి! నిన్ను స్ఫురముగ
హృదయకమలమునన్ ప్రతిష్ఠించుకొంటి.
ఆలకింపుమా నా మొర లహరహంబు
పిలుకొను మోయి! అమరలింగేశ, నను.

అడుగు పెంచితి నీసేవ కతిశయాన
ధన్యతముడను భవదీయ దర్శనమున,
వదలి పోఁగింక నన్ను గాపాడుకొన్న
అమరలింగేశ ! ఆత్మార్పణంబు నీకు.

ఎవరి కేదుఃఖమైనను నెప్పుడైన
దర్శనము జేసి నిలువ నీధ్యానమందు
కరుణతో నాదుకొని వారి గాచువంట-
అమరలింగేశ ! నా పూజ లందుకొనుము !

శివు డనుచు, రాము డనుచును శ్రీధరుండ
టంచు, వేశ్వర భక్తాళి యనుచు సంద్రను
సర్వమతముల మిళిత మహాసార మీవె !
అమరలింగేశ ! ఆత్మార్పణంబు నీకు.

చూచి చూడనిచోట్లు నీ కాపయుంటె,
చక్రవర్తులయాటలు సాగుచుండె,
కాకపోయిన ప్రళయంబు గలుగకున్నె ?
అమరలింగేశ ! ఆత్మార్పణంబు నీకు.

అప్పుడు కవిసార్వభౌము దత్యధిక భక్తి
గొలిచి భవదీయపదములు గెలిచెనేమొ !
అతడు కనకాభిషేకంబు నందె గనగ
నీప్రసన్నతె హేతువు నీలకంఠ !

నాకు, అమరత్వ మిత్తువో ! కాక, నరుల
కందగా రాని భోగము లందఁ జేసి,
ఉన్నయన్నాళ్ళు నచటనే సాగుచుండెదో !
ఇచ్చవచ్చినగతి ప్రసాదింపు మయ్య !

శ్రీ పురిపండా అప్పలస్వామి

నా ప్రభూ!

నా ప్రభూ! నీపథాన సంధ్యాభ్రమాన
పై పొరలు నాశిరాన త్వదంఘ్రికా ర-
జో లవామూల్యభాగ్యమ్మె స్తోకదేహం
ఇటు రజనిగాఢ్పు లవుచే క్రమించె నోయి!

శ్రీ చరణనూపురారవాశ్లేషమునకు
దాచుకొనిన చివరియూర్పు తలగునేమొ
దాచుకొనిన చిరుదళాలు సడలునేమొ.

ఆపలే నోయి! ఈపవనాతిరేక
మీరజని లోహాపదదళనోరుభరము.

ధూళినై పొగనై తూలి తూలి విసు
లీమసపు దారులందొ జీర్ణించెదు నేను
ఈవు నాస్వామి! ఏ చిహ్నమేని కనక
కడచిపోదువు వెలుగుమార్గాల నడచి.

సుజ్ఞాను (

నీను మాజూసూ కుమారప పెరగకేము
నాకలలరాజ్ఞి ఆమె తైలా క్షమావి
నన్ను పిల్చె శుద్ధాంత కాంతార వాటి
తీయగళో పొత్తి పొన్నల తెర సడల్చి.

పైపలే దామె యింక జ్యోత్స్నా పరీమ-
ళమ్ము కొదమగులాబీల రక్తిమమ్ము,
ఇటు సహాయకునై నన్ను వేధింతు రేల
ఏను మంజుహాసభాషుడ నెఱుగరేమొ.

తరళతారకాదుగ్ధఫేనమ్ము విడిచి
నాకొఱకె నేల పడిన తారాకుమారి
ప్రేయసిరొము నాకు, భర్తృదారికయె మీకు.

రాలి పడెనేమొ ఆమె నేత్రాల నొక్క-
ఉడుకు బాష్పమ్ము చలియించు నుడుగణమ్ము
విచ్చునెద నాసకియు నిశ్వసించెనేమొ
జలదపటలమ్ము ముసరు జాబిలికుమారు !
కొండమబ్బునృత్యాలకే వెరగుపడును
ఈప్రళయదృశ్య మరొక్క తా నెటు సహించు !

ఇటు నిరోధింతు రేల, నాహృదయమునకు
హృదయ మామె, యుగయుగాలు వెదకుకొనిన
జీవనమ్ము, మీదారుణశృంఖలాల
ఎంత సంతాపపడిరొనో స్వేచ్ఛకొఱకు !

మీ రెఱుంగరు జన్మాంతమారి నేడు
తనకొరకు నాకొరకు జడాంతఃపురమ్ము
ఈకఠోరభిత్తమ్ము తృణీకరించు
ఎవరు నాదేవదేవి బంధించువారు !

తావిగా గాలిగా కోటద్వార మొడలి
నామనోహారి జాలిగా నాయెడంద

వాత్రిలి వసంతవేళ శర్వరీ రాగవీథి
పులకరించు సుధాస్వప్నములు కలిపినంచి

ప్రేమతీ!

ప్రేమతీ : నీ వొసంగిన పూలమాల
గళము సంధింపలేను త్రెంచికొనలేను
ఇంత సంతాప మింత ఆహ్లాద మొసగి
విప్రణయశక్తి నేమి సాధింతు నబల !

నే నెరుంగుదు జన్మజన్మాంతరముల
నీవు నాదానవే, యుగాభ్యుదయవేళ
సత్యవంతుడ నేను సావిత్రి నీవు–
మృత్యుగళమున కాలపాశమ్ము మనది.

నందనవనాల తొలంత వాసంతనాట్య
మాడినది నీవు, పాట పాడినది నేను
వెండిమబ్బులకోట, జాబిల్లిరాల
చలువ మేడలు మననివాసమ్ము లవి !

ప్రేమతీ ! నీవు పాడినపూలపాట
వినగలేను చెవులు మూసికొనగలేను !
నరకలోకంపుటెదల దొర్లించు నొకట
స్వర్ధునీశిఖరాల తేలించు నొకట.

స్వర్గలోకమ్ము పూలపందిళ్ళు కాల్చి
వలపుచింతల చిచ్చు మండింపనిమ్ము,
వదలికోలేను నిన్ను దేవీ! మదీయ
కవిత వీవు, గానము వీవు, ప్రాణ మీవు!

సంకేతమునకు

సీ.
కలల పెదవుల ఒక్క చిరునవ్వు విరిసి
నా బ్రతుకనిండ వెన్నెల పూత పూయు
సీ.
చరణమంజీర స్వన మిషే కదలి
నాయెద సహస్ర వీణియలు మ్రోగించు
మంత్రశక్తివు నీవు
నీపదము లంటి
కావ్యహారమ్ము,
హృదయ నీరాజనమ్ము
నీకునై కొని పర్వులెత్తెదను నేను
హ్రీమతీ! శ్రీమతీ! సుధాశ్రీయుతములు
పరిమళపునీతములు కళాప్లావితములు
అభిసరణవేళ నేల సంకోచ మువిద!
బయలుదేరుము ప్రేమసంకేతమునకు.

పాలి కాపు

నేను

రేయిజడలో పూలు రాలి రాలకమున్నె,
తొలికోడి మలికోడి కూసి కూయకమున్నె
ప్రియురాలి కనుముద్ర వీడి వీడకమున్నె
ఎట కోయి నీపయన మెవరోయి నీవు!

కనుల కౌతుకరేఖ కరగి పోనే లేదు
పెండ్లిపసుపు వ్రాత చెరగి పోనే లేదు
తొలి వృంగిలి పసిడి తళుకు మాయనె లేదు
మునికోల నీ కేల ఈనయాన మేల!

అతడు

పాలికాపును నేను బండబానిసను
మంటిలో నా బ్రతుకు మంటిలో పాట
మంటిలోనే వెతలు మంటిలో కతలు
కడుపె డొక్కలికొరకు కన్నెమ్మకొరకు
తల్లిపొందిది దిగజారి నడక నేర్చిన నాడె
నాతోడు మునికోల నా బ్రతుకు నీడ
పాలికాపును నేను బండబానిసను.

రేపవల వయసైన మునిమాపుదాక
మంటిలో నా బ్రతుకు మంటిలో పాట
పాలికాపును నేను బండబానిసను!

శ్రీ కొడాలి సుబ్బారావు

నతి

ఓంకారస్వరలీనమై నిగమనాదోపాసనాధీనమై
కైంకర్యప్రతిపాద్యమై భువనరక్షాదక్షమై తాండవా
హంకారాస్థిరచంద్రమశ్శకలమై త్యక్తప్రాప్తకాంతత్వమై
శంకాసంకులమైన నీ యునికి ఆశాసిద్ధి కల్పించుతన్!

తనవెఁగకన్ను మంటలకు దగ్ధుఁడు, కాంత ప్రియావిలాపమా
ర్గణపరిలబ్ధనైజకరుణామృతవృష్టిఁ బునఃప్రభూతజీ
వను డశరీరుఁడై తనిజపంబున కంతమునందు లోఁగిపో
యినధృతిమూర్తి మిమ్ము భరియించుత కష్టసుఖంబులందునన్ !

తనవేణుస్వనమోహితల్ పశులబందాల్ త్రెంచి జాబిల్లివె
ల్గున పాదంబులజాడ లారయుచు మొక్కల్ పెట్టుచున్ రాత్రులె
ల్లను బృందావనవీథులన్ తిరుగుచుండన్ యామునశ్రీతటిన్
తనుకుంజంబుల దాఁచిపెట్టెనొ సుధూర్తత్వంబు శంసించెదన్.

శ్రీ కృష్ణదేవ రాయలు

అకట రాజరాజు మొదలాంధ్రసరస్వతి నిష్టదేవతా
స్వీకృతిలో యజించి మురిపించి భజించెను : అంతరాంతరా
ర్చాకలనంబులో వల విశాంపతు లెందరో శీర్ష మెగ్గి వా
రీకడ నీవు నిల్చి వెలయించితి వంత్యసమర్చనావిధుల్.

అత డొక్కకవివర్యు నాదరించెనె కాని
కవి యన్న పేరు తా గాంచ లేదు
అత డొక్కకృతి నంది యుబ్బెనె గాని
తత్కాలకృతుల గుత్తగొన లేదు
అత డొక్కభాషనే అరయగల్గెను గాని
దేశభాషల చెప్ప తెలియ లేదు
అత డొక్కటె నడయాడజాలెను గాని
అష్టదిగ్గజయాన మరయ లేదు

అయిన నాతిడె పూర్వ్యుడై యలరుకతన
ఎన్ని లోపించినను తానె హెచ్చినాడు
అన్నికల్గియు చిన్నవాడైన నీవు
అతనితో సాటి కైనావు ఆంధ్రరాజ!

సీ ఆమూర్త దమాల్య వాసనలు వాణీసంభవత్కోజనా
ట్యాయత్తం బగువీణాతంత్రివయి భాషాటించె మాధుర్యముల్
స్వాయంభూప్రతిపన్నసృష్టి కవిజీవజ్ఞానవిద్యాగుణ
ప్రాయుప్రౌఢి మలంచుతజ్ఞా లిట చెప్పం బోచ్చి రెల్లప్పుడున్.

గండపెండెరముల కవుల కీవచ్చును
కవిహృదయము పిండగలడె రాజు?
వినుగంబారీల నెక్కింపవచ్చును
కవిమనస్సున కెక్కగలడె రాజు?
కృతి లెన్నియైన పేరిచి పుచ్చుకోవచ్చు
కవితారసము పీల్చగలడె రాజు?
పొగడింతలను వెలు పొందగావచ్చును
కలయూహా లరదుకోగలడె రాజు?

అది మహాయుగ సారస్వతాత్మ పండి
రాజుగా తెల్గుగడ్డ యరణ్యములను,
పరువమును కాంతి వీగని పారిజాత
పుష్పమయి నిల్చినది జ్ఞానపూజకొరకు.

పద్దెము వద్దె మొక్కుమణి పట్టిన దెల్లను పైడిచుద్ద అయా
విద్దె నెటుల్ గ్రహించితివొ వేయికి వొక్కడుగూడ నీవలెన్
దిద్దగలేడు కావ్యకళ తీర్చినయుత్తరపు పీర్లగా కథల్
సుద్దులు వర్ణనల్ ఘుతపుసొంపులు నీతులు గ్రుచ్చినావు పో!

కథ నడిపించుటీవి, మతఖండనముల్ జరిగించుధాటి, భూ
మి భవనయ్యప్రసక్తిని గమించెడిచాతురి, కాలవర్ణనా
వధులను దాటనేర్పు, కనువారికి నీ కవితాపితామహాం
బుధి ఒకనీటిబుగ్గ అయిపోవద త్వత్కృతవస్తుసృష్టిలోన్ !

అవునా శీతలనంబు, మార్దవము, చిత్తాకర్షణాధారభూ
త పరిస్థాద్భుతగోస్తనీఫలరసద్రావంబు నీపల్కులన్
తవులన్ లే దనుమాట సత్యమె భవద్ధాటీరాఘాటపా
టవసామ్యం బగుప్రౌఢిమం బమర ఘంటాటంకృతం బున్నదే ?

తొలిజన్మంబుల నీకై
నలిపినసాహిత్యపూజ సార్థక మయి మా
తెలుగున ఆముక్తముగా
ఫలియించిన. దెల్లకవులపైపై మెరుపై !

తుంగభద్ర

పరిఖావ్యాజముతోన చుట్టుకొని పంపాస్రోతమూర్తిన్రయసుం
దరనీలాకృతి త్వత్పురాద్రిచయబద్ధస్వాంగ యై వప్రబం
ధురదుర్గప్రతిబింబితాంబుదళనోద్యోగంబులో పొంగి శ
త్రురయంబుల్ పరిమార్చి నైజబలమందుల్ పొందె నాసన్నుతుల్.

నిగనిగలాడుసోయగము నాదే కాని
నీలిమబ్బులకు రానేర దనుచు
గబగబ నడచులాఘవము నాదే కాని
తెలిమబ్బులకు పట్టదే యటంచు

తళతళలాడెడు తళుకు నాదే కాని
  మబ్బుదివ్వెల నుత్తమాట యనుదు
జిలుజిల్లు మనిపించు చలువ నాదే కాని
  వర్షాభ్రముల రిత్తవాక్య మనుచు
సొగసులో పొరుదలలోన చుట్టువట్ల
చిందుశీకరములలోన జీవనముల
లోన పంపాస్రవంతిక సొనవులను
వేగిలు మేఘప్రవాహాల నేలుకొనును.

రాళ్ళు

శిలలు ద్రవించి రోదించినవి జీర్ణము లైనవి తుంగభద్రలో
వల గుడి గోపురంబులు సభాస్థలు లైనవి కొండముచ్చుగుం
పులకు చరిత్రలో మునిగిపోయిన దాంధ్రవసుంధరాధిపో
జ్జ్వలవిజయప్రతాపరభసం బొకస్వప్నకథావిశేషమై.

నునుపులు సానబెట్టకయె నూత్నము లెప్పటికి కన్పడే శిలా
గణములు, ఒక్కటొక్కటి శకంబుల నాటిచరిత్ర నూరిపో
సినయది తత్కళాప్రతిభ జీర్ణదుష్టవిధిప్రధాన సా
ధనములుగూడ విస్మయవృతంబులు కించిదుపాత్తదుఃఖముల్.

ఈ పెనుకొండబండ లెటు లెత్తిరొ ఆకస మంటలాఘవ
ప్రాపిత కార్యమా యిది సభాస్థలు లైనవి కోట లైన వం
తా పనివాండ్ర కౌశలవిధానమె చూపు బతే నవీనయం
త్రోపకృతుల్ విదేశపువిధుల్ పిన రంతయు నేర్చినారటో

కొక్కెముల్ రాతినొక్కులు గాగ ఉయ్యాల
సలిపినా డొకకొండపలక తొలిచి
సోపానములు రాతిసుళ్ళు గాగా నుయ్యి
కొట్టినా డొకకొండ గుట్ట తొలిచి
దూలముల్ రాతిబాదులె గాగ హర్మ్యము
కట్టినా డొకకొండ కటిని తొలిచి
వేదు తెల్లను రాతివిసపులు గా రచ్చ
దిద్దినా డొకకొండ బిబ్బ తొలిచి
సర్వనిర్మాణముల నద్రిచయము నందె
శిల్పి చేతిసాధనముల చెక్కినాడు
మరలు లేకుండ యంత్రశాలమహిమ లేక-
అమహాశక్తికిని హేతు వరయ లేము!
సర్వనిర్మాణమును శిలాస్థావరంబు
నాడు హంపీ వెలుంగు విన్యాసమందు
సర్వనిర్మూలనము శిలాస్థావరంబు
నేడు హంపీ నశించినపాడుస్థితిని.

శ్రీ ఊటుకూరి సత్యనారాయణ రావు

ప్రభాత సుందరి

మీనుమసిగ్గు దొంతరల నిండినతేజపరాలి కూరుముల్
తేనియవాకలై వలపుదీవల కల్లుగ నాచుకొన్న వే
హౌ, నవకమ్ము వోనిసమరోచిత లాలవలందు తేల్చగా
మానస మూపలేదు పవమానుడు ప్రేమరసప్రమత్తుడై.

కన్నులు వేయి చేసికొని కాంచి నిశాంతముదాక నెట్టులో
మిన్నక ఆపసందులను మేనరవాల్చెనొ లేదొ నీకునై
ఎన్నిసుమమ్ము లేర్చి హారియించెను ఈమధుమాసయామ సం
పన్నసుధామిళన్మధుర భవ్యపరీమళితాంగరాగముల్.

ఏరహోవిద్ధగీతి లాలింపబడిన
స్వాదుకంఠశ్రుతి కలాపనరణులందో
అలపించెడి మధుపశుద్ధాంతజనము
ఈశుభోదయవేళ నీకే గదటవె!

తెలతెల వేకువన్ పికసతీమధుకంఠపు సన్నతంతులన్
పలికెడిజీరలో సుఖము పైకొని నీమృదువృత్తశాఖపల్
తలపులు చూరవెట్టగ నిశాంతము పాడు నిదేమి? ప్రేమ వి
హ్వలతయు గానమై రసమునై వివశత్వమునై చెలంగునో!

భవిష్యత్తు

ఈయుషస్సులమసక తెగని కాంతుల రేపి
విశ్వమోహినిహృదయ వీథి పులకింపగా
వెన్నెలలు వెలయించునో—వలపులో
వేదనలు రగిలించునో!

విరికన్నెసిగ్గుతెర మరుగు నూరుపువెగల
సొగయువాసనగాలి నగమైనమాధవుడు
విధురభావము దాల్చునో—ఒంటిగా
వెర్రియై వెంటాడునో!

ఆ పాటునొక్క మునిమాపు వెన్నెల కైపు
కలువకన్నె సుధల్ కరగి పారిన కథల
కీ జీవితమె పారచునో — స్వప్న
లోకాల మధురిమె వలచునో!
అది పోతుమాత్రనే సుమనః సంతాన పరపు
అది యౌవనో? చరమసంధ్యాశరత్తుల కలికి
బాలిల్లి రేకరయేమో — మనసు
నీడల నమృతనర్తకియొ!

కవి : వాణి

కవి :

మలయపటీరగంధ వలమానవిభాత సమాగతానిల
మ్మ్రులకను తంత్రు లూగి, కనుమోడ్పులనిద్దుర నన్ను లేపగా
పలికెడు వీణ — ఏల పరిపాటిని రాగము మాని, మూగవై
కలత వహించె? ఈ బ్రతుకు కాంక్షలె తా నయియుండెయున్ ప్రభూ!

కలకల నవ్వుచున్, దరవికస్వరమాధుకరీసుధారసో
జ్జ్వల కలనాదగేయపరివర్తిత ఝుళంఝుళీపదో
చ్ఛలితవినూత్ననూపురల సన్మణికాంతుల నందగించు నా
యలికచ యీ హృదంతరపుటంచులకున్ వెలియై గమించునా!

ఏవిపినమ్ములందొ ప్రవహించెడి యేటికెరట్ల మబ్బుచా
టైన వెలయించువెన్నెల బయల్పనక్షత్రోవల బట్టిపోవురీ
తిగా విధియించుచున్నయది, తిన్నగ సాగుచు — కాళ్ళపాడకే
కావలె, యొందు కీడునవగాహమునస్థితి యామె కో ప్రభూ!

ఎన్నిజన్మలో యెత్తి సాధించుకొన్న
ఒక్కచే, ఒక్కయుదురేఖ —ఒక్కయమృత
కలశ, మొకమరున్నాట్యమేఖలయుతమ్ము
అస్మదానంద జీవితానంతసీమ !

తా నయివచ్చి లేపి పెరదాపల నైహికభోగతత్పర
ధ్యానము నూపి, నాదుపరిధానము చే మెలనైచి, ఏడకో
నే ననుకొనిభావరమణీయ సుఖస్ఫురితాచ్ఛలోక ను
శ్రీ నత మైనయానపదము చేరుకలన్ నడపించె నో ప్రభూ!

వా ణి :

మనసున కందరాని అతిమానుషమై అనుభూతభాగ్యమై
తనరెడియూహలే పదవితానము తేనియ లొత్తు గాయకా!
అనుపమమైనభావజగదంతరదివ్యమహస్సులోతులో
ఇనికిన నీదొసంగెడు కదిరమే బ్రతుకైనరసజ్ఞజీవికిన్.

తొలఁగితినా కవీ, ఎటుల దోచెను— నీ వెనువెంట నుండి, నీ
యుల్లఘుతపస్సునుం గలచు నారడి నూరటపెట్టు శాంతినై
మెలగిన జెవ్వరోయి! అనిమేషమనఃస్థితి నీవు నాకునై
వలుచనరై కృశించునెడ బాటును పాటును నేరకుంటివా ?

జారె మనస్సు, నీపదవి జారె, సుషుప్తిని జేసి హాయిలో
తీరము జేర్చునోడ కడతెన్నులవాయన శౌగలేక చే
జారెను యోగమం దదుగు జారెను —ఈశిథిలప్రసక్తిలో
జేరకు నీహృదంతరమునీడలలే వసియించునంగతిన్.

అనునయము

[అర్ధరాత్రి దాటినా నిద్రపోవటం లేదు రాహులుడు. జీవిత మంతా అంధకారమయమై నిర్వేదంతో నానాటికి కృశిస్తున్న యశోధర, తెలిసీ తెలియని అజ్ఞానావస్థలో కుమారుడు ప్రతి దానికీ మారాము చేస్తుంటే తీర్చలేక ఓర్చుకోనూ లేక గడిచిన ఒక నిశాంతము :]

వాలికలైన యా కనుల వ్రాలు తమాలవనీ విశీల నం
చాలిత ఛాయవల్లికల చాయల బాష్పములేల తల్లి! నీ
బాలకు డేదియో తెలుప వచ్చియు రానివి మాటచొప్పులన్
కేలు కదల్చి చూపుచు నొకేవిధి నేడ్చుచు తెల్లవార్చునా...!

ఎప్పుడు చక్కనో త్రితివో యీ కుసు లందపు కీలుగంటుగా
మెప్పులచేయి తాకి అరమోల్కొను పూవులవాన చిందగా
ఇప్పటి కెన్ని నాళ్ళ గతియించెనొ ఒక్కజటాఘుజంగమై
శవ్వ మిగిల్చెనా తుది—సుఖస్మృతి దూలిన దీనురాలికిన్.

ఈ రాణివాసము లే పురాతన శిల్ప
ద్రోవాద కల్యాణ తోరణములో
ఈ యంతిర్యోద్యాన హేమంత సాయంత
నా లేటి చిత్రవిద్యాలయములో
మెరయించు కోటకొమ్మల హైడిఘంటిక
యూగి సేవిజయ రాహుత్తులకునో
హురుమంజి మౌక్తిక మ్మొరపిన రాకట్టు
సాటి లేపదస్పర్శ కొరకో

ఇరవుగొన్న నాదు శాక్యసుందరుడు నడచు
పూల త్రోవలలో గడ్డి మొలచె నేడు
ఏమి కల దింక వారల కేడ్వకుండ!
సంపదలు తేల్చెనా దుఃఖసాగరమ్ము!

మారా మెవ్వరిపైన సాగు నట్టె మాతండ్రి! మీతండ్రి యు న్నారా, ఎవ్వరితోడ చెప్పుకొన, కన్నా! చిన్ని చేసాచి యా గారామున్ పలకరించి రమ్మీడ్చెదవు? నీకై కాదురా ప్రాణసం చారంబుం గొని చిక్కబట్టితి నెపుడో చాకుండ దుఃఖమ్ముతో.

బ్రతుకుభారమ్ముతో గుండె పగిలియున్న
ఈ యశోధర కింక దిక్కెవరటోయి
చిట్టి! నీకయి సర్వమ్ము కట్టిపెట్టి
నిన్ను చూచుచు ప్రాణాలు నిలుపు మనిరొ
నిర్దయుడో దయాశాలియో నీదు తండ్రి.

దోబూచు లాడుకొందము
బాబా! రావయ్య కన్నవాడవు కాదా
ఈ బొమ్మలు పాపాయికి
ఈ బోదట తల్లి ఇట్టు లేడ్చుచునుంటే.

చూడు, ఇటు లేడ్చునట్లాయి తోరు దగున
ఎదిరి మాయాబాణముల సాహరింపగలడ
అరిగెదను నేను కూడ మీ యయ్య కడకు
తిరికొనిపోవ వీని నెందేని యనగ—

శాశ్వరు మంచు చిన్ని భుజబంధము కంఠము చుట్టువేసి, ని ద్రా వివశమ్ముతో కనుల జా పిడికిళ్ళను బట్టి రాయుచున్

కావలె గోదప్రక్క నలకమ్ములు మూగిన మద్దిమ్రానువా
డీవల రాడు, ఆడుకొన డే మని యన్నటు లంగలార్చుచున్.

ప్రభువు దెస జూచు నాపసి రాచవాని
గోడు నెడొకం గొంతెమకోర్కెయొ గద!
చిత్రపట మన్న తెలియదు చిన్నతనము
అనుచు వక్షమ్మునకు జేర్చికొనియె తల్లి.

హృదయము లోతులోన పలవించిన చన్నుమొదంద సెట్టులున్
పదిలము సేయలేక తల వ్రాల్చెను తల్లి, కుమారరాహులుం
డొదిగె వియోగభార జనితోష్ణ మహాశ్రుపూరుద్ధతాచలా
భ్యుదయ యశోధరా ఘనపయోధర పాళిక తూలిపోవుచున్.

శ్రీ కందుకూరి రామభద్ర రావు

స్వప్నము

స్వప్నసీమల నాభువాస్కంధ మూడి
స్వర్ణమయ హైమవాసంతవల్లి వోలె
నవవిలాసంబు తొలుకాడ నాదువెంట
సంచరించెద వెవతెవో చాన నీవు!
చంద్రికాధౌతధవళవస్త్రాంచలమ్ములు
పాలకడలితరంగాల చాలువోలె
వెన్నుదన్ని రా, వదనానునింద మంగ
ళ ప్రసన్న వౌ నాభాగ్యలక్ష్మి వేమొ!
అలికకుంకుమతిలక బాలార్కరుచికి
అభినవోన్మిషితము, జీవితాబ్జ మలరు;

అమృతబింబితాధరదరహాసరేఖ
చిందు వెన్నెల కెగయు నానందజలధి.
నయనపద్మాలు సద్మాలు నవ్యకాంతి
కలికలకు; స్వప్నపథ మంత వెలుగు జిమ్మ;
వాక్కు లందుకో లేనిదివ్యప్రభావ
మేదొ ప్రవహించు నీవు స్పృశించునంత.

స్వప్నపథమాత్రదర్శనభాగ్య మరుగ
జాగరణవేళ మెలిపెట్టు మూగరోదన
వ్యథల నలిగినకొలదిని మధురసంబె
ఇక్షుదండమువోలె స్రవించు నెపుడు.

సంధ్యా తాండవము

ఓహో మహాదేవ! ఓహోహో నటరాజ!
ఇది సాంధ్యతాండవం బెసగు సంరంభమా!
నొసలిజేగురుకంటి మసరి రేగినమంట
పశ్చిమాంగణ మంత భగ్గు భగ్గున మండు.
శిరసు పెట్టినగంగ చిందు త్రొక్కు కలంగ
వినువీధి చుక్కలై మినుకుమినుకని మెరయు
శ్యామమూర్ధము కదలి సోమభూషణ మదరి
ఎగువంకగా దిరిగి దిగువదిగువకు జారు.

పాపతొడవులు సొక్కు పడగపడగకు గ్రక్కు
విషమషీకాళిమము దెసలదెసలకు పులుము
పుసుకపేరులు జారి మినుకుతారల జేరి
కెసదగోళమ్ములై దుముకుదుముకున తిరుగు.

నిజదేహభసితమ్ము గజచర్మవసనమ్ము
వెలుగుచీకటిసందె మలిగి నింగికి నిండు
ఒకవంక తాండవ మ్మొకవంక లాస్యమ్ము
అర్ధనారీశ్వర మ్మఖిలబ్రహ్మాండమ్ము
ఓహో మహాదేవ! ఓహోహో నటరాజ!
ఇది సాంధ్యతాండవం బెసగుసంరంభమో!

అశ్రు తర్పణము

౧

ప్రకృతి బహిరంతరములు తుపాను రేగి
వాకటీరాంతరజ్యోతి మలిగి నలిగి
పడతియును నేను బ్రదుకులు పొగదెరచి
యెంతగా దాచుకొన్న కొం డెక్కిపోయె.

కరుణ రవ్వంత యున్న నాకమె కరంగ
హృదయమును జీల్చుకొని వచ్చు వెలుగతోడ
పదివసంతాలనవ్వన్న కావ్యము ముగించి
అశ్రువులతోడ స్వస్తివాక్యమ్ము నిడితి.

భావనాసౌధశిఖరాగ్రపంక్తి నాదు
కలలు రేపినచంద్రవదనకాంత యంత
విహ్వలమ్ము లయి కన్నీరు విడువదొడగె
భావసుకుమారమైనప్రపంచమందు.

౨

ప్రాగ్గిరికూటపు ప్రభాతకాంతుల
పార్థుడు పట్టే శంఖారావ మదిగో!
వినబడ లేదా! వినబడ లేదా!

కన్నులం తెరచి కమలముఖమ్మున
పార్థుని పెదవుల చిరునగ వదిగో
కనబడ లేదా! కనబడ లేదా!

పూలకన్నియల బుగ్గలు నొక్కుచు
ఈలలు వైచే బాలానిలులై
పార్థుడు పాడే గేయా లవిగో
తెలియుట లేదా! తెలియుట లేదా!

ప్రభాతవాయు ప్రసరణమ్ములో
పయోదమాలా ప్రస్తారములో
స్వర్గవాహినీ సైకతములలో
పార్థక్రీడలు! పార్థక్రీడలు!

౩

కుమిలి రగులుచు చిరుమంటకొసలు వినగు
అగ్నికుండాభ హైనహృదంతరమ్ము
జీవితాశయకిసలయశ్రీలు మాడి
మోడువారెడి బ్రదుకిక మోయలేను.

ప్రాణిలోకరహస్యాలు పట్టువడక
సిగసిల్లెడి మేధస్సు నిలువలేక

పడుగుపేకలుగా కూర్చి వర్ణ వితతి
భ్రమపటం బేదొ రచియించి పడును శాంతి.
ఇంత యజ్ఞానతిమిరసంక్రాంత మైన
జీవితమునందు కల్పన చేసికొంచు
ప్రొద్దుపోకకు కపటసంభ్రమము లెన్నొ
నవ్వుకొంటినా? ఏడ్తునా? నన్ను జూచి.

౪

బుగ్గలు సొట్టలు నిగ్గులు దేరగ
కలలో పొర్ధుమకలోల నవ్వును
బొండుమల్లెజసి విరిసినది
పండుపున్నమయె ఎదిసినది
పాలకడలిరొద పొంగినది
ముత్యాలరాసులై మొలిచినవి.
నిలిపి కవుంగిట నీ రయిపోయితి
కన్నులు విడివడె కౌరుకేయికొస,
సుప్తముద్రితము శూన్యప్రపంచము!
నాకపోలముల నయాగరాలై
పారుబాష్పముల పాన్పు తడిసినది.
ఎదుటి గోడపై ఏమి రొదుగ నటు
కదలిపోవు నీ ఘటీయంత్రము.

౫

బ్రదుకు నాల్కవెళ్ళ పాయసపాత్ర జేసి
నోటి కందించి, నను పచ్చితేటతేసె

చాలు లూరెడి బాసల పూలదోసి
పైని ఉయ్యాల లూపితి పొర్ధ నన్ను
నా మన స్సింత క్లేశాన నవయకుండ
నీరెండం దేరిన నవనీత మంత
పూతవెట్టితి; సుగుణకర్పూరదీప
హార తెత్తితి నా మనస్సింహాసనమున.

ఎంత పాషాణహృదయవో ఏమొ నిన్ను
కూలికానుల జీవిక కూర్చుకొనిన
కటికబాపలతో వల్లకాటి కంపి
పిచ్చుగోదావరీతటి బూడ్చినాను.

నన్ను త్రిపథాకాశసింధువై చిమ్మిరేగు
ఆకృతివారివర్షంపు మున్న నద్దుకొనెను,
మెట్టవేదాంతమ్ము త్రిక కట్టవైచి
సిగ్గు మాలినబ్రదుకు సర్పించుకొరకు.

౭

నా గృహారామసీమ జన్మమ్ము గన్న
తొలివసంతప్రవాళసంతోషమునకు
పురిటిబాలెంత పసుపులు విరిసిపోయె
పుట్టువందువు వేడుక లుట్టిపడియె.
పదివసంతాల మొగ్గయై పరిమళింప
"పారిజాతప్రసూనసంపద జనించె
నందనవనమ్ము లతడు పురందరుఁడు" డన్న
తోట నడుగిడువా రెల్ల తోచి యనిరి.

కడుపులో తేనెసోనల కడవ లెన్నొ
కూడబెట్టుచున్నది కుసుమదళల
హృదయమకరంద మానుషట్పదకులమ్ము
లెంత కీర్తించునో యని యొగసినాము.

కాని కనలేనిదుర్వ్యధగర్భ మంత
ఏదొ విషకీటకమ్మయి యేర్చి తొలుచు
ఒక్కరేకొక రాలిపో నుడికిపోదు
కడుపుచుమ్మంచు చుట్టుదుఃఖాన కాగి.

రాలుపడిపోదు నెలుగుతో చాల కట్టి
యురటుకన్నీటిరొదలతో తిరుగ లేను
అడుగడుగు వెంగ్గ రాలినతొడిమ రాచి
కాడువారినయెడద రక్తమె స్రవించు.

౨

ఎడద తేనిండు లూరెడినదుల పూల
డోలికలలోన నన్ను, సుయ్యాల లూచి
వదివసంతాలబ్రోదుకై నివాళి యిడిన
హృదయసారథికై యేద్వసేవ లేను:
ఒక్కగడియేని విశ్రాంతి దక్క ఎంత
పెనగులాడిన వివశనై చనెదు కాల
చక్రవిభ్రమణంబుతో సాగిపోయి
ఊరకే పుట్టి పట్టినట్టూర్పు గాడ్పు,
తూగులుచుండిన హృదయాన మిగిలి యున్న
స్మృతిలతావితానమునకు చిన్నపాదు

కట్టి మనసార కన్నీరు కార్చ నాకు
తెరపి దొరకదు నవ్యనాగరక జగతి.

౮

పార్థసారథి బ్రతికినపదిదినాలు
పాలకడలితరంగాలపైని మిసిమి
పండువెన్నెలరేకలో పలిపసందు
పైరగాలి హృదంతరపరిమళమ్ము
అపుడు నే పూచుపడవనై హంసజలధి
నింగి దాకి తూగాడుతగంగపంక్తి
మున్మురమ్మూగురేకులకమ్మదనము
చిమ్ముకొనపోతి ఆశలచివర లోరసి.
ఇపుడు బ్రాణమేఘుడ! ఎడదబరువు
నీడ్చుకొనుచు, జీవితపథ మూడ్చి చనుచు
పిడుగుబ్రోతగ నేడ్చెదు బ్రిదిలి దిశలు
అర్ధ్రివంకనుకై పోయి అనని గలియు.

౯

ఈవిరాగవిషాదాగ్ని రేపు మిగిలి
మహితసంసారసాగరమథనజాత
కాలకూటమహానలకీలవోలె
తరుముకొని రేర్చు జీవితపురము లన్ని.
తోడివారి జీవితపరితోషమునకు
అంతరంతరమును గాల్చు ననలమంత

కరకుగా గట్టి కంఠనిర్గతము గాక
కమిచి లో నడచెను కాలగళుని భంగి.

నేను నటరాజునైతిని; పైని దోచు
లాస్యతాండవనాట్యవిలాసములను
లోక మెరుగును గాని, నాలోన నరము
నరము కాల్చునీదుఃఖాగ్ని నాకె యెరుక

౧౦

పూతగోదావరీదేవి! పుణ్యవతివి
గతశతాబ్దాలకష్టసుఖాల నెల్ల
ఓడగట్టిన జీవన వాసుగాత్రి!
ఆలకింపుము కొంత నీయలలు నిలిపి.

పొంగిపోవుదు గద నీయపూర్వశోభ
కన్గొనుచు, లోన గీర్తించి యెన్నిసార్లొ
నీపవిత్రావగాహనోన్ముద్రశక్తి;
నిన్ను చేరుదు నమ్మ ఆపన్నుడ నయి.

పదిశరత్తులపాటు నా బ్రదుకు కుశలుగు
గా నటించినతనయుండను కన్ను మూడ్చి
నీదుసైకతోత్సంగాన నిదురవోవు
అన్నెపున్నెము లెరుగడు; ఇన్నమోడద

నీవు శీతలకరముతో నిమురుచుండి,
సంధ్యాసంధ్యల నాత్మవిశ్రాంతికొరకు
ప్రార్థనలు సల్ప చేయుమమ్మ! ప్రార్థింతు
అమృతపదవీవిహారిణివై, యెరుగు నమ్మ!

౧౧

బ్రదుకుశాఖల కోకిలస్వరముతోడ
బాలికాకంఠమాధురి పాదుకొలిపి
నేను రచియించుగీతు లెన్నేని పాడి
మోదవారాశి వైచితి మునుక లిడ్డొ.

నీవిరహానలజ్వాల నిగుడ నొగులు
హృదయవేదన తీర్పఁగా నేర్పుకొరకు
స్మృతివిపంచీగళమ్మునే మీటి శోక
గీతు లెన్నేని నీకయి గిలుకుదు ప్రియుడు.

ఏయమర్త్యపథాంతర మిప్పుడు నిను
వాసమో! నీదు ప్రేమపవిత్రవాహ మింక
శుష్కమై తల్లడిల్లెనా? మాదురోద
నములు నీ వింక వినఁగదే? మము దలంతె?

కలుగు జగదంతరము దాటి కనలు నాదు
శోకగీతులు నీచెవి సోకనేని
నన్ను స్నేహమని తలంతువో! నాకుమాత్ర
మది యొసంగద యొక్కింత యాత్మతృప్తి.

౧౨

ఈవిరహాగ్ని మండెడు నెడద కింత
చల్లదన మిచ్చు ననుభ్రాంతి దంచన మని
త్రుళ్ళుమాచున్నాను పంకించు; పొగులు వోక
రగులుకొనియెడు లోలోన భ్రాజిరాజి.

ఏముహూర్తమునం దైన సెగసి మంట
లూకస మ్మంటగా లేచి, అదలునాదు
జీవితాశయహర్మ్యాల జిచ్చు పెట్టి
కాల్చివైచునో జాడతే కానరాడు!

శ్రీరంగం నారాయణ బాబు

సంధ్యా వేగము

అంధ్రవని పాడు నంబరం బంటి సంధ్య
సంపరిదాయమూర్తమ్ముల జార నిడిచి
తెనుగు మీరిన ఆంధ్రపుత్రికలు భక్తి
పూయుడో లాక్షయక్షిణిమ పోకమున్నె.

గాఢదుఃఖతమస్సులం కాళరాత్రి,
విరియుపేర్మల వెన్నెలవెండిరేయు,
ఏది నా కిత్తురో? మీర లెరుక రాదు
సంధ్య, ప్రియురాలియధరంపు చక్కదనము!

చీకటులు ద్రావి జీవించు చెలియ జూచి
వెన్నెలల్ కోరి విహరించువలది గాంచి
సంధి సేయగ మింటను సంధ్య మెరసి
రాయబారగీతాలాపరాజి మ్రోయు.

సంధ్య చివురాకుదోసెలో చల్లనైన
తుహినబిందువు నా చుక్క తోచనంత.
విరహదావానలజ్వాల వేడివెతల
వలపు లాలికించు రేయనితలపు భాతి.

పరిమళించెడుభావాలపవనమూర్తి
పులకరింపుల తొలికారుపూలమొగ్గ
దృశ్యకావ్యోర్మికా గీతసస్యఫలము
అధరరుచిలోన మధురగానసుధల చుక్క.

పాంచభౌతిక దేహంబు పతిత మగుట
పురిత నవాఱుని పూర్తజిహ్వ నాన రీతిగ నిచ్చ,
పరమపదశాంతివర్షాల పరిమళించు
తెలుగుమానినీశీలంపు వెన్నపూస.

ఊడి రేకులుగా వడి వాడె సంధ్య,
విశ్వ మంత సుషుప్తికై వేచియుండె
అప్పుడప్పుడు జృంభికలట్లు తోచు
మారుతరంగములు నునిమావు వేళ.

వికృతి నవ్యాజముగ న్రచ్చె వర్ణయారక్తి
పచ్చి యారని తాంబూల పాటలంబు
కాలపురుషుండు చీకట్ల గలుపకుండ
త్రాగవే దని చెప్పవే మూగపికమ!

సాంధ్యరాగసుధాపాత్రసంచయమ్ము
కాలపురుషుండు త్రెంచెను గడియలోన
చీదరించెను దుఃఖమై చీకటులు
ఉడులు స్మృతికణము లయి శోతోడిమ దోచుగ

నవ్యతేజస్సు దిక్కుల నాటగట్టి
శరజాభిల్లి వెన్నెలపూత పూసె
భువన మంతయు నానందభవన మయ్యె
జాలిదమే ద్వేల సమసినసంధ్యకొఱకు.

మిణుగురు పీటు

ఆకాశసంధ్యామరందబంధూకరక్తి
తెగిపడిన చేటికంఠమై తేజ[illegible]
జేగులాభీలజలదాళికేశ తెల్ల
కన్యకాంచనరక్తంపుకణము లెద్యోత
పాడువడియున్న జీవితప్రాంగణముల
పలుకరించునె తెన్నెలవలపురేఖ?
కరగిపోయినబంగారుకలలయలల
తోచునే చుక్కపూవులతోరణాలు?
కాలవాహినికలుషశైవాలవేల
కాలు జారినయానాటి కాళరాత్రి
గర్భమందున నవయుగాక్రమగీతి
తెలిపె నొక్కచిరునవ్వుతెప్ప లేదె?
మవ్వాళ్ళవలపుతారకల నవ్యకాంతి
నవ్వడములు లేనియానిశాసమయమందు
చెప్పుచుండును ఖద్యోతజీవులకును
వెలుగు పరియింప నర్తింపవలయు నంచు.

మిణుగురు పాట

కను మూడుచుకొన తార కనబడనియామినుల
ముసురుకొనుభావాల శిశిరంపుబరువుతో
విసరువిషవాయువులకోసల నెగిరెదుబ్రతుకు
ఈమిణుగురులపాట
ఏదొడదకోసమో!

బ్రతుకు చెదిరిన సాంధ్యఘడ బాసిన జ్వాల
వాడిపోయేయుదుల మొత్రిపు మాలల రాత్రి
శ్రుతి విచ్చుతామనీ స్రోతస్వినిగళాన
ఈ మిణుగురుల పాట
ఏ యెడద కోసమో!

ముదుసుటాశల జగతి నిమురబకువుల శృంగ
కదలు చీకటి యొదల తాలు కదపగు కలయు
కాలానిలపు వేల కలగి తొట్రిలు కేట
ఈ మిణుగురుల పాట
ఏ యెడద కోసమో!

నరకలోకపు టిక్కాలు నాటిన చిగుతోట
కరకు తారల కనులు మరల బెరికిన గోట
కరవులో నిలుతెల్ల కాల్చు నాకలి బాట
ఈ మిణుగురుల పాట
ఏ యెడద కోసమో!

శ్రీ మల్లవరపు విశ్వేశ్వర రావు



యౌవనవనహృది శేదివ్యస్వప్నమెం
కదలినదే చెలి, ప్రిదిలినదే
ఇవ్వనవధి నే నవ్యవసంతము
మెరసినదే చెలి, విరిసినదే.

జీవనవనమున కోయిలకలకలరావములే
భావగగనమున మలయానిలములవీవనలే

పూలతోటలో తేనియసోనలు కురిపెడినే
తేనె లానగా మధుబంధరములు దరిపెడినే

జలజల ప్రవహాలు నిర్ఝరిగా
అలల పులకరిలు నంబుధిగా
ధగద్ధగిత తారావళిగా – చల
చకచ్చకిత సౌదామనిగా

యౌవనహృది వేదిష్వస్వప్నమొ
కదలినదే చెలి, ప్రిదిలినదే
ఇవ్వనపధినే నవ్యవసంతము
మెరిసినదే చెలి, విరిసినదే.

ఆ వా హ న

కల్లోలపాథోధికడుపు పూచినదంట!
కరడుపొంగినబిందుకు కడలిలో పెనుమంట!
అమృతభాండ ప్రాంతరాన కమిలెడికుంట
అమరలోకము భూమి నడుకు తీయనిమంట!

ఓసుందరోజ్జ్వలా, ఓసుప్తమధుకీల!
పొలుకో మేలుకో ఈనవహృదయ వేళ!
పిలుకో పిలుకో నాగుప్తహృద్వేల
హేదీప్తమధుకీల!

ఈవసంత విభాత మీవసుంధరహృదయ
మీజగత్కల్యాణ మీజీవకణభాగ్య
పొలుకో రోలుకో, పొలుకో మధుకీల!

మద్ధదృగంతః సురభి మందార మధుమాల!
దూరమై దూరమై దృష్టి సోకని నాడు,
నీలమై నీలమై నింగి దాగిన నాడు,
ప్రాగ్గంధ జీవిత ప్రాంతఃక్షణము నాడు —

ఆనాడు నాహృదయమందు ద్రవించినమంటలు
ఆనాడు నాజీవమందు విచ్చినవలపు,
ఈనాడు మధుమాల, ఈనాడు మధుకీల!

బాల్యజీవనలీల, ప్రౌఢ భావజ్వాల
వ్యథలలో సుఖలా, సంపదలలో దైన్యమ్ము,
విధుర జీవితములో సంచరించు నాళ్ళలో
కదలించి, కవన సాగరగర్భమును విదిల్చి
పరిమళించిన మాల, పరిణమించిన కీల!
మేలుకో అమృతార్ద్ర హాలాహాల జ్వాల!
ఏలుకో మధుకీల నాగుప్తహృద్వేల!

అజ్ఞాజీవనీ, అవ్యక్తభావనీ!
అంతరంగాల యాభ్యంతర జ్వాలిక?
మోహినీ. మోహినీ నిరవాస్తమితాల
మధుకీలికాంగుళుల విధుర వీణాగళము
హృదయ కృష్టోజ్వలము మృదుల రాగాలసము
మధురమ్ము మార్దవము పృథులనిశ్వాసవము!
హేమభార్గవబాల, హేమసుప్తమధుకీల!
మేలుకో మేలుకో ఈమహోదయవేళ!
ఏలుకో ఏలుకో నాగుప్తహృద్వేల!
హేదీప్తమధుకీల, లీలా వసాగాయహేల!

ఐంద్రజాలిక

ఎవ్వతెవు నీవు దూరమున నే భ్రుకుటీనటనమ్ము సేతనో
నవజలదమ్ములందు నెవి నగ్నగళమ్మున మ్రోగు నిష్ఠురా
రవముల లేపినావు! విను రాల్చినరిక్క లెల్ల మంటలై
లవము లవమ్ములై తునుకలై చితి పేర్చెడి నాజగమ్ములై!

కనబడకే కనుంగవకు గాటపుకోరిక లేల పూన్చి నీ
ధనువున రంగురంగుజలదమ్ముల లేతెర జీల్చె చేల, నా
మనసును వ్రేల్చె దేల, పరిమాణము లేనికఠోరభావ మూ
నిన మనజాలు నే జగతి నీసుమహాస్త్రమె నిప్పు గుప్పినన్!

దురుసుకటారి నీయొరను దూసి నిశాజఠరమ్ము గోసి, భీ
కరరుధిరమ్ము చిందువు నొకం డయినన్ భువిజేరనీక నే
యురు దగునింద్రజాలము వియత్తున జేసితొ? శోణితంపుతుం
పర లయి పేర్చె తారలు నభస్థలికీలలతోరణమ్ములై.

సుందరవిశ్వమోహిని! రసోజ్జ్వలమూర్తి! వసంతరాత్రి నీ
వందుల కగ్నికుండ మిడి యింధనముల్ రగిలించి, సాంద్రధూ
మాంధములోన ప్రజ్వరిలుహాలహాలాద్భుతకేళి కాగ్రసీ
మం దలిరాకుపాదయుగ మంట నటించెద వైంద్రజాలికా!

సుందర మూర్తి

నావిరహానుభావము లనారత మారడి పెట్టె. నీసుధా
ధావనలందె నింగిదెస బర్వులు వాయుచు నాన గొన్న గీ
తావళి మూగగొంతుల విదిల్చి భరమ్మయిపోవు నీనిసిన్
దేవి! భవత్స్వరూపశుభతేజమె నా విరియించు వెన్నెలల్!

ప్రేయసి! నీసుధామధురపేశలహాసము పుచ్చపూవులై
పూయఁగ, మంథరానిలము పొల్చెడునీవసనసీమ చిందులా
ఛాయల చాటుచాటున ప్రచారము సేసెడిరీతి దోఁచి యో
మాయసఖీ! కనుంగవకు మాటు బొనర్తుగదే స్వరూపమున్.

భావిసుఖాసుఖమ్ములవిపర్యయముల్ దలపోయు మాన్యభా
వావృతభావనానిచయ మావల ద్రోఁచి, మదీయజీవన
ప్రావరతన్ మది న్నిలిపి, తావకదివ్యముఖారవిందను
శ్రీవిభవమ్మునే దభిలషించితి నంతియ సుమ్ము నెచ్చెలీ!

భావనలం జరింతువు, విభాతవిభావరులం బ్రశాంతశో
భావరణీయమూర్తి వయి భాషణ మాడెదు హాయిదవన్ మధు
ప్లావితగీతమై కరఁగిపారఁగ జీవిత మెల్ల, శాంతి లో
కావరణమ్ము నంటనిత్యాదరణ మ్మెటు చూరగొందునో!

నీసహాకారమే కలుగనిచ్చితివో, ప్రణయాలయంపుజ్యో
తీ! సువిశాలవిశ్వపరికల్పితప్రమదావనదీప్తి! నాసము
ల్లాసితగానవాహిని, యిలాతలి తెప్పల దేల, ప్రేమని
శ్వాసవిలాస మాహృదయశాంతి ధ్వనింపదొ దిక్తటమ్ములన్!

నీకొఱకైనయీవిరహనిర్భరవేదన నాయెడంద వే
రాకలి రేప, దేవి! భవదాకృతి నూహలరేఖలందె బిం
బీకృతముం బొనర్చి, వినిపింపగ నాళరాము మూరి నేటిశో
భాకరమైనవెన్నెలవిపంచికతంత్రుల మీటి పాడెదన్!

సుందరమూర్తి! ఈరజని శుభ్రసుధావసనమ్ము దాల్చి జ్యో
త్స్నందిరవై భువిం దిగి, యనిందితకాంతివిరాజమానహృ
న్మందిరమందె మద్గళసుమంగళగీతరవమ్ము వించిక్రొ
మ్మందెలవిశ్వణమ్ములలరన్ నటియింపుము సమ్ముఖమ్మునన్!

శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులు

సూక్ష్మోపాయము

పేరికి ధర్మరాజ వయి పెద్దరికంబు వహించి యంతనే
కీరితి కల్గునా కొడుకా? పరికింపుము నీకొరకై కురుసుందరీ
ఘోరరణంబులో గురునికో త్తమ సుగ్గయి గ్రుగ్గుమండిరో
వారల గాంచి జాలిపడవా? విజయోద్ధతి మూపడంపవా!

శ్రమియింపం బని లేదు, ఖండితచమూసంఘమ్ముగానై గాఢర
క్తము కంటం బడబోదు, నీవ్రతభంగం బింతయుం గాదు; స
త్యము సత్యేతరమై యపూర్వఫల మీయన్నేర్చునీమాటసా
యము జాలున్ మనవారిగండమును గాయన్ నేడు శాంతిప్రియా!

జాలి యొకింత లేక విలసన్నిజశౌర్యమ్మకఘోరలీల బాం
చాలురపాలిమృత్యు వయి సందడి గొల్పుచు, వారి నేలకున్
గూలగ దెచ్చు కుంభజుని కుంఠితతేజు నొనర్చు శక్తి నీ
నాలుకనే వసించె నరనాయక! నిస్తులమోదదాయకా!

"సమరక్ష్మాస్థలి దూలి కూలిపడె నశ్వత్థామ" యంచీవు వా
గ్రిమ ధ్యుచ్చైఃస్థితి నొంద వాక్కొనుము తారస్థాయిలో; నంత నీ
రములన్ ముంగుచు "కుంజరం" బనుము 'మంద్రస్థం' బయిదున న్నీశ్వసిం
పుము, నిన్నంటదసత్యదోషము లవంబున్ దాన కుంతీసుతా!

"పాడి తొలంగు గాక, మన ప్రాణము మీదికి వచ్చునాడు బొం
కాడిన తప్పు లే" దని బృహస్పతి యు న్వచియించె నోయి! నీ
వాడని బాడకే నిలిచి యొజ్జ చావిం బడ వేయు మిప్పుడే
కీడునుడిన్ రవంత ప్రతికింపగ దప్పుల దక్కు వారలన్.

అనఘా! శౌరిహితంబులో గల రహస్యం బంత గుర్తింప జా
లనిమాథుండవు కావు గాని, పతి మాటన్ సేవకాయంత జె
ర్విని నీబుద్ధి నిమిడ్చి నానలువ! కూర్మిన్ రోపి నిన్ బందిగా
గొన భల్లాకపుపట్టు బట్టిన కృతఘ్నున్ ద్రోణు మన్నింతువా?

"తాతా, మా బ్రదు కింతియేని?" యని సంతాపించు మూపై గృపా
వీతుండై తనసావు దా దెలిపె గానీ భీష్ము, డాచార్యు డా
రీతిన్ గుండె గరంగ లేడు; తనచారిం జిష్ణునీ సెత్తుటన్
బోతం బోయును గాని కౌరవయశంబున్ నిర్వికల్పస్థితిన్.

ఏమీ! ఏ మనుచుంటి! "పెచ్చడగు రానీ, ఖుర్ర పోనీ, యశః
శ్రీ మాయించు నలీకవాక్పటిమ స్వశ్శ్రేయార్థినై మద్గురు
స్వామిన్ మోస మొనర్ప జాల" ననియా! స్వర్గంబు నీరాక క
శ్యామోదంబున ద్వారముం దెరచె నయ్యా, పొమ్ము ధర్మాత్మజా!

మనవి నేత

(రాణీసంయుక్త—స్థానేశ్వర యుద్ధరంగము)

తోలంత నసూయ నావలకు ద్రోసి వినిర్మలచిత్తవృత్తి జా
డ్యులు మరలించు నీవగటు గూరుచు నల్లనిపైన దండ్రి! స
త్కులజాడు కాడొ? త్వద్హితకుం డగు నీడనుబోడు కాడొ! ని
త్తులవిభవంబుతోడ దులతూగడి మేటియె కాడొ చూడుమా!

అహరహంబులు దేశకల్యాణవాంఛ
దవిలి శ్రమియించి, శత్రుసంతతి నడంచు
ఘనుడు "నా యింటి యల్లు డరయ్యొ" నని గర్వ
పడుము; విడు మప్పు! చిడుముడిపాటు నింక.

ఇందు రహస్య మేమొ గ్రహియించితివా? మును తా శరణ్యునున్
బొందఁడొ కామమార్గశరబుద్ధిని నాపతి చేత జిక్కె; ఆ
పందయె ప్రాణరక్షకునిఁగా ధ్వజ మెత్తె నటన్న, నేడు ని
న్నుం దిగనాడు నర్థ మిటు సన్నది? కన్నుల విచ్చి చూడుమా.

కాదని నిన్ను నే నలతిగా గ! నాటిస్వయంవరాన ధి
ల్లీ దయితుండ శిలాకృతి నరించుట నీపగ కాదికారణం
బై దయివారు నేఁ జనకా! నను ద్రుంచుము, కాని దేశభా
గ్యోదయ మైన స్వేచ్ఛకు దిలోదకముల్ విడకయ్య మ్రొక్కెదన్!

వేడికోలు

జ్ఞానమున కిక్క నరజన్మ దుర్లభ మేమొ
కాని, యాసల నీనుకల్పతరు వగుట
నే నిద్ది మెచ్చునో దేవా! వడి నన్ను
దీనికిన్ బలిజేయలేవా?

కోకిలమ్మని చివురుజొంపముల మెక్కి నా
కోర్కి తీరగను పుంస్కోకిలమునై నీ
ప్రేమగీతము పాడుకొందు— పొరపొచ్చ
మేమి లేకను హాయి నుందు.

అందమగు విరితండమం దొక్కసుమమునై
చిందులుచు సౌరభము చిరుగాలి గలిపి నీ
మందహాసము బందుకొందు, సామి, నా
మన సెంతో పరితృప్తి కెందు.

కుసుమాసవద్రవము గ్రోలి మత్తిలి మధుర
రసము చిప్పిలు వేణురావంబునకు శ్రుతిన్

విహరణిమాత్ర షట్పదమునై సామి, నా
యాసమర్షాంకృతులలో లయమై.

నే మాలతీలతాబాహువై నిగుడు నున్న
మామిడిగ బోల్చి నాకోమలాక్షరాల
ప్రేమ మీరగ గౌగిలింతు — నాప్రణయ
సామర్థ్యమే మెయి చూపింతు.

నీలాంబుదం బీవు, నీచాటునన్ తటి
న్మాలనై దాగి, సువిశాల మహాసృష్టి
జాలమున దోబూచులాడ, ముచ్చటలు
జాలువారెదు నెడద కేస!

పెరిములు వారుసెలయేరునై, నీదివ్య
కారుణ్యలహరి జెలువారుసత్యము జగతి
నోరూర వినిపింతు జూడు— నాజలజ
లాలాపవాక్పటిమ నేడు.

శ్రీ కొమరవోలు నాగభూషణ రావు

కవి మోసము

భావనయొ గాని జాగ్రత్ప్రపంచవిషయ
జ్ఞానము నెఱుంగకయొ వ్రాయు కవులకావ్య
ములను జదివించి యెంతయో మోసపోతి
ననుగడ విలాసమాధురీమహిత మనుచు!

బాల్యకౌమారముల వీడి బహుళసౌఖ్య
భరిత మని పేరు గన్న యౌవనమునందు

సంసృతిక్లేశములు నన్ను జడుని జేసె
పులక లొదవించు మనితూపుల్కుమారు!

నేను గా కింక నెందరో మానధనులు
గోప్యముగ నేలొ సతతము క్షమియింపోవు
టంతయును జూడ సందేహ మంకురించె:
సౌఖ్య మొందెడిమనుజుడు జగతి లేడు.

వాస్తవమునను కవులకొప్యంబు జకుసు
నంతరంబున నెంత వ్యత్యాస మహహ!
ప్రకృతి ప్రతిబింబితము కాని రచన లెగయు
జేయుకకవుల నెల్లర కోయవలదె!

చరణ సన్నిధి

[౪]

నీవు నాయెట్టయెదుట గాన్పించు నిముస
మందు ముద మంది పారవశ్యము వహింతు.
భక్తిదృష్టిని నీసుధావదనరుచిం
దనివి తీరగ గడుపార ద్రాగివైతు.

సహజ దరహాస మృదువచస్సరణి నీవు
స్నిగ్ధసౌహార్దమునను బ్రశ్నించునపుడు
నెదిరియు ధ్యాసంబు గలిగెను; నెరుక పడవు
శ్రవణయుగళికి యుష్మత్ప్రసంగతతులు.

ఎంతకాలము నీవు నాయెదుట నుందు
వంతవరకును నామనశ్శాంతముందు

సర్వసాధారసంప్రదాయానుకూల
భావములు రేగి నన్ను విభ్రాంతు జేయు.

అపుడు నీవిగ్రహముసందె యాత్మ నుంచి
పరమభావన నీస్మరణ మొనర్త
నమితమధురము లైన స్వప్నములలోన
మనుజలోకము మరచి తన్మయుడ నగుచు.

ఒక్కమాటను బలుకు మరొక్కమాట
చెప్పబోవుచు చిన్నగా జెప్పలేక
అమితమూర్ఛాశిఖామణి నగుదు; నీదు
ముగ్ధవిభ్రాంత లోచనములకు లొంగి.

ఈవు వెడలుమరుత్క్షణ మేను లేచి
నీపదస్పర్శచేత నిర్నిద్ర మైన
తావు కన్నుల నొత్తి సంతసము గందు
అశ్రుబిందూద్గమన మెట్లొ యాపికొనుచు.

ఆశా వాణి

సతులదివ్యప్రణయహృదయ
స్థితమనోజ్ఞ విలాసశేఖరు
లతివిలోలము లైనదృక్కుల
గతులు చూపెదవు.

సలలితము లగు శీతహృదయం
బులను గలచుచు శేగిరించెడి
వలపుతలపులలోని రుచులను
జిలుకరించెదవు.

పరుషలోకవిలోకనములకు
కరగిపోయినప్రణయజీవిక
చిరుతహాసములోని బాధకు
తెరను లాగదవు.
వంచనకు గా లానుకవల ప్ర
పంచమును నే నెదుర్కొనని
వంచ జేరినతోడనే కిక
రించి పోయెదవు!

నిట్టూర్పులు

౧

పులకితమనోహరవసంతసాంధ్యమ్ములో
మలయానిలంపు నిర్మలప్రశాంతమ్ములో
 ఎవ రేవిధిగులు చే
 మనసులో నిలుపకరో
అంతరంగాబ్ధి బడబాగ్నికీలలతోడ
అనిశము ధ్వనించెడు మహోర్మిఘోషలతోడ
 వెలువడిన కనరాని
 వేడినిట్టూర్పు లివి.

౨

ఈ వేడినిట్టూర్పు లెందాక మనలునో
ఈవిశ్వ మవ్యాని నెందాక మలయునో
 అంతవరకే నే ననంతసామ్రాజ్యంపు

టావందరేఖలో పారియించి పోగలను.
కానిచో — విశ్వవీణానిస్వనమ్ములో
వినని నానిట్టూర్పు లెగయించి పొగిలించి
మసృణగానరసార్ద్ర
మాధురీలహరిలో
ప్రాణవాయువులను వి
లీన మొనరించెదను.
నా కేల కా కన్నులో కాన పెనుబాధ!

3

నా కేల వ్యర్థముగ నీలోకవైక్లబ్య?
మేకాకినై సదా నాకే కనంబడని
అవ్యక్తమధురసుశ్రావ్యగీతాలాప
మార్గస్రవంతిలో మునిగి నై మరచెదను.
దుర్భరదురంతదుఃఖాగ్నిహోత్రంబులో
మందస్మితంబుతో మాడి మసి నయ్యెదను
శారదశశాంకజ్యోత్స్నాప్రపూరంబులో
విహగంబునై మింట విహరించి పాడెదను.
శ్యామలాకాశవిస్తారతారకమణీ
కోమలకపోలమున చిరామృతము గ్రోలెదను.
ఎందో చరియించెదను — ఏమికోరా సల్పెదను.

౪

ఎందో విహరించెదను-ఏమిరయో సల్పెదను.
మనసులో నావంటి కనుమాట లేనప్పుడు.

ఏతీవ నన్ను నీ యిహలోక వాంఛలకు
బంధించెనో యది భస్మీకృతం బయ్యె.
ప్రస్ఫుటకాంతిలంపు విస్ఫురన్నయనాబ్జ
దృగ్బాణసమితి నా హృదయాన సోకదిక
ప్రియా స్వర్గసామ్రాజ్య ప్రేమమూర్తులు నీదు
కనుల కింపైనయు దర్శనము గూర్పగ రాదు.
నాకు సౌఖ్యంబు స్వప్నప్రాయమే గాక
జగతి జీవితము నిస్సారమై కన్పట్టె
ఏమి చేయుదును — ఇంకేదారియును లేదు.

ఆత్మ నివేదన

మాయాప్రపంచాన మధురస్వప్నము లెంచి
మామకీనార్ద్రహృది మమతతో తపియించు
మందారకుసుమగతమధుకరీఝుంకార
మంజులస్వనములే మానసము హరియించు
ఏనాడు కల్గునో జ్ఞానోదయము స్వామి!

రాకేందుహీనమౌ ఆకాశవీధిలో
నేకాకినై యుంటి లోకాధిపా! నేడు
సాకతము వహియించి ఏకరణి బ్రోచెదవో.
నికటాక్షనిగూఢప్రాకారమధ్యమున
ఓ ప్రభూ! ఎప్పుడగునో సుప్రభాతము నాకు?

నీమనోహరవేణునిస్వనము దావులనె
నిత్తులప్రేమతో నిరతము న్నను బిలుచు
నిన్ను గానగ లేనిస్పృహ నెట్లు విడనాడి

నీకై వత్తు వటంచు నిలిచియుంటిని దేవ!
నీదారి జూపవా? ఔదార్యము వహించి

అనుభవము శూన్యమై — అలయము జీర్ణమై
ఆశ లన్నియును నా కడుగంటి పోయినవి.
తావకపదస్పర్శ ధన్యతం బొడగాంచ
నెపుడు వర్షింతో సత్కృపను నాపై దేవ!
ఈవు కా దన్నచో నెవరు నా కిక దిక్కు?

వర్ష ఋతువు

శ్రీ వెనుమర్తి వెంకటరత్నం

ఈ కాలంబున నీనిదాఘము శమించెన్ తప్తికస్వామిదం
ష్ట్రికీలాగతఫూత్కృతానిలము లోజన్ వీచి, యీగ్రీష్మమే
మాకున్ శాశ్వత మేమొ యంచు మది సంభ్రాంతిన్ దిగద్రోసి వ
ర్షా కాలాంబుదలక్ష్మి! నీకరుణ తీరం జూడు సంతప్తులన్.

ఎచటనో విశ్వగర్భమం దిమిడి యుండి
శాద్వలకిశోరములు వికాసములు చూపి,
నణగియుండిన ప్రణయరాగాఢ్యవీణ
ముగ్ధతంత్రి దనంతన మ్రోగ జొచ్చె!

ఓయి జలదకుమార, పోవోయి, సాగ
రాధిపతికి నదీవియోగాధిబాధ
తెలిపి కరుణాంబువర్షము లొలికి రమ్ము,
మంద్రగర్జల నూరడింపంగ బొమ్ము!

ప్రణయపతీకపోలములపై తులకించెడు పిన్ననవ్వు సొం
పు లెచట దాచుకొంటివి నభోవనసంచరదభ్రగా! క్షణ
క్షణము భవద్విలాసవికచం బగుమానసపుండరీకమం
దున జనశాంతరపరిణయమగ్ధము స్రావుచునుంటి ముగ్ధతన్
ఈయనంతసృష్టిస్థితి నీయనంత
నవ్యలావణ్యమెంత మానసహరంబు!
వత్సరమ్మున కొకరాత్రి వచ్చి యెచట
తెచ్చుకొందువు జలదవీథీశుభాంగి!

అనుతాపం

ఈవరిజాము ఊంచమహీతలి నొక్కయణుస్వరూపమే
నాపథ మిప్డు మారినది నా దగుజీవితకావ్యయాత్రిమా
లా పతనంబు రాత్రికళలంగ దొలకాడిన దీవిచిత్రి మం
తా పరమాత్మ! నీకృప కదా! భువనాధిప నీవరమో కదా!
అగును చరాచరంబు భవదంతిరచంక్రమణోత్థపాత ము
ధ్వగుడను నీనిరంతరపథంబున నారథ మెన్ని నాళ్ళకే
గ గలదో? యెన్నిబంధములు కట్టునో! ఏమగునో సమస్తమున్?
జగదధినాథ నీదయ కొసంగితి, అపయి నాదుభాగ్యమే

నాయల్పత్వము నీకెఱుంగుదు మనోనాథా! విలోలాతిశీ
తాయత్తం బిది నీకొసంగినమహాయంత్రేమ వ్యర్థించుచున్
పోరాడ్గా వీడు, దినాంతకాలసలిలాంభోదంబు గర్జించి న
న్నే యాధారము లేనిగహ్వరములం దింకింప నుంకించునో!

హృదయనాథ! జీవితమధు విచ్చిపోయి
నన్ను మత్తుని గాగ బొనర్చినావు!

ఆప్వ దపు డిప్ప జ్ఞప్తియుం దరసికొనుదు
వడగుస్సై పోయి కన్నీట దడిసిపోదు!

కవితా ప్రణయిని

నాసర్వస్వము నీకొసంగెదను కాంతా! మంజులాపాంగవీ
క్షా సౌదామిని నైననీ నయనశశ్వద్రాగమాధుర్యడో
లాసాంగత్యము జన్మజన్మలకు డెందంజేయుగాతన్ నన్ను, నీ
తో సల్లాపము లాడుచే పనిగ మృత్యుద్వారముల్ దాటియున్.
ప్రహారితర్మరుదూర్మికోచయము వాసించెన్ భవత్స్వరభ
శ్రీ ప్రీతుండయి యాకిశోరకవి మల్లీపల్లవుల్ తెచ్చి, దే
వీ! ప్రేమప్రియదాశ్రుసేచనము గావించెన్ భవత్పాంథవీ
థీ ప్రేమోదయరాగమంజులశాంతిం బొందు కాంక్షాలతన్.
ఎంతటి భాగ్యమౌ ప్రియ! జనించిన దాదిగ నీమనోజ్ఞతా
దంతురితంబయై, విలయదాహము ప్రేల్మిడి జూచునీకవి
స్వాంతము నెంత కర్కశపుఛాయల దిద్దితి కారె! నాదుజ
న్మాంతరశేశ నీసొబగులంచలి కమ్మదనంబు పేర్చితన్!
నిందావాక్యములో, ప్రశంసములో కల్పించెన్! భవద్గీతవే
ణిం, దైవారిన నాదుమానసము శాంతిం బొందు కల్లోలమా
లాందోళాంకితవార్ధిఘోషముల నొయ్యం దాటి, రమ్మేమి ప
ల్కంగ దొల్కాడద కోపభావము మనోలావణ్యముగ్ధాకృతీ!

భగీరథుడు

ఆభగీరథభ్రుకుటివీధీభసితము
లోన జందమఃకాంతిపల్లవుల చిగిర్చి,

ఆకసమునుండి భూమికి లోకనాథ
నిర్గుణాతీతమూర్తి పుంజీభవించె.
ఏకపదమున నిలబడి, అకపర్ది
పాదమంజీరమంటి క్వాణితులందు
ధ్యానమాననైశ్చల్యావిష్టసమాధి
మారు మ్రోగించుకొనియె నోంకారఘంట!

రజతశైలదరీకుహరంపు టెల్ల
లందు శైవస్తుతిఘనస్వాందిభృంగభృ
ంగాళి కేదుగడం బలె నవ్వికడము
నావరించెను ప్రళయవేళావిహాగ్ని!

గంగ చిరునవ్వు తరగలు పొంగిపోవ
నల్లజూచెను లోకలోకాధిపుండు
వారియజ్యోత్స్నవద్భుజ్మరీచీరసంబు,
లోన లోకంబు పరిణయవిలీన మయ్యె.

శాంకరజటాటవీవికస్వరపవిత్ర
దివ్యకల్లోలములు సుధాంతికము లయ్యె,
ప్రమథలోకతాండవసుధాభాగధేయ
దివ్యగీతము లల్లన దొరలివచ్చె.

అవిశ్వేశజటాటవీపథములం దార్ద్రసాయంనట
శ్శైవసన్నీతరవానుసారముగ బ్రోంచద్దివ్యకల్లోలినీ
గీర్వాభంగవిముగ్ధగీతికలు పొంగెన్ శుష్క—వారాన్నిధిన్
ప్రావృణ్మేఘములాశ్రయించినవితృష్ణా కార్త్స్న్యరూపంబులన్

నిశ్చలధ్యానముకుళితనేత్రములను
నల్ల దెరచె భగీరథు డంతలోన

శివజటాజూటనిస్సృత దివిజగంగ
పారితము అయ్యె నాలుగువారినిధులం
ఆవేలాంబరచుంబితోర్మికల దీవ్యద్దివ్యవీధీవథం
బావేష్టించి రథక్షపతాలితమహాంహఃకల్మషుల్ సాగర
శ్రీవిస్తారిత శైవరాణ్మణులు రంజిల్లెన్ మహాయోగి, గీ
తా వాద్యంబులు ఖేచరాప్సరసనృత్యక్రీడ అందిచ్చెనో!

కపిలమౌనిక్రుధావిలోకనములోని
రొదపుతో వారిపాపము విడిగిపోదు,
కశ్యపాభోగ దేవవేశ్మములయందు
సాగరులదివ్యదీప్తులు సంక్రమించె

శ్రీ కొంపెల్ల జనార్దన రావు

ఆది

ఆది కిశోరం,చు తీయని స్వప్నకళ లమా?
పొదుపునే యిటు తారి పొదవృతచ్ఛటమోరి!
ఎద పొరలంపుల యిరుల తావక మోగా,
పిరిదిలి రాలిన కోర్కె— జేదురుగ్ కదలాడ!

ఆది స్వప్నకళలహో అయిన, తా వరియించి
మేది మాధురులకాయ మలగిపో, నలరిపో
వీగపూల దరుల వావించి యాతలపులు
పొగలు తాకని యథార్థ్య కెలవోగి విరియుతే!

అది కిక్కరించు తీయని స్వప్నశకలమై
మది భ్రమి పుచ్చి సమ్మద కైతవచ్ఛాయ
తొలచి కథ్యానుభూతులు నిజప్రాభవో
చ్చల తమోగీతికాచయము కొనుక పోవు!

ప్రకృతిలాస్యము

సతత నూతన నృదు విలాస ప్రభూత
తావక మనోజ్ఞ లాస్య సందర్శనమున
నాదు భావము మధుర గానమ్ము సలిపె
ప్రకృతి, ఆనంద తన్మయత్వమున మునిగి.

క్షణములో దుఃఖ చయ మెల్ల సమసి పోయె
ఎన్నరో లాలసలు హరియించి పోయె
స్మృతులు మెల్లమెల్లన సొమ్మసిల్లిపోయె
నీయెదుట నిశ్చలత నేన నిలిచి పోతి.

అదయాతిశర సాన మాపవిత్ర
విశ్వమోహన మైత్రి, అప్రేమమధుర
మంగళాకార మూతపోమహితముద్ర—
అహహ ఎంతేసి కానుక లబ్బె నాకు!

నీ జగన్మోహనంబైన నృత్యమందు
మెప్పు లలసిపో, నేత్రనిమీలనమున
దవ్వులను వినవచ్చె నెంతయు పునీత
విశ్వసందేశతతుల గంభీరరుతులు.
ఎవరికొరకు నీ నాట్యంబులు? ఏ ప్రభూత
గాన సదిచార భణితు లేకాంత కాంత

నృత్య వైదగ్ధ్యమును బ్రసాదించె నీకు ?
అనుచు ధ్యానించినా నప్రయత్నముగను.

ధ్యాన మది గాన మైపోయె, తావకీన
ప్రణయ సౌభాగ్యమహిమ, నా ప్రశ్నములకు
నేన మూపట్టితిని సమాధానమ నయి
నీవలన హాయనంతత నేర్చికొంటి.

రవీంద్రునికి

నీ వేదప్రభ లాకృశించుకను లున్నిద్రార్థ సంధాన దీ
క్షా వైదగ్ధ్యము ప్రోలి వట్ట, నొకచో చైతన్యముల్ విచ్చి, వి
శ్వావేశమ్ము గుణించుకో దివ్యపు చిత్రాంకమ్ము నాకండ్ల నీ
భావాలోకము నీకు నాకు ముడిగా పండించుకో జొచ్చెడిన్.

ఒక అయకట్టు విశ్వమున కూపిరిపట్టు అది వెన్నతీయనే
సకలకళాతపస్సు లని జన్మములై చను తత్త్వబోధ ఆ
కను మది గందళించుక వికాసము లిచ్చు తలంపు తీవ్ర ల
ల్లిక వడు నీదు సృష్టి కదలించెడు దాతను గుండె లేవుచున్.

నీచెయి సోస ఒక్కొక వినిద్రము రేకకు కల్పసూత్రముల్
పూచియు ఒక్కపొందిక తపుల్పగ లేక తపించు తత్త్వపున్
వీచులు పాయ లిచ్చి తమ వేమరు పొంగుల కాత్మవాటికన్
వీచిన ఆమనుల్ పడి దవిష్ఠము దారులు కట్టిపోయెడిన్.

ఎన్నియు పూలు లిచ్చి తల కిడ్డ కదుల్పడ బోదు నీదు భా
వోన్నత క్షుప్తి నాకు మది యూర్చెడి వేడి తలంపు సోగలన్

క్రొన్నిడు చల్వారేక కొసకొనకు నిల్చిక వచ్చు కానవో
తె న్నెర మబ్బులింటను తొలంగెడి చక్కని ప్రొద్దుచూడ్కి-యై.

నీ అయికట్లు నాయెడద నిండిన నీవయినించుత్రోవలన్
నే లిడ పట్టి నీడు దగునీడల నానడ తేలికొందు నన్
లాలన తాకి, సక్తి పిడునాతోలువూనిక అనతుల్ నమ్రతిన్
నా లిన, విక్యముల్ వినయుడ్డటి నాజయరథ్యమై చనున్.

ఆవాహనము

నా భావివథము పంచల్పి సెందు నొదుగుచును
వేచియుందువో కాలపథు చోదనము లెంచి!
అవతరింపుమి దేవి, ఆవహింపుమ నన్ను
నాగుండె లివియు ఈనాడె అశుభవేళ
ఓ విజయలక్ష్మి!

అకళింతలు పెలగి ఆవేశ మయి పొంగి
నీకప్రపద తపోనిరతి పెంపు తొలంగి
ఏ ననంతపథాలకే చాగికొని నిల్చి
ఆ దివ్యవాణి ఆజ్ఞలు మీటుకొన్నాను
అవతరింపుమి దేవి...

వింతలా నొక స్వప్న వీధీవిహాయస
ప్రాభవశ్రీలు కంపలు లోన నిబిబోని
ఇటు మేలు కొల్పి జాగృతినే హరించియును
విశ్వమున్ నాస్వప్నవిజయమ్మే కరియించు
అవతరింపుమి దేవి...

నాదు జీవన చేతనా వాటి లోతులన్
బ్రతుకు జల్లులు వీచి, ప్రాభవమ్ములై పూచి
నశ్శేష నిచ్ఛాపరిసారమ్ములకు నోర్మి
పరువు నింపెడు సమత్వమూ నిట్టనిలుపుకో
అవతరింపుమి దేవి...

నిశ్వాయాత్రికా లాత్మవిభు స్వప్నకలశాలల్
నీ తేజమున కరంగిరి జ్యోతిషాకృతుల్
నా మాధురీ ధురీణము భావ జగతిలో
పోషణింపుము నీ ప్రభూతలావణ్యముల్
అవతరింపుమి దేవి...

ఆదిగ్దిగంతమ్ము నవఘటించు రస్సైక
నిష్ఠాప్రశాంతి క్షాంతితతిలో నిబిడించి
నా ప్రకృతి.........హృదంతరము కంచించుకో
నా వచస్స్ఫూర్తులకు సోనలు సాగి సాగించుకో
అవతరింపుమి...

నా మహేచ్ఛా ప్రభావము నాక విశ్వమై
విశ్వచారిణను స్వావృత మహాసౌందర్య
పరిధి అంచులు లోక విరిసి భౌతికభూతి
విరిసిపో నాలోన విస్మృతి గుణించుకో
నవతరింపుమి...

నీ కవిత్వము వెలింగిన కాపికుల్ వడి
ప్రకృతి హృత్ప్రణయ వైభవము వెనక్షిసూత్రించి
పరిమితుల్ వలచు తత్పరవృత్తి తెగవిచ్చి
ప్రళయగర్భపథాన వరస్నిష్ఠ సాగుచుకో
నవతరింపుమి దేవి...

ఉదయభానుడు

పరసుఖ మానసాబ్జములు జల్లన, దిక్కులు రెప్ప లెత్తి ఆ
దరమున మ్రొక్క, విశ్వవిభు! శ్రీసవితా! త్రిమూర్తిరూప! అం
చెరగెడు భక్తసంఘముల కిష్టము ఘటించుచు, పద్మలోక సం
భరణ చణాంశుడై ఉదయభానుడు తొంగుచు దోచె తూర్పునన్.

ప్రాతవితంచి గూర్చికొని రాత్రిరి పాడువియోగకీలికన్
సీతున పేరి రాలు హిమశీకరసంతతి జాలువార, వే
దాతిశయార్ధ్ర హేమి కల దంచునొ యేరుకొవంగ వచ్చె ని
ర్యాత తమః ప్రభాకరు డహర్పతి పాటలకాంతి పర్వగన్.

నీడలు పోగలై నిగిడె, నిద్దుర విద్దుర కేగ బిట్టు కో
రాడెను తూర్పుటేన్గు ఉదయాద్రిని జేగురుగట్టు లెల్ల, మో
మోడె తొగల్, పయోజముల తుమ్మెదలు వారెను మోద మాత్మ న
మ్రాడభిదర్శనం బొదవ మంతన మాడెను భూమిస్వామితోన్.

శ్రీ సహదేవ సూర్య ప్రకాశ రావు

మజానూ

నాటికి నాడు శేగెడుదినాంతవిషాదము లైన నీస్మృతుల్
మాటికి మాటికిన్ హృదయమర్మము లంటు; వియోగవాటిలో
తేటి రొలుంగు పేడుపు కుదించగ; నా వెలిజీవితమ్ము, క
న్నీటి పదమ్ములో కరిగి నీ రమణి మన్ననును మిన్న సేకమా.

ఛాయల విచ్చుకొన్న విరిజాలంబు సోలి పడంగ; నాతో
నాయను భూత సౌఖ్యములు నాశములై విదళీకృతస్మృతులై
పోయె, రసోదయాంకముల పుట్టినసాకొన వెర్రిగీతముల్
తీయని ప్రేమచిహ్నలను తీయుచు పోవును నీసమాధిపై.

అరవిరిపాన్పుపై నిదుర నంజలి మోడ్చిన కన్నుదోయి కే
విరిసినతారపాళికల వియ్యము సల్పెనో లేదో కాని, నే
గురిసిన మేనబాష్పములు గోటికొనన్ విదలింప తారలై
తరళమనోజ్ఞవీటికల తాండవ మాడెను చాలు చాలుగా.

ఏ నెరసంజరేకుల సుమించినకోరిక శ్రావణాంతవే
ళా నిబిరీసచంద్రికల లాస్యము లాడెనో లేదొ సుంత, ఛా
యా నిశితోపగూహన పథాంచలచంచలమై నిశీథగ
ర్భాన కవోష్ణగీతికల రాల్చుచు ప్రేలెను నీసమాధిపై.

ఏ మని యెత్తు జీవితమె యేష్పపద మ్మయిపోవ, నాయెదన్
యామిని కోమలాంగుళివిపార్శ్వలయామృతుల రేచి రేచి, వాం
ఛా మధురమ్ముతో గుసగుసల్ రగిలించు; తపఃపథమ్ములో
ప్రేమవిభాతగీత మిసిరింతలు వోవక కోరగింపదే ?

ఈచిరువెచ్చనైన వలపే తల పేచగ అశ్రుధూళిలో
దోచిన మూగభావములదొంతర కీయెద సైప లేక దీ
ప్తా చిర హోమవాటుల విశాలలు కాంచనదీపధూప రే
ఖాచలనాళితో కలగి గాలిలు గాటపుటూర్పు లిచ్చుచున్.

ఎంత తపించి వేగితివో ఇంత విషాదములోన, స్వప్నలో
కాంకములోన ప్రేల్లురుకునాళల దీర్చికొంటి నీవు; లో
కాంతము విశ్వరాగము పదార్చనకో కుసుమార్చనమ్ము, వి
శ్రాంతముదాక ప్రాశ పలవంతల వీడుదు వేడిబాష్పముల్,

చివురు సుమాలశయ్యల శయించిన మెత్తని నీశరీర మీ
పవడపురాలగోరిని భవమ్మును గోరుచు మూర్ఛవోరు; ఈ
కువలయవీధిలో నెవరికోసము నీకయి కాక నేను, నీ
రవనవసాంధ్యరేఖికల ప్రాణము వీడను సన్నయూర్పుగా.

నను తలపోసికొంచు మరణమ్మును బోనొకతార వెగ్గె, నే
నిను తలపోసికొంచు మరణింపగ నేలొకతార వెల్గు, కో
రినప్రణయమ్ముకోస మిసిరింతగ జీవము లూడ్చు తాప
స్వినులకునై విహాయసపువీధి వెలుంగు నిక్కు తారకల్ ?

నే మరణించిపోవుదు వినీలపునీడల దారులందు; న
న్నీ మధురస్మృతుల్ కలచి యోచెదు కాచెదు; ఇంతలోనె నా
కీమహదానుభూతమగు గణింపులతో పరిపూర్తి యాయె న
య్యో! యనలేని ప్రేయసి, నవోదయసంధ్యల వేచ్చిపోవుదున్.

ఆమె

ఆమెవాసమ్ము నాహృదయాన; ఆమె
శ్వాస్మలీనూనహాసమంజరుల, నామె
జీవితోత్సవ ఘంటికాశ్రేణియుండె
నాయెదందు నాబ్రతుకు నందనులు ప్రోగ.

ఆమె లోకమ్ములో లేదు; ఆమె శర్వ
రీ తపస్విని, ఆమె కార్తికిక చంద్రి
కా వయస్విని, సురకన్యరీవిలాస
కీలిత అత్యంత లావణ్యగీతి ఆమె.

అప్పుడే మాగవారిన దామె నాగ
కమ్ము పోలిక; ఆమెనేత్రములకుదల

తరళమందస్మితులె కాదు, విరులె కాదు,
కావలు వోవక పాలిపోయినవి కాదు.

కనులు తెరచిరెపు నిద్రపోయినది యామె,
పూల ముత్యాలు, లలితహాసాలు, దొంత
రులుగ శయ్యాతలాన జారొరన్న వపుడు,
నేనుమాత్రము శోకాన నిలిచిపోతి.

నా గణించుకొన్న బ్రదుకు నన్ను విడిచె
దుర్భరానంత బాధాస్మృతులు మిగిల్చి;
నా సఖీమృదుహృదయమ్ము నపయుబోము
నవయుబోదు లోకమ్ము లున్నంతవరకు.

ఆమెవాసమ్ము నాహృదయాన, ఆమె
జీవితమ్ములో నాభుగ్నజీవితమ్ము
కరలి ధ్వనియించి మూక్రమోగినది; ఆమె
కనుల నా ప్రేమ కలగ వ్రేలినది.

ఆమె
నవవిలాసతారుణ్యశోభనముగ, మెరుపు
మెరవుగా, ప్రత్యూషస్మృతిమృదులహాస
వల్లరీలాస్యహేలాపరిఫుల్లరుచిగ,
కలల కల్యాణిగా నాకు కానిపించు!

వలపు

పొడుపుపూతల మురువు చూపే
పారిజాత ప్రసవకోమలి
తరుణలావణ్యముల శ్రీ
వలపె వాసించున్.

అరుణభానూదయ శుభోత్సవ
పరత విరిసే పద్మినీహ్లాద
యాన మొరసే తేటిపాటల
వలపె తలచూపున్.

చిగురుపసద్యోదయమగు తెరలో
నెగయు కోయిల గదుగాంగోల
వెలిగిపోయే తీయదనముల
వలపె వికసించున్.

మరుగుసంజలి కేసురంగుల
మెరగుచారే మొగిలుకన్నెల
చీరచెరగుల వన్నెవన్నెల
వలపె నటియించున్.

బరువువారిన వార్షకాంతో
ధరశ్యామలగర్భపథముల
మెరపిపోయే మెరపు నిలుపున
వలపె పులకించున్.

పాలబుగ్గల పూయునవ్వుల
కన్నెపడుచులవన్నెసిగ్గుల
యౌవనాంగుల కావిచూపుల
వలపె మొలకెత్తున్.

శోకమూర్తి

శ్రావణచంద్రికామధురశాలల, నీతెలిపాలుకన్ను రా
గావిలమై చలించ, కుసుమాంగుళజాలుల వాలువార్చి, పూ

చీవలు ప్రోడువోయి, తరితీపులు వోయిన స్వప్నసవాటి ని
ద్రావిరతిన్ వినీలచికురాలపదమ్ముల నూర్పు బుచ్చెడిన్.

విరుల వన్నెవాడో, కలగింపులు పోవనినారయొడంద బం
ధావిలమై తపించి కళతన్ నివిరింతలువారె, రాగముల్
పోవిపులు వడ్డజీవపథమున్ మలిదారిచి పోయినావు, ఈ
శ్రావణయామినీహృదయ రాగములన్ పసివాళ్ళు వార్చుచున్

ఏ వెలిదమ్మిపూవు కృశియించిన వావిరహాశ్రుపాళి కా
జీవిక, జీరవారినవిశీర్ణహృదంతరశోకవేదనన్;
కెవెలు గేని ప్రోయదు దరిద్రము, శూన్యము, పాడువల్లకా
డీ విధిహస్తదాలితము ఈ బ్రతు కెట్టిసమాప్తి కోరునో!

నేను విషాదగీతికల నీపదసన్నిధి పాడినాను, గా
నీ, నిదురాలసాన బరువెత్తినకన్నులు పత్కరించి, స్వ
ప్నాన, రహస్స్మృతిస్పృహల ప్రాలినపల్లికవై హసించినా
వీనిశిమాధురిన్ కలగి వేగను నాయనుభూతసౌఖ్యముల్.

ఈ వలివెన్నెలల్ ఎద నటింపులు పోయినతీయకోర్కె వె
త్తావి, నిశాసితాంబుదపథమ్ముల యంచుల తూగిపోవు ఏ
వో విధురామరప్రణయపూరిత విశ్వవియోగరేఖికల్
పోవులు ప్రోవులై విరిసిపోవును నా బ్రతుకు కార్చిపోవగన్.

నీయనురాగగీతిక కనీకలన్ తరలించి, శ్యామికా
చ్ఛాయల తారి తారి, కలసజ్జల తొట్రిలి మానిపోయెనో, కో
కాయతనాన, వేడి యధిరాత్రము నింపి జీరపాత్ర నీ
వే యమరామృతస్వపితవీథిక వార్చితి సన్నసంజగా.
ప్రోయదు రాగవీచిక విముక్తహృదంతరవీధి, నీలమై
పోయస నావీథి నిగ్గుల వెలార్చదు వెన్నెలవెల్లువ; తారకా

ప్రేయసి కంటినీరు వను వేడితలంపుల తారలాడ, నై
నేయాకరమ్ము నశించు వలిసిగ్గు తొరంగిన నీలినీడలన్.
తెలినురుగుల్లు పోవుచు నదీమణి గౌతమి చూచికొన్నయా
నలు సకలాశలన్ విరిసి సాగరమేఖల లై లయింప, నీ
జలితకపుంగిలింతల ని వేడిపదమ్ములో, మూగపోయి, వే.
నలిగొన లార్పు చీకటికణాల నడింపతుకు శోకమూర్తినై!

శ్రీ పురాణం కుమార రాఘవ శాస్త్రి

శరత్తు

ఆది శరత్కాల శర్వరి హాయి గొలుపు
శీతవాయువు, లచట నాసీనుడను ప్ర
శాంతగంభీర మైనకృష్ణాతరంగి
ణీ విశాలసైకతభూమి నే నొకండ—
మొదట వినిపించె గజ్జెల మ్రోత, ఉలికి
పడి, తిరిగి తిలకింప, కన్పడిరి మూజ్జ
గాలు మోహింపజేయు మంథాలలిత మ
నోజ్ఞదివ్యసౌందర్యమంజులము మూర్తి;
తెలిమొయిలు మేలిముసు గయి; తళుకుచుక్క
గములు తలపూవు లై— రెల్లుగడ్డిపొదలు
పులకితమ్ములుగా ప్రవహించెడికృష్ణ
వేణ్ణ శ్రుతి చేయ —బరవునెమ్మనిరుచులు
కలయు విరిసినచందువాన్నె లయి, లోక
ములు వెలుగ చూడ, జీవనమ్ములు కళలొలక

రహితములు గాఁగ; రాజమరాళరుచిర
పదగతులు చూపుకొనుచు నృత్యమ్ముభావ
కలితనాట్యవిన్యాసముల్ కనికె; నేనె
కాదు ప్రతిరేణువును పులకాంకురముల
వివశ మయినది; ఏమహాకవి నతంబు
భారతిరొయి చూడరా దేమి ప్రాభవమ్ము!

నిరీక్షణ

ఎవని వలపించి - కరగింప గాంచి యిచటి
పూవడంతులు వలపులు పోఁగుచేసె;
ఏశుభాంశుదర్శన మపేక్షించి యీఝు-
రీ తరంగముల్ తాండవలీల సల్పె;
ఏసుధామూర్తి దనుపఁగా నీళకుంత
దయము మన మెల్ల గాసరసంబు నించె;
ఏమహాభోగియానంద మినుమడింప
ప్రకృతి యంతయు నుద్యానవాటి యయ్యె;
ఏమహారాజుకై కనుసన్న తెరిగి మెలఁగు
ఊడిగపుకత్తెలవిధాన నొదిగె లతలు;
ఏకృపారాశి నూఁగింప నిచటిపవను
డెలమి చిఱుకెరటాలయూయేలలు కట్టె;
ఏప్రణయనిధికోసమై యీయణువణు
హృదయ మింతయుఁ బొంగి స్పందించె నిచట!

అంజలి ఘటించి అమితదీనాస్యదృక్కనయి
ఎవనికొఱకు రేబవలు నిరీక్షింతు నేను!

వీణ

౧

ఏవో నన్ను గురించి గీతులు [illegible] పంచ[illegible] వాంఛితుడ కా
నీ, వేళ్ళాడవు పాట [illegible] రాదే [illegible], దుః
ఖావేశంబున క్రుంగిపోవుచు, కళ్ళా [illegible] కాంక్షీ [illegible] ప్రమా లేదు, దే
వా, వాయింపుము నీవ, వీణ యిదె నీపాదాలపై నుంచితిన్.

౨

కవిసామ్రాట్టువు నీవు, నీ ప్రచిర[illegible]క్ప్రాగల్భ్యముల్ చూపి నా
దు విపంచీశ్రుతి మేళవింపుము; నవోత్ఫుల్లాబ్జముల్ వోలె భా
వ వికాసంబు, మరందబిందురసమున్ పండించి నీగీతికల్
చవు లూరించి రసైకజీవనుల కుల్లాసంబు గల్పించుతన్.

౩

వీణియ నీవె యందుకొని విశ్వములే పులకించి పోవగా
నీనవగానమాధురులు నింపుమి; అర్ధనిమీలితాక్షుతన్
నేను సమస్తమున్ మరచి నిశ్చలయోగసమాధిలో మహా
మౌనివిధాన చూచెద సమంచితమంగళసుస్వరూపమున్.

శ్రీ తుమ్మలపల్లి వేంకటరత్నం పంతులు

వ్యసనరసికుడు

బహ్వంగనాముఖ ప్రస్యంది నవమధు
    గ్రహీశ పుష్పంధయాగ్రసరు డగుచు
శేలిహ్యమాన హాలిప్రియా కారణ
    న్యాఘూర్ణమాన నేత్రాబ్జు డగుచు
సంతతాననగుహా సంత్యక్తబహుళధూ
    మౌఘకల్పిత మృషామేఘు డగుచు
చటులతమస్వినీ కుటిలనీలాలక
    గ్రథనాపవిత్రితోత్కలిక నాము
  అగుచు గా కేను; నీవు న న్ననగ రాదు
  జారు డనియు, సురాపుడు, చోరు డితడు
  ధూమపాయి యటంచు: నుద్దామదివ్య
  వాఙ్మయోత్కృష్ట శబ్దైకవర్ణ్యు డగుదు.

నాకరస్పర్శకై లోకమ్మలో నున్న
    ప్రతితీవయును బూత పట్టుచుండు
నా కంటి రక్తిలో దూకెడి హర్షోద
    బిందులకై నోరు విచ్చు జడమి
నా నిత్యధూమధూపానకే తడియారు
    ఖచరికాస్వాదార్థికై శుకములు
నా విశానటదంఘ్రి నవ లయబ్రహ్మకై
    నీరవప్రకృతి ధ్యానించుచుండు

లోకకళ్యాణఘంటావళీ కలకల
వితత గ్రైవేయయుత గళాంచితసి నన్ను
అనగ వచ్చునె కేవలకృపణ మనుచు?
ఆగ వచ్చునె నా యభేద్యానుభవము?

అతిభూమింగత మామకీనరతి మోహాంధం బైన కానిమ్ము; నీ
యతిమాత్రంబగు నపోహరంగలసమేమానంది నా నన్ను, నో
సతి! నీ ప్రేమప త్త్రతిక్తలఘుతా కృచ్ఛ్రానుభావాంతరీతి నే
చితి జేసి, క్షమియించజాల బయిపై చిచ్చెత్తి ప్రత్యంగమున్.

అతికోపాయిత మామకీనయున వ్యాలీధరక్తచ్ఛవిన్
జతి నంటించి బయలుపకొందు దవకాళీభూతసౌందర్యసం
గత మైత్రీనిలయాయమాన మగు మద్గాత్రంబు ఇంకెల్ల నా
చితిలో కాగడి విస్ఫులింగవితతిన్ జేర్చెదు నీ మోహమునన్.

కుపితభావత్రాశిత దృశాంశోణశిఖ
శిఖిశిఖండాగ్నిపై ప్రవేశించి పడలు
సాహసము బట్టె నా ప్రేమసరణిలోని
సత్య మెరుగవో నా హ్రస్వ సత్యఫలము!

మెలతరో! నీ కపటంగోనలు మెత్తని కత్తులు; కాని నా తప
స్తిలకితబుద్ధికిన్ జిదిమి దీపము వెట్టగవచ్చు నీ తనూ
విలసనమందు, నీ వెడము వీధుల బువ్వులు కోసు తెత్తు, నిగ్గా
దలచిన భావముల్ పులకితమ్ములు ప్రత్యహనూతనమ్ములై.

తేప తేప లీలాను పాలాపఫణితి
పాట పాడుచు మానికల్ వైచి యింక
కొన్ని కాలాంబస్వాంతుల్ తొడుకొను మోసి,
చీకరం బైన నా ప్రేమ జీవితమును!

అపక్వగోస్తని

వెనుకటి కొక్కఁ ద్రాక్షలత వేసఁగ నాడ కలీను డైన భీ
మన కవిగారి యిల్వరటి యందున యుంబయి తద్రసంపుఁ బెం
జినుకల జోరునన్ దెనుగు సీమల నిర్వ్యసనాల మంచిరా
జనపు జిలుంగు గబ్బపు బసందులు, మోటిక లెత్త సర్దిలెన్.
అవయి దాని యం టొక్కటి యాంధ్రమునన్ గవిసార్వభౌముడై
ప్రాపిత నైషధీయమున కాస్పరిభాష తెనుంగు చేసెతో
బోపిడి నాతనింటికిఁ సుందరి పందిరిపైకిఁ బ్రాకి యా
రేపుర నా పువట్టి చెపేలియించెను గుత్తులు దిగ్గ జారగన్.

దక్షవాటీ ప్రతాధినాస్తస్య భీష
నాయకజటావలీ విరగ్న శశిబింబ
సంభృతసుధా ప్రపూర నిష్యందమునను
వల్లరీద్రాక్ష యది ప్రవర్ధిల్లె మున్ను.

కనుగొన నేడు మద్గృహ ముఖంబున నాలసి నాటి దానివి
త్తన మెటు వచ్చి పడ్డదో కదా యెదిరేచో వెనుగాలి పాటునన్
గొనకొని యింతదూరమును గొట్టుక వచ్చెనో? కాక యాకసం
బున బరతెంచు నేచిలుక ముక్కునను డిలపైని రాలెనో?

విత్తు మొలకెత్తె; తీయువు వ్యాప్తె; తీగ
కొసలు సాగెను బ్రాకులాడను దొడంగె
నంత నల 'చెర్పుసిల్ప వెంకన్న' యొక్క
డెందు గట్టె నద్దానికి నెసప దడప.
సలిలాసేకం బాదిచ
గలిగిన సకలోపచారగతులున్ సేసా
లలిత లతాబాలికకున్
సలుపుచునుండుదు సపత్యసంభావనమై.

చాలంగాలము నుండి లౌకికపు బంధాగారముల జిక్కుటన్
జాలింపంబడె నాపరాత్మిక తేజం బిఁక ప్రభవిల్లెనో!
గాలిం బుట్టుట, ధూళికిం బెరుగుటే, కాకెంత కాలాన నా
వాలంబందున నెంత దోహసమిడే పాపాన బో లెవ్వరున్.

నారం బోసియు నీవు బోషుడెవగాన్ నా కాయముం దన్ను వా
చారిత్రికా వెనుపొంది నేటికి సుగుచ్ఛాం బొంపు ప్రాపెంచె వి
స్తారం బయ్యెను చాయమానగతి హస్తప్రావృష్యకృన్మంజరీ
నీరంధ్రీకృత గోస్తనీమధుర పానీయ ప్రపాకారమై.

గిల్లినచో రసం బురులు గింటిదపక్వ్రాశ దివ్యౌషధ్యగా
బుల్లగ బుల్లగా జపులు పుట్టగ జేసెడి పచ్చి ద్రాక్షవం
ద్లల్లవి దానిలోని రస చూనిన బాలకవిప్రపంచమున్
బెల్లిద మూని యున్నత్రుష పెల్లు కదున్ శమియించి పోవదే?

కవనత్రుష దప్పి గొనిన లోకమ్ము కొరకు
బచ్చి పూవలు వుణికిన పాపమునకు
కరుణమైయి నాదు ముష్కర కరరుహాప
కారము క్షమింపు మిక తల్లి కాకమారి!

△

౧

క్షుంజాతప్రసవోదరోద్ధుర షఘ్రాద్ధారైకి భుంజాసత
త్రుంజా వాతసుకింజినీరవముతో స్నేహమ్ము వాటించు నీ
మంజీరద్వయమంజులధ్వనులకెట్టా మంనోద్భలన్మన్మనః
కింజల్కమ్ములు రాలి వడ్డ విని గోకించిన్వాణ గ్రాంతృతే!

౨

కాలిన చింతనిప్పుకలు కన్నులు, నల్లగ దేహ మెల్ల ఇం
గాలము లైన యే యశనిఘాతపు కోయిల కూజితమ్ములో
కేకలు వేసి నన్ను వెలయింతువొ కాని పృగంధలమ్ములన్
కీలుకొనెన్ విలోలకిలికించిత వారిపృషత్కదంబముల్.

౩

జలజల రాలి యీ వసుప్రపద్మిని పుప్పొడి తిన్నెమీఁదటన్
నిలుచుత చిహ్నితమ్ము లయి నీ పదకోకనదద్వయమ్ము; త
ద్విలసనమందు నీ వతిదవీయసి వైనను గాని, మద్వచో
విలులితపుష్పమంజరులు విచ్చి కదంబ శబలీకరించుతన్!

౪

ఓసి! ప్రియా! కపోలఫలకోపరి శేత గులాబి వన్నియల్
మోసులు వెట్ట నీ భయసగమూల పెంచి చిరయించు చుంబన
వ్యాసములో సుషుప్తిగత మైన రసోత్సుకప్రకరమ్ము కోటి కీ
దానవగర్జితధ్వనిలయమ్మున తాండవకేళి సల్పెడిన్!

శ్రీ కొమఱ్ఱాజు వినాయకరావు

చుక్కలు! చుక్కలు!

చుక్కలు! చుక్కలు! చక్కని చుక్కలు!
పుత్తడి చుక్కలు, వన్నెల రెక్కలు,

ప్రేయసి పిలుపులు, రేయని ఝంకృతులు,
చుక్కలు......

అందపుదీవులు, అమృతపు బావులు,
కోర్కాల హాసాలు, సుఖసంపత్తులు
చుక్కలు......

ముత్తెపు సరులూ, ముద్దుల ఝరులూ,
తెలుగు వెలుగులూ, వెలుగు తెలుగులూ,
చుక్కలు......

తళతళలాడే మిలమిలలాడే
కన్నులో కన్నులు!
అచ్చర మిన్నలు, అందపు మిన్నులు
విరిసిరి విలసన్నవ మాధురితో
చుక్కలు......

ఆరని ఆశలు! అంధరజనిలో
దీప్తులు దీప్తులు, దివి రా కౌప్తులు
చుక్కలు......

చలిచికురములో చెదరినమల్లెలు
తీరని తేనియ తీయని వాంఛలు
చుక్కలు......

జృంభిత నవయుగ కీలలు, జ్వాలలు,
తారుణ్యపు కరుణారుణ లీలలు
చుక్కలు......

అన్వేషణము

రాధికా, రాధికా, మాధవుడనే చెలీ!
కోప మేలనె, నిన్ను కోరి వెదకెద నే!

మధుర బృందావనీ మధుమాస సంఫుల్ల
మందార మృదు పథాలందు జూచితి నే.
ముత్యాల మల్లెపూ మొగ్గ అర కను విచ్చి,
మరియు మంటప వితతి మున్గి తేలితి నే.

వక వకా నగుకల్వ పడతుల కొలంకులన్
కెలకుల నీ పాదములె కంట బడియె నే.
నీయంఘ్రి ముద్రలో నే నడుగు నిడుకొంచు
వేణువనమున దూరి వేసారినా నే.

నా కొరకునై యెంత నటనే కృశియించితో
నయనాల ధను లెన్ని నాట్యమాడిన వో కో.
ఎంతగా తపియించి, వంత పెద పూరించి
పత్రికై ప్రేమకై పెదవు లాడితివో.
అపరాధినే చెలీ, అరుదెంతు నని రాక
బాధించితిని నిన్ను రాధికా, రాధికా!

మూగవోయిన యది గొంతు

తెలి చలువయామల మృత్స్నగీయ హృదయ
అంతరంగాన చైతన్య మనుభవింప
గొల్లుకొను ఘనస్కందుది కోర్కె [illegible]

ఓ తరుణశిల్పి, ఆలించు, నాతలంపు
వనమునం దిగి మన్నించు తనువు దిద్ది
నీ కళాదృష్టితో నులి తాకి చైచి
భువన మోహనమూర్తిత్వమును వెలార్చు.
మధుర భావ సుధాంభోధి మానసాత్మ
నాయకి నవ కవీశ, ఆనంద మోహన
గీతికాగంధ కౌసుమ కీర్తి కావ్య
మాలికా స్వరూప మొసగుమా రచించి!
మూగ వోయిన యది గొంతు, సాగిరాదు
మంజు మధుగాన వాహినుల్ ప్రమానుపడియె
దివ్యగాయక, గళవీణ నవ్యశక్తి
బోసి భావతంత్రుల మీటవోయి! పైరయు
అమృత మధురతరంగిత మ్మాత్మగీతి!

ఇరు వెలుగులు

వేయి నేత్రాలు విరియించి రేయి చెలగు.
ఒండు కాదొకో దినమున నుంటు కన్ను?
కాని రేమ మాయె? రవి క్రొంకగాని చనదె
తరళ తపనీయ తీక్ష్ణ చైతన్య రశ్మి!
ఉజ్జ్వలన్నయన సహస్రములను రుచి వె
లార్చి మానస మ్మాగు లాలసము డోల
నిర్మలాంతర సీమకు నేత్ర మేక
మే యగును గాక: ఇల యౌవనీయమధుర
మధుర చైతన్య కిరణాస్త్ర మయము కాదె
గంధిత క్రాంచుకు ప్రేమమున్న కురియు దేని!

శ్రీ వింజమూరి శివరామ రావు

విప్రలబ్ధ

విరియదు పూలతీవ; కను విప్పదు వెన్నెల; తావి కొల్లగా
కురియదు చల్లగాలి; యదుకుంజర! నీ విక రాననే దటం
చరయుచు మోడు లెత్తినవి యామున కాననలె; కారుమబ్బుతో
నిరు లరుదెంచె గాని, కనిపింపవు నీలవపుర్విలాసముల్.

చెదరినగుండెలైన విరిచేడెల కౌగిలి తేటి మ్రోగ; బా
వెదురులసందులందు జడి వీవలి పాడదు; మావికొమ్మలం
దోదిగి పికమ్ము కూయదు; యదూత్తమ, నీ విక రానవే దటం
చిడి నది యేడ్చు గాని వినిపింపవు వేణుపురాగరావముల్.

తలిరుల మెత్తమెత్త నగుచాయల వేళ్ళకు కన్నుకోసలన్
నిలిచె విలాసలాస్యములు; నీడమునందు పులుంగు రేవిరె
క్కలసడి యాగె; నో యదుశిఖామణి నీ విక రానవే దటం
చిల కదలాడు గాని నటియింపవు నాకడ కేకిపింఛముల్.

గలగల మని కాళిందీ
జలములు నడియింపబోవు; చల్లగ మురుదు
ల్లలితనికుంజమ్ములు పరి
మళముల వికసింపబోవు మాధవ నీకై!

అలరుల మొగ్గలున్, తలిరుటాకులు, గాలులు, నాలమందలున్,
పులుగులు, లేటులున్, హరిణముల్, నదు, లేనును నీకునై హృదా
విలవిరహానలమ్మున తపింపగ నింపగ వేడియూర్పుల్,
[illegible]

నీచరణపద్మ పుష్పమయి నీకయి ప్రేమ దయినట్టి నాకునై
పూచిన గాని నీయెడద మూగినకోర్కెల తావి నాకునై
వీచిన గాని నీకలపు వెచ్చని తేనెలు నాకునై
తోచిన గాని, యీ బ్రతుకుతో పనిలేదు గదోయి, మాధవా!

నిరాశ

త్వరగ రావోయి నాప్రియా! తరుగు నేమొ,
నాదు నేమొ, అందము నన్ను వీడు నేమొ!
నీకొరకె, వెల్గు లిచ్చునీ నాకకోరక,
ఒంటిగా చీకటుల వేచియుంటి నోయి!

దినదినము నాదు నాచక్రదనము చూచి
నేనె నాలోన కుములుచున్నాను గాని,
రాలిపడు డెకాలము వెండిపూత పూయు
నాకురులు; కింక తడయంగ బోకు నాథ!

ముసలి దైన్యరయొక్క గులాబిపూవు నిండు
వలపుతో తేటిపటు నిట్లు పలుకరించె:
"రాలిపోవునో నారేకు, లేల జాల
మోయి? తుని కౌగిలింత లీవోయి జేవ!"

వేడుకొను గులాబీమాట విన్న లేదు:
పడుచుపూలకై పరువెత్తె దుడుకు తేటి.
ఒక టొకటిగా గ తనరేకు లూడి రాగ
నేలపాలయ్యె నాగులాబీలముసలి.

ఈబ్రతుకుకూడ నటులాయె నేమొ సామి!
నీవు నను జేర రాకున్న నీయెలుంగు
వినబడకయున్న, నీకంటికోనవెలుంగు
కనబడకయున్న, నే నింక మనగలేను!

తెలుగు తల్లి

ఏనాడో భోగాల తేలిందిలే! —తల్లి
ఈనాల్గుదిక్కులా తూలిందిలే!!
దాసిగా నీనాడు తల దొగ్గనే లెమ్మ
నిరుపేదరాయె నేడు దురపిల్లగా నిమ్మ
ఏనాడో సంపదల కురిసిందిలే! —తల్లి
ఈనాల్గుదిక్కులా విరిసిందిలే!!
చిరునవ్వు నవ్వినా వరము అనిపించేది
ఎరుపుచూ పొరసినా ధరణి వణకించేది
ఏనాడో గరువాన తిరిగిందిలే! —తల్లి
ఈనాల్గుదిక్కులా పెరిగిందిలే!!
తనమాట తనపాట తనఠీవను తనమహిమ
ఇరుగుపొరుగమ్మలకు నెరువుగా నిచ్చింది
ఏనాడో అందాల పండిందిలే! —తల్లి
ఈనాల్గుదిక్కులా నిండిందిలే!!
పేరుపెంపులు లేక దారితెన్నులు కాన
రాక యీనాడిట్లు శోకించు తెలుగమ్మ
ఏనాడో భోగాల తేలిందిలే! —తల్లి
ఈనాల్గుదిక్కులా తూలిందిలే!!

న గా రా

మసక మసకగా దెసలంత ముసురుకొనిరా
వెలుగు గాని చీకటి గాని విడని సంజ;
హోరుగాలిలో నలిగా నగార మ్రోగె
అవనిపతి కొల్వు తీర్చు సౌధాంగణమున.

అప్పుడె హాయిగా పూవోటలందు తిరుగ
తరి యటంచు మురిసినాడు సిరిగలాడు;
అప్పుడె సంజబిచ్చానికై యదన టంచు
కడుపుమంటతో నిరుపేద కదలినాడు.

అప్పుడె వెలయాలి సింగార మంత ముగిసె;
అప్పుడె యిల్లాలి పనిపాటు లన్ని బిగిసె.
పులిపడంతి యాకలిగొంతు మొరసె నపుడె;
అప్పుడే పాలు కురిసె నావమ్మ పొదుగు.

కనుల నెరుపు రాపాడ లేచిన గూబ:
మనసు వెరపుతో నాడె చూచినది గువ్వ.
ఎగసి యెగసి యార్చినది గొంతెత్తి కపిలి;
ఒదిగి యొదిగి యార్చినది నెమ్మదిగ వాగు.

అప్పుడే రాజుగారి సౌధాంగణమ్ము
లో నగారాలు నాగుండెలో నదించె
తరతరాల భూపాల గాథలో, యుగాల
దాస్యపుంజీవితాల బాధలో...

శ్రీ శ్రీ రామచంద్ర అప్పారావు

మేలుకొలుపు

హృదయ యౌవన పరిమళ దివ్యవనములో
కోడె కోయిలపాట మేలుకో!

లేలేత వలపు కాంతుల సొల ప్ప కలలలో
కను తెరచి జిగి విరిసి మేలుకో!

విశ్వశయ్యపై చెలియ చిరునవ్వుసొగసుతో
చివురుచేతుల చాచె నోయీ!

మరపునిద్దురమసక భావి చివురింపకే
మాయ మానో యేమొ మేలుకో!

సుమపూలు చిరుగాలి రేలముద్దు తేనెలో
సొక్కి పాయ మైపోయె నోయీ!

నవనవ వసంతసుముస్రై, నవ్యదివసోదయమున,
శుభజీవితోత్సవము మేలుకో!

నేను

నే నొక విలాసవనకుళి ప్రసూనమును, గు
లాబి! నాజీవితము నాలాగె తరలు;
వానచినుకుల యలజడి బడి మడియును,
వేడియెండను మాడియైన వాడిపోను;
ఉదయచంద్రుని జూతు హాసోదయమున,
నక్షత్రయసరోజము వెంతు నవ్వు పిడుపు,

కలువచద లేటినంచులం దడిసిపోయి
పారశా పారనిశ్చలవారి దేలి
ఎపుడు ప్రేమగానము నాలపించుకొంచు,
ఎపుడు హాయిగా బ్రదుకు సాగించుకొంచు,
లేవు! ఎగసిపోయెడిచుక్కలీల, నాక
యమృతబింబువోలె, కల్హారపత్ర
మట్లు క్రీడించి యలయనియాటతో నె
వ్రాలిపోదువు, నీచలువలకరాల
తలిరుటాకుల సందిళ్ళ తరుణముగ్ధ
భాగ్యకంకణానూన విస్వనములోన.

మధు కన్య

పాలిచెను వట్టుకుంకుమలపాత్రులలో నెల, వచ్చి కామపుం
గలకలు పాటతీవియలుగా నెగబోసె పికమ్ము, రెమ్మప
చ్చలరతిశయ్య కన్నెవిరజాజి కరమ్ములు చాచి ముద్దుకై
పిలుచుచునున్న దోమురళి! వీడినకంచుక మోర్వశీ నికన్!

ఈమధుపాత్ర నింపు మిపుడే బ్రతుకంత రసమ్ము చేసి జ్యో
త్స్నామిళితస్మితాధ్వములు చక్కనికిన్నెరగా నెడంద చై
త్రామృతకన్య కౌసుమవిహారములన్ సొగసుల్ స్మరించె, నీ
మై మరపించె, కాంచనవిపంచిని శ్లోకి నదించె ఈశ్వరీ!

రాలినపువ్వు లేరి కను అల్లినయశ్రువు అల్ల పల్లవ
జ్వాలలతో శ్రుతిం గలుప వాల్జడ గూర్తువు దేవి! జీవితా
వాలపునీరవస్మరణవ్రాయన నీశవచమ్మృత్యుపర్వతా
శా లలితేందువాకల సాగి వటించును సృష్టివిష్ణుకై.

ఇదిగో మహోత్సాహస్వప్నమయ మీశ్వరి! నింపిన తేనెదొన్నె నా
పెదవుల నారిపోయె, మరి పెన్నిమ్మల నీవిరిముద్దు లాయె నా
బ్రదుకు కరంగిపోయెను గులాబిగ నీవు నటత్తదాపగా
మదిరములోన నూగు మిక్క మాయని యామనిహాయిమత్తులో!



చెట్టుబోదియ నాని నిలిచి
లోయలోపలిలోతు చూచి
పైకి వెదకే కన్ను లెత్తితి.
ఆడునలకల నొత్తుకొనుచు
ఎగయుకుచ్చె కృదుముకొనుచు
కొమ్మ నిలిచిన యొక్క—కన్యక
నవ్వు నవ్వింది:
రవ్వపలుకులవ తెలి జవ్వన
మాళలను తళతళల దువ్వెను
తెగినమంటలు జారినట్లే
అర్ధహాసము వేయివేణువు
లారని పిలుపుల మొరవిపోయెను.

ఇంతకాలము నిండె నిలిచి
తలపుసుడిలో కదలిపోతిని
నెత్తు రంటే తెరదుభువి కే
లా గులాబీమంటముద్దులు!

మోహినీ!

ఒక మహోన్నత భావ మొక సత్యనవ్యభావ
మెపుడు నాకనుదోయి కెదుట తాండవమాడు,
సుడిగాలిగా కళోజ్జ్వలకీలిగా
ఆకారివలయాన నిలిచి ఓ మోహినీ,
ఒక లేతనవ్వుతో నొక తేనె పాటతో
కదలిపోయే బాసలు వణకిపోయే పెదవు
లహాహా, జీవితమునే తునుచుచున్నవి కదా!
తెరవలేనే గొంతు, పాడలేనే పాట,
ఈ యాకలుల చూపు లా పాట? లీవణకు
లేనా కళార్చనలు? నీడ నాయీనేన
కవిని? ఈస్థితి యేల!......

నీలి రత్నాలు

ఏ లేతపూవైన సోలుతావుల నింపి
మనసును నవ్వులో నణచివేయ
ఏ పైడిలేడైన నెర్చి యశ్రుణతేనె
తలిరాకు కమ్మ్రావిష్టతడిపివేయ
ఏ చుక్కమినుకైన నెగసి కాంతులచల్వ
సొగసుతో కన్నులం జొట్టివేయ
ఏ శాంతికోలనైన వెదుగు మోహప్రవల్లి
నిండు వెల్ల వివశత నింపివేయ.
ఈశ్వరీ! జీవితము సుషోప్యధూలరుచిగ
పండువుగ గడపితిని నీ స్పర్శమంచు
దైవకాంతిచ్ఛటామరంద మ్మ్రటంచు:
కాల మైనది; బను కింక గడపలేను!

శ్రీ శ్రీ పిఠాపురము యువరాజు

నిదుర పోవేమి?

నిదుర పోవేమి, ప్రియసఖా! నిదుర పొమ్మ.
నిదుర పోవుచో మరచిపో నీదుబాధ
లశ్రుజలపూర్ణ మౌ నీనయన యుగళము
శాంతి బొందెడి నీయాత్మ బడలు తెలిపె
కంఠమందలి నీదుఃఖగాద్గదికము
మనసులో నున్న బాధను గనుపరచెను.
దుఃఖమయమును మఱి రోదనతో దుర్భరంబు
నైనసంసారయాత్రచే నలిసినావు
కష్టములనెడి కెరటాల కలవరంబు
నొందుచున్న నాళ్ళ నీవు కుందినావు
మల్లెపూవును బోలంగ మనసుపడుచు
తదనుగుణమైన త్రోవనే తప్పినావు
వేణునాదంబు నాలింప వేడ్కపడుచు
భీకరాక్రోశరావమే వింటివయ్య.
మేరునగరాజ శిఖరాగ్ర మేఘమందు
నింద్రచాపంపు రత్నాల నేర గాంచి
కాలవశమున నజ్ఞానకాననాంత
ర నిబిడనిశీథవీథి జరచితి వీవు.
కంటకలతో నీవు కేసరారకు
పువ్వుపువ్వును మూర్ఖాన బూనినావు

కాని మాళవనిపాతంబుచే గాలిపోయె
లేత వైనట్టి నీ రెండు రెక్క లకటా!
మిణుగురు పురుగులను జూచి మింట నుండు
తారలని యెంచి, త్రోవను దప్పివచ్చె
నంచు భ్రమ చెంది మతి చెడి యాసవదలు
దరికి జేరగ నట యొల్ల పెరలిపోయె
పాడినావు నీ వొకమాఱు పాట యేదొ
పాటయర్థము తెలియకే పాడినావు
కాని యందలి విరహంపు గానమంత
మానినీమనోవీథుల మారు మ్రోగె;
సుఖము లేదు! నీ కప్పుడు సుఖము లేదు!
నీదు గాలి సోకినమేర నిజము గాను
సుఖమె లేదయ్యె; ఐన నీవు సుఖము కొఱకు
పాటుపడ నేల, సుఖమేమి? మాట వినుము,
వెర్రియూహల నన్నింటి వెడల ద్రోచి
కపటనాటక మంతయు గట్టిపెట్టి
నిదురపొమ్మయ్య! ప్రియసఖా! నిదురపొమ్ము
నిదుర పోవుచో మరచిపో నీదు బాధ.

రాధా మాధవము

వీణల మ్రోయవా మనసులే భేరుల మ్రోగవ నాదమోయారముల్
వేణుల పాడవా హృదయవీథుల పొంగెను ప్రేమవాహినుల్
పాణికృతావరోధ పరిపాలితదీపిత మందహాసముల్
జాణతనంబుతో మెరయుచానల చెక్కులకే మెఱుం గిడున్.

లపుల జొక్కి చొక్కి యనిమిషంబుగ లేక తదేకదృష్టులన్
గలపుల జూచి రేపి కడు జొక్కుదు జేయుదు మోవి యానుచున్
లపులరేడ! చూడగదె వంతల బెట్టెడి చంద్రకాంతినిన్
లపున జేరగోరు నగ్రకన్యకు రాత్రి జరంగు కప్పగా.

లసామీప్య విశాలసైకతభువా సామ్రాజ్యసింహాసన
స్థితుడై మన్మథరాజు కార్యకరణోత్సాహప్రమాదస్థచ్ఛరీ
కల మమ్ముం గని తాగ లూరకయె యాలోలంబులై పోవ నా
కలయాద్రిప్రభవాని బుంగమ పలికెన్ మాతో నదే దేదిరో.

'ఈలోకంబున యుండె కొక మరి యాయాలోకసంఘంబులో
నేలోకంబున నైన దక్షుముగ నిన్నెల్లప్పుడున్ గూడి రే
పాలన్ మున్గిన నీట మున్గిన, నా ప్రాణేశ! నిత్రీతు" నం
దాలోలాక్షి వచించె నాదు జగముల్ సంభ్రాంతి గంపింపగాన్.

ధారావర్షమునన్ మహాప్రళయసంధ్యాసాంధకారంబులో
నారామామణి వింతచెల్వమున నన్ డాయంగ నేతెంచి నా
తారానాథుడ! నిన్ను వీడి క్షణమున్ దాళంగ లేనంచు దా
మారాలాడెడు నాటియాస్థితిగతుల్ మా కిచ్చె సౌఖ్యంబులన్.

పదముల్ తొట్రిల వచ్చి స్వేదజలముల్ పై గ్రమ్మ కంపించుచున్
వదనం బెంతయు వాడ నేత్రయుగళిలో బాష్పంబు లుప్పొంగగా
నెదవిన్ నొక్కుచు కౌగిలించుకొనుచున్ వేగంబ రమ్మంచు నన్
వదలం జాలక యేడ్చె నమ్మగువయున్ బ్రాణంబు లల్లాడగాన్.

విరహపువేడి గూడికొను వేదనకుం గడు నోడి సోలుచున్
గరముల మోము నుంచి పలుకన్ బలు కొక్కటి రాక జాలిగా
స్వరములు గద్గదంబులుగ సారెకు బాష్పము లుప్పతిల్లగా
మరణము జీవనంబును సమానమె యయ్యెను మాకు నియ్యెడన్.

శోధన లేనివిద్య, రవిసోముల గాంచని నాకకంబులున్
సాధన లేనిపాటి, రసస్వాదవిహీనము లౌ ఫలంబులున్
మాధవుపొందు లేక వగ మ్రగ్గుచు నుండుచు సుందరాధయున్
రాధను వీడి దగ్ధుడయి క్రాగెడు మాధవుడున్ హతార్థులే.

మాధవుం డిట్టు రాధకై మనమునందు
వంతలను జెంద గన్నీరు వారదొడగ
విశ్వ మంతయు శోకమారు వింత నొంది
భీతి వణకుచు గరగుచు వెర్చె దయ్యో.

ప్రేమ లేఖ

స్మృతి

మధురసముద్ర మరపించి మగత నిచ్చు
నధరవీధిని నే గ్రోలు నమృతరసము
ధన్యధవళీయ పరిరంభ బంధనమున
మేను మరతును విశ్వము తేనెవాన.

సందేశ సన్యానము

చిన్ని పూదేనసోనః చినుకులేమొ
కోన వనవాని పికరాజ్ఞి కూత లేమొ
భద్రగోదావరీజాత వాయు వేమొ
కాంత, భవదీయసందేశగాన మహిమ.

ఆ రా ధ న

కళల జెలరేగు వలపుల చిలుక వంట
దివ్యలోకాన విహరించు దేవి వంట
గగనవీధిని వికసించు కలువ వంట
ఆత్మహృన్నయ నూనసౌగంధిని వంట.

వార్త

తెలియు లేదె నీకు వలపు దీపకళిక
విశ్వలోకాలు వింతతో వెలుగు నొంద
ప్రళయకాలాగ్ని జిహ్వల ప్రజ్వలించి
ఆదితేజములో నేక మయ్యె నంచు.

ప్రశ్న

చాలునా! భూమి మనకు సంచారమునకు
మారునా యిది మన ప్రేమ మహిత భార
మోర్చు: యింకను మనమహోగ్రతృష్ణ
తెలియ నగునా మనదిగు సందేశ మిచ్చట?

శ్రీ కామరాజు బాపయ్య

సౌందర్య హాసినీ!

మెరపువై తారవై దరిదాటు తరణివై
సంజకెంజాయతో స్వామగానాలతో
తళతళని మెరయూను నీ తరళనయనాలతో
లేమబ్బులో దాగి లేనవ్వు మెరపువే
చల్లగా మెల్లగా ఉల్లాస మొలకగా
విసరితివై చిలిపి [illegible]
విలపించు హృదయమే వెరిమగా విరుగగా
ప్రణయినివి నీవె, భాగ్యరేఖవు నీవె!

సంధ్యాతపస్వినీ, సౌందర్య హాసినీ!
ఎన్నాళ్ళకీ ప్రేమ! ఎన్నాళ్ళకో సుఖము!

విధి

ప్రేమపిపాసనచే నిటు తపించి స్మరించి నశించిపోవని
మానవకుసుమ్ము—జీవితము మానముతోనె సహింతు గాని నీ
కాముడు లేలు నాకలువగన్నుల బాష్పకణమ్ము నిల్పినా—
జీవితమల్లికా ప్రసవసిద్ధి లభించిన యంత యాశతో
తావక రాగపూరితహృదంతరసీమ నలంకరింపగా
ఆవిధి శాసనానుగతి నంతము చేసిన మారుతాహతిన్
పూవులు తారకల్ కలిసిపోయిన వీ నవసౌఖ్యవేళలన్.

నిర్గమనము

కడగంటిచూపుల కడ లంటగానె
మింట క్రొమ్మించులు మిలమిల మెరసె
కొలనిలో కుముదాలు కిలకిలనవ్వె;
బ్రతుకెల్ల నొకసారి పరిమళించినది!

నింగికి నెగసెను నీగానసుధలు
తరళించి నటియించె తారకాకాంత
అలలతో నవ్వంగ నెలరేయి యెల్ల
బ్రతుకెల్ల పాటగా పరిణమించినది!

ప్రణయినీ, నిను గాంచి భ్రమయుచునుండ
బ్రతుకెల్ల నొకసారి భగ్నహారావళుల
ముత్యాలకణలలో మాఱెను హైన్నావ!
పెనుచీకటి రొదలలో గలసి పోయితివ!

వనమాలి

ఆతనవాటిలోన పరిసరాంచిత దివ్యలతా వితానమున్
పావనజాహ్నవీ మధురవాహినినే మరపింప జాలునా
శైవలినీ పయస్సుధల జల్లి యతే తనజీవితాశగా
భావన చేసి పెంచె వనపాలిక, యెంతటి ప్రేమమూర్తియో!

ఆమని వేళ మంద్రమలయానిల చాలితమాలతీలతా
స్తోమ విలాసనాట్యముల తుమ్మెదపాటలు మేళవింపగా
కోమలకంఠ మెత్తి యొక కోయిల పంచమసుస్వరమ్మునన్
కామహనీయ ప్రేమలు వియత్తలమంటగ నాలపించెడిన్.

అలరు అలంకరించుకొను నా కుసుమమ్ముల గొన్ని కోయ నే
నలు వనమాలిపై తగనివైరము పూని విచారభారయై
పలుకగవచ్చి రిట్లు: ‘వనపాలిక బోలిన క్రూరు లుందురే
కలకలలాడు మొగ్గల నఖాగ్రము లుంచుట కెట్టు లొప్పెనో!

మలయజసమీరణాస్ఫుటము మాటున నంతనవాంకించి, ‘ఓ
బాలతుకలార, మీరు తలపోయున దెంత యసత్యమే సుడీ!
తల కొకమాట లేల? మనతల్లియు తండ్రియు ప్రాణదాతయై
యొసగి తెలంగు వానిఋణ మేవిధి దీర్పగలామొ చెప్పుడీ!

‘పూవులు కోయబోయి కనుమూతలు వీడని చిన్ని మొగ్గలన్
ఏవిధి గోరునంచు మది నెంచెద రేమొ కృతజ్ఞతాంజలిన్
పావనమూర్తి కందరము ప్రాణములిచ్చిన బాలనవ్వ మీ
పూవులకే కృతజ్ఞ లయిపోయితి రెంతటిస్వార్థచిత్తలో!’

అన విని గడ్డిపూ వొకటి, ‘హాక్రమములో వనిపాడి తీర్థమై
కనలిన పూల ను:తురె వికస్వరసౌరభసంతతు లుండగా?

మాటలను బ్రోచినట్టి వనమాలియు ప్రీతి వహించి కోయగా
వినయము చూప కిట్లు విలపింతురె యొకకృతఘ్నుకేలయున్ !

కోరినగూడ రాదు నను కోయగ దుష్టుని యెంత కేడివన్
కోరకరాయె మృణాలన-కోమలహస్త నఖాగ్ర కాంతితో
తీరనిస్పర్శనాసుఖము తీయుచు జేయుచు వాస్మృతమ్ములన్
ఆరమణీయమూర్తి తపియించక నోచగిన తోసిపుత్తురా ?

‘ఇదిగో వనమాలి! భవదీయ హృదయసీమ
వలరువైజయంతీమాలయందు నిలుచు
సుఖము దొరకదీదురదృష్టమునకు కప్రదు !
నీవు విహరించుకతన పునీతమైన
నిర్మలానంతపథమున నిలువనిమ్ము !

‘గడ్డిపూవుగా బ్రతుకెల్ల గడపుచేసి
పాదపద్మాల నేలపై వాలకుండ
శిరమునందాల్చి దేవ! నీసేవలోన
పనికిమాలిన ప్రాణమ్ము విడువనిమ్ము !

‘చూడగ గడ్డిపూవిది ప్రసూనములందు నికృష్టురాలు మా
టాడుచునున్నదీవిధి" వాక్యమె యేమొ సుమీ యెటుల్ ననున్
వేడగ సాహసించె నని విస్మయమందెదవేమొ నీ పయిన్
గాఢతమానురాగమును గల్గిన నా కది చాలవా ప్రభూ!

‘అతిశయలావణ్యసౌందర్యలవము లేదు,
లేశమైన సుగంధమ్ము లేదు, కాని
పాటురేకుల లోపల మాటువడిన
ప్రేమ నొకసారి కొనగోళ్ళ విప్పి చూడు!

మల్లిక

నీ లోకవేళ నీచరణనీరజసేవ యొనర్పకుండనే
ప్రాణము వాయువం దటి యనుభావ్యత నైన, మహాంతు వేడ్క నీ
మానవజన్మ మింక, ఒక మల్లికనై జనియింతు విగ్రహో
ద్యానవనాంతరాన, నిరతమ్మును పూచి తరింపగా సఖీ!
కోసికొందువు కాబోలు కూర్మిమీర
మామకీన జీవితమల్లి కామనోజ్ఞ
వికచకుసుమమ్ము నేను లభింపరాని
నైకకాంతరవాసమ్ము కలుగు నాకు.
దోసిట రక్తితో మధూత్తోయము ప్రేమపిపాస తీరగా.
తోసెద నేమొ! కేళిశ్రమ పోయి సుఖమ్ముల దేలియాడగా
గాసిని జెందితే యనుచు గారవ మొప్ప మదీయ శాఖలన్
ఆ సుకుమార హస్తముల నంటెదు హాయిగ మాటిమాటికిన్!

శ్రీరంగం శ్రీనివాస రావు (శ్రీ. శ్రీ.)

ప్రకృతి గీత

మాధురీ మహాసనం బిది! మసృణకుసుమ
వాసనావాసితం బిది! వైభవ ప్ర-
భావబంధుర మధుకర ప్రభుల కెల్ల
అటవ ట్టిది! ఇచట నే నాడుకొందు!
దివ్యానందమయ ప్రపంచ మిది మూర్తీభావమున్ దాల్చి నా
కవ్యాజ ప్రణయాతిరేకమున దానై స్వాగతం బిచ్చెనున్
నవ్యం బీప్రకృతీలలామ నృపకంఠం బిందు మద్గీతికా
కావ్యప్రజ్ఞ వహించు గూర్చెద నలంకార ప్రకాశస్ఫూర్తితోన్.

ఇది మనోజ్ఞ ప్రకృతిధామ మిచట జేరి
అమృతపేశల పవమాధురిమము గాంచు
విహాగకల కూజితధ్వని వినుము [illegible]
స్వీయకంఠారవము మేళవించు [illegible]దము.

అత్యంతప్రమద [illegible] [illegible] [illegible]శ్చ[illegible] గూర్చు నీ
ప్రత్యూషస్ఫుర[illegible] [illegible] [illegible] వైచి[illegible]త్రము [illegible]గాంచి పా
కృత్యారాధ్య మహ[illegible]ఖల [illegible] వృష్టాంతరంగుండవై
నృత్యక్రీడల దేలిపో[illegible] [illegible] [illegible] వి[illegible]ృతి[illegible] [illegible]ముమన్.

ఇది నవోజ్వల మమృతరసైక[illegible]ధుర
మిది మనోహర మానంద సదన మిద్ది
ఈ ప్రకృతి గర్భకుహర కాంతి సంసార
వీచికామార్దవము.నకు విశేషమతి !

స్పష్టప్రేమ రసార్ద్ర[illegible]వీ[illegible]ల [illegible] [illegible]సేవింపు నీ
సృష్టిప్రాభవమూర్తికిన్ [illegible] సమర్పింతున్ [illegible]ృపామాధురీ
వృష్టిం [illegible] [illegible] ప్రకృతిమూర్తి[illegible] గాంచి యర్పించెదన్
సాష్టాంగప్రణతుల్ [illegible] [illegible] [illegible]తిరేకంబుగన్.

స్వర్గ దేవతలు

ఆకసమందు మోహనము లైన పయోదము లచ్చటచ్చటన్
ప్రాకుచు తేలియాడి చనరన్ వెలిగించితి రెవ్వరో తరం
గాకుల దీనగానచలితాబ్ధికి నాట్యము నేర్పు చంద్రిమా
శ్రీకమనీయదీపశిఖ; చెప్పుము వెన్నెల లిచ్చెట నిల్చునా !

మీ తెలిస్వప్నమేమి కనుమీ ప్రకృత నాకహృదంతరాళ ని
ర్యాతపరీమళ మ్మయిన రమ్యశశాంక మరీచిమాలికా

శీతలశోభ నేటి దిది ? చింతెవదిరా చిరగాథను ప్రీతు
ధాత్రివిరావృతావధులు దాటి సుంగోను పూర్వ విస్మృతుల్ !

అవరిశుభ్రి నిశ్చల విహాయసవేదిక పాద పీఠ
వ్యావృతి మల్లికా కుసుమదళాచ్ఛ కళాద్యుతిగా వెలుంగ, ఏ
లా పరికించు నాకసులకై సుతమాగ చకోరవ్యూహగా
రేవుదు రీవరీమళ్ళరిష్ట తుషారస్రవత్పరంపరల్ ?

మీ రెవరో క్షణక్షణవిమోహన మోహనసేతుప్రైత తమో
భారసుషిప్తిలో తొణుకు స్వప్నగగుత్తుల చంచలానిలాం
కూరములన్ దిశావధులకున్ వెలిపూతలు సోయగమ్ము కా
ర్పూర సువాసనామిళితభోగము గా స్వర్గదేవతల్
కారు కదా ! మనోహరముగా నశిపాడెదు నిట్టి వేళలన్.

నాకధునీసుధాపులిన నాట్యవిశారదులై, త్రివిష్ట పా
లోకహామందమారుత మనోజ్ఞవిచుంబిత సచ్ఛపాలికన్
సోకగ నప్సరోహాసనశోభల గానములాడు వీర శే
లా కళఖచిత వీధికల లాస్యమొనర్తురు సొలిపోవుదున్ ?

దయగొనిరా సుషిప్తి నలతన్ నశియించిన కావయిన్ ? జలా
శయ రపవత్సమీరములచాడ్పున కారుటెడారిదారిలో
వయివయి సోకగాథివపదపారమనోహర గాన గీతికల్,
వయన మొనర్తునా ఝుక గవాక్షగళన్నృత్తదు కౌముదీవథిన్

ఈయొకరాత్రి నాకసుల కిచ్చితి లగ్నభూతదివ్యదక్షన
చ్ఛాయ నొకింత, తావకఖశాలసుఖాలయు దీపి కాద్యుతుల్
నాయెడ కోరబో దిక అనారతసుందర వైనమోస్మ ప్రతి
ష్ఠేయతలో మణిచ్ఛవుల స్పష్టికి తృప్తి వహింతు నీవయిన్.

తోటలలో నివాస మిక సుందరు నేటినిశీథచంద్రికా
స్నానము మానినా, గగనసింధు సుధాపరిషిక్తనోజ్జ్వల
శ్యామలన్ పులకితస్నాని చూపిన జ్యోత్స్నాప్రతిభావసాగరు
ద్గ్రాహితమై తిరిగెదవు సుదారయుత పాదతా కాల మెల్లదన్.



నిజంగానే నిఖిల లోకం నిండుహర్షం వహిస్తుందా!
మానవాళికి నిజంగానేమంచి కాలం రచిస్తుందా!
నిజంగానే నిజంగానే నిఖిలలోకం హసిస్తుందా!
దారుణద్వేషాగ్ని ఆరిడే దానవత్వం నశిస్తుందా!
మానవుల సంకల్ప మిగిలే పాడుకాలం అయిస్తుందా!
సాధుతత్త్వపు సోదరత్వపు సాధు సత్యాం జయిస్తుందా!
జరలు రేగిన సుమాలు క్రమ్మిన కవలి నృత్యం రమిస్తుందా!
వడుపు తడబడే సవలి ముడుగక పడుచు తీరం క్రమిస్తుందా!
నిజంగానే......................

అద్వైతం

ఆనందం అర్ణవ మైతే
అనురాగం అంబర మైతే
అనురాగపు టంచులు చూస్తాం
ఆనందపు లోతులు తీస్తాం.

నీ కంకణ నిక్వాణంలో
నా జీవన నిర్వాణంలో

నీ మదిలో డోలలు తూగి
నా హృదిలో జ్వాలలు రేగి
నీ తలపున రేకులు పూస్తే,
నా వలపున బాకులు మూస్తే
మరణానికి ప్రాణం పోస్తాం
స్వర్గానికి నిచ్చెన వేస్తాం.

హాసనానికి రాణివి నీవై,
శ్వసనానికి బానిస నేనై
విషమించిన మదీయ ఖేదం
కుసుమించిన త్వదీయ మోదం
విషవాయువులై ప్రసరిస్తే
విరితేనియలై ప్రవహిస్తే,
ప్రపంచమును పరిహసిస్తాం
భవిష్యమును పరిపాలిస్తాం.

వాసంత సమీరం నీవై,
హేమంత తుషారం నేనై
నీ ఎగిరిన జీవ విహంగం,
నా పగిలిన మరణమృదంగం
చిగురించిన తోటలలోనో,
చితులుంచిన చోటులలోనో
వలయములై చలించినప్పుడే
విలయములై జ్వలించినప్పుడే
కాలానికి కళ్ళెం వేస్తాం
ప్రేమానికి గాళ్ళం తీస్తాం.

శ్రీ బెళ్ళూరి శ్రీనివాస మూర్తి — ఆగేన

నీ తోవికి తావిని నేనై
నా భావికి దీవివి నీవై-
నీ కంకణ నిక్వాణంలో
నా జీవన నిర్యాణంలో
ఆనందం అర్ణవ మైతే
అనురాగం అంబర మైతే
ప్రపంచమును పరిహసిస్తాం
భవిష్యమును పరిపాలిస్తాం!

శ్రీ బెళ్ళూరి శ్రీనివాస మూర్తి

కృషి

క్షితిని రాలిన తొలకరిచినుకు జూచి
సత్యముగ శతపైరులు నాటిపోదు-
ఎదిగి కేదార మెల్ల ఫలించినప్పుడు
కనుల గాంచునో లేదో యాకర్షకుండు.
అకట, శాసనకర్తలౌ యజమానులు వేకి
శ్రమల కోరిచి, యాశంకశాబకమ్ము
పట్టి తెచ్చి సాకితి చిన్నపంజరమున
ఱెక్క లెదిగెడుదాక జీవింపగలనో !

కంటకనికుంజమున జొచ్చి గాసి నొంది
తోడి తెచ్చితి సుమములనెల్ల గూర్చి
ఆమె కబరీభరంబున నలంకరింప
కాంక్ష ఫలియించునో మను గడచిచనునో!

ఋతుపరిదేవనము

మావిచిగుళ్ళు మేసి నవమంజులగీతము లాలపించి తీ
యావలముం బొనర్చు నగ కుంతలయౌ కోకిలబాల, శ్రీలనె
ప్రాభృతితో వసంతము సుధామధురంబుగ నోప, మున్ను నా
జీవిత మిట్టిశోభల వహించిన దంచు దలంచి యేడ్చెదన్.

అతికఠోరంబును శోషిలన్ కీలలు గాలన్ వృక్షశాఖాగ్రసం
తతులన్ కాంతివిహీనత నొందగ సమస్తం బైనలోకంబు నీ
గతి సంతప్తం బవ ద్రోయు గ్రీష్మముఖమున్ కన్గొనగా నాడి నా
బ్రతుకే నిట్లు తపించు నట్లె యనుచున్ భావించి నే నేడ్చెదన్.

ఘనముల్ జల్లుచు నాత్రభాలితమునన్ గంభీరగర్జాప్రవృ
త్త్యాసఘోరమ్మును మోహనమ్ము నగుచున్ వర్షాకాలమాధుర్య మెం
దున్న దోపంగ, వియోగభారభరితం బై మంజులం బైన జీ
వనమున్ ద్రోసినయాదినంబులు మదిన్ బాధింపగా నేడ్చెదన్.

శరదీజ్యోత్స్నలు చాల్చు జూచి, అత్యంతశ్రేణినోర్వన్ మనో
హరతారాంచయమ్ము జూచి నవ సిందూరన్ శరత్కాలపు
స్ఫూర్తి తేరగ జూచి మోహకళలన్ రాణించు నాజీవిత
స్మరణానందము గొంత జొల్చి విఫలాశన్ వగ్నమై యేడ్చెదన్.

ఎరకలు మోడ్చి గూళ్ళు విడి యేగక పక్షులు తల్లడిల్ల దు
ర్భరతర శైత్యబాధక ప్రభాతము లేలు, సమస్తలోకమున్
కదము వణంకిపోవ హిమకాలము గాంచి ధనవ్యథార్తమున్
స్మరణ మొనర్చి దుస్సహవిషాదము నొంది వణంకి యేడ్చెదన్.

ధరణిన్ రాలినకుసుమపత్రవితతిన్ శార్మ్మరు గావించు తె
మ్మెరలన్ శైశిరవాసరోదయమునన్, మిథ్యాప్రపంచంబు న
శ్వర మీకాంతులు రాలిపోయెను. సమస్తంబు నశ్వరత్వంబె యం
తరవీథిగ గాలిగింపు నాదములతో సంతాపించి నే చేద్విదన్.

గాఢ యత్నము

ఒక్క చినుకున కాసించి యుత్తి సొల్ల
ప్రతిదినమ్ము మిన్ను కుహూరవములు సల్పి
ఎంతకాలము గాఢనిరీక్ష చేసె
జలదగతి చూచి వానకోయిల యెటుకందు!

నవ్యలావణ్యములు చిన్ని ననలు కాంచి
మధుర మధుపాన కాంక్షమై మరచిపోయి
క్రూర కంటకపాళులు గుచ్చుకొనగ
జతన మొనరించు భ్రమర మేగతి కృశించె.

ప్రబల గ్రీష్మాతపంబు వైవగ లేద
వానదెబ్బలు నోర్చ కోర్వంగ లేద
లేత మొక్కల పొలము పండించుకొరకు
కర్షకుం డెంత వెంకలు గాని కొండె.

ధూమపర్వంబు బసకొట్టు పొదలయందు
ముద్దులొలికెడు కేదంగి మొగ్గ చూచి
అందుకొను వాంఛతో నొకయభాగ్యుండు
హస్తములు సాచె నెంతటివాని కోర్చు!

శ్రీ గణపతి శాస్త్రి

వాసంత స్మృతులు

ఇమ్మధుర వసంతపరిమళ మ్ములమిన తెమ్మెరలో,
ఝుమ్మని తీయనితలపుం దుమ్మెద లెద రేగ నోహో!

భారతారుణోదయ మందార కుసుమ వర్షములో,
దూరగౌతమీ తరంగ వారి మృదంగధ్వనిలో,
ఆరుచిర ప్రథమ మధు కుమార పికకుహూ రుతిలో,
ఏ ఋషివరు లుపనిషదోంకారమహాశ్రుతి విసిరో!

కోరకితసుశీతల సహకారభృంగ ఝుంకృతిలో,
ధీరశార్ఙ్గరేంద్ర సౌధపారావత గళరుతిలో,
పారిజాతవాసిత వరనారీముఖ మధురుచిలో
ఏరసికవతంసు లాంధ్రభారతామృతము గ్రోలిరో! •

శ్రీరమణీయాంధ్ర రమాభూరి మధుమహమ్ములలో,
వీరరెడ్డినృపతి నావిహార వారిపూరములో,
వారసుందరీ వదనము లార తిడిన నంచెలలో,
ఏ తెలుపూవుల గోదావరి వెలుగు కల గనెనో !

దూరదూర భావికాల పూరగభీర శ్రుతిలో,
తారాహారాంచిత సంధ్యావీణ గోదావరిలో,
వారి విహారోత్సుక వరనారీగళ హాసితములే,
మారుమ్రోయు మందబలాని రవకలకలమ్ములై !

ఇమ్మధుర వసంత కలకల మ్ములమిన తెమ్మెరలో,
ఝుమ్మని తీయనితలపుం దుమ్మెద లెద రేగ నోహో !

ఆంధ్ర గీతిక

జయము! జయము మాయాంధ్ర జగజ్జననీ! మముగ గన్నతల్లి!
జయ! జయ హే! ద్వీపాంతర ప్రతిఫలిత కీర్తివల్లి!

నీపురాప్రభం దలంచి, నీపదముల మాట లెంచి,
పూజించెద మెడల మేము తేజోమయ విగ్రహమ్మ!
తరళకృష్ణవేణీ గోదావరీ హృదయహారా!
చరణోజ్వల సాగరమణి కిరణోజ్జ్వల మంజీరా!...జయము...

నిఖిలాంధ్ర మొక్కగళముగ, నీఘన జయమంగళముగ,
స్థాపించగ మనదినమ్ము, మాపూర్వ ప్రాభవమ్ము!
వీరరెడ్డినృపతి మనోహారి సుధూత్సవలోచనా!
భారతకవితారుణ మందార మాలికాధరణా!...జయము...

దిగ్దిగంత జలనిధులన్, దిగ్దంతి శ్రవణములన్,
ఘోరను గాకాంధ్రయశోభేరీగంభీర ఘోష!
శాసికాంధ్ర రాణ్మహేంద్ర జనపతి పూజితచరణా!
సార్వభౌమ కృష్ణరాయ జయనీరాజితపదనా!...జయము...

అమృతత్వ సిద్ధి

మామధురమహాశ్లోకోదయామృతమున
దోచ నానందవిస్మృతాత్మునకు నాకు
నేమహారాజ రాజాధిరాజ్ఞమహో
హైమమకుట మణిప్రభాదామము నవి!
చిరచిరం తనయుగపరంపరల నుండి,
యీ యమృతధామములు తపియించెనో గద!

నన్ను స్పృశియించుకొనె మహానందమూర్తి !
భువన మిది దేవి ! ధన్యతాభూషిత మిక !

ఈమహానంద సుముహూర్తమేగ ననుము !
మీస్మరణ సాగరామృతోర్మికల వెన్న
దేని, చిందుత్వమేని, వహించుకొంత్
సురణమేని శుభస్వయంవరణ మిపుడు !

కరగునీడల ప్రేమ

కరగునీడల ప్రేమ ! మరల దిక ప్రియతమా !
మరచిపోదువు సుమ్మీ ! మరువ కోకపరి రమ్ము !
శిశిరోదయపువేళ, శిథిలపకుళమై రాలు !
వాసంతరథనినద మోసకిను ! నిదుర యెద !
కడి లేనియదుగు సవ్వడి రేదో మేల్కొలిపె !
ఎడదవలపుందలుపు తడవినటు లేపిలుపు !
తీవార తోరణమై ! శోభాళించు మనస్సు !
ఆహారించితి ప్రభుకే ! ఏహాయి మరి సఖీ !
మరల దిక ప్రియతమా ! కరగునీడల ప్రేమ !
మరచిపోదువు సుమ్మీ ! మరువ కోకవరి రమ్ము !

శ్రీ కలచవీడు శ్రీనివాసాచార్యులు

మధుర గానము

నీరవమై ప్రశాంతరజనీపతి శీతసుధార్ద్రచంద్రికా
పారమఖంబునన్ పరవశం బయి లుప్త సమస్త సృష్టి సం
చార మనోహరం బగు నిశాసమయం బది; మబ్బు పేలికల్
దూరమున స్వగానుగతితో బడి వ్రేలె నభఃస్థలంబునన్.

లలితపు నీలివన్నెల చలారాశసౌధపు నంచు చెంగట
స్వర్లం తెల నిండిపోసిన రయోయాకపు ముగ్గు లవంగ తారకా
వలులు మినుక్కు మినుక్కు మని వచ్చుచు పోయెడి కాంతులం దృగం
చల సుభగంబు లయ్యె నిమిషస్థిరజీవనసారసంపదన్.

చనవు ల్యాగిన పుత్త్రదంపతుల స్వచ్ఛప్రేమచంద్రికాన, జీ
వన సారస్య సుధామయాంతరతరీవాహంబులం బోలి, శా
వదీక్షాంతఫలప్రశాంతిగతసత్వస్ఫూర్తి యన్నట్లు తే
దిని పై తెల్లవ కట్టె చంద్రికలు పీఠికన్ వ్యోమభూమామ్యతిన్.

మూకసుషుప్తిలో మునిగిపోయిన కావ్యదరుంప్రపేణియన్
సోక మృదుస్వరప్రణయచోదితరాగభరంబు లొంచు ప
శ్చాత్కృతిముగ్ధగానసరసత్వముతో కవో పెంగవచ్చె నా
చీకటివెన్నెల ల్పమపు జిల్కి యాకాశత పిచ్చిలింపగన్.

భారతయుద్ధమందు భగవంతుడు పార్థు ననుగ్రహింపగా
గోరి వచించినట్టి హితకోమలగీతల యార్ద్రవృష్టిం
జేరల సాచు నామధుర చింతనగానము నావిభావరిం
బారిన రోయొండంప యుశశక్తి నాలపనం బొనర్చెనో!

ఆమధురాపురీసవిధమందున వచ్చితిబీట్ల వల్లవీ
భామలతో జగద్గురుడు పాడిన పిల్లనగ్రోవిపాటతే
నేమొ, చిరంతనస్మృతి వహించిన యామిని నాధిదేవతల్
ప్రేమమెయిన్ నిశాంతరప్రలీలల నీగతి పాడుకొందురా!

పశ్చాత్తాపము

తెలియక యెన్ని యేండ్లకొలదిన్ దృఢపద్ధల కిల్బిషక్రియా
కలితుడనైతినో; ఇరులకంపల బూచిన నల్లపూలరే
కుల శిబికల్ ప్రయాణమునకు న్సవరించెను దండధారులన్
గలిసిన యామినీప్రకృతి కన్యక తారల దీపకాంతులన్.

మఱొకసారి నా నడచిపోయిన వృత్తపథంబు జూడ నా
మ్మన్నది యేయెయుంగో? మతి నాచిన తీవ్రవిషాదకీల లు
త్పన్నములై దహించినయెడ న్గనిపించును! కొండగుట్టలె
న్నెన్నిటినో తరించితి మహాన్ ప్రతిరుద్ధకదధ్వచారినై!
పెరుగక ముందె పండయిన పిండెవిధంబున జీవనప్రభా
తరుచులు దోచి పోచక నితాంతప్రచండత నాక్రమించి యా
వ్వారికి నపార్థమైన యెలబ్రాయము పొంగు లడంగిపోయె ని
ష్ఠురపరితాప వహ్నికణ శుష్కతనూ పరివేషణంబులై.

గాలికి నల్లలాడు లతికం గను మెచ్చట బోవనోపు; ఇ
ల్లాలి పవిత్రమానస విలాసరుచుల్ చవిజూడనైతి, నే
కాలమునందు పేరగతకర్మల వాసననైన జూడ; చి
త్రాలయమందు నీశ్వరవదాన్యత చింతన సేయ నెప్పుడున్.

మాలిమి గన్న తండ్రి యవమానకరంబున కోడి యేమె పి
త్రాలయమందు సెంచననుఖాశుకణా లవి తారకంబులై
పేలె నభంబునం దవి చిచేయును నాకలుషాంధకారకం
కాలములకొ సుఖానుగత కాంతికరంబితహాసరేఖలో?

చీటికి మాటికిన్ వెతల జిమ్ము గతంబును జ్ఞప్తి దెచ్చి చి
త్రాటవి యీవిభావరి, దయాన్వ్రతిశూన్యము! పాడుకొండ కె

చ్చోటునో పొద్దు వేళల విశుద్ధమనోహర సృష్టిరూపముల్
పాటిత సర్వపాపచయ పల్లెపదమ్ముల నోలలాడుచున్.

చెదరిపోయిన భావిసాక్ష్యాలమును
నిండియుండిన చేమబాటల పరల
దడపుకొన నేల నానిని తల్లియూన్న
జీవితంబును సుధవృష్టి జేసికొందు.

శ్రీ పాటిబండ మాధవ శర్మ

మధువ్రత

శీతవిరాజమిత్ర, నిలు మాయి విశేషమ నీవిరాగవున్
కాలలో గుమారి లెడు వానిగ పెదయొండదమైన, శు
పాక్కృతిపైన జిల్కొదవు గ్లానపతంగసలిలప్రమాణ మా
ధ్వీకధునీనికాళ భవదీయమనోహర గానవాహినుల్ !

ప్రాస్వతరమ్మె జీవము, రహస్త్రయ దీర్ఘతరమ్మునైన ఈ
నశ్వర హీనజీవితమునన్ క్షణ మొక్కయుగమ్మె గాగ, స
ప్తస్వరమాతృకోయిత భవన్మృదుగానసుధాప్రవాహ స
ర్వస్వము నారగింతు ప్రబలత్వర వేగద నీకునై ప్రియా!

నీయొడ రక్తరాలను, పునీతను నేను పతివ్రతనే జామీ!
నాయొడ నిష్టివైరము గొనం దగ దో హృదయప్రభూ! సుమ
శ్రీ యొడ నావరించి భ్రమరించెదవో, మధువిగ్రహమూర్తి! ఆ
నీయొడలోన నవ్వొదుగని మ్రొక్కయింత, తరించిపోయెదన్.

జా యని చెప్పకో నిను వినా మరి లేని యనాథబాలి, న
న్నా యిటు వేడిపింతువు దయామహోదధీ! చల్లనైనకై
దోయి నిగిడ్చి యావిశ్వమాంగ ఖశిఖా పరిష్వంగ దేహామున్
తీయని కౌగిటం బొదివి నీ దయి బ్రోగదవో మనోహరా!

నిగనిగలాడు నీలములనిగ్గులు జగ్గులు సేయు నీగరు
ద్వ్యగ్రశిఖాగ్రకింక దారిదుమహోత్సవ మెలగు కారుణించి నాథ, ఈ
మొగిళులు గ్రమ్మికొన్నయవి హారమున్ సధరింతువు గాని, యీనభో
గగనపథాంచలమ్ములు వికాసిల జేతువు గాని రాగదో!

లెక్కకు లెక్క సొత్తి విహరింతము కారు మొయిళ్ళతోటి సాం
పెక్కనయావియత్తటము లెక్క సునశ్రిపిసు, రాగదోయి నా
చక్కికి, ఈరహోమయుత్పపాళరథిన్ తరియించజేసి నీ
యక్కున జేర్పుమీ మొగిలుటందులలోయము విస్మరించెదన్.

మధ్యమ

నళినిక చారవింద సుమసన్నసుమాంగన సైనయాశిరీ
రవిలసనమ్ము లెంత మధురమ్ములో! మామకహృన్మధువ్రతం
బవధి వినా స్వతంత్రమదమై, యవకాశ భరన్మధూళికా
సహరుచు లానుపొందె పెరుచరి బయిపాటున వేగిరించెనుగా!

కరకర సూరబడ్డయవి గావలె నీపచిగుళ్ళు బాలు నా
కోరకయి! తుంటవింట గుదిగూర్చి తెగంబడి రోయు నీరతీ
శ్వరుడు మనోహరీ! మొకలవమ్మెను కత్తి వడంగబోన్లు; జ
ర్జరితవపుర్విశిస్రుతనిరంతర రక్తనమండ నయ్యెనున్!

జలజల రాలు నీరధర శైవలినీ పృషదంకురమ్ములన్
చెలియ! భర్తృదాంబుజము చెంగట నొక్కఁడ రేయి రాల్పఁగా
గలిగిన జాలుఁ; నాపడినకష్టము సార్థక మైనయట్లు చే
తలఁచెద నింత కాలమును తాళినయర్థము లబ్ధ మౌటకన్!

అయుతముగా స్రవించు నసృగాపగ; లీచ్యుతరక్త మైననా
మెయిబిగువుం దొరంగి పుడమిన్ బడిపోవగనున్న దేవి! ఓ
ప్రియసఖి, నీమృణాళయుగళీమృదుబాహులు సాచి భ్రంశసం
శయహతమున్ రహఃప్రణయచాలిత మీతనువున్ గ్రహింపవే!

అసువులమీదియాస విను కాడుచునున్నది; తేజ లూరుఁ ఈ
కుసుమము వింతగా వగలుఁగొన్నది నాపయి విక్రమించెః ప్రే
యసీ! నను జేర్చుకొమ్ము బిగియారఁ గవుంగిట; నాకు నీదుని
శ్వసనపరీమళ మ్మనుభవ మ్మగుకన్ దుదియూర్పుకేనియున్!

నను వధియింప కోయిమదనా! తెగనేతువుగాక! ఈచిరం
తనమధురార్ద్ర మౌతనువునన్ గొనయూపిరి యుండునంతరు
న్కను తెగనేయు మప్పుడయినన్ బడ వేయుము నన్ను నాప్రియాం
గనకవుగింటు; పుత్తు తుదికాలము నాప్రియురాలికౌగిటన్!

ఆవాహనము

చెదరినరత్నఖండికలచేత పరిశ్రుతధారా విభిన్నవ
ర్ణ దురధిగమ్యరూపకళలత్వ వికాసితదర్పణమ్ము, దు
ర్వ్యదితయథార్థ మీహృదయభిత్తిక చెక్కులు దుల్పి శోభన
ప్రదనవనీతసౌధపరిపాళుఁడువుగా నొనరించియుంచితిన్.

తళుకుల నీనునిర్మలసుధాపరిధౌతము లైనకుడ్యవీ
థుల పురతఃస్థలిన్ నిలచి తొంగలి రెప్పల నొత్తిగించి, కే

తలపగిణియాతిమోహన సుధాపరిషిక్తసత్కృతిత్కటాక్షదృ
క్కులఁ దిలకింపు మింత కనుఁగొందువు నీసుకుమారరూపమున్!

ఎరుగుదు నేఁటి రేపటి గ్రిమింతువు మధ్యవనాంగణస్థలిన్
దరదరవిందసుందరపదద్వయి కందునో యంచు ముందుగా
పరువులు గా నమర్చితిని పల్లవపేశల మైననాయెదన్
తెరవక సాగి రమ్ము! విలపింపదు వీథులు వాడిపోవదున్.

ఈవిమలప్రభాతమున, నీకృపణాత్మక సౌధవీథికిన్
దేవతవోలె నీవు చనుదెంచెదు వేళ, భవత్పదద్వయీ
పావనవిక్షణాంతిములు పైదికబుక్కులు నాలపించె శో
భావరణీయరక్తిమున భాసిలె ముగ్ధములై యుషస్త్విషల్.

అవిరళభాళధళ్య హృదయంగమసౌరభ మిద్ది దేవతా
భవనము, తత్ప్రసాదపరిపాలితచిత్తముతోడ శాంతిపై
భవనిభృతాంతరంగమున వర్ధిలు మిచ్చట కోటివర్షముల్!
భవభయవిస్మృతిప్రద మహాయఃపర్ణ మిద్ది శాశ్వతీ!

వేదుకతోడుగా నడుగు వెట్టితి, మంచిద యింటి ముంగిటన్
జూడక పోతి వీక్షణుని శోభనమూర్తిని, ఊరకుంటి, నీ
నీడల నేని చూడఁగ నేరక పోతివి, స్వచ్ఛమైన యీ
గోడవయిన్ మషీమయజుగుప్సలు వ్రాసితి వార శాశ్వతీ!

అంటిన యీమషీమలిన మారకపూర్వము తీసివైచి, ని
వెంటను బొమ్మ్రా; లేవిరోదు దేగమ ఝామలినాంకపాళిపై
కంటికి నాత్మకున్ గడుసుఖప్రద మాధవదీయమూర్తినే
గంటులు దేలి నెత్తురులు గాఁగ నటుల్ లిఖియింపు మింకటన్.

శ్రీ ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి

జీవిత కావ్యం

ఒకపరి దీనమానవుల నొత్తెడి జీవనభారతీవ్రబా
ధకు, దురదృష్టరాగ బహుధాహత చిత్తవిషాద గాథకున్
సకల జగమ్ము నంటిన యశాంతికి నల్లపరక్తకాంతికిన్
తుకతుక వేగిపోవు హృదయ దుఃఖ మయమ్మయి వల్కు నేడిదో!

ఆమని జాజిపూవుల రయోచ్చయారసు నాపయి చైత్రమాస శు
భ్రామృతచంద్రికా మధుర యామినులన్ కలకంఠగీతముల్
కోమలినీలనేత్రికలలోని విలోలతమాల మాధురుల్
ఏమియు నిల్వనీవు రగిలించును నాయెడ కొత్తపాటకై.

గతము, పరివర్తమానమును కాగలకాలము కాంతిహీనమౌ
బ్రతుకున మోహగుంఠము నొక పాటయె కాదన వేణుగీతమై
వెతల గరంగి లోపములు వీడు మనోరథ దివ్యయాన సం
గతుడక ఆత్మజీవితమె కావ్యము సద్హృదయైక సేవ్యమున్.

ఆత్మకథ

తీగకంఠుల మొత్తని చిన్ని యెదల
లోన ననురాగ వేదనాజ్ఞాన ముగ్ధ
సుందరీ నిశ్చలాపాంగ శోభలందు—

బాల భానుని, లేకిరణాల చిరుత
వెచ్చదనముల కన్నులు విప్పి నవ్వు
మృదుల సుమబాల సుస్నిగ్ధ వదనమందు—

బ్రదుకులో తెగటాసిన బరువు దించి
నడువలేక నడువలేక బడలివచ్చు
మానవుల నాదరించెడి మననమందు —

చెదరు మునిమాపు వెల్గులో చేరవచ్చి
హృదయమున కొత్తుకొను తల్లి రెక్కలందు
పొరలి కనుమూయు చిన్నారి పులుగునందు
విశ్రమించిన శాంతిదేవీ! "నమామి."

కరము హృన్మర్మనిర్భేద కారణమ్ము
ఆజవంజవ పరివర్తనానుభవము
రాచి రంపాన బెట్టినదోసి రొంపుడు
శాంతి దేవత మృదుపద స్పర్శ లేక.

కర్కశండయి కేదారఖండములనో
పేదవానినమై ప్రభు పాదములనో
అడగి పడియుండబోక యీ తొడద కేల
తరిమి బ్రదుకెల్ల కాల్చు సౌందర్యచింత?

అసలు నా కీ ప్రపంచమే అర్థ హీన
గూఢ మూఢ కావ్యమ్ముగా గోచరించు.
విషపునవ్వులు కంటక వీక్షణములు
ప్రీతి పరిచ్ఛేదమున అడ్డుపడును నాకు.

జ్యోతిర్గీతి

నవ్య జ్యోతీ, దివ్యజ్యోతీ!
వెలుగుము వెలుగుము విరాడు మెఱుగల
మూఢ గాఢ విశ్వాసము కాల్చి
ప్రౌఢ హృదయముల బలి గావించి

చీకటిళ్ళలో జ్వాల దగిల్చి
వెలుగేము వెలుగుమా విశ్వమంతటా!
కిరణ మెరుంగని నరకహృదములలో
దసువృళొన్న శిథిలాలయాలలో
పాతుకు పోయిన బండచీకటిని
వెదకి వెదకి వేటాడును నేడే
నవ్యజ్యోతీ, దివ్యజ్యోతీ!

శ్రీ జనమంచి కామేశ్వర రావు

నేను

సౌందర్య పరవశినై
చిరుతరగ వాకలలో చిరుమీనమట్టులే
పల్లటిల్లెద నోయి, పాట పాడెద నోయి!
మధుశోభనుడ, నేను చలువచంద్రిక నేను
నవ్యవల్లులపై మంచితోయముత్తెము నేను.
నా సౌరభమ్ములే కలలు పుట్టెలోయి!
నా ఉజ్జ్వలాంగమే మీ జీవకళలోయి!
సుదతి సౌదామనీ ఆశివవాసంత కా
నా పోలికే నోయి, నా రూపులే నోయి!
లోకాన్ని వెలిగించు ఆదివర్ణములు అన్ని
నా చేతలే నోయి, నాలోనివే నోయి!

కృష్ణవేణి

పర్యంకంబున కృష్ణవేణితో
చేయి తలాడగ శయనించిన నా
ప్రియుని చేరితి ప్రేమోత్సుకతన్.

పెదవుల భృశమ్ము మెరసె హాసము
ముగ్ధవయస్వీసుమ మృదుహాసము
మత్స్యపుముడిరెట్టి నిర్వృతి నుండెన్.

దేహాకృష్టిపై దృష్టి లేదు
మన మూరకరేఖ వేణి వసించున్.

నేత్రద్వయము కొంక భృంగరాజమై
కుంతలాలమధుపానము చేయున్.

అవకాశం బగునా పాణిద్వయ మా
కృష్ణవర్ణ మూ వేణిక నిమురుచు
కేశబంధనము విదళించెన్.

వేణీబంధములోని పాణిద్వయమును బట్టి
నిమర జోగేశనుల వాల్చుదున్ నను జూచె
మందస్మితాస్య అస్మత్ప్రేమరాజ్ఞి.

చిగురించినచిరునవ్వు మోసుతో
జీరాడెడి కైశికపాశముతో
నామోము కప్పి తనమోము చేర్చె
ననురాగరక్తి నాశ్లేషతుష్టి!

ఏల?

ఇల్లు పెనవైచుకొని సంకెలగ మార్చుకొని
బ్రతుకుపంకిల మంత హైన్యాశ్ర పూసికొని
హాయ మీబతు కంచు పెద్దు పెదుల రోయి!

శాంతిధామం బిల్లు స్వర్గతరి యిల్లాలు
చిరుదీపికలు సుతుల్ ప్రేమవార్ధి మరొత
నిండియుండగ ఇల్లు నీడి భాగ్యమ్మెగా
లేదు లేదని యేల వెలితిపడి యేడ్చెదవు?

సంసారమును రోసి సంతాపమును బొంది
భ్రుకుటీనటనల నేల విసమూ మేపెద వోయి!

శ్రీ పెనుమర్తి కామేశ్వర రావు

తోటమాలి

అలతియాలతి బుష్పించుకేలితలలిత
పుష్పలతలను పెంచితి పూవుదోట
రండు! విహరింప నందనారామసీమ
రెండు! రసికతా హృదయాలనిండుదనము!

నీటు గుల్కెడు నాపూవుతోటలోన
రోయబోకుడు లుబ్ధులై కోరకములు!
వికచకుసుమములపరిమళ మొలుకట గ్రోలి
తరలిపొండు ప్రశాంత మానారి వెంట!

ప్రకృతికాంతయంకము జేరి బాల్యమునను
ఆడుచును పాడుచును మాటలాడ నీతో
తొక్కుపలుకుల ముద్దుముద్దుగ నిజమ్ము!
గూడ రండు! భువనమ్ము శోభ చెల్లి!
వానల జిమ్మి నేలపై పడినపూల
జాలితో త్రొక్కకుము తోటమాలి చూచు.
అతనిమృదుహృదయమ్ము గాయమ్ము నేసి
మీర లేగుట న్యాయమ్ము మీకు తెలియు!
శ్రావణాంబుదప్రేమవర్షాన పెరిగి
శీతకరుచెల్మితోడను బూతవెట్టి
హిమఋవాసంతకాలాన వెల్లివిరిసి
పూలతలం మీదుదగ్గనమునకు జూడు!
మాటలాడగ నేరని మధురరూప
యౌవనులు కళాజీవు లీవిధాన
పూవులై పావనమ్మైన వృత్తినేమొ!
శబలిత మనోజ్ఞ కాంతిపుంజముల నొసగ!

పురావలోకనము

హిమనగపర్వతసానువీథికల విహరించెడి ప్రభుధ్యానముల్
ప్రమదోత్సేకముతోడ మేఘములు రాపాడంగ నొండొంటితో
కమనీయప్రతిభాగరీయసి త్రిలోకానందసంధాయియై
మము బోంట్లన్ దరహృత్సరోజములపై భ్రాంతిజ్ఞానిసాదించెనో!
అప్పటనుండి పాడినమహాత్ములనిర్మలశేముషీధురీ
వచ్చెను సాంఖ్యయోగపథత్రిపథిస్ఫపురాస్మృతుల్ కథల్

ఉచ్చరితప్రచండపచనోజ్జ్వలకాంతి పవిత్రదేహులన్
మెచ్చటగొల్పు ప్రేమసుమమోహనమంజులరాగధారగా!
లోకపుజీకటిం జిసుమ రూపము దాల్చినవేదమూలవి
ద్యాకలితప్రభాతరణమహత్తరదీప్తుల సాహచర్యదీ
క్షాకలనన్ బ్రమోదమయభావసాగరతీరనిష్ణులై మునుల్
పలికి రఁడి యీభువన మేలెడ యూర్జితశాశ్వతదీక్షతోన్.
వేదవ్యాసమునీంద్రచంద్రముఁడు మహావిఖ్యాతవిజ్ఞాని, శ్లో
కౌఘాగారుండు వినీతుఁడై సకలసత్కావ్యాలకున్ వేదమూ
లాధారం బగుభారతంబు నొసగె నానావిధధర్మార్థముల్
గాథాలాపన జేసి హైందవుల లోకాలోకులం జేయుచున్!
అమహనీయపూతచరితాత్మ నొసంగిన దివ్యభావనా
స్తోమము నాటికాలమున సుందరబంధుర వాఙ్మయంబునై
పేరిమను చాటి విశ్వమున పెంచెను నాత్మకశామరీచికల్
కామితముల్ ఫలించి కలకాలము వృద్ధిని బొందిరే ప్రజల్.
వారి జితేంద్రియత్వము ప్రభావము లోకహితప్రబోధనమై
కూరిమి బంచిపెట్టి సుపకోమల జీవితమార్గముల్ సదా
ధారుణి కిచ్చి మానవులధార్మికబుద్ధిని పెంపుజేసి ని
స్స్వార్థభవమ్ము లౌక్యమిషికసా ఖ్యనిరర్థకమ్ము చేసిరే!
దీపితహృత్సరోజముల దివ్యవచస్సుల బాదుకొల్పి యి
రోపినయంతమాత్రి సుఖముర్విఁ బొందగ లెస్స గాదు, మే
ధాపరితుల్ సదావ్యాసమహాగ్రంథము తగ్గము గాదలంచి, యా
వ్యాప్పృత పూర్వశాస్త్రచయ మావృతి సేయరుగాదె యీభువిన్!

పాప మేకొలనున్న కెదు రీద దలచు
నేటిజీవితవాంఛ వినీతులకును
అందమేమొ ప్రవాహిత మనెడి దెల్ల
నాస్తికత్వమే యుండగ జాడు సుబుద్ధి లేదు!

అనునయము

చీకటిబాటలందు విరసించిన వెన్నెలరేకవోలె నీ
కూకటిరేణి మల్లియల సంఘనముల్ సొగయింప ప్రేమచి
చ్చోకవతీ, నితాంత తమసంబు నశించుచునుండె నిప్పుడీ
చీకటిలోకమందు విరచించెనటే సుమనఃపథమ్ము నాకునై!

వీణియ మీటినట్లు వినిపించె త్వదీయ మనోజ్ఞ కంఠమున్
తేనియ బోలు గానముం జేర్చిన నీ మధురాధరమ్ము లో
కాన అనన్య లభ్య మటం, కాంత! స్ఫురించెను నాయొకంద నే
దో నవకమ్ము ప్రేమను తోయజనేత్రి, విచిత్రరీతిగన్!

తెంపగబోవు నావలపుతీవను ప్రేముడి బెంచుకొంటి, నా
లింపు వరికాంతి విన్నపము లేమ. సుదీయ హృదంతరమ్ము నా
వింపు తృతీయ మందిరము వీడగవోవని యారాధనమ్ము! ఓ
చంపక గంధి, నీ హృదయ శాంతి కీలిత మాతనూంతన్!

నీ వొక పూవువోలె నావతిల్లిన నాడె స్ఫురించె లోన నా
జీవనవీథి నన్నమరసీమల నందనవీథులందు నా
భావవతి గోచరింప హృదయమ్ము నొసంగి సువాసనా మనో
జ్ఞావృతులందు జేర్చి సుఖమందున విందులు చిందు నందముల్.

కంపను జూచి నీరదము చాచిన చేతిని జూచి నేను నీ
వంపులు దేరు దేహమున వన్నెల చిన్నెల కన్ను కుట్టి నీ
చెంపను చెంప జేర్చి మరి చెప్పగ నెంచితినే. రహస్యముల్ —
'ఇంపును సొంపు నింపు హృదయేశ్వరి, విశ్వము నశ్వరమ్మటే!'

శ్రీ దేశిరాజు కృష్ణ శర్మ

నీడలు

౧

ఛాయాజీవిత సౌఖ్య దేహులము
సందేహాస్పద మానదేహోజ్జ్వల
నిందాగర్భిత నీడమార్గమున
చల్లని రోజున సాగి వచ్చితిమి.

౨

చావు బతుకులకు సందె మెరుపులను
చల్లని దృష్టికి మొత్తనివాటకు
ఇల్లయి మెరసిన యామిని మేడలో
నాల్గుదిక్కులను నవద్వారములు
ఎక్కడ చూచిన ఇరులు క్రమ్మగా
దారి దొరకదని తల్లడిల్లితిమి.

౩

సుందరరూపము సుమధుర కాంతులు
సవ్యాకర్షణ దివ్యోజ్జ్వలములు
స్వర్గ మార్గములు మాపై చాపుచుండగ
లోకాలోకపు జ్యోతిర్గతులో
మహాభావోన్నత దీప్తులు నిండగ
ఏమో సత్యము ఏమో సర్వము.

౪

క్షణిక భాగ్యములు
ఛాయా సౌఖ్యము

మబ్బులదారిని మెరుపు మెరిసినట
తారావీధిని తారము అంటిపోనట
ఛాయా జీవులం జారిపోయిరమ.

శిఖర దీపము

(శ్రీ కుబండ జగన్నాథస్వామి శిఖరదీపము మనోహర సాయం సమయమున చల్లగాలితో నిశ్చలధ్యానముద్రను అనుకరించినప్పుడు)

౧

శ్రీ జగన్నాథుని సిరివెల్గు శిఖరాన
వాసంత దీపిగా వైభవం చిప్పగా.
వైశాఖ వాసంత విస్ఫురత్స్వప్నస్ఫూర్తితో
ఆకాశశక్తికి నీసుంతశోభ.
సంధ్యా విరాగిణికి, సౌందర్యశక్తికిని
హారిద్రకుంకుమ మా హాస్యపుశోభ.

నీ శిఖర దీపోజ్జ్వల జ్జ్వల స్ఫూర్తికా
రాగ విశ్రాంతి, వైకల్యజ్యోతిగా
ఆత్మవిజ్యోతిగా అకళంకమూర్తిగా
బ్రహ్మాండగేహమ్ము పురిటివాకిటిగూట
వెలుగుతున్నది నేడు వేద విద్యోతి.

నా దివ్యభావాల తోరణపుదీప్తి
ఏ దివిజకాముని ప్రణయరాగ ప్రదీప్తి
ఏ వీరవతంసు దళితహృదయాన
వెలుగు నీరాజనపు జ్యోతి.

ఏ మహాపూర్వ సాంప్రదాయంబుకొరకు
వెలిగి మాసిన మహాశయజ్వాలం
యుగ యుగమ్ముల జీవయాత్రికుల కెపుడు
దారి చూపెడు మహిత తేజంబు గాగ
వెలిగిన దీపంబు వెలిగినట్లే యుండ,
నీ శిఖర దీపాన నిశ్చల ద్యుతులలో
మానవ తేజంబు మాసిపోయిన దేమి?

౨

శ్రీ సామి, నా సామి, ఇవ్వాళ్ళు సెలవు గా
ఈనాడు నా వంక కను విప్పినా వయ్యా!
జారిపోయిన వయసు జేఱవోయిన మనసు
కరగిపోయిన ప్రీతి, పట్టు తప్పిన నీతి,
నిలిపి వెలిగించవా నిర్మలజ్యోతిం
సఫలిత ప్రేమలో సంతోషదీప్తి
విజ్ఞాన మార్గాన వినయ విశ్రాంతి
కైవల్య ప్రకృతికి కాంక్షామనోహారికి
మంగళారతు లెత్తు కందు మత్తయిదువుల్
శిఖర దీపపునీడ చిగురించునట్లు గా
నా హృదయ వీధిలో నవ నవానందంబు
నాట్య మాడే నిపుడు! ......

సంధ్యా రాగిణి

వ్రాలిన కొప్పులో సుమవరాగము నిత్యమనోజ్ఞ సుస్థిర
శ్రీలలితంబు, నీవలపు సింధువులో చిరుగాలి తెప్పనై

తేలెడుశోభానాకృతికి తెరవిదాహవిముక్త సేవ, సం
ధ్యాంచలితాంగి, నాకొరకు దార్పుకుమీ విడబారుకొ్రమ్ముడిన్.
నీ తెలిచెక్కులంటినవినీతకి శీతగులాబిరంగుకొ్రం
బూత ప్రపంచఘోషకును మూకత దిద్దను తేతతేతజీ
మూతము తెల్ల మైకొరగి మూగను నీయొడియందు, ముగ్ధమై
పాతరలాడు ప్రణయభావమునన్ పరిపూత మైతివో —

చీకటిదోనెలో ప్రణయజీవవిముగ్ధులు ద్యోధునీప్రవత్
సేకము జాలుగట్టిన గ్రసించిన సంస్మృతిసాగరంబులో
మేకొని మెల్లమెల్లగ గమించెడివేళ, మనోజ్ఞమైక
శ్రీకత కొప్పువెట్టుకుము, చేర్పుము నల్లనిమైటవాలులన్ —

ఆచరమాబ్ధిలో ఒకరహస్యసుధాపరివృత్త మేదొ, సం
ధ్యాచరమావధిన్ పరిణతాకృతి పూచెను, ఆమనోజ్ఞరే
ఖా చిరభాగ్యముల్ కళల గాంచి తపించెడుమానవాళికిన్
దాచక పంచిపెట్టు మొకవాడును తీరనిజీవితాశలన్ —

ఈ తెరచాటు మోగ్ధ్యవలయాకృతమై మురిపించువాసనల్
పో తపియించుటన్ కుసుమకోమలనిసర్గులవోలె, తమ్ము సం
ధ్యాతరుణీమణీ, ప్రణయతల్పము నుండి, మనోజ్ఞవాసనా
శ్రీతిని నీలనీరదతతీయములం గూడిరి పల్కరింపగన్ —

చాలవిశాల మీగగనమైవలినీతటియందు సైకత
శ్రీలనితమ్ములో పరియజిమ్మెద నేనో విమోహదృష్టిలో
భాంక్షితమ్ములన్ మఱియు వ్రాసిన నేనో ప్రపంచదోషని
ర్మూలన శాశ్వసంతతులు మోహనరాగవిశుద్ధగీతికల్ —
పొరలుపొరల్ మెయి ల్గగనభూమిని జారుచునుండె జీవిత
స్థిరత సహించనే కరుగు తీవ్రవిమోహితులట్లు—నీదునుం

దర–అనకుంతనంబు విడనాడి ప్రశాంతప్రశాంత ప్రేమమనం
భరితము పుణ్యభావము ప్రవాసులకై వినిపింప కోపికల్—
పరువిడిపోవు ఈవనవభావుకమూర్తి అనేకదేశముల్
తిరుగుచు వచ్చి నీకడ వసించును లోకములోని క్షేమము
వరణమునన్ విరాగులగు సాధులపుణ్యచరిత్రలన్ మహా
చరితుల వందనీయుల శుభాకృతి ఒక్కటై రీతి తెల్పెనా—

శ్రీ నాగరాజామాహాత్మ్యము

ఉత్ప్రేక్ష

అకవి ముంటుకొన్న దదేకపోష్ఠ
రక్తరాగరంజితనిశారంభ వేళ!
పావకార్చులతోరణవంక్తు లగుచు
పామిదగ్ధవధూధరశయము నాకు;
అలముకొను నేలకై వాలి యార్చి చిచ్చు
ఉద్ధిరాజార్ద్రిమృదువీచికాధరముల
నీలిమొయి వంగి నింగి చుంబించు కడల!

నాయొడద నడగు విరహావాసలవ గాలి
గాల బ్రదు కెన్నడో స్వప్నకథనవిధాన
శిథిలమై మ్రగ్గి భస్మావశిష్ట మయ్యె,
సార్వరాత్రివ్య రిపు దయో, అగగలనె,
ఇమ్మహోవహ్ని మూఢ నన్నే చొరంగ?
ప్రత్యహాకృత్యనిత్యజ్వరవ్రత ప్ర–
కష్టజీవికి సర్వరాగామితత ని–

కామమధురసాప్తి కాజ్ఞాతసౌఖ్య మట్లు
పక్షియభీభత్సపరవరమపక్రాంతి,
పారలు నాలోన నూత్నపరిభూతకాంతి!
ఏల సాగరరాజా వినీలహృదయ
మింత యుత్తుంగ ముదమున నెగసి పడునొ:
పడలని నిరాశ మూల్గు నిశ్వాసములకె
యింత కళవళ మయ్యెదా నెద్దిరోని
యంటియుండదు కద యాప్తికార్థసిద్ధి!

సీతాకోక చిలుక

నిలువలేవా, సీతాకోక చిలుక? నీ త-
ళుకు బెళుకు రెక్క లలసి యార్పకయె యేమి
వెదకికొందువె, పసిడికాంతివ్యాధుల దాల్చు
శారదోదయకాసారతీరభూమి?
ఎంత సుకుమారి వోసి, హాయి మసలించు
పైరుపయ్యెర తెరులపై పయనములను
జేసి సేలకై యిటు దయసేతువు దేని
పూవుటవరాండ్రి మృదుస్పర్శముల నె కాని
పూని యలనగా దలిరుగా లూనవు కద!
నీవు పూవుల తావులతోనె పోవ
నీర్ష శ్రీ పిలంచని మెలుగున నేమొ సబుగు
గందుతుమ్మెద పొగరున, కాని దీని
కాన్తి యగును— కారాపాక్తి రస్తు! విరహ
మునకు చకచకించు వేళ గాల్పోని యి దేటు

ఉద్దుగుడిచెదు గాక నీలోత్పలమున!
ఎవరు కీటక మనె యీసడించు వారు
నిన్ను ?— నీవు ప్రమాదవశాన జారి
నేల పైబడ్డ వేల్పుకన్యవు గాని ?
చెప్పవే నీ జిలుగు రెక్క లప్పళించి
రంగురంగుల సంక్రాంతి రంగవల్లి
కలను దిద్ది శృంగారించి కనులె పెట్టి
కామినీమణి ప్రణయలేఖలకు బదులు!
కాక యవి నిత్యసహవాస కలితనుమన
రాగ రంజిత కించిదార్ద్రిమ్ము లగునె ?
మొదటి యవతారమున నీవు పురుగ చెట్ల
తెలుసుకొమ్మలమసలు గొంగళిపురుగయి
చెంత ప్రాకిన బూచు బూచి యని రోసి
కినుకతో ద్రోసి నరు లేవగించుకొనిరి :
అంత యవమానము సహింప నలవి కాక
మట్టిగూడు దొందు చుట్టును గట్టి మౌని
వై, నిరాహారవై ఘోరమైన తపము
సలిపినాట బ్రహ్మ సాక్షాత్కరింప !
చిలువలేను ప్రాగ్గూన మాడ్చిన విధాన,
వాని వరమున జేదీప్యమానరుచిర
కమ్రి సుందరకోమల గాత్రి వగుచు
చేసికొని దీక్ష శాలవిశ్చేదనమ్ము
నన్ను గృహనేయు వేంచేసినావు నేడు !
చెప్పవమ్మ, సీతాకోకచిలుక ! యేమి
మంత్రమున నింత లావణ్యమయి వయితివి ?

తెల్పెదవ దేని యిక నా ప్రతిజ్ఞ వినుము :
లోకమందు గులాబిపువ్వు రూపు దాల్చి
చూచుచుండగ సర్వాంగసుందరముగ
నమరజేతు, మహార్ఘమాత్రమున దీని !

శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి

ప్రాభాతి

రేగినముంగురుల్ నుదుట ప్రేమసుధామధురైకభావముల్
పొంగులు వోయగా నిదురవోవుదయామయి! నాయెడందలో
ఆగక పొంగు స్వాప్నికరహస్యము లెవ్వియొ నీదుగుండెతో
దాగుడుమూతలాడ సరదాపడుచున్నవి కన్ను లెత్తుమా!
తూగిలిగా గూడువలె జే మలయానిలరాగడోలలో
సాగుచునుండె నాతలపు లూరక; నీకబరీభరమ్ములో
మూగినకేతకీసుమనమంచిత సౌరభవీచి పై పయిన్
మూగి స్పృశించి నాహృదయమున్ కదలించుచునుండె ప్రేయసీ!
రాగము నందుకొన్నది తరంగిణి; బాలమరీచిమాలికా
స్వాగత మిచ్చె పద్మిని హసన్ముఖియై; మనదొడ్డిలోని పు
న్నాగము కప్పవోసె సుమనస్సులు; కోవెలలో విపంచికల్
మ్రోగెను; లెమ్ము మోదము ప్రమోదముతో మనమాత్మపూజకున్.

అద్వైత మూర్తి

చూచెద వేలనో ప్రణయసుందరి! కాటుకకళ్ళలోని ఆ
లోచన లేమిటో వారిజలోచన! నీచిగునవ్వులోని సం

కోపము లెందుకో కుసుమకోమలి! నీమధురాధరమ్ములో
దాచుకొనంగ నేటికి సుధామయసూక్తి కళావిలాసినీ!

భావోద్యానమునందు క్రొత్తకలకంఠపంక్తులలో కోకిలల్
తీవల్ సాగెను పూలు పూచెను, రసార్ద్రీభూతచేతమ్ముతో
నీకే నేనుగ నేను నీవుగ లతాంగీ! యేకమైపోద మీ
ప్రావృణ్ణీరదపంక్తిక్రింద పులకింపగ పూర్వపుణ్యావళుల్.

మన దాంపత్యము సత్యమౌ ప్రణయసామ్రాజ్యమ్ములో లోతులన్
గనిరోగా; సాగెను భాగ్యనౌక కవితా కాళిందిలో; నవ్యజీ
వనబృందావన దివ్యసీమ విహరింపన్ రమ్ము! నే కొల్లగొం
దును నీకోమలబాహుబంధనములందుగా కోటి స్వర్గమ్ములన్!

ఉత్తిష్ఠ

[యశోధరాదేవితో అంతఃపురాల్లో ఆనందడోలికలలో
తూగేగౌతమునితో అంతర్వాణి]

చిన్నికుమారు చిర్నగవు చెక్కిలిలో పులకించు రాణికి
గన్నులనీడలన్ సుఖముగా సుమడోలల తన్మయుండవై
ఉన్నతధర్మశోధముల నూగెదు రాజులచిన్నవాడ! నీ
కన్నులు విప్పి నల్దెసలు గన్గొనరా! యిక నిద్ర చాలురా!

నిదురన్ భంగము చేసినా ననుచు గానీ, మూర్ఖదేవేరిప
ట్ల్యెద బాంధవ్యము బాపుమంటి నని కానీ, కిన్క పైకోకు; నీ
హృదయమ్మున్ హృదయేశ్వరీహృదయమందే కాదు సత్త్వప్రజా
హృదయాబ్జమ్ముల మేలుకొల్పు ఉదయశ్రీలో ప్రపంచింపరా!

ప్రేయసిప్రేమలోన కనిపించెడి తీయని స్వర్గ మొక్కఁడే
శ్రేయము గాదు హీనులు పతితదీనులు మ్లానతేజుల్ దరిద్రనా
రాయణు లేడ్చుచుండిరి, సదశ్రువులం దుడువంగ బొమ్మ్మా—నీ
ప్రేయసితోడ నీ కట లభించును కోట్లకొలందిస్వర్గముల్.

బుద్ధుడవై సుషుప్తుల ప్రబుద్ధుల జేయుము శాంతిసత్యధ
ర్మోద్ధరణార్థమై ప్రకట నోర్పుము మానవసంఘసేవచే
సిద్ధికిఁ దోర్చ, వత్సలత చిందెడి ప్రేమధారాప్రసంతులన్
శుద్ధ మొనర్చు ముజ్జ్వలయశోధర, జర్జరితప్రపంచమున్!

లే మిత్రమ మేలుకొమ్మ్మా! కదలింపుము క్రాంతిరథమ్ము శాంతిమా
ర్గమ్మున, శాంతిపుంజము లఖండములై నవజీవనప్రభా
తమ్ములు నింప, సర్వసమతా సుమకోమలమానవాంతరం
గమ్ముల ప్రేమసూత్రమున కట్టుము మంగళతోరణమ్ములన్.

గుటగుటలాడ ప్రాణములు గొంతుకలో పసికన్నుగొల్కుచున్
బొటబొట రాలు బాష్పకణపుంజము బోరున నేడ్చు నల్లదే
కటికకసాయికెంపుచురకత్తి గనుంగొని గొఱ్ఱెపిల్ల; నం
దిట గతియింక నేది! దిగులు దీర్పవె, బుద్ధుల జగింపవే!

ఈ మహి స్వర్గఖండ మొనరింపుము ఘోరహాలాహలమ్ము ది
వ్యామృత మాచరింపుము జయోస్తు కుమార! శిరస్సుపై నహిం
సామకుటద్యుతుల్ దశదిశల్ వెలిగింప ప్రపంచ మెల్ల నీ
ప్రేమరసైకవృష్టి గురిపింపుముగా! కరుణాకళాధరా!

శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి

ప్రబోధము

[కురుక్షేత్ర మహాసంగ్రామంలో నిర్వణ్ణుడైపోయిన
భారతవీరుడు అర్జునునితో శ్రీకృష్ణుడు]

అల వారాణసి కౌరవోజ్జ్వలిత లాక్షాగార రూక్షానలా
జ్వాలన జ్వాలిక లీ నిమేషమునకున్ చల్లార్చలేదే సుహో
జ్జ్వల గాండీవము సవ్యమై శరములన్ వర్షింపనేలేదె ఈ
చలి నీ కెక్కడ దాపురించినది? సంస్తంభించె సర్వాంగముల్.
అంగేశుం గని భీతి నందితివొ? ద్రోణాచార్యు వీక్షించియు
శంకా శక్తెనొ? ధార్తరాష్ట్రశతమే కంపమ్ము కల్గించెనో!
గంగానందను గాంచి సంచలనమున్ గన్నావొ! సంగ్రామమే
సింగార మ్మగు రాచపుట్టువున కిన్నె! యింత దైన్యమ్మమా!
రారా చెవ్వడు రాజ్య మేలగ? అపారస్ఫారదోస్సార సం
హారక్ష్మారాజుల నాజులన్ గెలిచి నా దానేను శీతాచల
క్ష్మారాజ్యమ్మును పాండురాజు వెలయింపన్, నేడిటుల్ క్రొవ్వసిం
గారమ్మై కడుపంగ బుట్టిరి దొరల్ గాంధారి గర్భమ్మునన్!
త్రాటం గట్టిరి, నీట నెట్టిరి, విషాక్త మ్మన్నముం బెట్టి రే
చేటున్ వాటిలకున్కి కష్టపడి కాశీయాత్ర కంపించి, ర
చ్చోటం గొంపకు నిప్పుపెట్టి, రడవుల్ చుట్టించి, తా సాధ్వి కా
టాటుల్ గూర్చిరి, భాగమీయ మనిరి బావా! యెంత పాపాత్ములా!
అవి యొక్క వీరభారత కులాంగన కంటికవోష్ణ బాష్పబిం
దువులు ధరిత్రిపై గురియు మచ్ఛర మున్నది మర్దినమ్ము అ
య్యవి పదిమందిలో నొక మహాసతి పైట చెరంగు పట్టి ధ
ర్మజు డిగద్రావి కర్కసిప్రభుత్వము లాగిన మదమ్మహాస్త్రముల్

అది పాంచాలీ పటాంచలాపహరణమ్ము కాదు, తత్కారణాం
త్య దినప్రేరిత కటాంచలాహరణమేయౌ నాటికి న్యాయ శా
శ్లథ వేణీగ్రహణ మ్మటే విఘటన్మృత్యు వ్యగ్ర ప్రత్యక్కాంతా భయ
ప్రద వేణీగ్రహణమ్ము గాక, భవితవ్య మ్మెంత దుర్లంఘ్యమో.
శుద్ధాంతమ్మును రచ్చ కీడ్చిన నికృష్టుల్ నష్టమై పోవుటే
సిద్ధాంతమ్ము ధనంజయా! విజయలక్ష్మీ కాంతి సంక్రాంతమై
యుద్ధాంతమ్మున వీరభారతము విశ్వోత్కృష్టమౌ చాలు నీ
రాద్ధాంతమ్ములు కార్యసిద్ధికయి లేరా! వారి సారింపరా!

— విజయశ్రీ కావ్యమునుండి —

శ్రీ కృత్తివాస తీర్థులు



తప్పిపోను తోవ స్వామి! తత్తరపడి పోతి నోయి!
అందరాని నీ కోసమె అఱ్ఱు చాచితి నాథా!
మిణుగురు దీపము నే గొని మిణుకు మిణుకు తారల గని
తిరిగితి నీకై చీకట్లో, తూలిపోతి ప్రాణనాథ!
మది ప్రిదిలి పోయినది శృంఖలల త్రుటు కొందులకు
నిను పొందగా లేక నిలుపలే దీ దాసి!



పులకించె జగ మెల్ల విరిసినవి దిశ లెల్ల
రసమయ మ్మైన మనసు రాజించి వికసించె.
మధువు లొలికించెనే వలపు గురిపించెనే
సుమసాయకము బూని హృదయమును జీల్చెనే.

తెంపు మీహృదయాలు తెరదు కారుణ్యమ్ము
చూచుమండగ జగతి సౌమ్యసిరి పొంగగ.
అందముల జిందు మకరందముల వెల్లువల
విందు లిడు పుష్పములు కంకోలముల కెంతో.
డెందము లమందరస మందుకొని యాగన్
అందము మీరి చెలువొందు నికుంజమున్
మందగతి వీచు మలయానిలము లోహో!

—మేనక నాటిక—

గోపికా గీతలు

రారా! తరుణీ మానసచోరా!
ఈరాగానల మాలాకీలల
ఏలాగున భరియింతును రా!
కారుణ్యానలహేతిసంహతుల
దగ్ధం బైతిని శలభమునై.
కారుణ్యామృత సంసేచనమున
కరుణింపుము నా శిథిల జీవనము!
ఎద నీరాజన మెత్తనీయరా
సాదరేఖం జామరలు వేయగా!
తాప భారమున తాళజాలరా
ఆపజాలరా ఆర్తజీవనము!
మధురాలింగన నిర్వృతిలో
నా జీవనమును తేల్చుమురా!



ఏ దారి పోయెనే? ఏ దెసల పోయెనే?
శ్రీకృష్ణ మేఘమ్ము చిద్వ్యోమాకసమ్ముగా
శీఘ్ర హృదయానంద సీకరాలిక లేదే !
తాపమ్ము తీరదే తప్త జీవన చాత
కౌతుకము రాదే !
నీలాల వత్సమ్ము నేను కన్పడ నయ్యో !
ఆశలే మోసులై ఆకాంక్షతో నుండి
నింగి చూచునె బాధ నీలాల చూపులకు !
నీలిమబ్బులు కాంచి నా నకా గని యెంచి
ఆశలే పురివిప్ప ఆడెనే ఎదలెల్ల !

— రాగలీలా నాటిక



వసంతయామిని ! రాకే రాకే
వసంత మాధురి రాకే! రాకే!
కోకిల కాకలి కోమల మధురిమ
ఎద భరించదే ఏమి సేతునే !
తళ తళ మెరసెడి దరహాసముతో
కత్తియంచులై కోయునె నాయెద !
ఆమని మత్తున ఆధి బాధలను
వలపు భారమును వహించలేనే !

శ్రీ పాలగుమ్మి పద్మ రాజు

ప్రేమ నవ్వితే

విరులగుత్తుల పరిమళాలతో
విరియ బూచిన ప్రకృతి అంతా
కలకలలాడే నీదు నవ్వుల
పులకరింపులతో.

భువనభాలకు కలిపికట్టిన
భూరిసౌధాంగణము అన్నీ
హోరు మారే నీదునవ్వుల
మారుమ్రోతలతో.

అనుదూరపు ఆకసములో
అవులించిన నీలి లోతులు
నిండిపోయెను నీదునవ్వుల
పండువెన్నెలతో.

సీమసీమల నిద్రపోయిన
జీవచైతన్యమ్ము మేల్కొని
పరుగులెత్తితె నీదునవ్వుల
తరళవేగముతో.

జీవన స్వర్గం

తొలివసంతపుకళలు తొలివలపు పొంగులు
కలిసికొన్నాయి నాకన్నెహృదయసీమలోన.

అప్పుడు:

కలువరించాయి కోకిల కన్యాగీతాలు
తళుకుమన్నాయి చుక్కలు ఒక్కసారిగా
అనంతరాలలో ఆకసపు రెక్కలే
అర్చికలం గ్రోలినది అగ్నిశ్వాస గానమ్ము.
సర్వేంద్రియాలకూ స్వరకల్పనలు చేసి
ఒకసుప్రశాంతిలో ఒదిగిపోతిని నేను.
గాలిలో వైజయంతీలాలనాలతో
నాలోని అణువణువు నాట్యమాడింది.
ఆమహోద్వేగమ్ము అట్టిస్థాణుత్వమ్ము
అలవాటు లేక నే నట్టె మూర్ఛిలినాను.
తీరవలసినవాంఛ పోరవలసినపోరు
లేక తన్మయతలో లీన మయినాను.
కోస మొత్సాహముగ ఈ సాక్ష్యమంత్రిగా
గరువ వెంకగురువుగా పరిణామ మొందినవి.

కాని:

కాల మెరుగని కోటికంఠస్వనాలతో
అవ్యక్త స్త్రీమూర్తి అవతరించినది—
తల్లిగా రాజ్ఞిగా తన జీవశక్తిగా
దశదిశావధులను దాటి వ్యాపించింది.
కరడుగట్టినకష్టకాలానుభవముతో
ఏడ్పునవ్వులు రెండు ఏక మయినాయి
స్పందించు ఆగుండెస్పర్శ నాదేహదళాల
విడబడనిగగ్గోలు వెలయించి వేసింది.

"ఓ వలపు వెల్లువల ఓలలాడేదాన్నా
ఒక కౌగిలింతకే ఒడలు మరిచేవ!
ఊరక ఊహించిన స్వర్గాన్ని, మించిన
ఆనందమే నీకు కానరాలేదా?

"నా ఒడలు కౌగిలింతకు కరిగిపోయింది
ప్రేమతో నా గుండె పగిలిపోయింది
ఆ రక్తరేఖలే చారికలు కట్టినవి
ఆనాటి గాయాలు మాన వేనాటికి".

"సృష్టి కాధారమౌ శక్తిని నేను
వలపు నా బానిసే ప్రకృతి నా రాజ్యమే
కోరి నీయంత బంగారు సంకెళ్ళు నీ
చేతులకు వేసుకొని స్త్రీని శాసింతువు!
"ఓ వలపు వెల్లువల ఓలలాడేదాన్నా!
ఒక కౌగిలింతకే ఒడలు మరిచేవ!"

నా పాట

నేను పాడేపాట నేర్చుకొన్నది కాదు
యుగయుగాలకు ముందె పుట్టినది నాలోన
పాట పాడుట రాని భగవంతుడే నన్ను
సృష్టించుకున్నాడు చిన్ని వేణువులాగ.
చెప్పుకో లేని నిశ్చేతనత్వమ్మునకు
నేను వాక్కును నేను గాన మాధురిని.

నిప్పు రూపులో లేని నిప్పులా ఆనాడు
దేవు డొక మూర్ఛలో దేవులాడే వాడు

మేఘగర్భములోని మెరయు విద్యుత్తులా
తనశక్తి తనలోనె దగ్ధమయ్యేది,
ఎడద మంటలలోని మంటలు పడి తిరిగేటి
తలపులను నానోట పలికించుచున్నాడు,
ఆకారమే లేని ఆశక్తిలో ఉన్న
అందాన్ని నాలోనె అలవరచినాడు.
కదలికలు నాలోనె కదుపుతున్నా డతడు
నాలోన తననిద్ర మేలుకొని చూచాడు
నాలోని తనశక్తి నాలోకనము చేసి
దేవు డని తను తానె తెలిసికొన్నాడు.

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు

అస్త సామ్రాజ్యము

ప్రాజ్యములైనసంపదలు పర్వులు వెట్టినచోటు, లోకసం
పూజ్యములైనధర్మచరణము లెప్పుల కెగ్గినగడ్డ, సాహితీ
రాజ్యము నేలుకొన్న కవిరాజులు పుట్టినభూమి యస్తసా
మ్రాజ్యము, దానికై కనుల రాల్తు నఖండవచోబాష్పపూరముల్.

ఆనాటివీరసంతానబాహాగర్వ
మిట్టల మయిన దూహించుకొన్న —
ఆనాటిధర్మసంస్థాపనాచార్యుల
* ప్రౌఢబోధశక్తి వినవుకొన్న —
ఆనాటిమహిత దుర్గాష్టమీ బంధురో
త్సవకౌతుకంబుల దలచుకొన్న —

ఆనాటి ప్రవిదారణావగుంఠితకేశ్
సీమంతినుల నూహఁ జేసికొన్న—

పాడుపడిన సౌధఖండమై పగిలి పగిలి
ధూళియై మండుకొని ధూమపాళి యగును.
నాకనులనీరు గాఢసంతాపమునకు
పాలి యిగిరింకి నిశ్వాసమాల యగును.

ఏను నిమేషమైన సహియింపఁగలేను కఠోరదుఃఖబా
ధానిబిడాట్టహాస శతధా పరిఖండితమైనయట్టి యీ
దీనపుజీవితమ్మును గతింపఁగలే నొకశుష్క-జీవినై—
హీనుఁడవోలె నిట్లె తపియింతు ననంతములైనవర్షముల్.

ఒకపరి కన్నులన్ మొగిచి యోచన జేసినయంత ప్రోవులై
మొకమున ప్రేలుగారలిభూతులు నత్తరి విస్ఫురింతు నీ
సకలము నన్నుఁగూడ నవశాత్మత నాసురపుంగవంబులో
చిలిమెఱుంగుగత్తులు వచింపుచు చిరంతనజీర్ణగాథలన్,

ఉడుగనివచ్చిరుచ్చురము లుగ్గులుగారగ ద్రోసి వచ్చు న
ప్పిడుగులవంటి శాత్రవులపిండముల న్గదలించి నీటిలో
బడగలు దేరుచత్తుములు బూచినగోగులబోల కృష్ణలో
గడిగినతెస్గకత్తులకు నై మిలుగుతున్ తదధీనవృత్తినై.

కరడులు గొన్నరక్తముల కంపనగాయలతోడ వీరకిం
కరనిబిడీనరుండమయ శాంతులతో మహనీయపాటకా
భరణవిభూషితాంగి యగు భామినిపోలిక నూత్నరేఖలన్
శరివినదుంగభద్రను భజింతు ననన్యవిలాసగామినిన్.

కళలు గడిపోయి శుష్కకంకాళము నయి
కొల్లబోయిన పట్టిపాడిల్లు పోలి
మన్నులో దూలిపడి కూరుకొన్నయట్టి
యాంధ్రపట్టణమునకు జోహారు లిత్తు.

ఓయి, జీవచ్ఛవాంధ్రుడా! యుష్ణబాష్ప
మలినతరధారలనొక కొంత యొలుకనిమ్ము,
జీర్ణమైనట్టి శాతలచితులయందు
బూదిలోనుండి నవతరుల్ పొటమరించు.

దైవదృష్టిలో మనబాష్పధార కున్న
వెల మహత్తరసామ్రాజ్యములకు లేదు.
ఆంధ్రివిస్మృతవైధవ మనుభవించి
కయికొనుడు బాష్పకణదిగ్ధకంఠమాల!

వేదనా శతకమునుండి

నీ కనుగోనలందు వెలివీడలు పోసెడు నట్టి లోకర
త్నాకరకాంతి రేఖలు వికస్వరమైనవి నాయెడందలో
రేకులు విచ్చి - నీవు విదలించిన నవ్వులు క్రొత్తకావ్యమై
సాగిన వయ్యె, యీవసితలంపుల జీర్ణని నోముచంటనై.

నే నొక పూలమాల నయి, నీచరణాంబుజసీమ బండి, యు
మ్లానములైన వాసనలు రాలిచి పోవలె నంచు గోరుకొ
న్నాను గదా, దురంతతమ పాంతరితం బగు జీవితంబులో
గానని కోర్కెలై, కనులు కాయలు కాచగ గాచియుంటినన్.

నాయని చెప్పికోదగు మనస్సులు లేకపోకుండె, వారక
ప్రియము లైన జీవితవిలాసములన్ దురపిల్లుచున్న శు
ష్కాయువు నాకు — నీ వొక దఖండరసాకృతి కోచి పిచ్చినై
పోయె నిదేమికర్మము ప్రభూ, నిను వెంతు పెద్దదుఃఖమై.

నీవు వచించునట్టి కమనీయవచస్సులు మాటిమాటికిన్
భావన చేయునప్పుడు భవన్మృదురూపము కన్నుల నిల్చిన
ట్లై వెత గుండె నే నణువునై ధరలోనికి గ్రుంగిపోను, ల
జ్జా వివశంబు నాయెద ప్రశంస యొనర్పదు మూకవీణనై.

సాధన

వింతకోరికలతో విరుల దామములు
కట్టి సిద్ధము చేసి కాచుకొన్నాను.
వలపుతావులు భూమితలమున నిండె
అవి చిరుగాలిలో నైక్యమై పోయి
పిలుచు గాళోలు నాతలపులపంట
నా దేమి యోడునో ప్రతివచనమ్ము
ఈయాకసము నేటి కిట్లు కప్పినది
మొగిలు — దానను ఏవో నిగనిగ తెన్నరయు
నా జీవితము మబ్బు: నాయాశ మెరవు
నవ జలధర వేళ నారామమూర్తి.



గంగా, కౌతుక భరిత తరంగా, రఘువీరుండు ని
జంగా వస్తా డటవే!
చిలుకా, విన్నావటే? నా తలపులగుడిలో వెలిగే
వెలుగు దీపు రూప మెత్తి వస్తాండటే, వస్తుండటా

కళలు గడిపోయి శుష్కకంకాళము నయి
కొల్లపోయిన పట్టిపాడిల్లు వోలె
మన్నులో దూలిపడి కూరుకొన్నయట్టి
యాంధ్రపట్టణమణికి జోహారు లిత్తు.

ఓయి, జీవచ్ఛవాంధ్రుడా! యుష్ణబాష్ప
సలిలతరధారలనొక్క కొంత రాలుకనిమ్ము,
జీర్ణమైనట్టి శాతలచితులయందు
బూదిలోనుండి నవతరుల్ పొటమరించు.

దైవదృష్టిలో మనబాష్పధార కన్న
వెల మహత్తరసామ్రాజ్యములకు లేదు.
అంధవిస్మృతశైథిల మునవధరించి
కయికొనుడు బాష్పకణదిగ్ధకంఠమాల!

వేదనా శతకమునుండి

నీ కనుగోనలందు బెలిసీడలు వోపెడు నట్టి లోక ర
క్షాకరకాంతి రేఖలు వికస్వరమైనవి నాయెడందలో
రేకులు విచ్చి - నీవు విదళించిన నవ్వులు క్రొత్తకాశ్రులై
ప్రాకెవ వయస్సు, యౌవనితలంపుల జిక్కని నోముపంటలై.

నే నొక పూజమాల నయి, నీచరణాంబుజసీమ బండి, యా
మ్లానములైన వాసనలు రాలిచి పోవలె నంచు గోరి కొ
న్నాను తథాపి, దురంతతమసాంద్రతరితం బగు జీవితంబులో
గానని కోర్కెలై, కనులు కాయలు కాయగ గాచియుంటినన్

నాయని చెప్పికోదగు మనస్వులు లేకపోకుంది, తారక
ప్రాయము లైన జీవితవిలాసములన్ దురపిల్లుచున్న శు
ష్కాయువు నాకు - నీ పోక జఖండరసాకృతి జోచి పిచ్చినై
పోయెను నిజేమికర్మము చరిభూ, నిను చెందు పెద్దదుఃఖనై.

నీవు కచించు నట్టి కమనీయవచస్సులు మాటిమాటికిన్
భావన చేయునప్పుడు భవత్స్మృతి రూపము కౌగిల నిల్చిన
ట్లై పెద గుండె వేదనవు నై ధరలోనికి క్రుంగిపోదు, ల
జ్జా వివశంబు నామెద ప్రశంస లొనర్పదు మూకవీణనై.

సాధన

చింతకోరికలతో విరుల దామములు
కట్టి సిద్ధము చేసి కాచుకొన్నాను.
వలపుతావులు భూమితలమున నిండె
అవి చిరుగాలిలో నైక్యమై పోయి
పిలుచు గాడ్పులు నాతలపులపంట
నా దేమి యాదునో ప్రతివచనమ్ము
ఈయాకసము నేటి కిట్లు కప్పినది
పొంగెను - దానను ఏవో నిగనిగ మెరయు
నా జీవితము మచ్చ నాయాకపొరవు
నవ జలధర వేళ నా రామమూర్తి.



గంగా, గోమతీ ధవళ తరంగా, రఘువీరుండు ని
జంగా వచ్చెడు నటవే!
చిలుకా, విన్నావటోయి నా తలపుల గుడిలో వెలిగే
మలసు శోకము వరాన బంగ్గ వస్తుండనేటు, వచ్చిందటూ

ఒక చేతను బాణమంట ఒక చేతను ధనుస్సంట
పొంకమంతా చిగురుపువ్వులు మోగునంట, మోగునంటూ
తానట ఒక మేఘుంబట నేనట ఒక చాతకి పాట
తనకూ నా కెప్పటికీ తప్పదంట తప్పదంటూ
ఏమందువు పల్కరింతు నా మానస మణిహారము?
ఏమే చిలుకా, పలుకవు చెప్పవటే చెప్పవటే!

శ్రీ శంఖవరం రాఘవాచార్యులు
"సంపత్"

సుధా బాల!

ఓసుధాబాల! ఓసుధాబాల! ఓసుధాబాల!
ఓ బాలా నాబాల, ఓసుధాబాల!
రా, పూలపల్లకీ నిలిపి స్వర్గాన,
స్వప్నమార్గాన.
ఘులుఘుల్లు మని గజ్జె పలుక
నీహృదయ మొలుక
నావలపు గిలక, నావలపు గిలక.
కర్పూరపాండురకపోల అధరప్రవాళ మధురప్రహాసాల
హృదయాంతరస్వప్నశీల ఓసుధాబాల!
రా, పూలపల్లకీ నిలిపి స్వర్గాన!
స్వప్నమార్గాన
జడలోన ముడిచేను చవితినెలవంక
ఎవరికే శంక?
నితాంతచిరసరాగవాణీ

చెర వీడి రానీ

కదనత్రివేణీ! కవనత్రివేణీ!
[illegible] వెలుగు [illegible] కట్టి ఉయ్యాల
పాడేను [illegible] రాగాల నవజోల ఓసుధాబాల!
నీనునో [illegible] మదమే అమృతభిక్ష
నాకు [illegible].
తెలుసుకో మనసుపొలిమేర
నీ పొంగు జీర
పేర్మి ధ్రువతార, ప్రేమ ధ్రువతార.
నురుగు లారసన ధునిపాల ఈవె సుమబాల
హృదయమధుశాల
సర్వ మిపు డానందలీల ఓసుధాబాలం
ఎదలోని పదముతో కదలి నీకాలు
తిరగ లోకాలు
గంధర్వులే కలిసి పాడ
అప్సరస లాడ
వరవశముతోడ సరసశమతో [illegible]
ఈజగతినీలాస్యశాల మృదుశాద్వలాల జలధికెరటాల
కనిపించు నీనృత్యఖేల ఓసుధాబాల.
ఈ భువనముల మానవహృదయమే తెరచి
చూచి మైమరచి.
మనసుతో మనసు పెనవేసి
రసగంగ పోసి
చేసెదను [illegible] చేసెదను [illegible]!
నా అన్న ప్రాణాలయాల వెలిగించు వేళ నీసుధాజ్వాల!
శతకోటినీరాజనాల ఓసుధాబాల!
కదలి రావే లోనిమాయ కరగింప
నా హృదయ[illegible],
[illegible] మిచ్చి

నామనసు తెచ్చి
చూడవే వచ్చి చూడవే వచ్చి.
నామనోద్ధురదళజలచరాల అణిముత్యాల శోనికేతనాల
చిత్తసాగరమథనలోల ఓసుధాభాలా!
కదలి రావే శోపిమాయ కరగింప
నాహృదయకంపం.

గోపాల భిక్ష

సందెకవళం తల్లి - సందెకవళం తల్లి
సందె గోపాల మమ్మా! ... పల్లవి.

సందెగోపాల మమ్మా! సందెగోపాల మమ్మా
సందె కవళం తల్లి, సందె కవళం తల్లి
సందె గోపాల మమ్మా, పేదలకు
సందె గోపాల మమ్మా! ... అను పల్లవి.

సందె గోపాల మమ్మా-సందె గోపాల మమ్మా
అనదలకు, ఆకలికి, కలిగింది, మిగిలింది
సందె గోపాల మమ్మా, చే యెత్తి
సందె గోపాల మమ్మా!

ముక్కోటి దేవతలకై - కర్పూరహారతులకై,
కట్టిపెట్టిన ముడుపు - ఆకొన్న మాకడుపు
అన్నపూర్ణాదేవివై అడుకొను
సందె గోపాల మమ్మా!

అనదలము అన్నదాత! - అలసితిమి లోకమాత!
కనుకరించి కాశాని - కడుపు, చల్లగ జేసి

నడె సదా కోటిపుణ్యం దీనులకు
సందె గోపాల మమ్మా!

అల లెత్తి పిలుచు నమ్మా - తల యెత్తి చూడవమ్మా!
యుగయుగపు కన్నీరు ఎద నున్న మున్నీరు
పొంగి రానీయకమ్మా, ఆనదలకు
సందె గోపాల మమ్మా!

మారక్త తైల మదిగో - మానవత్వజ్యోతి అదిగో!
ఆయింట వెలిగినది - ఈ యింట వెలిగినది
నిత్యనందాదీపమై మాలమ్మ,
సందె గోపాల మమ్మా!

గ్రామదేవత పంటిలో - చావుబ్రతుకుల కంటిలో
పడి చీలి చెడినాము - చెడి వ్రీలి పడినాము
తిరుగలిలో పోసి విసరే గింజలము
సందె గోపాల మమ్మా!

ఇది విజయ సదరి కాదా - ఓట మృత్యుఘ్న సుదరి కాదా?
బరువైన దిక బ్రతుకు - కరవైన దొక మెతుకు
పడలేము బాధ లకటా అక టకట
సందె గోపాల మమ్మా!

చీలికలు చీలికలుగా - పేలికలు పేలికలుగా
తల మాసెడి, మతి పోసెడి, తను మాసెడి, నుడి యుసెడి
సుడిగుండములకు చిక్కి సొక్కితిమి
సందె గోపాల మమ్మా!

దారిద్ర్యరాహుదృష్టి - పటుజటిల వజ్రముష్టి
ఎద పిసికి పిండినది - జీవమును పొండినది

కుతకుతన ప్రాణ మెదలో ఉడికినను
సందెగోపాల మమ్మా!

ఆకొన్న పేదకోపం - ఎత్తివా విశ్వరూపు
త్రిభువనములు మాడు, త్రివిక్రముడు లేడు
ఆపోశనము పట్టునో అనలమై
సందెగోపాల మమ్మా!

బరవసము చేవి ఎదలో - సమరస జ్యోతి వదిలో
"భుజ మెత్తి ధ్వజ మెత్తి అందరిలో తలయెత్తి
రా రండి రండి రండో యని పిలుచు
సందెగోపాల మమ్మా!

విడు విడుము సైంహికేయా వదు వదుము కార్తికేయా!
భసితభండారమును - గరళ్ళ డిండీరమును
మధురసాయనము చేసి త్రాగించు
సందెగోపాల మమ్మా!

రాధ పిలుపు

కొంచెముకొంచెమై పెదవికొసల మోసులు వోవునవ్వు అం
దించినకామదీప్రభలు నిల్చిన యాకడకంటి చూపు సా
రించి మసారహారపటలీపరిభూషిత రాధికా ధూ
క్షంచిత దేహవల్లి నుపగూహనలో నొకమారు పంపరా!
నీమురళీరవమ్ము విని నీకడకున్ జనుదెంచి చూతునా
స్వామి! యదేమి నాగరిక మన్న పదీశ, చెమరించె దేహముల్
స్వామివినిర్గతాశ్రువులు జాలయి వచ్చెను, ఫుల్లగల్లముల్
శ్రీమధురమ్ముగా పులకరించిన దివ్యదుమాలతీగతిన్.

స్వామి! ప్రసవపుష్పరచిత చంద్రకచారుపురశ్రవసారముల్
నామననున్ హరించె పరిణద్ధకలాపికలాపకైశిక
శ్రీమహనీయతల్ పతులశేఖరుడవల్ హరియించుటల్ వినా
ఏమి ఘటించు నీకు - కికురించుట నీపని యయ్యెనే ప్రభూ!

ఓయదువంశమౌళి! కనవోయి ఇదే మిది ఏరసాలమున్
ఏయరవింద మేకలువ ఏనవమల్లిక ఏయశోకమున్
కోయుదు నీయెడంద, వతిగోవలి నాటవు నాకు రాధకున్
తీయనిమంటలై యెసుర తీయును రా జగదేకసుందరా!

పలవులు మూర్ఛరించురసపన్న వహ్నిచ్ఛవశమ్ము నీకునై
నిలిపితి త్రావి పోవన్నె నవనీతదయాగుణశాలి! అవలన్
పలచిన నుండునో మరి దివంతయు నుండక యొంచిపోవునో
మెలిచినకూర్మికన్నుగవ మూసిన నేమగునో జగత్ప్రభూ!

నీలమణిచ్ఛవిచ్ఛటలు నిండిన నీహ్వానయమ్ము రాయి కా
జాలదు నీరజాక్షి! కిటి జాలద అఖిలప్రపంచమున్
చాలని వాయలంతియుపచారములన్ మరి యేమి చెప్ప కా
నీ లలితమ్ము నాయెద కరించదు నిన్నొకటే లెల్ల సామిగా.

నీ వొక నేస్తకాడవని, నే నొక సచ్చెలి నంచు నెయ్యముల్
తీవలు సాగిపోయినవి తీయని వాతలపోతలన్ ప్రభూ!
సేవకు దెత్తు నాప్రణయజీవితమున్ సకలమ్ము నీకు ము
క్తావలయమ్ముగా, మురళిగా, చెలిగా, వినియోగపెట్టగన్.

ఉ ద య గీ తి

ఉదయగిరి నీలసామ్రాజ్యలోపలపాళి
ఆదిత్యపాత్రితరారాధనోత్సవ రచిత
కంకేళికుసుమ సంకాశనీరాజనమొ
పూజాపరిమానమో పాదుపుముల కైసేసె.

శుభవసంతవిభాత సుమకరకృతాంజలుల
విశ్వవిభుచరణసన్నిధి నిలిచె సుమవనము;
హాసి తంత కిలికించితాననాస్యప్రభల
నలముకొనె వనజీవనానందమధురిమము.

విశ్వవిశ్వంభరాంభోజ కర్ణికవోలె
తరుణ తపనారుణోజ్జ్వలమూర్తి కనిపించె;
నీ ప్రభాతోత్సవ మ్మెదురుకొని మనలేక
అదరిపడి రే యింత చెదరి తెలతెలవోవు.

వపమానమంజుల ప్రాభాతసౌరభము
చలదుషశ్శైత్యలూషి చరణాలంకారసము
ముసురుకొని నాయొడదముమువు మూసినసోన
మధురించి రసధునీబంధ లూర్చినది లోన.

ఈయుషశ్శైత్యస్పర్శ నెద పిసాళించినవి
సోయగము పదనైన తీయదనముల నవ్వు;
ఈప్రశాంతమ్ములో, ఈప్రభాతమ్ములో
బ్రతుకె మధురమ్మైన ప్రణయగీతి మ్మెనెం.

రసపిపాసీ! కదలి రా వేల నీయాల
అదె నవోదయగీతి, అదె మధూత్సవరీతి,
అదె వసంతాభ్యుదయ హాసితరాగ జ్యోతి,
లేదు మసనవుకీల, లేదు నరకజ్వాల.

యుగయుగానంత శ్వాసానువహోత్సవయాత్రీ!
హిమపదాంకితకుసుమ కోమలారుణపాత్రీ!
అందుకో జీవనానందబంధురయాత్రీ!
అందుకో వాసంత మందారమధుపాత్రీ!

శ్రీ జనమంచి రామకృష్ణ

ప్రణయినీ !

విరహవేదనలందు వాడిన
తరళ జీవుని హృదయ ముకుళము
నీ - ప్రణయ కిరణామృతములోపల
సురభిత మ్మౌ ప్రణయినీ !
ప్రణయ దీపోజ్జ్వల కిరణములె
చొరగ నేరని హృదయ కుహరము
నీ - స్మితముఖేందు శ్రీమయూఖో
ద్దీప్త మిక నో ప్రణయినీ !
నివురు గప్పిన నిప్పుపోలిక
వ్యసన మావృత మైన కనులకు
నీ - మూగసైగల వదను తెలియగ
పలుకరింపవొ ప్రణయినీ !
మృదుకరమ్ముల వీణె తాలిచి
తనువు మరచేరాగ మెత్తుదు
నీ - చిరతగాజుల లయస్వనమున
తంత్రి మీటవొ ప్రణయినీ !
ప్రణయ మధుకర భిక్షుకై నీ
ప్రాంగణమ్మున దోసి లొగ్గితి
ఆదరంబున అర్ఘ్య మీయవొ !
పరిభవింపకె ప్రణయినీ !

కలువుటల లుప్పొంగునంతగా
హృదయముళ్ళోను కళలు కేరిసు
నీ – మధురబింబము కోన సయ్యోగము
ధన్యజీవిని ప్రణయినీ !
అమరలోకపుచాయ లన్నియు
నేత్రి యుగమున నిమిడియుండగ
నీ – చాయచాటున లీన మగుటకు
చనువు నీయవో ! ప్రణయినీ !

నిరుడు : నేడు

నిరు డీ రోజాలలో
నారమణీయమణి ప్రణయరేఖ
నే డీ రోజాలలో
నారమణీమణి ఓష్ఠరేఖ.
నిరు డేవో నిర్లిప్త స్వప్న స్మృతులు
నే డెన్నో రేయండ్ల ఫలస్మృతులు.
నిరు డీజీవిత ప్రాంగణ మొక
పర్వత భయావిర్భూతం
నేడో నారమణీమణి చరణమ్ముల
మణి నూపుర నినదం.
నిరు డెంతో పరిరంభ పిపాసక్లేశం
నేడో నారమణీమణి పరిష్వంగ సమావేశం.
నిరు డీరోజాలలో
తావిహీన కుంజ విన్యాయావనము
నేడో [illegible]!

వలపు పొదుపు

పుడమిపై పుట్టితి [illegible] పూవా!
వర మొగంగినవేళ భ్రమర మూగెను పూవా!
కనుల కే [illegible] కటికి కీటకి కోమొ;
ఈ పాదు జన్మకై ఎల జాలిని గనవు?
తరి తీపితేనియలు త్రాగుతేటి ప్రాను
చెలి గోరని చెంగిరేటి పొంగు పురుగును కానా!
కలిక విరియింపనే నళినోదు జాప్మైనను
తనుకు చెలువలు చూపి తనియించనూ లేను.
అగ్గలము రా నాస మొగ్గ తొడిగిన దాది
రామమే పైకొనక రాచుకొని మూర్చెను.
మకరందమును గ్రోలు మది నాకదే లేదు
నీసరగునే మనుటకై మ్రోగు నారొండద!
పురువునై నా వలపు పాదు వేలనో నాకు
పూవు లంటే ప్రీతుకె పులక లేలనో నాకు!
నీ యూర్పు చిలుక తెమ్మెర సోకు ఠావులనె
నీ రేకు చాయలనె నివసించ నీవోయి!

శ్రీ వావిలాల సోమయాజులు

జీవ యాత్ర

ఎవరికని చెప్పుకొను నే నీనిశీథ
పవలు మోసినబరువుల బడిన బాధ;
వదియు, పలరేంరు దీపిక — సకల మిటులె
[illegible] నూగ కనక నా జీవయాత్ర.

ఎడద పరాశక్తి శిలియక్కై రేటిబాట,
ఇచట నను నిల్పి, పిల్పుల కెంత గొంతు
జీరవోయిన వెనుకకు చేరరాదు
చేరినదో, లేదో, నాకేక అరిపోక.

ఎచట కనుపించు నారొక కెంత వెర్రి
ఇరుల పొలిమేర బాటల నెరిగి మొరిగి
అరిగినది గాని బేలమై అలసి సొలసి
తిరుగ కనుచూపు మేరలో దెసల నరసి.

సునుపు సెలయేటి పాటల సొనలెత్తు
నూత నాయత శాఖా నోకహముల
నీడలే మేడలుంగ మాకు నిండు రేలు
ఆటపాటల కలలుగా నరిగి పోయె.

ఆమె ఆషాఢ జలధరాయతన సీమ
నొదలు మరువగ నటియించి యొరగి నిదుర
మేలుకొను మెరపు టమ్ముల మిన్న గాని
దీను డగు వీని యొడి జేరు తెరవ గాదు.

స్వాగతోన్మత్త గీతానిరంతిలంగ
నప్పుడు నను పిల్చి నట్టి యామాయల రొదలు
మాదు ప్రేమామృతస్యంది మార్జితములు
సైకతములు నేని కనగ చనగ నీవు.

సుమ ప్రియ

ఇది యొక కన్నెపూవు హృదయము! మధూదయ వేళ నేర్పి
సన్నదము దలిర్పగా మనసు మురిపించి నీయగ లేదు మున్ను నీ

కౌదమతనమ్మైపై మనసు నారిమిపై ననురాగ ముంచి కో
విద మధులిట్ప్రభూ ! అనుభవింప్రగు దీని ననారతం బికన్.

దళమై నా యొదలో పరాగరుచి పత్త్రాలాడు దీపింపగా
నిలుమా! రమ్మిక స్వామి, యుల్లపుడు నే నీ కల్పితిన్ తొల్తపాం
సుల బిబ్బోక సితాంబుజాలుల మధుస్రోతస్వినిన్ నవ్వు నా
వలలో రమ్మిక వేగము డగను సన్మోహిసు సాంయాత్రికా!

ఒకసరి తా రహస్కృతుల నొందిన మోదము మా టిమాటికిన్
తికమక పెట్టి వంప గొనదే వెనా నాకై విస్మృనాయి నే
సకలకలాప యుక్త యయి సత్వసుఖేచ్ఛ విదల్చి లేచి నీ
నికటము కేళి దేరగ నడిపెపనురా, అభిసారికాకృతిన్!

పూజ్య పాదులు

నాలో నిద్దుర వోవు శక్తులను పాత్రం బొకట్ట మేల్కొల్పి తే
తే తే తె మ్మని సందపాళి స్పృహలోత్కేఖోక్తి జాలంబుతో
వాలాయంబుగ భావితికటుల సువ్యాసార్థ గీతంబుల
కోర్కెల్ నేర్చెను, కొల్తు మా గురు పరాగుణా భక్తియుక్తుండనై.

అగు మా సద్గురుమూర్తి తత్వమును పారావార మద్దానిలో
దిగి తా పావనియైన దేహమును నైతే ఒక్క పుణ్ణ రాశి, దా
నగ లే దొడ్డున నుండి ఫేనములు సంస్తంబైన యుద్గంబు; ఇం
తగ నా నేగిన నేమి యున్న దన యంత్రా జేర జిహ్వద్దుసన్.

ఒకపరి ఫాలనేత్రువలె నుజ్జ్వల తీక్ష్ణమహాగ్ని పుంజమై
ఒకపరి శీతభాను విభవోన్నతి సంపద ప్రవాహమై
తికమక పెట్టు మాదు గురుదేవుని దివ్యముఖాంబుజంబు నా
యక భజియించు మాకు కరుణారస పూరిత శారదాభ్రమా.

ఏమకరంద ధార భుజగేంద్రిర పొంద సుగంధ ధారలన్
ఏమకరందధార కవితేందిర నేత్రి మరంద ధారలన్
నీమముతోడ కోరుచుట నేర్చెనో ప్రేమరసార్ద్ర చిత్తమై
ఆమహితానుభావ సుధ రాసనధారకు నిత్తు నంజలిన్.

ఉజ్జీవనము

అదిగో! శాత్రవ కాలమేఘములు తోలైనై కర్మమ్రుగా వచ్చె నీ
ఎది నర్దిష్కృత ... మా కేక భగద్దివ్యాస్త్ర జాలమ్మె — నీ
పువువిల్ పూనము ... కొనగదే పుష్పాస్త్ర! శీతాద్రి సం
భవపై నీకుసుమాస్త్రము ... తపోభంగంబుగా నెచ్చెలీ!

అనుచున్ దేవసభాంతరాళమున నాకాధీశుడే చేరియై
నను ప్రార్థించిన పొంగి నాహొగరు మిన్నందెన్ గదా! క్రొవ్వె ఆ
డిన మాటల్ తలకెత్తి పోదువు — పొంచి వంగ లేదెవ్వడే
మనినన్ నామెంర నేడు గర్వ మిటు మాయామానసురన్ చేర్చెన్!

వల దని యెంత చెప్పి ... తలపోసినానే యొకింత నీ
తలపులు సత్య మయ్యె జపదాయుల గెల్చినరీతి గెల్వగా
వలసను నంబు నమ్మి ... పై నరుదెంచితి — బుద్ధి వచ్చె — ఓ
చెలి! ఇక ప్రాణమున్న ... నిజపుటుసుల్ గణింపగన్.

ఎడసెడ దుర్నిమిత్తముల నెట్టెద కుంది కుమిలించి ఓచెలీ!
తడబడు గుండెతో నెదురుదారులు చూచెద రెప్పలార్పకే
రొయిదీకము తప్పి నిల్చి — తడవో కలకాలము — మాను మింక నా
యెడ గలయాస యీసమసు ... బంధుల్పడునే ప్రియుండు డికన్?

అడుగుల కడ్డు వచ్చె తడియారని కన్నులతో కపోలముల్
వెదవెడ వెల్లనై నొసను వీడగ వీడుటకొప్పనోని నీ
రొదదను దిద్ది 'ఉన్న యటులే చను దెంచు ధరింపలేను మా
కడ నిలువంగలేని క్షణకాలము ... యుగమ్ములో ప్రియా!

తీరక రాదు పీడకల యొక్కటి వచ్చెను రేయి — చెప్పగా
నేరను ఘోర మైనది! వినీలతమాల నికుంజ వాటిలో
చేరినవేళ నావలపు చేష్టలు తీరకమున్నె దూర మై
నారము పోవగా వలదు నాథ, యటం చెటు లడ్డినావొకో!

సుమబాణమ్ములతో జగమ్ములను విస్ఫూర్తిన్ తగన్ గెల్చి నే
నమరేంద్రాసనరక్ష నేయుదు గదా! అస్మత్ప్రభ ప్రాధికిన్
సమమే లోకములోన నున్న దని యెంచున్ గర్వినై పోతి — వా
వ్రిమదం బంతయు భగ్న మైన దిక దీర్చన్ శక్యమే కార్యమున్!

నను గని నవ్వుచున్నది వనం బొక యొప్పిన నవ్వు నేడు నా
మనమున ధైర్య మొక్క యణుమాత్రము నిల్వక జారిపోయె నీ
ఘనవిలు చేత నిల్వక భగ్నాశల మైనదో యేమొ! ఇట్టి నే
నన్యతర సాధ్య నీకు పరమాత్ముని శాపస్ఫూర్తి మాన్చితే!

ఆలోకింపక యున్నె నర్తెసల పొంగానంత వాసంత లీ
లాలాలిత్యము సుస్మరించితివి — ఉల్లాసంబుతో కాననం
బీలీలన్ భవదీయ దివ్య విభవోద్వృత్తిన్ నిరూపించె నో
యీ! లోప మ్మొక యించుకైన గన లేనే లేదుపో నీయెడన్.

ఎంత మహోగ్ర మీతపము! ఎట్టి మహార్థము కాంక్ష చేసిరో
అంత మహేన్నడో ఎఱుగ నాపరమేశుడె; అష్టసిద్ధు ల
త్యంతము నిన్ను చేరను గదా! ఇది ఎందుకొ? మహాత్మ్య! గ
వ్వంత విలాసమూ నిజ నిరామయ ధారణతోన్ పరీక్షయా!

జీవన పుష్పసౌరభము చిత్రగతిన్ పటుమారుతము మయ్యో — నే
హా విపరీతమై విధి వివాహ దరిద్రినిగా నొనర్చె బా

ఘా విపినాంధకారమున దాపలు మూసి దగాగ్ని పెట్టె దే
వా ! పగ తీరి యింక సిరసాధి మరెన్నిటికో దయామయా!

కమ్మని తావి గాలి తరగల్ తల కెత్తిన మోయు లేని భా
రమ్మున మందమంద మధురమ్ముగ సాగుచు వచ్చి మార్గమ
ధ్యమ్మున సర్వమున్ పులక లొందగ జేసెడి — సృష్టిలోని ధ
ర్మమ్ముల విప్పి చెప్పు చతురాగ రసాంబుధి వెల్లిగొల్పెడున్.

ఏ రెయి నుండియో ఇదె నవేంపు సుధామయ రోచు లీనవిన్
ప్రాయపు వెన్నెలన్ వలయు శాంతమెదు — సీతాలిసంజవేళ—నో
హో యిదె వచ్చుచున్నది మహోన్నత భక్తిరస ప్రపూత హ
ర్షాయిత లోచనాంబురుహ అగ్రిత సూజ మనోహరాకృతిన్.

ఈ మహనీయ గాత్రి మధురేక్షణ హస్తములో నటించు వి
శ్వాముల పాదపద్మ మృదుచాలనలో వసియించు చాలులో
కోమల ప్రాణమున్ దివిజకాంతల కోమలకంఠ లవ్రభా
స్తోమము నిల్చియున్నది విశుద్ధ మనంబిక పల్లవించెడిన్.

మానిత హస్తయుగ్మ మధుమాస మహోదయ పత్రపుష్పమా
లానవవాసనాళవారి నాట్యము సేయు మహేశు కంఠ సీ
మన్, నిజనాట్యభంగిమ సుమాసతి నిల్చి శుచిస్మితాంబుజ
శ్రీ నవకమ్ములన్ కవిన చిత్తజు డంతట నెక్కుపెట్టెడిన్.

శ్రీ పిల్లలమర్రి హనుమంత రావు

సమాధానం

ఉత్తుత్తమాటలక ఓ భామా!
ఉలికులికి పడతావ యాడైనా!

పొరుగింటి పుల్లమ్మ పొంగ కేత సామాన
పొడుపుమాటలు చెప్పి పల్లగీసగ మాసె...ఉత్తుత్త.

పల్లెరోజులవల నాడు వడుసు అందరు గూడి
పాట పాడగ నేను పదిమందిలో రొమ్మి...ఉత్తుత్త.

పొద్దు గుంకినవేళ పల్లె కొప్పెబడును
బుగులు కోతా తాను పక్కనే నడిచింది...ఉత్తుత్త.

సరసముగ దంపతులు ము[illegible]తోటీ వుంటె
మూసి ఓర్చలేరు మువ్వన తీపిజలం...ఉత్తుత్త.

ఎవరు?

నాకు తోడెవ్వరోయీ?
కటిక-చీకటి కాటికావరి
భీతి గొలిపే బ్రహ్మరాక్షసి...నాకు.
విరహతాపము వేడిగాడ్పులు
రెచ్చగొట్టే రమణీరూపం...నాకు.
స్వార్థజీవులు వ్యర్థచింతన
కొట్టుకొచ్చే కాలవాహిని...నాకు.

కలికాఠిన్యం

కానరాని ఓ కలికాఠిన్యం
కాలిడ బోవర కర్దమభూమిని!

పాలనీ మరపించి విషమునే త్రాగించు
పూలనీ భ్రమపెట్టి ముండ్లలో నడిపించు!
వెలుగనీ మరిపించి చీకటుల ముసికొల్పు...కాన.

శిఖరాల కెక్కించి పలురాల పడగొట్టు!
శాంతితో జోకొట్టి చింతతో చెడగొట్టు!
దరిజేర బోధించి చెరలతో శోధించు!...కాన.

శ్రీ పోలూరి ఆంజనేయ ప్రసాద్

ఆ స్థ

తావకీన హృదంతర వ్యాపి
నిర్ఘృణము మత్ప్రణయరేఖకు
మామకీన మానస్సరోజము
ధామము భవదాశ్రిత భక్తసరికి,
తావకీన శుభాంగరక్తిమ
దాత్రిజిల్లిక మద్విహాయసమున
మామకీనము గర్జనము, సుమ
నో మనోజ్ఞము స్వప్నమయూరికి,
తావకీన ప్రసన్న దృక్తతి
తారకలు మద్గగన వీథికి,
మామకీన ప్రహృష్ట హర్షము
కామితము నీహృదయవాటికి
కేళి విహార విహంగమిత్రీ!
ఒక్క నిట్టూర్పిచ్చి పోవే!
ఈ యక్షుని గుండెలోపల
నీ కులాయము కట్టుకోవే!

ఒ క మా ట!

[వినుకొండసీమలో మదపంచిపాడు అనేచోట వెలసిన
ఆంజనేయ విగ్రహాన్ని చూచినప్పుడు]

ఏలా! బాలాతపమ్మని తెగిరి రొమ్మిగిరి
చుంబనోత్కర్ష పెల్లు త్రచ్చుకొని పొంగి
పొరలినది యించుగుండి కొప్పూరద మిచట
నిలచి చేసైగ సేసెనంటే! ఆ దేమి!

కొందరు చెప్పుకొందురు రిపుగో మరి నీవు నిశీథి వచ్చి ర
మ్మందువటే, త్వదాశ్రితసుమావలి కొన్నిటి ప్రోవు చేసి యే
యాంచను మిన్నరయా తెలుపు పంచ భవద్రచనాభిలాషులన్
అందరి కీరసజ్ఞసుమహాత్మ్యము లేదో! అపక్వహేతువో!

అచటి శరన్నవోదితవిహాయసగంగ ఝరీసుధాచ్ఛతా
ప్రచురముహారిన్మహుర్నిద వారిదశీతలసన్మనోజ్ఞ మా
రుచిమదపాంగరాగరసరుద్ధము తారకసత్రగోళమా!
సుచరిత మయ్యయీ పురుషసూక్తము చెప్పగ నన్ను పిల్చెడిన్.

స్వామీ, మామదమంచి పాటిపాల మాస్వాదించుకాంక్షొన్నదీ
తేనె మాధుర్యము గడ్డకట్టె ననుకో, కాసన్న మాబీళ్ళలో
చేమంతుల్ పసిగడ్డిపూలె యనుకో! స్మృత్యర్థమే మంత్రపు
పూపొడ మ్మది, లేక విచ్చిన గదా, 'వ్యాపారి' నైయుండుటల్.

ఏహేలాగ్రమ్ము కి కైలెద పొంగి వచ్చి నీ
దివ్యరూపమ్ము నెత్తిన ధరించె
ఏ మందపవన మర్థించిరో ప్రత్యూష
ప్రణయి మానసగీతి పాడి నిలిచె
ఏచళుక్యశ్రరాంధ్ర నృపజయాంక మ్మిట
శతకోప మంది శాసనము యయ్యో
వీనపాషాణవాహిని నిండుకన్నీట
తావకాంఘ్రియుగమ్ము తడిపి పోయె
ఎందుకో యుంద రీగడ్డ కేగుదెంత్రు!
అవును పో మాప్రబుద్ధబుద్ధానుగక్తి
పొంలిచి, చెట్టయి, ప్రేమాసయి మొగ్గ విచ్చె
చింత చిగురంత కోసి తెచ్చికొనుటకని!

భాగవత ప్రశంస

అవి దక్షిణించుకొనెన్ గజేంద్రకరుణాన్యాయాపార పారీణతా
ప్రవిముక్తామలవేగగామి, హరిశుంభద్భక్తి సంభ్యంచితా
సవిలాసమ్ములు, దైత్యబాలక విపత్సస్తోత్ర పాత్యక్రియా
నవతాఖ్యానము లాంధ్రభాగవత కన్యాపాద మంజీరముల్.

లలిత సరస్వతీమకుట లాంఛన చంద్రకలాభిరేఖ, భూ
స్థలి డిగి వచ్చి సర్వజన సంస్తుతమై తనరారినట్లు, కో
మల సరసార్థగుంఫిత సమాసశరన్నవ చందిరి చంద్రికా
వలి దళుకొత్తు భాగవతభారతి ఆంధ్రరసార్ద్రమై చనెన్.

ఒక బృందావన వేణుగీతము జగ మ్మూర్ఛించు నుద్యేల — తా
వక హృత్పద్మ వినిస్స్రుతార్ద్రమధుకావ్యాలాపన మ్మారకీ
వకలమ్మున్ మన మావరించినది, విశ్వామ్నాల నీకైన, మా
మక హస్తద్వయ మెట్టు లూటఁ దనిక సంసారమ్ము దూరమ్ముగన్.

అది శ్రీవత్సము కాదు కాదు దయ పెల్లై స్వామిహృద్వీథియం
దుదయం బైన మహానురాగలహరీ వ్యుత్పన్న పాథోలవం
బది పైకుబ్బినదోటు మచ్చవలె, నీయం దంత వాత్సల్యమై
నది కావచ్చు రసాత్మ లియ్యరకు సామ్యం బేరదా నిత్యమై.

ఈ మందానిల మెంతవిష్ణరము! కాదేనిన్ యదూత్తంసు వం
శీ మాధ్వీకరసోద్ధ మైక సుషిరాశ్లిష్టస్వనాకృష్టమై
కామించెన్ నిగమాంతబోధనకళా కౌశల్యతుంగోత్కలల
శ్రీమద్భాగవతాచ్ఛగాన పృథువీచీడోలికా సఖ్యముల్.

లలనామోద రసప్రసంగ దణ వాల్లభ్యంబు కంఠంబు, వా
డలవార్చెన్ రఘువంశ మేఘము, సహాకృష్ణూర్తి మంత్రమ్ము, గం
ధిల పారీంద్ర మృగీమదాగురుహిమానీ చందనాంగీకృతమ్
కలకంఠ స్వనకావళీన కృతికాంతాళీవ మెట్లోయ్పనో!

అద్వైతామల పుష్పగుచ్ఛభరమై వ్యాకీర్ణసాంఖ్యాది, యో
గద్వారాధిక శాఖమై, యుపనిషత్కాండాతిసంపూజ్యమై
సద్విద్యా ఫలసత్ప్రకార శుకనిస్స్వానస్ఫూర్తమై పొల్చి, కృ
ష్ణద్వైపాయన పారిజాత మెటు లాంధ్రక్షోణి నాటించితో!

పోనీ తెమ్మా! ఇఁక పూర్వాంధ్రకవితా భూమిస్థలిన్ దున్ని, యో
గ్నైనన్ సస్యము లైహికేతరములున్, శృంగార గాథాప్రథా
నానమ్ముల్ కొలిపింటనావు హృదయాహ్లాదోద్యోగంబు పండించి వా
రైనన్, తెల్గులు దేశమాతృకలుగా నానందమున్ గొందురున్.

జలజంబాలు నా హృదయ చంపకసూనము లింత నీకునై
పిలిచి ద్వితీయ పాదపదవీ సఖతాస్థకృతాభిషిక్త, తుం
దిల మధుపాత్రికల్ పరిగణించెదవో; అటు గాక నిన్ను ప్రహ
కలన వినూత్న భాగవత కావ్యము లింకను వ్రాసికొందువో!

శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్య శాస్త్రి

బృహదీశ్వరాలయము

వామపార్శ్వమునందు వెన్నెలల
వాసనలు చిలుకుచును ప్రోయునది
కన్నె గలధుత్తూర కుసుమమా,
నటరాజ సచ్చిదానంద దీపమా?
వేదస్వరూప మహాశిఖరమున
విఖ్యాతచంద్రికల నిలుపునది
వెలుగిడెడు వెన్నెలల ప్రాణమా,
నటరాజ విజ్ఞానదీపమా?

నర్తనలవీథిలో విహారి
నాదమాలసంతోష సౌందమునగు
నాట్యప్రియుని యాభయము జానమా,
నటరాజ ధరోత్త్రపదేశమా?
నృత్యోత్సుకతతోడ పద మిడగ
నియమజ్ఞతలతోడ మెలగునది
నిరుపాధి వైయున్న గుణ్యమా?
నటరాజ వైరాగ్యనియమమా?
ఆజటాజూటాల లోనుంచి
అందాలతో నాట్య మాడునది
ఆవృత్త దని పిల్చు స్వేయాయా,
నటరాజరా గార్ద్రిశేఖయా?

రా గి ణి

నీ సుఖాంబుజ కోశమందలి
ప్రేమరజమును క్రోలి పరా నని
పొంచియున్నా నిన్నిదినములు
పూర్ణ నిర్ఝరి వాలిపోవగ రాగిణీ !
కాంచినాడను దివ్యవీథుల
సంచరించెడు ధవళమేఘుని
ఛాయలందున నీముఖంబున
సాంద్రరాగము లంకురింపగ రాగిణీ!

దక్షిణానిలమార్గపంక్తుల
యక్షిణీసఖు మరునివాక్కుల
దివ్యపాలిక వెలుగు జూపగ
తేరిచూచితి చిత్ర మీవని రాగిణీ!

శశిముఖానికి మేలిముసుగును
వేళవాటిక మేఘుచే నట
చేయవలె నను వాయురీతిగ
చేరివాడను నిన్ను గాంచగ రాగిణీ!

నీముఖాంబుజ కేసరంబుల
నియమసంశ్రితకిన్నరీలత
మెలగి చనగనె వింతశోభలు
మిన్ను ముట్టినవిధము లందెను రాగిణీ!

అలసంబున నీవసంతజి
శాంతమండలి హేమభాస్కరు
వదనమండలి తూల మేఘుఁ
వారణంబుల తొంగిచూచెను రాగిణీ!

కృష్ణమృగమది మబ్బుచాయల
క్రీడ లందగ జాము రాతిరి
సతికి నంత ద్వితీయ చంద్రిక
సరస మెండెడి తేజ మొలికెను రాగిణీ!

నీవుమాత్రము మద్యచోమృత
వినదధారల సంగతితో
త్రావుచుండెడి కోర్కెఁ జూపగ
త్రాస మెల్ల నిగూఢ మాయెను రాగిణీ!

కేతకి

పూవనంబం దున్న మంచికేతకి గుబాళిం
పూర్తిగా నామనసు పొంగిపోయినది.

వెన్నెల నిమిషాన మిరుమిట్లు గొలుపుచును
మెరపుకన్నియ తోడ మెరసినది యీ వేళ.

ప్రళయ కాలోదగ్ర వర్షమేఘాదులే
బయట అంత చీకట్లపాలు కొలిపించినవి.
మొగలిరేక స్త్రియా మొగుల మోహంబులో మునిగి
విడిచి కస్తూరికమ్ము వెలుగుతో విరిసినది
అరజోదగ్ధ వానంతరమై పుష్పంబు
వెలుగుచాయల మించి విరిసె విహాలోకాన.
ఆకాశవార్ధిలో సందగించె సువరుడు
భూలోకనిలయమ్ము పూజించినది వధువు.
మిన్నుమన్నులు కలిసి విహరించి రహస్సులో
ప్రేమఫలమును గాంచి ప్రీతి పూర్వకముగా
ఆనందబాష్పమ్ము వసతరిల్లగ జేసె
శ్యామసోదరుడైన శమితమేఘస్వామి.

స్వప్నకన్య

అశ్రాంతవిశాలోచన మదీయాహ్లాదరేఖావళిలో
వాక్ ద్రాక్ష మధుస్రవంతులు సుధావారిపూరము నింపగా;
నా కారుణ్యపయోనిధుల్గనిన వీయామంబులో స్నిగ్ధహా
రాకాచంద్రికల సమ్మదంబు గొలువన్ లావణ్యమాలాకృతిన్.
ప్రేమోన్మాదము జూపుభావము మనఃప్రీతింగ నంజూపురే
ఖామాధుర్యముతోడ పద్మముసు, కాకం బోయి విస్మరమై,
ఆమాంగల్యవిలాసముంగ నెను ప్రేమఃశాలత్రానంబుతో
నేనా వల్లినరీతి గన్పడగ నా హేమాంగి సాంధ్యావనిన్.
"ఎవ్వరు నమ్మరోయి; ఇట నెవ్వరసత్యమధుప్రవాళాల దా
యుక్షపదోహదంబుల విహారముగంగని నమ్మినారు; నీ

దివ్యపురుషోత్తముల న్వదలి మాన్యుడవై యొకచో జరింపుమం"
చివ్విధి పల్కగా సుమవనేందిర, మానసగీతి యిట్లనెన్:
"ఈసమయంబునందు ముకుళించిన మావిసుమాల నెల్ల ప్రో
జేసినప్రౌఢ వైతివి, వశీకృతు వయ్యె మధువ్రతుండు; రా
గాసవమాధురీలహరి నందుచునుండ; అరాళికోరకన్
గాసిలిపెట్ట కన్నుఁ దనకౌంక వాఁడు ప్రసూనకన్యకన్.
"కామిని, నీముఖాంబుజము కన్నుల కింపులు గుల్కుచుండ, నీ
యామనిలో ప్రసూనరజ మంతయు నొక్కఁడ స్వీకరింపగా,
నీమధులక్ష్మిపుత్రుఁడు మహిన్ రమియింపగ నాకలోకపో
తామృదువీచిక న్విడచి భ్రాంతుఁడనై యరుదెంచె" "కాంచినన్"
"పరిణతవా, చెలీ!" యనిన బాల హసించె మదీయరాగసం
గరమును తా నెరింగినటు గౌరవ మొల్కఁగ; నామనోరథం
బెరసెడురీతి గన్పడగ, నామెను జాతక మందహాసమున్
కర మనురక్తితో విరియ కల్పనజేసితి నాముఖంబునన్.
కారణ మేమి లేకయె పకాపక మంచు లతాంగి నవ్వె; ఆ
కారము మారె కొంత; నముఖంబున నుండగ లేకపోతి, చం
ద్రారుణబింబ మండలి కళంకము మేఘవసానమందు శో
భారమణీయ తేజముల బారున దాగియు వెల్వరిల్లెగా!

శ్రీ బాలాంత్రపు రజనీకాంత రావు

స్వప్న జగతి

స్వప్నజగతిలో ఛాయావీణా
సుమద్రుతము తెవో పాడు నదే!

అంతరాళమున వింతరంగుల తెరలో
అలసాలసమై తోగునవే!
రెప్పపాటులో కోటికోటి కళ
రేఖ లాశలకు నేగునవే! — స్వప్న జగతిలో...

కల్పనాకృతులు కథలు కథలుగా
కదలి మెదలి చెలరేగునవే!
జన్మజన్మగతస్నేహమాధురులు
ఝురులు ఝురులుగా మునుగునవే! — స్వప్న జగతిలో...

జాడజాడలుగ జరిగిపోవు నా
నీడల నా ప్రియు డేడో!
గురుతుచేసుకొని కన్నుమూయగనె
జరిగిపోవు నెనీడో! — స్వప్న జగతిలో...

మధుమాయ

మ్రోగునె మధుమురళి!
హృదయములో మధుమాయా! మ్రోయునె!
అంతరాళమునకు సాగి, అలసగతిం మ్రోగి మ్రోగి,
ఆవళి పదము రాలిపడిన
వాకౌతంత్రీ లపనపైన! మ్రోయునె!

కదలికని సోయగము,
నిదురలోనొ నీరవతనొ
కారుచీకటుల కౌగిలి
కన్ను మూసి సురిగిపోను!! మ్రోయునె!!

మరల మురళి పిలుచునవే!
తరళమధురగీతు లెవో!
రాలినఆశాతంత్రులు
తూలి కలిసి మ్రోయుగోరు! మ్రోయునే!!

నీరవరాగజలధిలో, నిబిడనిరాశాంబుధిలో
తేలి తేలి ఉదయించువెలుంగుల
తీయని అలలతొదలో
మ్రోయునె మధుమురళీ!
హృదయములో మధుమాయా!

మేఘదూతసంచి

అమృతమధురజీవనదా! జలదా!
అలకాపురి చనవోయీ! నా
చెలికి ప్రణయసందేశము
అలకాపురి చనవోయీ! అమృతమధుర!

ప్రణయదూతవు, ప్రాణదాతవు,
విధురహృదయ సంయోగవిధాతవు!
రామగిరివనుల శోకమతాపనిగ,
సేమ ముంటి నని చెలి కెరిగింపుమా!! అమృతమధుర!!

సర్వసహ్యాద్రిపై ధర్మదీప్తులా
చంద్రికలల విహరింపుమా!
సాంధ్యరాగముల సంధ్యాసానువుల
చల్లదనము గ్రహియింపుమా! అమృతమధుర!!

కొండ కొండ నీకొండి మొరవులో
దండ దండ మల్లికలు!
కొలను కొలను పద్మినీ దళవులో
కెలన కెలన కాంతికలు! అమృతమధుర!!

ఉజ్జ్వల శంపాశఖ! చన వోయీ!
ఉజ్జయిని గనవోయీ!
మహాకాళదేవాళి సీవాళుల
మాధుర్యము గొనవోయీ!
సుందర రమణీకుంతల ధూపను
గంధము చవిగొన వోయీ!

ఉజ్జ్వలశంపానఖ!
గంగావిమలతరంగభంగగతి
గళగంభీర మృదంగ మొలయనీ!
హిమశైలముపై కిన్నెర కన్నెల
వరనర్తనముల వఃశీరదముల
గంగాధరు హృదయంగమ గాథల
గళగంభీర మృదంగ మొలయనీ! అమృతమధుర!!

పూలతరుల, తీవలపై, గి .
తాలు పాడు మధుపాళికలు!
తండతండములు, తామర కొలనుల
తారెడు తరుణదురాళములు!
నిండు గళముతో వురివిడ, పాడుదు
ఆడెదు మత్తమయూరములు!
నిత్య వసంతము, నిత్య శారదము!
అమరధామ మహాకాళనగరి!! అమృతమధుర!

శ్రీ చెరుకువల్లి జమదగ్ని శర్మ

మథనము

ఇంత యాశాపూరిత హృదయము జేసి
మాట వినుమంత పదలేని మాని జేసి
సర్పమునకన్న మెండు రోషమును బోసి
నెత్తిపై నిట్లు మరిమరి మొత్తె దేల!

ఎన్ని మారులు చెప్పినా నేను నీకు
నా మనస్తత్వ మిట్టిదో నాయనా! ర
వంత యేని కదల్ప కల్పాంతసాగ
రము విధంబున జగదుపద్రవ మటంచు!

వినవు, వినిపించుకోవు, నీ వెర్రి నీది!
మాటిమాటికి నవమాన మందరములు
నా మనమ్మున ద్రోయు దంత నటు లిట్లు
హాలహాల నుడి యేమి నీకంత రుచియొ?

ఇంత సునిశితహృదయము గావించి గాని
నీ మహత్త్వము చూపవా యేమి దేవ!
నిత్యమును నీదు ప్రేమను నృత్యమాడు
పన్నగమును నన్ను నెత్తిపై బాద నేల?

ఈ పరీక్షలు నామీద నేల దేవ!
స్వల్పమతి నేను, నీవో సర్వజ్ఞుడవును,
నాకు నీకును మధ్య నంతరము మెండు
నీ సమానునితో నేయి జేసికొనుము!

హేల హేల ముగ్ధవిరచిన యనఁట నమ్రత
మును దొరకు నందు నీ సుకృతములను జేరి
దోఁకి యదేమి తలాడింతువో యనంత!
నా మనస్తత్వమును బట్టి నమ్మజాల!

ఇందుకే నీవు నన్ను శోధించెదేని
యీ విశాల హృదబ్జ మర్పింతు దేవ!
అప్రకటనంపద కేను పోరాడ స్వామి!
శాంపి సొగసును జాకెది చాలు! చాలు!

నా మూర్తి

దర్పణాంతర ప్రతిబింబ దర్శనమున
నన్ను నే జూచుకొంటిను; కన్ను పొడిచి
క్రుంగిపోవ ద్రోయునట్టి జుగుప్స కలుగ;
నీ యనాకారరూపు నా కేల కలిగె!

సహృదయు హృదయము దర్పణస్థము నదీయ
మాత్మ సౌందర్య మన్య లభ్యంబు గాక
నన్ను మించెడివాడు లేడన్న గొప్ప
స్థాన మిచ్చెను కావ్యవిశ్వంబునందు.

సరససహృదయ మనోహరంబునకు దగిన
యిట్టి హృది యింత రూపవిహీన మైన
దేహమం దేల చొచ్చె! మదీయ రూప
మెంత మాత్రము బాగున్న నీ జగంబు
సర్వ మేలెడు నాదు రాజ్యంబు గాగ!

నా కవిత్వము, సహృదయలోకము గ్ర
హించజాలు నట్టిదట! నన్ను వరించి
తేజ మాముఖమందు వర్తింప విధాన,
కురకయందు దైవాల శంకజమూర్తి.

ఈవికృత మైన రూపు నన్నేమి సేయు?
మంగళం బయి సత్యమై శుభద మైన
సత్కళా భాసమౌ నవ్యవిశ్వంబునందు
మన్మనస్తేజము భాసమానమయ్యె!
నా హృదయవాసన దిగంతముల నిండె!

శిలా హృదయము

స్వామీ! సామయజుశ్శిఖాజ్వలిత తేజస్స్వచ్ఛ మూర్తీ! భా
మామాధ్వీరసపూర్ణచిత్తజలజా! స్మేరానవాంశు ప్రభా
భాసాద్దీపిత సర్వలోక! త్రిజగద్వంద్యా! రఘూత్తంసమా!
రామా! గమ్యా! దయాపయోధనవలీలా మోహనాకారమై!
ప్రతిరోజు కోడికూత పెంకరంపు గోతము రాయిపడ్డ నా
బ్రతుకున పంచప్రాణములు పట్టి వధించుచు విస్మృతాంశము
స్మృతి గడి గాడి వీడి భ్రమియించిన నాదగు జీవయాత్రకున్
ప్రతిదినగండమై చనెడిపద్ధతి తాళగలేనురా ప్రభూ!
అలతొలికోడికూత వినినంతట సంతసమున్న తూర్పుచా
యల పొలివోవలేదు, హృదయమ్మున వింతగ క్రమ్మె; స్వానసం
ధ్యలకును యప్పుడే గడప దాటిననాధుడు దాటినట్టు లే
మలగిన సవ్వడుల్ హృదయమర్మరముల్ ద్విగుణీకరించెనో!
తెలతెలవారువేళ కను ద్రిప్పి దయాకిరణ మోము ద్రిప్పి, నా
తలపును ద్రిప్పి కొన్నదును తాను చరింపని మోహనమ్ము తో
జ్వలరసముత్తో వెలుగు బాటలలో నడయాడి నన్ను నన్
నిలిపిన నేత్రకోణముల నిండినరక్తిమ శోభ లీనగన్

చీకటిమూకలకు దయను చిమ్మిన నెత్తురుగా గడ వెల్లు చి
కాకలయి నాల్గుదిక్కులను గ్రమ్మిన యక్షరాగ్ని భాసుర స్ఫూర్తి
శ్రాకలితామ్రకాంతులు పుష్కలముగ నిలువెల్ల నిల్చె
పోకిన పుష్పసాయకుల ప్రసరించిన శ్వేత కాంతులు

వెలవెలబారి మోము గను విచ్చిన యట్టి తల నాయనులు
వ్రేలిడి వెళ్లి తృప్తి గనజాలమి తొంగిచూచు శోభ్రాం
టుల బడి యంతలో సనుయదలించి చలించు మిల్లి వడ్డిన
వెలవెలబారి నన్ను గదు విచ్చిన పూవుల చూడబోయినన్

నూదుల వ్రేలి వాడిగల చూపులు, పూపులు, క్రొమ్ముడి
యూదిదోడంగి నే సలిపినట్టి మహాగ్రహమున ...
నూదిన తీక్ష్ణవహ్ని శిఖలో యన నాదెస సాగి ...
పేది తపించిపోయి తను వెల్ల వసించె జమర్చి నిర్వృతిన్

ఒక్కడు పట్టువడ్డ కదు నాంజలి చే వల ప్రాల్చి నిల్చె, వే
ఱొక్కడు జ్ఞాతగర్వ ప్రకృతమహోగ్ర ధియుండగు సాత్త్వికులను
మ్రుక్కిన దగ్గి గోళముల నద్భుత నిల్చె గురించి ...
కక్కట! ఇంద్రియానుగతమై చరించు ఇటుల పర్ణ జ్ఞానముల్

నాపతి గుండె బండ యయి నన్ను ను ఒంటిగ ...
లోపల గంటు పెట్టి కదలున్ కలవాని మనీష నిత్యముగా
పాపము కొండలేను కదలింపను చేతుమ ... నూరకే
లోపలి తాపకుండములలో బడి క్రొట్టుక చచ్చు నంటిరయో!

రాముని స్పర్శ యిచ్చు సకల ఋద్ధి ...
త్రామితశీఘ్రవేగమున నాముడ దూరము వోయి యొందునో
యీ మెయి మేను ద్రిప్పి మదధీశుడు కళ్ళ సన్నలో
రామ! ప్రచండ వేగమున రావుగదా యను గన్న నేనియున్

అది యేమో బాగపాటుగా నవ్వు అన్యాక్రాంతమైనంతనే
రొద లుద్దీపిత సర్వజీవములునై యేకాగ్రతన్ పొంగినన్
కనకన్నేనియు దోమయస్థితియు రాగా జూచి రామాంఘ్రి సం
పన్నా కెత్తలు చూచి గౌతమునిభామన్ బ్రోచు నాథా! గిరిలోనన్

శ్రీ బాల గంగాధర తిలక్

వర్ష!

అవనసీమలన్ నవ్వు భారతి నింతి సొలంగ కాళ్ళపా
రాణి పూర్ణంచి రాళనవరత్నల తీర్చిగ రంగవల్లి తే
జోనిభృతిమ్ము లోకనుల జోలలు పాడ కొంగళ్ళనీడలో
పూనినడించు సుపురవతీ మదిరాప్రమదోత్సవాతిథీ!
చందనగంధ జాటువుల చల్లనిసిద్దుర దోగి లోకముల
పలుక నటించు మేఘపంక్తుల్ కదళించు మొలంగు పైటకొం
గిందని అందముల్ బ్వాచి, కాంతలగంధపుపూత చెక్కిలిన్
దిద్దిన కళ్ళముల్ స్నానము సేవల రమ్యలాంశుజ్వాలా!
కపటుబరవ్వలై మెరసి రా తెలుగున్నసన్నని వాన దిన్ములీ
లు వసికి కట్టుదోమ తెరయై హపణించగ, మెత్త మెత్తనౌ
పవనము శాద్వలాంగరపుపానుపుపై పవళింప, మారెందరా
పవడపు ఫడాక పల్లుకొను భావములై కదలించు స్వప్నముల్!
నీలంపు నీడ లైనయు నీ వనసీమల జారుజ్యోత్స్నతో
జాడలు జాడలై వలపుసైగ అదూశికలై ధ్వనింపగా,
జోడులు జోడులై కలసి సుందరపింఛము విప్పి యాడె నా
వాడలు వాడలన్ బహుళవర్ణసువర్ణసుబర్హిబృందముల్!

వాన వచ్చినయంత జవ్వాడ నొసఁగుచు
ఆటలాడు లేజవ్వను లరిగి రంతి,
కంఠప్రభానిక్వణక్వాణ ములరి
దూసికొనిపోవు మెరపుకెత్తులనుబోలె!
పావడుల వర్షభయమున పోగిఁ జుట్టి
గంగడోలంచ గోశ్రేణి గళము లెత్తి
అరచె ఆజములు జనమూల నరసి బెదరి
జల్లు జల్లున కురియు ఆషాఢసంధ్య!

శ్రావణ శార్వరీ జలదజాలికమాల్ కదలించి వర్షఘుం
ఘోవళి రమ్ము, నీప్రణయురూపితవిద్యుదనూనవల్లరీ
భావము దోప, నీచికురపాళిక సంపగితావిఁగోన ని
ద్రావశవర్తినై మెలఁగి రాజిలెదన్ మదిరామదోన్నతిన్!
సుందరప్రావృషేణ్య దశోభితఘారమౌ సువార్ద్ర వర్షని
ష్యందసమార్ద్రితమై భువి ఒకానొక చిత్రపరీమళానిలో
ద్గమం గమకించునట్టులు సుమీ భవదాగమనమ్ము శోభ చే
యం దనిమోదఖేలనము లారసి దివ్యకశార్వరీచులన్!

కవి

అనిలము శీతలాంగుళుల నల్లన నామృదుకంతలమ్ము త్రుం
గని సవరించునో, అసితగాయనిబాలలు లేవిరుల్ ప్ర
మనసున నింపెనో మెరుపుమాలతివల్లిక లాకసమ్ము ద
క్రొన్ని పరువంపునీలితమేకమ్మున జాల్చెనో నాదు నాలుక
లోన మనోజ్ఞ సుందరత, లోలవిలోలిత లోచనాంచలాం
తానల దీపరేఖ, కటకక్వణనమ్ము, నితింబ సీమలా

క్వాణము, హాస్యసంచలనక్రమవికాసిత కంకణప్రభల్
పూనిరచించుకాంతిపరిధిన్ గిరుగిర్రు, ఆత్మలాసికల్
లోని హృదంతరాంతరసనాలో నటియించిరి జీవితమ్ములో
లోన సుధల్ గానన్ వెలుగు లోచనమై కదలింపరెప్పలన్!
నాయెదలో త్వదీయపరిణామము తోచెను యజ్ఞకీలగా
నాయనిస్వదీప్తిపరమాణువులన్ వెలిగించుకొంచు, ఆ
జ్ఞేయదురంధయామవతి జీల్చుచు మానవకోటి నుప్త జీ
వాయతగర్భవేదికలయందున నిల్చు స్ఫులింగరూపమై!
హిమగిరిసానువుల దొలికి రేఖలుగా ప్రవహించునాయుషో
రమణి ప్రభూతహాసరుచిరమ్ములు నాయెదలోన కాంతి ను
ద్వ్యమలతరంగమాలికల తీర్చితి నీకవితా ప్రసక్తి, యీ
నిను సదాలోన నిల్చితివి నే హిమవత్ శిఖరమ్మునట్లుగా!
రా కమనీయమానసతరంగిణి నవవ్యటమ్మురాళి ర
మ్యాకృతి, నిశ్చలాక్రమజలాయతవీధిక నిల్చి స్మేర తా
రాకృతి, ప్రాశరుజ్జ్వలసరఃప్లవమానసరోజషండు కే
ళాకృతి, రా కవీశ్వరునికంఠములో దిగజారుదానవై!

సంధ్య

గగన మొక రేకు నన్నుగవ సోకు
ఎవరొ పెరుస్తు చెక్కిళ్ళు విరిసినది చెంగల్వ
సంజె వన్నెల బాలరంగు పక్షిణి చెంగు
చీకటిని తాకినది, అందుగా
చిరుచుక్క ప్రాకినది!

వాలునీడలదారి వీక్షించగా రాత్రి
చుక్కదీపపువత్తి సోగయు బాటల నల్ల
నిదుర తూలిననడక గడచుమైకపుకోర్కె
వచ్చునిశలో కరగి నవ్వు శశితో కలసి
సంజెవెన్నెల బాల రంగురంగుల పూల
విరిసింది, కల లల్లు వెలితోటల మధ్య
ప్రాలినది ప్రాలింది తావిగా
సోకినది సోకింది

సంజెపిదపుల యెదవ్ర కదలి అంచుల విచ్చి
సంజె పక్షి చెరగు ముడవలో తుల మెరసి
యీటిపొంగలనిదుర రౌద్రగా ప్రాకింది
బాటు రెక్కలనీడ బరువుగా సోలింది
సంజెవెన్నెలచాలు స్వర్ణస్వప్నద్రాఘిమ
వయసునమైక ప్రభీర కరగునమ్ముల తెం
గగన మొక రేక కన్నగవ సోక

శ్రీ బొడ్డు బాపిరాజు

నిరాశ

మన సొక యెడారివోలె, శరణు కుటీర
మట్లు సర్వశూన్యమ్ముగా నయ్యెగాని
అనుపకము లేను తీవ్ర ఝంఝానిలమ్ము
లారనివి పాదఘోరగ వానలముల
నీకరాళచ్ఛాయమూ అక్రమించుకొన్న
వెడద రెక్కలు విప్పి నల్లదల దాని

శీత[illegible] గంధించు కోనల
బ్రతుకు బ్రతుకెల్ల చీకటి బాట దిగును!
అర్థరహితమ్ము లగు ఘోష లనవరతము
హృదయమున మారుమ్రోగి [illegible]
[illegible] దేవతా [illegible]
ఘాతమువలె [illegible] ప్రకాశముగ జేయు
లోన [illegible] జ్వాలలే [illegible]
[illegible] ప్రకృతి [illegible]
[illegible] చూపమ్ము బాటు
[illegible] గీతాలాప [illegible]!

దసరా

[illegible] సమ్మతులతో [illegible]
[illegible] శ్రీ [illegible] జయా
[illegible] నిరాంగ్రసం
[illegible] ప్రవర్తింతు [illegible]
[illegible] శ్రీ ప్రతాపోజ్జ్వ
జ్వలనోద్దీప్త [illegible] సౌభాగ్యమూ
[illegible] సాగుచుండోవ నీ
తెలుగున్ [illegible] నేను [illegible]!

[illegible] సరస సాహిత్య ప్రభాసాది వి
ద్యా[illegible] తలన్ పరీక్ష [illegible] చు నా
భూ[illegible] స్థానములన్ బహూకృతులు [illegible] చల్లారు ము,
[illegible] పొందుచుండి [illegible] కేదాదికిన్

కత్తికిని చేయి కడిగి రథముతాల మస్త్ర
నీపరాధీనజీవన మెప్పు డబ్బె,
నెంచుకొననట్టి మాయాంధ్రు డెంతకత్తి
విజయదశమిని ఖడ్గపూజ జరపుకొను!

మధురయాత్ర

అనుగత వీచి కాంధ్యసిరసాకృతియై ప్రవహించు కృష్ణవా
హిని తటిలోకతీరముల కేతలపో తెరచాప పట్టి నా
ల్గిన అనుకూలవాయుగతులన్ నడిపించ అనాతయాత్ర సా
గిన దది పూలనావ మరిగించుచు తావుల నన్నదీప్సలన్!

తరలిన నౌకతున్ కొంగుచాపలు తీర్చునా కొనుదాఁ దిశా
వరణ మలంకరించెనీప్రభాప్రమదాంబర ర్వదిద్వయా
వరిని సుధాప్సరస్సలవనమ్ముల చల్లని నాలుగువీథులన్
మెరయు సరంగు తేటిపదముల్ పాడుచున్ వ్యానయుం ఘటించు దులన్

అతిసుఖసుప్తి తేలిపొగు నై కదంబవని తీరభూజముల్
ప్రతతులు చాచిపట్టినకరమ్ములన మలయించి ద్రాక్ష సు
స్మితములు దట్టముల్ తెలుగు సీమల చిత్రము లౌను తెప్పఁకన్
జతపడి నిల్చి రాయుత్తిగిలి పథగమ్ము తెత్తుగాఁ!

అలయక దిక్పరిధ్వనకము లై జలదాగ్రాముఖరంజన ప్రశేలు చు
క్కలప్రతిబింబముల్ నిగిడి నైరవళంక గిలింతచోట్ల ని
ర్మల జలగర్భముల్ ప్రకృతిరత్ననిధుల్ పెకలించి తెప్పలా
ద్ధ్రులమణిమౌక్తికాల్ దిగుమతుల్ సలుపుం దగు సాంగనీములన్!

శిథిలము లై క్రమక్రమము విశీర్ణము లై కొడిగట్టుచుండు దీపికల్
ప్రథమము పోనుపో నరుణాభరశ్మిగుచుల్ నవసుంకుమ ప్రభా
ప్రతిమలు, ప్రత్యూషాబ్జభవళమ్ములుగా నగు వేళ
పథములు శాద్వలస్థలులు పచ్చవిశాలకసాలు దాటుచున్

భువనానాంతముల్ వెలుగుపూతలు పూయుచు, శతాంతమంగళా
రవముల దిక్ప్రభూజ మెదురై కుశలమ్ములు పల్కరించె; ఆ
సవనసుమార్ఘ్యశ్రీసౌరభ్యము లోసంగ జలాధిపతుల్ పరీతుళ
త్పవనములన్ తటీపకళి వాటి ప్రసూనచయము చెంత్రసర్పగా.
శ్రుతి స్మృతులార్ద్రశబ్దముల పుచ్ఛవిమజ్జలవీచికయ్యలం
దతి సుకుమారవృత్తి జనుపాని పల్లెలు పట్టినమ్ములం
బ్రతినముసమ్ముననస్ విరుగబాటున జూచు ధరాధినేత లా
శ్రితు లయి వచ్చి అంజలి రచింతురు తద్రుచిరామృతాప్తికై.
అభినవమాధురీమహితమై హృదయంగమ మా తదీయసౌ
రభము దిగంచలమ్ములకు ప్రాకుచు పోయి పురాస్మృతుల్ పునః
ప్రభవము గాగ సంకుచితభావతమోవృతు లెల్ల స్వర్గస
న్నిభము లొనర్చి నిల్పు భువనేశ్వరి ప్రేమమయంపు పూర్పగా.

పారముల శేనికవితాస్రవంతిలోన
చిరరసస్థాయి జీవనతరణి దరలి
మధురయాత్ర సాగింపు నో మనుజలోక
దేవతా, నిత్యజగదేకదీప, జయము!

శ్రీ వట్టికొండ రంగయ్య

భవభూతి

తావకపూత రాసచరితమ్ము పఠించి పఠించి, తన్మహ
ద్భవము మెచ్చి మెచ్చి తనచారగళోన్నతను వాని యయాని. హా
దావహాళీమాంశుపటిమ సల్లిన పద్య సుమస్రజమ్ము నీ
పావనకంఠదేశమున భక్తి సమర్పణ చేసి మ్రొక్కెదన్!

మధుమధుర ప్రసిద్ధపదమంజుల మండిత, భావస్ఫురణీ
ప్రథిత రసానుబద్ధ, మృదుపాకసమన్విత, ప్రౌఢిమ సమా
త్యధిక, ధ్వని ప్రఘోష యగు త్వత్కృతి తావక తానభావనా
భ్యుదయ రసాభిషిక్తమున ప్రమోదము దిగిచ్చె ప్రాణదీపికా.

ఎందరు సంస్కృతాంధ్రకవులుండగ కైతను చెప్పలేదు? నీ
చందమునందె హృద్యంతర నిసర్గ సవర్త పరిభ్రమ తృష్ణా
స్యంది పదప్రయోగమృదుసౌరభవృష్టి గిరాం సతీమణీ
నందన మంజువాటి కవితావ్యవికాస సుసంగితే రుచుల్!

నీ వ్రుడు నాటకత్రయము నే నొప్పుడైన పఠింతునే ఏ
దో మనసేమో సుఖమొప్ప పఠింతు గదమో సుఖమో కాక మోహమో,
ఏమొ ఎరుంగరానిగుణ మేదియొ మున్గున చేసి నా రస
స్వనము తన్మయత్వమున చిత్తము పిండుచు ద్రాక్షచేసెడున్.

తొలిపసుపంజ చాయలకు తొంగలిరేకుల విప్పుకొంచు చూ
పులకలు గంధవన్మల్లె పసపుల్ నవకించ, పసిండిమంచు ము
త్తుల జల్లికమ్మ లాడ, వలపుల్ పరిమళించు ప్రసూనకుట్మలం
మ్ముల కవిసార్వభౌమ భవభూతి సహాంబుజపూజ సేసెదన్!

వసంతర్తువు

ఈ మధుమాసశోభ కిత్త్ర లీలా గ్రొన్ననాలనుంచి చిం
తామయ మైననా మనసు ఉపసనోహర భావనాపటు
త్వామల మయ్యె, శ్రీప్రణవనాంతు రాతిజా వనవాడు నైనవ
స్థానము చంద్రచంద్రికలు తుంపరలై వికసించు మైవడిన్.

చల్లఁ బిల్లతెమ్మెర నిశాకుసుమాంగిని మేలుకొల్ప మె
ల్లెల్ల విభాతదూతి పచరించిన నీవన గాన్పులోఁ యానఁ
బీళ్ళపయిం గమించి, వనవీథి నటించి, సుగంధసాంద్రమై
ఉల్లము పల్లవింప తను పుత్సుకతన్ గగురింప సోకడిఁ.

పలుచని మంచు మేల్ముసుగు పాయఁగ ద్రోచి లతాంతాంగులన్
మలయసమీర దక్షిణుఁడు సంగవిలాస విశిష్టచాతురిన్
పులకిత మైన మొగ్గల చనుంగవ నంటి కవుంగిలింప, పూ
వులు మెల మెల్ల గాలె విరిబోణుల నేత్రము దభ్రములో యనఁ.

కలకల మంచు పక్షిరొద కల్వల పాలి నిశాతశూలమై
వలపుల జంటలన్ నిదుర వాయఁగ జేసెను; తూర్పుదిక్కునన్
పలపల తెల్లవారె; నలినమ్ములు మెల్లన సంచరించెనున్
జలజనుహృన్నిరీక్షణము సంభ్రమమునన్ వెలిబుచ్చెనో యనఁ.

తూరుపుపై దిగద్దెసను తోయజబాంధవు డెక్కె; క్రొత్తసిం
గారపు తేమెపసంగ మునుకొంతుల కీవసలత్త్రి మంచు సొం
పారు ముసుంగు పచ్చిపసు పారగబోసె; వివాహమండపా
కారము దాల్చి యౌవనము కన్నులపండువు సొంపు నింపెనుఁ.

మృదు మధురప్రసూనమధు వెల్లువడుం దనివార గ్రోలి స
మ్మద మధుపాంగనాళి ప్రియనాదన పెంపిలి మంగళారతుల్
ముదమున బాడుచుండె; మధుపూర్ణఫలమ్ముల మెక్కి శారికల్
హృదయము కదళింప చిలికించె మనోజ్ఞ శివంకరోక్తులన్.

కోమల మైన మామిడిచిగుళ్ళను మెక్కి ప్రభాతవేళ నీ
యామని పూవుదోట కిసలాయిత చూతములన్ ప్రవాళ శో
భామయ సౌధరాజముల భాసిలు కోకిల పంచమాగధుల్
ప్రేమవిలోలసన్నుతులు పెండ్లికుమారుని గూర్చి పాడుచున్.

ఏ నూతకోకిలస్వరములు ఈ వసంతాగమసౌఖ్యశోభ లెం
తో నవకమ్ము లీను నయనోత్సవమాయె తెలంగను సా
తీనియ గొంతు [illegible] ప్రకృతి [illegible] మ
న్మానస మోమొ వాటి సుమాళి ఫలముం ప్రవ ఫలం, కింపెదన్.

మోహనమూర్తి మాధవుడు మో మిటు త్రిప్పిన నీడా [illegible]
దోహద మందినట్లు పరితోషమునన్ వన మిల్లి పూచె; ఆ
త్స్నిహాతరంగ డోలికల సంభ్రమ మందె జగంబు; సృష్టి [illegible]ం
తాహృదయంబు వెల్గె నవనాగరకోన్మిషిత ప్రభావమై.

ఎలచివురాకుజంపులను సింపగు కెంపుల పళ్ళెరంబులన్
జిలిబిలి కమ్మకప్పురము చేర్చి వసంత శుభాగమంబునన్
చిలకల ముద్దుపల్కుల ప్రనీత ఝుభంకర భాషితంబుతో
లలితలతాంగులు విలాసపుటారతు లెత్తి రొక్కటన్.

ఈవనవాటిలోన కుసుమించిన గొజ్జగిపూలు, కమ్మని
త్తావులు చిమ్ము సంపెగలు, దాడిమముల్, సురపొన్నపూలు, శో
భావహ పొగడలాదులు, ప్రియాళువులున్, పనస్, లశోకముల్,
పావలిపూలు కన్నులకు పండువు లయ్యె మనోజ్ఞమున్మనన్.

ఈనవచైత్రలక్ష్మి నిదురింపక పూర్వపు నేను మల్లికా
సూన మనోజ్ఞగుచ్ఛమయి, సొంపులు గుల్కెడి [illegible] కా
స్థానమునన్ వసించి కవితామధుసౌరభముల్ వెలార్చు చెం
తో నవకమ్ము మీర రసికోత్తములం దనియు పలాంచెదన్ !

శ్రీ కొమాండూరు కృష్ణమాచార్యులు

పురుషోత్తమ దేవుడు

తత్ప్రభాతంబున దరియంగ జొచ్చె
పురుషోత్తముని సేన పుడమి కంపింప;
గంధాచలత్తుష్ట మహితాకారవంబు
కైవడి నభము గ్రక్కదగల గ్రమ్మె
పటహనిస్సాణాది భైరవధ్వాన,
గంజనాచల సమూహంబులో యనగ
గజతండములు నిజఘంటా నినాద
మాశామదేభ కర్ణాంతర క్షోభ
మావహింపగ, పదన్యాస భారమున
శేషభోగి భ్రమింప శిరములు వంప;
ఆయుధసహస్రముల్ హస్తంబులందు
లయసమవర్తి దండములట్లు మెరయ
ఆరోహకుల ఘంటు హేషారవముల
గజబృంహితముల నెత్తి నింగి కంపింప,
ఘీంకృతుల్ సలుపుచు గాలిశాల నడువ;

గమనము వింధ్యాచలోన్నత మైనదాని
కనక ఘంటాంచిత కంఠంబు దాని
హాటక వలయ మహాభిలదంత
కాంతుల చంద్రికల్ గాసెడు దాని
పాలిలగ్న సువర్ణ వర్ణముల్ మెరయ

చరణ విన్యాసంబు సల్పుచుండాని
పాటల బింబు సంభావితం బైన
పెడద ఫాలముతోడ విలసిల్లుదాని
హైమరాజిత చిత్రితాంబర స్ఫూర్తి
ధాతుమండిత మైన ధరణీశ్వరంబు
కైవడి విలసిల్లు గంధసింధురము
నధివసించి నృపాలు డాజానుభుజుడు
హిమసాంద్ర రాతపత్రేందు మండలము
శిరమున వెలుగంగ శిఖాంచితముఖులు
కంకణఝంకృతుల్ గ్రాల, చామరము
లల్లనల్లన వీవ నరుదెంచుచుండ.

వి ర హో త్కం ఠి త

కలకల గూయుచున్ ద్విజాలి శాఖలను నంబరవీథి బారగ గో
కుల పదధూళిధూసరిత కుంతలులై మునుకోల బూని మం
దల వెనువెంట గ్రేపుల నదల్చుచు గోపకు లేగి రక్కటా!
జలధర నీలవర్ణుఁ డగు నాగశిఖామణి రాఁడదేమొకో!
జరఠాదిత్య మరీచికోజ్జ్వలములై శైలాగ్రముల్ రంజిలెన్
సరసీజోదర బద్ధ షట్పద లసజ్ఝంకార గీతామృత
స్ఫురణన్ దుర్భరదగ్ధతాప మొదవెన్ ఫుల్లాబ్జ పత్రేక్షణుం
డరుదేరం డదయాడు మన్మథునిజ్యాఘోష మెట్లోర్పదన్?
కమల భవాండ భాండమున గాటుకకొండ యనంగ గాఢసం
తమసము లాక్రమించె యదునాథముఖాబ్జ మరంద పాన వి
భ్రమమున యామినిం గడపు భాగ్య మెయిబ్బినచో ముకుందువ
క్షమును సవిద్యుదంబుదము చందము దోప నలంకరింపనే?

గాఢాపీనపయోధరద్వయవిమర్దప్రస్త కాశ్మీరుడై
నాథుం డర్ధనిశావసానమున సన్మానింపగా వచ్చినన్
క్రోధం బారగ బాహువల్లికల నాగోవిందు బంధించెదన్!
బాధింతు న్నఖదంతఘాతములఁ బుంభావక్రియాదక్షనై!

నాళీక కులిశధ్వజాంకుశ రథాంగ ముఖలాంఛన లాంఛితంబులై
స్థలకమలాకృతిం బొలుచు శ్రీపదద్వయి నా చనుంగవన్
గలిపెడిభాగ్య మబ్బనో కదా! కాళియు డెంతటిధన్యుడో గదే
నిలిపెను మస్తకంబుపయి నీరజనాభుని పాదపద్మముల్!

స్తనజఘనభారఖేదమున సన్ననికౌను నసియాడ ద్వారసీ
మను నవసియింప జెల్లదు సుమా జవరాండ్ర కటంచు బల్కు నా
జనని సఖీజనంబులను సందడు పెంచుచు నున్నవారు, నా
తను విది మన్మథాస్త్రములు తాకిన కోర్వ దనుగ్రహింపవే!

ఆ యమునానదీపరిసరాంతర సైకతసీమయందు నీ
వో యదునాథ, శారదమహోజ్జ్వలచంద్రిక గాయుచుండ గో
పాలుర గేరు సంబరము చాలకటిస్థలి జాల్చియున్న నీ
బాలుక దూడుటాదిగ గృహారహితాత్మక, నీకు జిక్కితిన్!

ఆ రమణీయచంద్రికల నచ్చరబోండ్లను గేరు ప్రౌఢ లా
భీర కులాంగనల్ సుకృత పద్యల దక్షులు నీపదాబ్జముల్
కోరి భజించుచుండ యదుపుంగవ, నాటపులజ్జచేత నిన్
జేరక దూర మంటి నిటు జిక్కితి నిప్పుడు శంబరారికిన్!

గారవ ప్రౌఢ కామినులు వారిజలోచన, యర్ధరాత్రమున్
దూరము భార మంచనక త్రొక్కనిచోటుల ద్రొక్కి చేర్తు ర
న్వారల గాంచి లావరస వారిధి దేలుచు ముగ్ధలైన మ
మ్మూతయకునన్న, కృష్ణ, యమునాంబువు లయ్యెడు దిక్కు మాకికన్!

మారశిలీముఖోగ్ర శిఖ [illegible] పు [illegible] ంటె [illegible]
ధీరకుమార, నీ వపుడె భిన్న [illegible] గ్నికి [illegible]
గూరిమి ద్రోచియున్న [illegible] మేని [illegible] ంచావిశిం [illegible], [illegible]
ట్లారడి వెట్టె నేమి [illegible] న [illegible] నీ [illegible] మే [illegible]

నీమురళీరవం బపుడు నిర్జన సేవ్యసు [illegible]
నామనమంత [illegible] చి శ్రవణ [illegible] మీ [illegible]
కోముకి, నేడు రౌద్రగళగర్వ [illegible] మ్ము [illegible] నన
యామినుల [illegible] మనంబు [illegible] నే [illegible]!

మనసు వశ [illegible] నా [illegible] వ [illegible]? [illegible]
వనిత కఠోరమా [illegible] వహి [illegible] కి [illegible] నీ
ఘన భుజ పంజరం బోసి [illegible] నీ [illegible]! నా
తనువున ప్రాణ [illegible] ! [illegible]!

బందు [illegible] అంద [illegible] ంగి [illegible] ప్రవా [illegible], [illegible]
నందకుమారకుం [illegible] నన్ను గ [illegible] మై [illegible]
ఇందుల [illegible] నో [illegible]? [illegible]
పందుని [illegible] గన్పడ [illegible]! [illegible].

కంకణ ఝుంకృ [illegible] పల్లవ
పంకరుహా [illegible] పాటలు పాడి [illegible]
కింక [illegible] దివ్యవేణు మృదుగీతి [illegible] రో
పంకజపత్రనేత్ర సుసు [illegible] బంటుగ నేలు [illegible]!

విలసత్కోమల నీలకుంతల [illegible] పీతాంబరాచ్ఛాదితో
జ్జ్వల దివ్యాంగము [illegible] విశాల [illegible] వక్షః [illegible]
బలభి [illegible] తుండదండ సి [illegible] బాహాద్వయ [illegible]
[illegible] మన్మథ [illegible] దేగు [illegible] నని [illegible] వ్యర్థసంభావనల్!

పుష్పంధయము

మదగజ గండదేశముల మాధుకరం బగువృత్తి బూని త
ద్విదుర కఠోరకర్ణహతి భృంగకుమారక, తేప మందగా
నిది యుచితంబె నీ కదె వసంతదిర కోరకితాంగ వల్లియై
పొదలె వసంతు జూచి యిక బుష్పరసంబుల గ్రోలులాడుమా!

పూచె రసాలషండములు పూచె శిరీషమహీరుహంబులుం
బూచెను మల్లికాలతలు పూచెను మాధవికానికుంజముల్
పూచె సమస్తవృక్షములు పుష్పరసామృత మారగింపుమా
నీ చవు లూర షట్పద! మనశ్శుభబుద్ధి వనాంతరంబులన్.

అదె వనదేవతా నగుచు నర్ఘ్యముల న్నవపుష్పపాత్రలన్
ముదమున బూర్చి తేజిగుణ ముద్ధురకరంబుల సైగ సేయుచున్
మృదుకలకంఠనాదముల మాటికి బిల్తురు నిన్ను గాంచి ష
ట్పద! మధుపానముల్ సలిపి పాదపదముల్ తల లూచ బోదుమా!

కుసుమ రసాసవంబులను గుత్తుకబంటిగ గ్రోలి భృంగ! సం
తసమున గానవార్ణవారి దన్నుచు లోకము నెల్ల, గాముకుల్
కుసుమశరజ్వరార్తి విను గుత్సి లొసర్చిన నేమి? రోగికిన్
విస మగు పాయసాన్నముల ప్రీతి భుజింపరె ప్రాజ్ఞ లిద్ధరన్?

అస దుద్యానవనాంతరంబుల సముల్లాసంబున న్నాగన
ప్రసవాంతర్మకరంద నిర్ఝరముల బ్రాశించి యో భృంగ! త
ద్రసమాధుర్య మెఱుంగ నర్హుడవు! దుర్మాంసాస్థిపుంజంబుపై
ముసరం జూచెదు మక్షికం బెరుగునే పూదేనెసారస్యముల్!

శ్రీమతి చావలి బంగారమ్మ

రాధ

బృందావనాంతమ్ములో తానే అవతరించిన కృష్ణ
కనులలో దాగియున్నాడని తనువు దగ్గరకు చేరి
తానెట్టు పోయినాడో - నా హృదయ
దాహంబు తీర్ప రాడో!

చూచినా కనె కన్న మూసినా కనె నిజము
చూడ కందగ నేను ఏలాగ చేయుదున్నా
తానెట్టు పోయినాడో - నా హృదయ
తాపంబు మాన్ప రాడో!

మాట లేకరాదు నేను మందంబుగా నుండ
డెందంబులో తీవ దీపాలాడగ చేసి
తానెట్టు పోయినాడో — నా కంటికి
తడియారగ ఒత్తరాడో!



చుక్క లన్ని చూచి చక్కనివి తీసి
దార మొక్కటి తెచ్చి దండగా గుచ్చి
దాయి దాయిని తీసి దండతో చేసి
దండ పట్టి చూచి దండంబు వేయుచు
నక్షత్రములదండ నాగళ్లా నుంచే
వెలుగుతూ నను చూచి నవ్వి పోతారు.

నక్షత్రములదండ నాథుమెడ నుంచే
నలుగు రాతని జూచి నవ్వుకుంటారు
పక్క పక్కల కరిగి పంకించుతారు
దక్కనిన్నావా డనీ పాటి చెవుతారు.

నక్షత్రములదండ యెవరి దంటేను
నా దోయి నా దనీ నలుగు రంటారు
ఇద్చునా అడిగితే ఎల్లవారలకు
అడుగకున్నను చెలీ అతడు నా కిచ్చు!

అన్న

మన సిచ్చి మాయన్న మాటాడు నప్పుడు
మల్లి పువ్వులతావి మన సెల్ల నిండు
ఆకాశమై తాను అటనుండి చూడు
భూమినై నతని నే నిటనుండి చూతు.

అన్న నన్ జూచుచు నక్కడే యుండు
నే నన్న జూచుచు నిక్కడే యుందు.
సోదరా సోదరా యని మేము పిలుచు
పిలుపుకే రేయిరులకు పిడుగు లై తోచు.

మెరపు లా మాయన్న చురుకు చూపులను
మేము నెల్ల కంపించ నే నందికొందు
పరితాప భారంబు తన కంప గానె
తనదుఃఖభారమ్ము తా పంపుతాడు

ఆనందమున దాని నందుకొంటాను
అఖిలజీవులకు నే నది పంచుతాను
మా ప్రేమలను దెల్పు మాటలే తెప్పు
మాయన్న కోపంగా వినయన్న శంఖం!

సీత

అందాలు తాను చూచింది
నీటిలో చందాలు తాను చెప్పింది
నాతోటి
ఒడ్డున్న మందార వంగి బొట్టెట్టుకొని
అందాలు తాను చూచింది
సోగ కళ్ల చూచేను సౌమ్యనిలి పోరిటించు
చెట్టంటి పాపలతో చెరువెల్ల శోకేయు
అందాలు తాను చూచింది.

అవింత అన్న చూచింది
అప్పుడే ఆకాశ మదలిపోయింది
గజగజా వణికి తా గట్టుపై కొరిగింది
సూర్యుడే చెట్టెక్కి చూడ భయపడ్డాడు
అందాలు తాను చూచింది

జుట్టెల్ల విరియబోసింది
మందార బొట్టెట్టి చెదరి రాలింది.
గట్టు గుండెలు కలగ మెల్లకన్నెలు తొంగ
వంగున్నమందార వంగిపో యుండె ఆ
అందాలు తాను చూచింది
నాతోటి మందార మాటలాడింది.

శ్రీమతి తల్లాప్రగడ విశ్వసుందరమ్మ

లక్ష్మీ దేవి

పాల మున్నీటిలో ప్రభవింప లేదవి?
భాగ్యాల రాశివై భాసిల్ల లేదవి?
సూర్యేందులకు గూర్చు సోదరి కావవి?
పద్మాలయాక్షుని పత్ని చేసికోవవి?
కాంతులన్ వెదజల్లు కమలంబునందు
నివసించు దానవై నిర్నిద్ర దీప్తి
లోకాల పాలించు లోలాక్షి కావవి?
అవతరింపగ భర్త అవనీస్థలాన
నీవును మానుషీభావమూనితివి.
జానకి వైతివి జనకునియింట
ఆ భీష్మకుని పుత్రిక వైతివి పిదప.
పద్మాయతాక్షుని పట్టంపురాణి
పద్మనివాసినీ, భాగ్యంపురాశి,
వరదాయినీ, మమ్ము వచ్చి పాలించు!

శబరి నిరీక్షణ

నీకొరకు నిశలు పవలు నే కాచుకొని యుంటిని
నీరాక కానరాదు నీలాభ్ర సమశరీర!
అసమానరుచులతోడ పసమీరు ఫలము లెన్నొ
నీకొరకె దాచి యుంటి నీలాభ్రసమశరీర!

అటువికసరాల ననుదు అతిమూఢురాల సతుము
నీ చెంతకు వేమొ ప్రభువా! నీవె నాదిక్కు మహేశ!
నీకలితసరోత్కరము నే జేసి భువి వసింప
నిమసంబు యుగముగా నే నే వేచియుంటి రామ!

నిశి

కోపభార వివశయైన కోమలాంగి మోముదీప్తి
సాయం సంధ్యారుణ రుచి సాంద్రం బాయెన్
ఆపైదలి కట్టినట్టి అసితచేల మనువిధాన
నల్లని చీకటులు ప్రాకె నలుగడలందున్.
తొయ్యలి దేర్పగ వచ్చిన నిత్యప్రియుడి మోము యనగ
అర్ధచంద్రు డుదయ మయ్యె ఆకసమందున్.
పొరుగువారి జగడంబులు పొంచిచూచు లోకు లనగ
మినమినలాడుచు మిణుకులు మింటను మెరసెన్.
రేరాజున కెదువంకల వీచోపులు వేయు భటుల
పగిదిని పర్యాయ గాలులు పలుమరు వీచెన్.
కావలి రాభటుడు పట్టు గండు కోగడా విధాన
వేగుచుక్క గగనవీధి వెలుగులు సించెన్.
రాజగృహము ముంగిట బారకోల సూను భటుని భంగి
కుక్కుటములు కొక్కొరొకో కో యని కూసెన్.
నిశి నల్లనిచీర విడచి వలివల్వము జాల్చెల్ల
తెలికాంతులతోడ జగతి తెల్లతెల్లవారెన్.

నౌ కా గ మ న ము

నీలి జలముల గంభీరనినద మొందవ
పొంగు భంగావళుల భీతి పొడముచున్న
బయలు వెడలితి స్త్రైటో పడవలోన:
నావికా, నాదు నావను నడపు మయ్య!

ఎదురుగాలుల చుట్లాని చెదరకుండ
అలలతాకున నుయ్యాల లాడకుండ
నావికా, శాంతముగ నావ నడపుమయ్య!

ఎచట దుఃఖమ్ము లేక అహీన మైన
స్వర్గసౌఖ్యాలు లెచ్చోట సంఘటిల్లు
నావికుడ నాదు నావను నడపుమయ్య,
చేరి అనుకూలవాయువుల్ దారి చూప!

శ్రీ బసవరాజు రాజ్యలక్ష్మమ్మ

పా ర వ శ్య ము

మాపిరటను పెరుగుచున్న
వేసవిడ ఎండవేళ
చల్లదనమూ హాయి నొసగు,
చల్లని వెన్నెలరాత్రుల
చేరి యచట సాధు, డేక
తార మీట, నే పాడుచు
తేలియాడ హాయిలోన
తెలియక రాతిరె గడచెను!

పరిచిత కంఠము

ఆకసమున నవిగో చుక్క
లల్లుకొనెను చందమామ
వృక్షపర్ణాల సందునుండీ
తొంగి తొంగి చూచుచుండె.

కొండలోయ దిగువ నాగ
నుండి జీవజాలము లవిగో
సరగ ప్రకృతి నవలతోడ
గుసగుసలాడుచు జోకొడుచు
పండువెన్నెలన్ మెయి పర
వశ మొందగ కోకిలంపు
పాటకు చెవి యొగ్గి ప్రాణ
నాసతున్ మదిని పొంగి
మారుచుంటి సూక్ష్మగ నీ
కొండరాతిపంకమీద.
ఏమి టిద్ది సభ యని నను
ఎవరో పిలిచినట్లు తోచె.

అమృతమధుగానముతో
నాత్మ కట్టు కట్టి లాగు
నీకంఠము నా కెప్పుడొ
విన్నయట్టు లున్న దహో!

శ్రీమతి బెల్లంకొండ కనకమ్మ

తల్లి

చుక్కలనడుమగా చూడరా యేమందో!
చక్కన్ని నీవంటి చందమామ గాదిరా!
సక్కచుక్కలతోటి పకపకా నవ్వుతూ
ఏమిటో చెప్పేను ఎదురుగుదుగా చిట్టి!
అమ్మనాకే వినదు అల్లరివాడంటూ
చిట్టి నీవంగ తె చెప్పుచున్నాదిరా!
జుట్టు దువ్వించుకో, బొట్టు పెట్టించుకో,
నిన్ను చూచి జాను చిన్నబోతుంది తే!

ఏడీ...కృష్ణుడు?

ఏడీ మా శ్రీకృష్ణుం డేడీ!
రాధా మాయంకరితో కూడా
ఏ వైపునకు దారి దప్పినాడా
తో డెవ్వరు లే కొంటరిగ ... డీ
గాఢనిశీథిని నిలువగలాడే!

ఏడీ........ఏడీ,
మా వల్లను నేరము గలితే దయమ్మా
మము గోపింపక గోవమ్మా!

యమునా తటినీతటమునందున నీ
కొమరుమ మాతో కూడా తిరిగెను
కమనీయ మృదుగానామృతమున
మము నెల్లర తన్మయ పొందించెను.
మావల్లను.........గోపెమ్మా !

నవనీతాంచిత కాంచనపాత్రము
సవిరళ చేలాంచలమున గప్పిక
నవమృదుస్మితవదనముతో రాధిక
భవనద్వారము గన వచ్చిన దమ్మా
మావల్లను.........గోపెమ్మా !

ఇదిగో వచ్చెన మన నా రేడో
పథమున నేగి యదృశ్యత నొందె
చెదరిన తనము గాలికి కనకాంబా
మ్బరయుగాలో దాగున్నాడేమో!
మావల్లను...... .....గోపెమ్మా.

శ్రీమతి స్థానాపతి రుక్మిణమ్మ

వనమాలి

విరహి హృదయ కురంగ ??? వశమ్మంత్ర
కేళీ వనమాలి తరుణీజాలి గూడి
నృత్యహేలాభి రతి విహరించు చుండ
హాయిగా ప్రత్యహమ్మున నచట రాధ !

పరిమళోదార పృథు మనోహర సమీర
దరతరంగాభి చలిత లతా వితాన
లలిత యమునా నదీ తీర కలిత వనుల
చెలియ! వనమాలి సతము వసించుచుండె!

అమర దుర్లభ మధుమూర్తి యైన నిన్ను
వల్లవీకాంత విరహతాపమ్ము వలన
ఎదుట భావించి, విలపించు, బెదరి చూచు,
బయలు కౌగిట జేర్చు, విహ్వలత నూర్చు
నోయి వనమాలి, వేగ విచ్చేయు మోయి!

గీత

నీలిమము లేని యాకాశతారకాల రాత్రి
విధి వశమ్మున శిథిలిన హృదయ వీణ
మోరు చున్నది జీవాల తారతంత్రి
గగన మంటెను జయ పతాకముల గాంధి!

పారతంత్ర్య నిర్మూలన పథము ద్రొక్కి
విశ్వ మంతయు మనముగా విరిసిపోయి
తారు మారైన యావదాంధ్ర ప్రశస్తి
మరల నెగడు నందాక కర్మప్రకర్ష
మానగా రాదు గీతోక్త గాన రవళి!

శ్రీమతి పట్టికొండ విశాలాక్షి

ప్రణయ భిక్ష

పంకేరుహ [illegible] నీ భావ [illegible] సుందరాకృతి
అవలోకించను చేతురా - కృష్ణ -
ఆవశమున చరియింతురా!
సఖియతో నేవేళ సరససల్లాపములు
నీచరితలే వినుతురా - కృష్ణ -
నిన్నె మానసమున కొలుతురా!
భవదీయధ్యానమున పారవశ్యము నొంది
ఉన్మత్తనై పోదురా - కృష్ణ
ఊరకే నవ్వుదునురా!
మురళి కరమున బూని [illegible] కెమ్మోవిపై
మధురముగ నూదుటకై - కృష్ణ -
మది తలంచుచు నుందురా!
ఆభావమే నన్ను అలముకొని సంతసే
ప్రణయ సౌరభ మెగయునా - కృష్ణ -
భ్రమయె నన్నిటు జేయురా!
నీ మనోహరమూర్తి నిరతము కనుపింప
నిదుర యన్నది మరుగగా - కృష్ణ -
నీకోస మిట నిలుతురా!
ఆలింగనము వలదు, అధరామృతము వలదు,
మనసు లీన మొనర్పగా - కృష్ణ -
మధుర గానమె చాలురా!

ప్రేమించితిని గాని కామించగా లేదు
ప్రణయము భిక్ష నొసంగరా - కృష్ణ .
ప్రసన్నమున గైకొందు రా !

వెలుగు నీడలు

ఉదయ భాస్కర కిరణ సంయోగ వశత
మొలక నవ్వుల కమలమ్ము వలపు వికసించు ;
కలువ కన్నీరు ధారలై కాల్వ గట్టి
వేడి నిట్టూర్పుచే వసివాడి పోవు !
శారదేందు మయూఖ సంస్పర్శనమున
కలువ కామోదగరిమ వికాస మొందవు;
కమల సౌందర్యము కన్నీరు కరుణ మొలుక
శిరము వంచును దుర్భర చింత మునిగి

భృంగమా!

పరిమళం బింతేని పరవశము గాకుండ
రమణీయమైన ఆరామవాటికలోన
కాపరిగ నీ వుంటివా - భృంగమా -
కాపరిగ నీ వుంటివా !
కలువరేకులలోని కమ్మతావులు చిమ్ము
మధురాసవాస్వాద మత్త చిత్తమ్మున
ఝుంకార మొనరింతువా - భృంగమా -
ఝుంకార మొనరింతువా !

భవదీయమృదుగాన పారవశ్యము లోన
మైమరచు వేళ పాషాణసు కఠినము జేసి
జ్ఞప్తి కైనను రావుగా - భృంగమా -
జ్ఞప్తికైనను రావుగా!
సద్భావబోధాళి శాంతచేతస్కురాలా
కల్పనాప్రతిభమై కైత కల్గెను కవుల
కామోద మొనగూర్తువా - భృంగమా -
ఆమోద మొనగూర్తువా!
అనుపమాన దయారసార్ద్ర హృదయాను వైన
ఆహారహంబును నీవు ఆనందదాయినై
అచటనే వసియింపుమా - భృంగమా
అచటనే వసియింపుమా!

శ్రీమతి పుట్టపర్తి కనకమ్మ

కస్తూరి బా

శాంత మైనట్టి గంభీరసరసీయందు
బడుదు ఘూర్ణిల్ల జేసినపిడుగువోలె
మామకీన చిత్తమ్ము నీమరణవార్త
కలచినది తల్లి, హైందవకల్పవల్లి!
వేదకాలము నాటి సాధ్వీమణులకు
బింబమై నిల్చియున్నట్టి విశ్వదీప
మారిపోయిన నిజ యెల్ల నారిపోయి
పట్టులున్నది తీవ్రవ్యథాకులమ్ము.

శ్రీమతి పుట్టపర్తి కనకమ్మ   తెనిగీ—

తనువులు పతివ్రతలును దేశమునకు
పుణ్యఫలములం బుక్కమౌని పూతతపము—
వచ్చినవి గోవు తల్లి రాక్షసులచేత
రాలుచున్నారు మనపతివ్రతలు నేడు!
శాస్త్రు లెల్లరు గుమిగూడి సద్మమందు
సమరు చేయుచున్నారు మంత్రములు కాని
సాకమును బదోయి కాంచుచున్నది దురంత
భావిభారత దేశ దుస్స్వప్నములను.
తనువునం దున్న ప్రతిరక్తకణము కూడ
పావనము భర్తృదీక్షకు బలిగ వెట్టి
చన్న నగ్మశాద్వలచరి, సౌరభేయి
హైందవనువాసినీ, ప్రణామార్పణమ్ము.
ఉపనిషత్కన్యకలు చుట్టు నూడిగములు
సేయుగా శ్రీరి యుప్పరః స్త్రీజనమ్ము
పాదములు పట్ట అదితివై భవ్యముక్తి
మాన్యమ్ముల నొలగను దీర్పవమ్మ తల్లి!

రా తి ర థ ము

(హంపీలో విట్ఠలాలయము ముందు)

నడువవే రథమా!
అడుగడుగులో తెల్గుటందమ్ము చిరునవ్వు
చిరునవ్వుధారలపై వెలుగువెన్నెల ముంచ
నడువవే రథమా!

ఘల్లుఘల్లుమని ఘంటికలు [illegible] సేయ
కలనాదములు [illegible] ప్రేమ [illegible]
నడువవే రథమా !
చెలువ తెల్లరు ముందె మాపుసేయగా చల్ల
చల్లుసేయగాల్లో జల్లులాడగా [illegible]
నడువవే రథమా !
[illegible] తల్లివల్ల పులకించ
పులకింపులో [illegible] మాటలు జార
నడువవే రథమా !
[illegible] టూరియులు [illegible]
జాబిరుల తెలి [illegible] విడలు [illegible]
నడువవే రథమా !
కలలోని కలలోని వలపు [illegible]
అచ్చుగల మనసు [illegible] నా కోరికలు [illegible]
నడువవే రథమా !
కాలమే స్తబ్దమై [illegible]
కృష్ణరాధలకే [illegible]
నడువవే రథమా !

శ్రీమతి అడివి రాధా వసంత

ప్రేమ బాల

ఓ చెల్లి ప్రేమబాలా,
పూచెనే మన ప్రేమపూలు !
నీ పెదవులే ఎరుపు మొగ్గలై
తీపినవ్వే ఆడె మధుపమై...... ఓ చెల్లి......

నీపాట కోకిలల గొంతులై
నీఆట నెలరాజునడకలై ... ఓ చెల్లి ...

నా చిట్టిచెల్లీ, నాబుజ్జితల్లీ,
నీహృదయ మొకవీణ నాహృదయ మొకవేణు
విరువురము ప్రేమతో విరచింతు మొకపాట
ఓ చెల్లి ప్రేమబాలా,
పూచెనే నుప్రేమపూలు !

రావమ్మ తల్లి!

రావమ్మ, నాతల్లి ! రావమ్మ దేవి !
నీ వింతలే నన్ను నిలువునా పులకించు.
నీపాటలే పాడి నీచరితమే ఆడి
నిన్నుకొలుదుమె నాకు నిండారుజ్యోత్స్న
రావమ్మ......

నడవలేనే తల్లి, విడవలేనే నిన్ను !
అడుగుబ్రతుకులో నాకు, అందాలనడకలో !
రావమ్మ......

అంధకారములోన ఆర్తురాలను నేను
మందారపూవులా అందియవే చేయి
రావమ్మ......

కోటి కాంతుల తళుకు, కోటి కాన్నా జిలుగు
సాటి లేనితల్లి, కోటికైనా రావె.
రావమ్మ......

కల్యాణశీలవే, తుల్య లెవరే నీకు!
కల్యాణసంధ్యవే కాంతనే సుందరీ!
రావమ్మ......

నీకరుణ సాగరము నీకెంత నాకంత
నీశక్తి యందునే నాజీవిత మ్మంత
రావమ్మ......

వసంతము

వసంత కాలము వచ్చింది
పసందు పూవులు పూచినవి,
మల్లెలు జాజులు కొల్లలు కొల్లలు ... వసంత...

కోకిల కో అని కూసింది
తుమ్మెద ఝుమ్మని పాడింది
పక్షులు కలకల మన్నాయిరా
లేళ్ళు చెంగునా ఆడినవి ... వసంత...

తోటలు పచ్చగ విరిసినవి
మత్తుగ పగళ్ళు వెలిగినవి
రాతిరి వెన్నెల నవ్వింది
పాటల లోకము నిండినది ... వసంత...

శ్రీమతి 'అడివి రాధా వసంత ౩౯౨

రంగుల చీరెల వనదేవి
చక్కని బొమ్మలు చేసింది
పేరంటానికి పిలిచింది
[illegible] గంధము రాసింది

పన్నీరంతా చల్లింది
తేనెలు వాయన మిచ్చింది
పేరంటానికి పిలిచింది
వసంత కాలము వచ్చింది...

సమాప్తము

"సంసార విషవృక్షస్య
ద్వే ఫలే హ్యమృతోపమే :
కావ్యామృతరసాస్వాద :
సాంగత్యం సాధుభి స్సహ"